సాహితీ గవాక్షం 'వార్త' తెలుగు సాహిత్యంపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM 3-4-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 62, పేజీలు : 10+6 వెల : 6.50

అమెరికాలో టోర్నడో బీభత్సం.. 26 మంది మృతి 13లో

యుఎస్ మాజీ అధ్యక్షుడు ట్రంప్‌కు విరాళాల వెల్లువ

## మంత్రులు, ఎమ్మెల్యేలతో
# నేడు సిఎం కీలక భేటీ
### పనితీరు సరిగా లేనివారికి వార్నింగ్‌లు
### గెలుపు వ్యూహాలపై చర్చలు

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు తదితర అంశాలపై పలు ఉహాగానాలు,కథనాలు విస్తృతంగా జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో సీఎం జగన్ కీలక సమావేశాన్ని ఈ నెల 3వ తేదిన నిర్వహిస్తున్నారు. మంత్రులు, ఎంఎల్‌ఏలతో పాటు ఎంఎల్‌సీలు ఈ సమావేశానికి హాజరవుతున్నారు. వాస్తవానికి ప్రతి మూడు నెలలకు ఒక పర్యాయం సిఎం జగన్ మంత్రులు,ఎంఎల్ఎ, ఎంఎల్‌సిలతో సమావేశాలు నిర్వహిస్తు న్నారు. వారి, వారి నియోజకవర్గాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును నేరుగా ప్రజలకు వివరించడం, వారు ఈ సందర్భంగా గుర్తించిన అంశాల పరిష్కారంపై చర్యలు తీసుకోవడానికి నిర్దేశించిన గడప,గడపకు కార్యక్రమాన్ని సమీక్షిస్తారు.ఈ కార్యక్రమంలో ఆయన పనితీరు సరిగ్గా లేని ఎంఎల్‌ఏలకు మంత్రులకు ఆయన పలు మార్గదర్శకాలు చేస్తారు.పనితీరు సరిగ్గాలేని పలువురు ఎంఎల్‌ఏలకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చేది లేదని ఇప్పటికే ఆయన ఖరాఖండిగా తెల్చిచెబుతున్నారు.ఈ క్రమంలో జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో అధికారపార్టీ టిడిపిపై ఘన విజయంసాధించింది. 17 ఎంఎల్‌సి సీట్లు గెలుచుకుంది. అయితే మూడు పట్టభద్రుల నియోజకవర్గంలో ఆ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలవలేదు. అసెంబ్లీ నుంచి శాసనమండలికి జరిగిన ఏడు ఎంఎల్‌సి స్థానాల్లో అధికార పార్టీ 7 స్థానాలకు ఆరు గెలుచుకుంది. సిఎం పనితీరు సరిగ్గా లేదని వార్నింగ్ ఇచ్చిన ఇద్దరు ఎంఎల్‌ఎలుయ ఉండవల్లి శ్రీదేవి, ఉదయగిరి ఎంఎల్‌ఎ చంద్రశేఖరరెడ్డి టిడిపికి క్రాస్ ఓటింగ్ చేసినట్లు గుర్తించారు. ≫2

# ఇక పూర్తి స్థాయిలో 'ఫ్యామిలీ డాక్టర్'
### క్షేత్రస్థాయిలో సంక్లిష్ట వ్యాధులను గుర్తించి, రోగికి చికిత్స
### బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఇంటికి సమీపంలోనే వైద్యసేవలు: సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కుటుంబ వైద్యుని వ్యవస్థ (ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్) ఇకపై పూర్తి స్థాయిలో అమలులోకి వస్తోంది.గతేడాది అక్టోబరు21 నుంచి రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పథకం అమలును సిఎం జగన్ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ఆదేశించారు.దాంతో ఈ నెల 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి వస్తోంది. ఈ పథకాన్ని ఈ నెల 6నుంచి సిఎం జగన్ పల్నాడు జిల్లాలో లాంఛనంగా ప్రారంభిస్తారు. ఇందుకు సంబంధించి వైద్య ఆరోగ్యశాఖ అన్ని ఏర్పాట్లును పూర్తి చేస్తోంది.ఈ పథకం అందుబాటులోకి రావడం వలన రక్తపోటు, మధుమేహం తదితర ఆరోగ్యస్థితులను మెరుగుపరుస్తారు. క్యాన్సర్‌తో సహా శరీరానికి సంబంధించి వివిధ రుగ్మతలను గుర్తించి పై స్థాయి ఆస్పత్రులుకు రిఫర్ చేస్తారు.ఇవన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలతో అనుసంధానమై ఉంటాయి.కాబట్టి అక్కడ విధిగా ఉండే ఇద్దరు వైద్యాధికారులో ఒకరు విలేజీ క్లినిక్‌లను సందర్శిస్తారు.వారు విలేజీ క్లినిక్ పరిధిలోని గుర్తించిన సంక్లిష్ట వ్యాధులకు సంబంధించిన కుటుంబాలతో ఇంట్రాక్ట్ అవుతారు. అవసరమైన వైద్య సహకారంతో పాటు వారిలో వ్యాధి నియంత్రణపై దృష్టి పెడతారు.సాధ్యమైనంత మేరకు రోగులకు రెగ్యూలర్ చేకప్‌లు చేస్తారు. సమాచార పౌరసంబంధాల శాఖ అధికార వర్గాలు అందించిన సమాచారాన్ని ఈ పథకం అమలుకు ఎప్పటికప్పుడు అధికారుల నుంచి సమాచారాన్ని తీసుకుంటున్నారు.

పథకం అమలు గురించి మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు.ప్రతి 2వేల జనభాకు ఒక విలేజీ క్లినిక్ ఉంటుంది. ఈ క్లినిక్ కేంద్రంగా కుటుంబ ఆరోగ్య వ్యవస్థ అమలవుతుంది. ఈవిధానం దేశానికి మార్గదర్శిగా ఉండాలని ఈ పథకం అమలుపై సిఎం జగర్ ఆదేశిస్తున్నారు. 26 జిల్లాల్లో ఇప్పటి వరకు 8 వేలకు పైగా విలేజీ క్లినిక్‌ల్లో రెండు సార్లు చొప్పున, 3వేలకుపైగా విలేజీ క్లినిక్‌లలో ఒకసారి చొప్పున ఫ్యామిటీ డాక్టర్ 104 వాహనంతో పాటు వెళ్లారని సీఎం జగన్‌కు అధికారులు వివరించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో 7,86,226 మందికి సేవలను అందించినట్లు అధికారులు సిఎం జగన్‌కు వెల్లడించారు. హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న వారిని 1.80 లక్షలకు పైగా గుర్తించామన్నారు. 1,30లక్షల మందికిపైగా మధుమేహంతో బాధపడుతున్న వారిని గుర్తించినట్లు వివరించారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌పై సిఎం జగన్ అధికారులతో మాట్లాడుతూ ఈ పథకానికి సంబంధించిన పర్యవేక్షణ కోసం సమర్థయంత్రాంగం ఉండాలన్నారు. రాష్ట్ర, అసెంబ్లీ, మండల స్థాయిలో ఈ అధికార యంత్రాంగానికి సంబంధించి అధికారులుండాలన్నారు. రాష్ట్ర,జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఉండాలన్నారు.ఆరోగ్యరంగంలో ఏలాంటి ఫిర్యాదైన 104 ద్వారా స్వీకరించాలన్నారు. విలేజీ క్లినిక్‌లు సహా అన్ని చోట్ల నెంబరు ఉండాలన్నారు. ప్రజలకు ఆరోగ్యశ్రీకింద పూర్తి వివరాలు, అవగాహన ప్రజలకు అందించాలన్నారు. ≫2



# నేటి నుంచి టెన్త్ పరీక్షలు
### హాజరుకానున్న 6.69 లక్షల విద్యార్థులు

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభం అవుతున్నాయి, ఈ పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యం అయినా అనుమతించరు. విద్యార్థులు అర్ధగంటకు ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి.తమ హాల్‌టిక్కెట్లు, స్టేషనరీ ఇతరంశాల విషయంలో విధిగా నియమాలు పాటించాలి. సోమవారం నుంచి జరుగుతున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అధికారులు వెల్లడించారు. టెన్త్ విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారు. టెన్త్ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 3449 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసారు..రాష్ట్రంలో 6.69లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారు.

ఉదయం 9.30గంటల నుంచి 12.45 గంటల వరకు పరీక్షా సమయం ఉంటుందన్నారు.ఆరు పాఠ్యంశాలకు పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతిస్తారు. పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లకు అనుమతిలేదు..ప్రభుత్వ టీచర్లును మాత్రమే ఇన్విజిలేటర్లుగా ≫2

# సూరత్ కోర్టులో నేడు రాహుల్ అప్పీలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలుశిక్ష విధించిన తన కేసుపై ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అప్పీల్ చేయనున్నారు. 2019లో నమోదైన పరువునష్టం కేసులో దిగువకోర్టు ఇచ్చిన తీర్పుపై సూరత్ సెషన్స్ కోర్టులో సోమవారం అప్పీలుచేయనున్నారు. మేజిస్ట్రేట్‌కోర్టు ఉత్తర్వులను పక్కనపెట్టాలని అంతేకాకుండా తనకు విధించిన రెండేళ్ల జైలుశిక్షపై ఈ కేసు విచారణ పూర్తయ్యేంతవరకూ స్టే ఉత్తర్వులు మంజూరు చేయాలని అభ్యర్థించనున్నారు. మేజిస్ట్రేట్ తీర్పులోనే రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష విధించి అనంతరం 30 రోజులపాటు బెయిల్ మంజూరుచేసారు. ఆయన అప్పీలు చేసుకోవచ్చని కూడా సూచించారు. ఆ తర్వాతనే ఆయన్ను లోక్‌సభ సభ్యుడిగా సస్పెండ్‌చేస్తు లోక్‌సభ సెక్రటేరియట్ ఉత్తర్వులు జారీ చేసింది. ఉన్నత న్యాయస్థానం గాంధీకి విధించిన శిక్షను స్తంభింపచేయకపోయినా లేదా రద్దుచేయకపోయినా పక్కనపెట్టకపోయినా ఎన్నికల సంఘం కేరళలోని రాహుల్‌ప్రాతినిధ్యం వహిస్తున్న వాయనాడు స్థానానికి ఉప ఎన్ని నిర్వహణకు ఉత్తర్వులు జారీ చేస్తుంది. అంతేకాకుండా రాహుల్ ≫2

# ఇస్రో హెలికాప్టర్ ప్రయోగం సక్సెస్
### ఇక పునర్వినియోగ రాకెట్ల ప్రయోగాలపై దృష్టి
### ఇది 20 యేళ్ల శాస్త్రవేత్తల శ్రమ: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆదివారం ఉదయం పునర్వినియోగ రాకెట్ల తయారీలో హెలికాప్టర్ పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. మొట్టమొదటి రన్‌వే ల్యాండింగ్ ప్రయోగం సక్సెస్ కావడంతో ఇక పునర్వినియోగ రాకెట్ల తయారీకి వడివడిగా అడుగులు పడినట్లేనని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇస్రో ప్రధాన కేంద్రం బెంగళూరు సమీపంలోని కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గలో ఆదివారం ఉదయం ఈ ప్రయోగాన్ని చేపట్టారు. హెలికాప్టర్ ద్వారా ఇస్రో పరికరాన్ని అంతరిక్షంలోకి చేర్చి, మళ్లీ క్షేమంగా రన్‌వేకి తీసుకురావడం ఈ ప్రయోగ విశిష్టత. ఇది సూపర్ సక్సెస్ కావడంతో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మాట్లాడుతూ 20 ఏళ్లుగా ఇటువంటి ప్రయోగాల కోసం శాస్త్రవేత్తలు కఠోరశ్రమ చేశారని గుర్తుచేశారు. ఇస్రో ఛైర్మన్ ఆధ్వర్యంలో ఈ పునర్వినియోగ లాంచ్ వెహికల్ అటానమస్ ≫2





ఆదివారం రణస్థలం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ధర్మాన ప్రసాదరావు

# సంక్షేమ పథకాలు మహిళలకే ఎక్కువ
### అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి భారీగా డబ్బు జమచేస్తున్న సిఎం జగన్
### మహిళలు ఆశీర్వదించాలి : మంత్రి ధర్మాన

**రణస్థలం (శ్రీకాకుళం) ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** మహిళా సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో రణస్థలం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా 3వ విడత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలిత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం ముఖ్యమంత్రి వెఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చినహామీకి సిఎం జగన్ కట్టుబడి వైఎస్సార్ ఆసరా పథకంద్వారా పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మల ఖాతా ల్లోకి డబ్బులు జమచేసి వారికి అండగా ఉంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు మహి ≫2

# వైఎస్సార్సీలో అంతర్మథనం!
### ఎమ్మెల్యేల క్రాస్ ఓటింగ్‌కు కారణం?
### అసంతృప్తి ఎమ్మెల్యేలు ఎందరు?
### పార్టీ అంతర్గత విషయాలు జగన్‌కు చేరడం లేదా!

**సచివాలయం. ఏప్రిల్ 2. ప్రభాతవార్త:** వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో అంతర్మథనం మొదలైందా... సొంత పార్టీ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింట్‌కు పాల్పడటానికి కారణం ఏంటి...అధికార పార్టీలో ఇంకా కొంత మంది ఏమ్మెల్యేలు అసంతృత్తితో ఉన్నారా...అధికారానికి ఢోకా లేదనే మితిమీరిన ఆత్మవిశ్వాసంతో అధికార పార్టీ ఆధినాయకత్వం ఉన్నదా...పార్టీలో జరుతున్న అంతర్గ విషయాలన్ని ఆ పార్టీ అధినేత, ముఖ్యమత్రి జగన్‌మోహన్‌రెడ్డికి చేరవేయడంలో ఆ పార్టీ కీలక నేతలు విఫలమయ్యారా...అంటే అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. సీఎం జగన్‌కు ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం లక్షల కోట్లతో సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం అమలు చేస్తుంది. అయినప్పటికి కొద్ది రోజుల క్రితం జరిగిన ఎమ్యెల్యే ఎమ్యెల్సీ ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొంత మంది సొంత పార్టీ ఎమ్మెల్యేలే క్రాస్ ఓటింగ్‌కు పాల్పడటంతో అధికార పార్టీ ఒక ఎమ్యెల్సీ స్థానాన్ని కొల్పోయింది. దీంతో క్రాస్ ఓటింట్‌కు పాల్పడ్డారనే అనుమానం ఉన్న నలుగురు ఎమ్మెల్యేలను పార్టీ నుండి సస్పెండ్ చేసింది వైఎస్సార్సీ.

పట్టభద్రుల మూడు ఎమ్యెల్సీ స్థానాలతో పాటు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని గెలిచిన ప్రతిపక్ష టిడిపి దూకుడుతో అధికార పార్టీపై విమర్శలు గుప్పిస్తుంది. దీంతో అటు స్వపక్షంతో పాటు విపక్షాల నుండి విమర్శలు రావటంతో అధికార పార్టీలో అంతర్మథనం మొదలైనట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం. ప్రతిపక్షంలో ఉన్నంత కాలం ప్రజల్లో ఉన్న జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రజల్లోకి రావడం చాలా తక్కువగానే ఉందని, కేవలం సంక్షేమ పథకాలు ప్రారంభ సమయంలో భారీ సభలు, సమావేశాలు నిర్వహించినప్పుడు ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు కొద్ది మంది కీలక నేతలకే జగన్‌ను కలిసే అవకాశం రావటంతో జగన్ అభిమానులు, పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు తీవ్ర నిరాశకు గురవుతున్నారన్నది పార్టీ వర్గాల సమాచారం. సొంత పార్టీ ఎంపీలు, ఎమ్యేల్యేలు, ఎమ్యేల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు, ఇతర ముఖ్య కీలక నేతలతో పాటు ద్వితియ శ్రేణి నాయకులతో సిఎం జగన్ సమావేశమైంది గత మూడున్నర ఏళ్ల కాలంలో చాలా తక్కువగానే ఉన్నాయనేది పార్టీ వర్గాల సమాచారం. కేవలం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామాచంద్రారెడ్డితో పాటు మరి కొద్ది మంది పార్టీ కీలక నేతలతోనే జగన్ మాట్లాడి వారి ద్వారానే పార్టీ నేతలకు దిశానిర్దేశం చేస్తారని ఆ పార్టీ నేతలే బహిరంగంగానే తెలుపుతున్నారు.

ప్రభుత్వంలో కాని, పార్టీలో ఏ పని కావాలన్న ఆ కొద్ది మంది ముఖ్య నేతలనే సంప్రదించాలి గాని సిఎం జగన్‌ను కలిసి మాట్లాడే అవకాశం రావటం లేదని కొందరు పార్టీ నేతలు ఆవేదన చెందుతున్నారన్నారు. జగన్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పార్టీ నాయకులతో పార్టీ అధినేత సమావేశాలు చాలా తక్కువగానే జరిగాయని పార్టీ నాయకులు అంటున్నారు. ఎన్నికలు దగ్గర పడటంతో గత ఆరు నెలల నుండి ఎంపీలు, ఎమ్యేల్యేలు, ఎమ్యేల్సీలతో సిఎం జగన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రజల్లో మంచి ఆదరణ, గెలిచే అభ్యర్థులకే రానున్న ఎన్నికల్లో టిక్కెట్‌లు ఇస్తామని జగన్ చెప్పటంతో కొందరు నేతలు తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. టిక్కెట్‌లు రావని భావిస్తున్న కొందరు నేతలు టిడిపి వైపు చూస్తున్నట్లు సమాచారం. దీంతో అవకాశం కోసం ఎదురుచూస్తున్న ప్రతిపక్ష టిడిపి మైండ్ గేమ్‌ను ప్రారంభించింది. దీంతో వైఎస్సార్సీలో ఆంతర్మథనం ప్రారంభమైనట్లు పార్టీ వర్గాల సమాచారం. అందులో భాగంగా నేడు ఎమ్మెల్యేలు, పార్టీ ≫2

# బెజవాడలో భారీగా 'డ్రగ్స్'!
### ఆర్టీసీ బస్సు ద్వారా ఎండిఎంఎ డ్రగ్స్ సరఫరా చేస్తూ పట్టుబడిన నిందితులు

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో మరో సారి ఎండిఎంఎ డ్రగ్స్ కలకలం సృష్టించాయి.బెంగుళూరు నుంచి విజయవాడ వచ్చిన కిలో ఎండిఎంఎ డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు.ఏపీఎస్‌ఆర్‌టీసీ అనంతరం డిపో బస్ ద్వారా డ్రగ్స్ బస్టాండ్ చేరుకున్నట్లు గుర్తించారు.ఆర్టీసీ డ్రైవర్ వైవీఎస్‌రావుకు స్కూల్ బ్యాగ్ ఇచ్చి బెజవాడలో అందజేయాలని ఓ ఆగంతకుడు ఇచ్చినట్లు విచారణలో తెలిసింది. బస్సు విజయవాడ చేరుకున్న తరువాత డ్రైవర్ వైవీఎస్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బ్యాగ్‌లో ఉన్న బట్టల్లో ఓ ప్యాంటు నడుము చుట్టూ ఉన్న ఓ అంగుళం మందం పట్టీలో నిందితులు డ్రగ్స్‌ను పెట్టి కుట్టేసారు.ప్యాంట్‌లో కుట్టిన భాగాన్ని చించి డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ వైవీఎస్‌రావును పోలీసులు విచారించారు. అస్సలు ఏం జరిగిందంటే, బెంగుళూరులోని కెంపెగౌడ బస్‌స్టేషన్‌లో శుక్రవారం ఉదయం ఆరు గంటలకు బెజవాడ వెళ్లే సూపర్ లగ్జరీ బస్సు డ్రైవర్ వద్దకు ఓ వ్యక్తి వచ్చాడు.బ్యాగ్‌లో బట్టలు ఉన్నాయని, విజయవాడలో తన స్నేహితుడు వచ్చి బ్యాగు తీసుకుంటాడని చెప్పారు. అతని ఫోన్ నెంబరు డ్రైవరుకు ఇచ్చాడు.విజయవాడ వచ్చాక, రాత్రి 10.30కు బస్సును గ్యారేజీలో పెట్టి బయటకు వస్తుండగా ఓ యువకుడు వచ్చి బ్యాగ్‌ను తీసుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో టాస్క్‌ఫోర్స్, పటమట పోలీసులు డ్రైవర్‌ను,యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ బ్యాగ్ తనిఖీ చేయగా, ఓ ప్యాంటులో ఎండిఎంఎ డ్రగ్స్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

డ్రైవరు గతంలో ఎప్పుడైనా ఇలా తీసుకొచ్చేసారా అన్న కోణంలో విచారణ జరుపుతున్నారు.పార్శిల్‌ను తీసుకునేందుకు వచ్చిన యువకుడు ఎవరెవరికి సరఫరా చేస్తున్నాడు, ఎవరెవరికి చేరుతోందన్న అంశాలను రాబడుతున్నట్లు తెలుస్తోంది. గత నెలలో ఇటువంటి ఘటన చోటు చేసుకుంది.పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన సతీష్, పాయసం మిక్స్ డబ్బాలో కాకినాడకు 46 కిలో గ్రాములు ఎండిఎంఏను తరలిస్తుండగా విజయవాడ బస్టాండ్‌లో దొరికిపోయాడు. ఇతను బెంగుళూరులో అబ్దుల్ మీషాలహ్,అహ్మద్ అలియాస్ మిషాల్ నుంచి డ్రగ్స్ తీసుకున్నాడు. విజయవాడ డ్రగ్స్ విస్తృతంగా చెలామణిలో ఉంటున్నాయనే అభియోగాల నడుమ ఈ ఘటనలు చోటు చేసుకోవడం సంచలనం సృష్టిస్తోంది.బస్సులు ద్వారా డ్రగ్స్ రవాణా అవుతున్న ఘటనలు తరచు జరుగుతున్నట్లు చెబుతున్నారు.సాధారణంగా ఆర్టీసీ డ్రైవరు కండెక్టర్లు ద్వారా పలువురు వివిధ వస్తువులు పంపిస్తుంటారు.ఆ క్రమంలో డ్రగ్స్ బ్యాగ్‌ను గుర్తించకుండా ఆర్టీసీ సిబ్బంది తీసుకుని ఉంటారని సమాచారం.



# కోతకొస్తున్న వరి ముంచుకొస్తున్న ముసురు
### డెల్టాలో మొదలైన వర్షాలు

**నర్సాపురం - ప్రభాతవార్త:** ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వర్షాలు మొదలయ్యాయి. వాతావరణ శాఖ హెచ్చరించినట్లుగానే శనివారం ఏలూరు జిల్లాలోని ముసునూరు, కైకలూరు, నూజివీడు, ముదినేపల్లి ప్రాంతాల్లో భారీ వర్షం నమోదు కాగా, ముసునూరులో 66 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. మిగతా చోట్ల నాలుగు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కొన్ని చోట్ల దట్టంగా, మరికొన్ని చోట్ల అక్కడక్కడా మబ్బులు కమ్ముకున్నాయి. తీరంలో అక్కడక్కడా చిరుజల్లులు కురవగా తీరప్రాంతం నుంచి మబ్బులు కమ్ముకుంటూ వస్తున్నాయి. పశ్చిమ డెల్టాలో తణుకు, తాడేపల్లిగూడెం, ఉండి ప్రాంతాల్లో ఏప్రిల్ మొదటి పక్షంలో, పోడూరు, యలమంచిలి, ఆచంట, పాలకొల్లు, నర్సాపురం, మొగ ≫2

03-04Pg2exHMNWJQE:Layout 1 4/3/23 12:15 AM Page 1





ఆదివారం డార్జిలింగ్‌లో జి-20 టూరిజం వర్కింగ్ గ్రూపు సమావేశానికి హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తదితరులు

# నేడు సీఎం కీలక భేటీ

వారితో పాటు రెబల్ ఎంఎల్ఎలుగా ఉన్న కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డి,ఆనం రామనారాయణరెడ్డిని పార్టీ నుంచి సిఎం జగన్ సస్పెండ్ చేసారు. ఈ పరిణామాల నడుమ సిఎం జగన్ తాజా సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఎంఎల్సీ ఎన్నికల ఫలితాల నేపధ్యంలో నలుగురు ఎంఎల్ఏలపై సస్పెన్షన్ వర్గులు తీసుకున్న సిఎం జగన్ ఈ అంశంపై బహిరంగ ప్రకటన చేయలేదు.ఈ ఫలితాల తరువాత టిడిపి తమకు 45 ఎంఎల్ఏలు టచ్‌లో ఉన్నారని తరుచు కవ్వింపు వ్యాఖ్యలు చేస్తున్న సిఎం జగన్ ఎటువంటి బహిరంగ కామెంట్ చేయలేదు.ఆయన మనస్సులో ఏముందనే అంశంపై పార్టీ క్యాడర్‌లోను,విపక్షాల నాయకుల్లోను ఒక సంధిగ్ధత నెలకొని వుంది.ఇక ఎంఎల్ఏలు,మంత్రుల సమీక్షా సమావేశాల్లో ఇంతకు ముందు 20 నుంచి 38 మంది ఎంఎల్ఏలు,కొంతమంది మంత్రుల పనితీరును ఆయన తప్పుపట్టారు.ఆ సందర్బంలోనే ఆయన ఆయా నియోజకవర్గాల్లో కొత్తగా సమన్వయ కర్తలను నియమిస్తామని తెలిపారు.పనితీరు మెరుగుపడకుంటే ఆయన మే వరకు గడువు ఇచ్చారు.ఆ క్రమంలో రాష్ట్రంలో తాజా పరిణామాల్లో సిఎం జగన్ మంత్రివర్గంలో మార్పులతో పాటు,చేర్పులు చేస్తారనే కథనాలు విస్తృతంగా ప్రచారం జరుగుతుంది.ఈ అంశానికి సంబంధించి ఆయన ఇప్పటికే మంత్రులు సిదిరి అప్పలరాజు, తానేటి వనితలతో చర్చించినట్లు సమాచారం. వనిత శాఖ మార్పు,సిదిరిని స్వీకరను చేసే,స్వీకర తమ్మినేనికి మంత్రి పదవి ఇస్తారని ప్రచారం జరుగుతుంది.ఇటీవల సిఎంవోకి మంత్రి సిదిరి అప్పలరాజును పిలిపించి సిఎం జగన్ మాట్లాడారు.అదే రోజు సిఎం జగన్‌ను కలుసుకున్నారు.సిదిరి మాత్రం మంత్రి వర్గం మార్పులపై తన వద్ద సమాచారం లేదని, మరో విషయంపై సిఎం జగన్‌తో తనతో మాట్లాడారని మీడియాకు తెలిపారు.విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ,మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మంత్రి వర్గం అంశం సిఎం జగన్ పరిధిలోనిదని స్పష్టం చేసారు. తమకు అటువంటిదేమీ లేదని,ముందస్తు ఎన్నికలు ఊహాగానాలని తెల్చి చెప్పారు. సిఎం జగన్ సోమవారం నిర్వహించే సమావేశంలో మంత్రులు, ఎంఎల్ఎల్లో ఎవరి పనితీరు ఎలా ఉందనే అంశంపై కీలక ప్రస్తావిస్తారంటున్నారు.ఈ సమావేశంలోనే ఆయన అన్ని ఊహాగానాలకు తెరదించే అవకాశం ఉంది.

# ఇక పూర్తి స్థాయిలో 'ఫ్యామిలీ డాక్టర్'

నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు.దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఈ విలేజ్/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు.24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యవసర సమయాల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు.సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడికక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు.వైద్య ఆరోగ్య సేవల విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది కూడా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తే సత్ఫలితాలు సాధించొచ్చన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఆరోగ్యశ్రీ రోగులకు అందుతున్న వైద్యంపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటూండాలన్నారు. పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని చెప్పారు. దీనివల్ల పేద రోగులకు మెరుగైన వైద్యం అందే అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు, సిబ్బంది ఉంటేనే అనుమతులు ఇవ్వాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ కేసులకు చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయా లేదో చూసే వ్యవస్థ ఉండాలని చెప్పారు. ఆడిట్ కూడా ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో జరగాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఇబ్బందులు ఎదురయితే ప్రభుత్వ దృష్టికి రోగులు తీసుకొచ్చేలా మనం టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకొచ్చామని, ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఏ.గతంలో ఎవ్వరికైనా చేయి విరిగితే భయం ఉండేదన్నారు.ఇప్పుడా భయంలేదన్నారు.జగనన్న మాతో ఉన్నాడు.ఆరోగ్యశ్రీ,ఆరోగ్య ఆసరాతో సాయం అందుతుందనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందన్నారు.తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు.కుష్టురోగులకు నెలకు రూ.మూడు వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.,బోదకాలు,పక్షవాతం, గుండె ఆపరేషన్, కిడ్నీ మార్పిడి, తలసేమియా,డయాలసిస్ రోగులకు,హీమోఫీలియా బాధితులకు నెలకు రూ.అయిదు వేలనుంచి రూ.10వేలు ఫించను వాలంటీర్ల ద్వారా పంపిస్తున్నామని తెలిపారు.ఏ క్యాన్సర్ వ్యాధిని పూర్తి స్థాయిలో నియంత్రించే దిశలో రాష్ట్రంలో వైద్యసేవలను విస్తరిస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున్న రోగికి,వైద్యులు సూచించినంత కాలం రోజుకు రూ.225 చొప్పున,నెలకు రూ.ఐదువేలు గరిష్ఠంగా ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తున్నదన్నారు రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసే 16 వైద్యకళాశాలలతో కలిపి మొత్తం 27 మెడికల్ కాలేజీల్లో క్యాన్సర్ నివారణకు రెండేసి చొప్పున లైనాక్ మిషన్ ఉండే విధంగా ఉండేలా బ్లూప్రింట్ సిద్ధం చేయాలన్నారు.వీటితో పాటుగా పార్వతీపురం మన్యం జిల్లాలో వైద్యకళాశాల ఏర్పాటు చేయాలన్నారు.ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా కార్యక్రమాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిటికే వైద్య సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఆరోగ్య శ్రీ కింద ప్రతి నెలా రూ.270కోట్లు వరకు వ్యయం చేస్తున్నామన్నారు.ఆరోగ్య ఆసరా కింద నెలకు కనీసంగా రూ.37కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు, ఆరోగ్యశ్రీ పరిధిలో ఆరోగ్యమిత్రలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో వారికి కేటాయించిన శిబిరాల్లో కచ్చితంగా ఉండి పథకం పరిధిలో నమోదులు సరిగ్గా చేయాలన్నారు.సేవల అందుతున్న తీరు పరిశీలన చేయాలన్నారు.ఆస్పత్రుల్లో జరిగే ఈ ఏ ప్రసవానికైనా తల్లికి రూ.5వేలు ఆరోగ్య ఆసరా కింద ఇస్తామన్నారు.సహజ ప్రసవమైనా,సిజేరియన్నైనా తల్లి సంరక్షణ కోసం ఈ మొత్తం ఇస్తామన్నారు.రక్తహీనత సమస్య ఉన్న యువతులు.బాలింతలకు బి-12 సబ్ లింగ్యువల్ ట్యాబ్‌లెట్లు ఇస్తామన్నారు.ఇందుకు ప్రత్యేక కార్యాచరణను చేపట్టినట్లు మాత్రలను పంపిణీ చేసేందుకు ప్రత్యక్ష ప్రణాళికను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.



ఆదివారం మంగళగిరిలో లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా

# నేటి నుంచి కొత్త జిల్లాల చిరునామాతో ఆధార్‌కార్డులు

**విజయవాడ,ఏప్రిల్2, ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ/వార్డు సచివాలయాల్లో సోమవారం నుంచి కొత్త జిల్లాల చిరునామాతో ఆధార్‌కార్డులను జారీ చేస్తారు. ఇందుకు అనుగుణంగా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడిన తరువాత ఆ చిరునామాతో ఆధార్ జారీ చేయడానికి సాంకేతికంగా పలు ఇబ్బందులు తలెత్తాయి.భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ(యూఐడీఏఐ) సూచించిన ఫార్మాట్‌లో కొత్త ఆధార్‌కార్డుల జారీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా క్యూఆర్‌కోడ్‌తో కూడిన ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని నిర్ణయించారు.ఈ ధృవీకరణ పత్రాలపై సంబంధిత వ్యక్తి ఫోటో,దానిపై గ్రామ,వార్డు రెవెన్యూ అధికారుల సంతకం, సచివాలయం స్టాంప్ ముద్ర వేసి అందజేయనున్నట్లు గ్రామ,వార్డు సచివాలయ శాఖ అధికారులు వెల్లడించారు. ఆధార్ జారీకి ఉద్దేశించిన పోర్టల్‌లో కొత్త జిల్లాల పేర్లను చేర్చినట్లు యూఐడీఏఐ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ పి,సంగీత ఏపి ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డికి లేఖ రాసినట్లు సమాచారం.సచివాలయాలతో పాటు మీ సేవ కేంద్రాల్లోను ఆధార్‌కార్డులు చిరునామా మార్చుకునే అవకాశం కుడా ఉన్నట్లు సమాచారం.

# సంక్షేమ పథకాలు మహిళలకే ఎక్కువ

ళలకు, రైతులకు ఎన్నో హామీలిచ్చి వాటిని నెరవేర్చకుండా డబ్బులు దుర్వినియోగం చేశారని ఆయన విమర్శించారు. మహిళల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రంలో అమలౌతున్న సంక్షేమ పథకాల్లో అధికంగా మహిళలకే మంజూరు చేయడం అందుకు నిదర్శనమన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీ విజయం సాధించేలా మహిళలు రథసారధులుగా నిలవాలని ఆయన కోరారు. ప్రజలకు అందించే సంక్షేమ పథకాల్లో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అమలౌతున్నాయంటే అందుకు కారణం మహిళలేనని 2019లో జగన్‌కు మీరు ఓటు వేసి అధికారం ఇవ్వడం వల్లనే చేయగలుగుతున్నారన్నారు. మేలు చేసే ప్రభుత్వానికి మహిళలంతా మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. అక్కచెల్లెల్లు అండగా ఉంటారని ముఖ్యమంత్రి జగన్ విశ్వసిస్తున్నారని ఆయన నమ్మకాన్ని మహిళలంతా నిలబెట్టాలని ఆయన కోరారు. ప్రతీ అర్హుడకు ప్రభుత్వ పథకం అందేలా ముఖ్యమంత్రి జగన్ ఉద్దేశ్యమని అదే ఆశయంతో పథకాలను అందించడం జరుగుతోందని దీనిని ఓర్వలేని చంద్రబాబునాయుడు లేనిపోని విమర్శనలు చేయడం సిగ్గుచేటన్నారు. సమాజంలో మీరంతా సంతోషంగా జీవించాలన్నదే వైఎస్సార్సీ సిద్ధాంతమని జగన్ అచరించి చూపిస్తున్నారన్నారు. నిరుపేద పిల్లలు ధనవంతుల పిల్లల మాదిరిగానే చదువుకోవాలనే ఉద్దేశ్యంతో అందుకు తగిన సౌకర్యాలు కల్పిస్తూ అమ్మఒడి పథకంతో జగన్ ప్రభుత్వం తల్లి ఖాతాలో పది వేలు జమ చేస్తుందన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటు ప్రభుత్వ పాఠశాలను నాడు నేడు పథకంతో ఆధునీకరణ చేసి విద్యార్థులు భవిష్యత్‌కు ముఖ్యమంత్రి జగన్ బాసటగా నిలిచారన్నారు. అనంతరం 2040 పొదుపు సంఘాల్లో 22122మంది మహిళలకు వైఎస్సార్ అసరా 3వ విడత ద్వారా రూ.18,01,49,506 చెక్కును మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, ఎంపిపి పిన్నింటి రజిని, జెడ్పీటీసీ టొంపల సీతారాం, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# రాహుల్ అప్పీలు

ఎనిమిదేళ్లపాటు ఎన్నికల్లో పోటీచేయకుండా అనర్హుడిగా పరిగణింప బడతారు. బిజెపి ఎమ్మెల్యే, గుజరాత్ మాజీ మంత్రి పూర్ణేష్‌మోడీరాహుల్ కోలార్‌లోచేసిన వ్యాఖ్యలపై సూరత్‌కోర్టులో దావావేసారు. దొంగలందరికీ మోడీ ఇంటిపేరే ఉంటుందేమోనని చేసిన వ్యాఖ్యలు మొత్తం ఒబిసి సమాజాన్ని కించ పరిచారన్న ప్రచారం బిజెపితెరపైకి తెచ్చింది. గాంధీ తరపున వాదించిన న్యాయవాది కోర్టులో తన వాదనలు విని పిస్తూ ఈ కేసులో కోర్టు విచారణ మొదటినుంచి తప్పుల తడకగానే నడిచిందని వాదించారు. రాహుల్‌గాంధీ తన ప్రసంగంలో మోడీని లక్ష్యంగాచేసుకుని రాజకీయ విమర్శలుచేసారే కానీ పూర్ణేష్‌మోడీని కాదని వాదనలు వినిపించారు.

ఇదిలా ఉంటే అనర్హత వేటుపడిన మరుసటిరోజే రాహుల్‌గాంధీ తన నివాసం ఖాళీచేయాలని లోక్‌సభ సెక్రటేరియట్‌నోటీసులు పంపించింది. కాంగ్రెస్‌పార్టీ ఇదంతా బిజెపి కుట్రేనని, అదాని అంశంపై ప్రశ్నిస్తున్న రాహుల్‌ను సైలెంట్ చేయాలన్న కుట్రతోనే ఈకేసునమోదుచేసారని దేశవ్యాప్త ప్రచారానికి తెరతీసింది.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:02/04/23

DAY - SINGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 968915
2nd Prize Rs.7000/- 68333
3rd Prize Rs.3500/-
05328 22902 27737 57449 67511
71194 79234 85426 90914 92320
4th Prize Rs.200/-
0871 3904 4196 4738 6625 6745 6804
7568 8513 9450
5th Prize Rs.100/-
1535 1742 1857 1970 2663 2859 6287
7431 7764 9416
6th Prize Rs.50/-
0240 2284 3255 4282 5381 7309 9295
0550 2294 3391 4292 5405 7344 9421
0599 2388 3408 4380 5455 7454 9496
0777 2444 3429 4384 5820 7714 9506
0941 2467 3460 4557 6120 7791 9570
1123 2477 3583 4575 6209 7912 9678
1231 2509 3704 4774 6407 7992 9710
1382 2604 3727 4899 6607 8012 9721
1487 2679 3820 4987 6686 8156 9945
1922 2771 3821 4997 6748 8169 9958
2035 2858 3853 5140 6802 8170
2097 2876 3891 5148 6812 8500
2149 2937 4082 5191 6819 8533
2203 3190 4112 5277 6975 8819
2281 3209 4176 5278 7002 9052

DAY - KUIL SERIES Dr No:180
1st Prize Rs.100000/- 583271
2nd Prize Rs.7000/- 12478
3rd Prize Rs.3500/-
04301 12957 22505 36343 42124
59332 64963 84557 89175 91581
4th Prize Rs.200/-
0718 1979 3217 3956 4911 4972 5424
5778 8606 8685
5th Prize Rs.100/-
1271 3106 4051 4713 4967 5286 7806
8653 9323 9476
6th Prize Rs.50/-
0127 1524 3476 5130 6539 7775 9405
0197 1664 3965 5202 6690 7778 9445
0250 1779 3981 5272 6834 7798 9659
0275 1868 4227 5378 6896 7808 9660
0476 2069 4231 5432 6899 7964 9694
0507 2091 4354 5587 6945 7999 9697
0820 2231 4439 5746 6988 8120 9718
1073 2238 4445 5974 7182 8184 9809
1083 2324 4581 6042 7507 8232 9895
1107 2379 4704 6082 7591 8413 9913
1116 2457 4731 6083 7637 8445
1302 2566 4741 6114 7642 8809
1347 2675 4876 6193 7649 8907
1350 2941 4920 6284 7727 9006
1495 3214 5125 6504 7738 9092

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:02/04/23

DAY - ROSA SERIES Dr No:180
1st Prize Rs.100000/- 758459
2nd Prize Rs.7000/- 04432
3rd Prize Rs.3500/-
00662 20655 26300 29003 42935
50205 50341 83070 89237 91472
4th Prize Rs.200/-
0682 1833 2624 3232 3462 6488 7016
8561 9016 9938
5th Prize Rs.100/-
0161 2144 2582 2783 4154 5076 5189
5447 6469 9872
6th Prize Rs.50/-
0048 1367 3060 4465 5446 6907 8402
0049 1810 3142 4533 5487 6992 9056
0137 1853 3272 4557 5679 7379 9140
0143 1966 3273 4593 5682 7473 9604
0215 2091 3392 4669 5708 7527 9658
0277 2232 3421 4702 6045 7592 9711
0644 2302 3480 4782 6075 7620 9806
0703 2486 3548 4790 6140 7705 9812
0712 2545 3556 4823 6253 7759 9933
0750 2720 3644 4884 6314 7988 9947
1081 2822 3991 4925 6329 8015
1126 2915 3996 5166 6340 8038
1133 2945 4132 5235 6703 8135
1239 2970 4232 5237 6736 8383
1243 3012 4239 5398 6799 8397

DAY - DEAR SERIES Dr No:180
1st Prize Rs.100000/- 378864
2nd Prize Rs.7000/- 88842
3rd Prize Rs.3500/-
13364 25912 40187 47853 59655
69659 74767 79135 83445 95087
4th Prize Rs.200/-
1217 4480 4573 5086 5473 6400 6496
6727 6976 8702
5th Prize Rs.100/-
0870 1189 2786 3537 4503 4842 6333
6696 7224 9525
6th Prize Rs.50/-
0018 1851 3673 4742 6131 7443 8943
0146 1896 3688 4958 6310 7625 9033
0297 2102 3968 4965 6544 7696 9237
0310 2251 3982 4975 6665 7730 9266
0454 2291 4071 5054 6736 7731 9333
0531 2333 4102 5084 6780 7803 9397
0690 2459 4104 5199 6844 8029 9605
0816 2607 4230 5254 7049 8125 9611
0823 2710 4285 5262 7092 8241 9759
0947 2835 4370 5397 7118 8549 9843
1227 2902 4406 5496 7342 8581
1445 3202 4454 5636 7352 8610
1585 3349 4467 5751 7365 8756
1794 3375 4694 5820 7389 8852
1830 3618 4727 5829 7408 8877

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:02/04/23

DAY - THANGAM SERIES Dr No:180
1st Prize Rs.100000/- 283938
2nd Prize Rs.7000/- 35846
3rd Prize Rs.3500/-
08107 39464 48461 58218 58338
62216 88354 91319 91449 97024
4th Prize Rs.200/-
1304 2423 4091 6259 6948 7490 8235
8694 8878 9732
5th Prize Rs.100/-
1341 2474 2763 4699 4741 4809 5182
7355 8239 8734
6th Prize Rs.50/-
0073 1392 2717 5011 6071 7785 9285
0112 1419 2820 5098 6171 7932 9298
0240 1613 3106 5195 6337 8046 9576
0320 1767 3144 5198 6407 8196 9646
0359 1786 3316 5211 6477 8220 9828
0425 1854 3536 5245 6586 8477 9840
0453 1934 3583 5318 6953 8701 9894
0597 1944 3776 5413 6980 8720 9928
0697 2022 3823 5449 7000 8835 9954
0799 2128 4153 5577 7195 8840 9960
0976 2129 4193 5601 7249 8940
1038 2253 4209 5764 7313 8986
1108 2353 4408 5840 7501 9069
1128 2434 4529 5900 7547 9129
1288 2597 4810 5976 7765 9228

DAY - VAIRAM SERIES Dr No:39
1st Prize Rs.50000/- 864392
2nd Prize Rs.7000/- 14420
3rd Prize Rs.3500/-
05079 09046 12231 18240 24842
30100 47289 60172 70392 75166
4th Prize Rs.200/-
1506 4615 4687 6685 6948 6982 7225
7290 7717 7830
5th Prize Rs.100/-
0658 0725 1850 2594 2981 3050 5181
5894 8182 9416
6th Prize Rs.50/-
0045 1560 3024 4588 6557 7577 9296
0081 1575 3100 4722 6636 7641 9359
0104 1586 3161 4892 6721 7655 9417
0147 1746 3235 5056 6738 7685 9501
0370 1786 3258 5141 6815 7686 9562
0546 1804 3426 5287 6891 7773 9607
0561 1900 3483 5351 6957 7950 9778
0664 1953 3768 5372 7011 7983 9783
0733 2088 3840 5563 7026 8165 9785
1061 2386 3845 5859 7037 8253 9844
1105 2404 3965 5985 7099 8466
1140 2424 4098 6255 7100 8705
1347 2498 4172 6335 7191 8855
1499 2787 4377 6357 7216 9095
1520 2803 4527 6460 7287 9191

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:02/04/23

DAY - NALLANERAM SERIES Dr No:180
1st Prize Rs.50000/- 641927
2nd Prize Rs.7000/- 55796
3rd Prize Rs.3500/-
17804 24949 37108 44838 64760
65517 66494 74352 83828 98834
4th Prize Rs.200/-
0747 3768 4879 5305 5820 6219 6370
8801 9620 9850
5th Prize Rs.100/-
0939 2675 3865 4905 5070 5130 8259
8975 9004 9788
6th Prize Rs.50/-
0016 1256 2918 4331 5687 7579 8751
0264 1447 2974 4333 5725 7609 8788
0354 1552 3006 4403 5763 7644 8793
0411 1764 3150 4529 5842 7819 8929
0421 1849 3386 4642 5871 7843 8995
0434 1992 3458 4708 5905 8009 9035
0624 2068 3728 4982 6189 8034 9113
0652 2075 3795 5227 6345 8231 9365
0715 2164 3809 5242 6511 8255 9609
0782 2224 3866 5316 6597 8279 9721
0936 2319 3869 5381 6964 8342
0971 2370 3906 5446 7129 8356
1065 2584 4017 5506 7168 8487
1122 2671 4050 5553 7251 8561
1195 2878 4300 5599 7445 8613

DAY - MANI SERIES Dr No:39
1st Prize Rs.50000/- 393815
2nd Prize Rs.7000/- 25838
3rd Prize Rs.3500/-
09768 23420 30227 43997 47305
50051 50896 52900 77667 81061
4th Prize Rs.200/-
1740 1809 2045 2057 2438 3195 7215
7670 8119 8286
5th Prize Rs.100/-
0635 1315 1660 5980 6515 7008 8058
9085 9532 9924
6th Prize Rs.50/-
0021 2013 3596 4461 6010 7015 8394
0049 2052 3942 4554 6031 7022 8685
0117 2245 3964 4714 6057 7079 8694
0163 2248 4148 4908 6161 7152 8828
0204 2312 4178 4941 6231 7188 9113
0371 2633 4242 5080 6335 7480 9217
0436 2727 4254 5295 6336 7754 9337
0440 2746 4262 5304 6584 7867 9430
0735 2843 4341 5376 6653 7922 9649
0796 2896 4348 5440 6747 7950 9797
0810 3074 4357 5525 6810 8013
0906 3320 4364 5600 6834 8109
1067 3362 4380 5607 6879 8191
1778 3365 4426 5916 6930 8289
1814 3453 4436 5958 7012 8388

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:02/04/23

DAY - KUMARAN SERIES Dr No:180
1st Prize Rs.50000/- 934258
2nd Prize Rs.7000/- 55443
3rd Prize Rs.3500/-
04245 13664 43649 53490 57594
57596 58036 66094 70984 99431
4th Prize Rs.200/-
0193 0980 1070 2201 3411 3890 6847
7395 8893 8968
5th Prize Rs.100/-
1736 2070 3358 3579 3650 5868 5923
6620 7767 9338
6th Prize Rs.50/-
0095 0825 2803 4108 5824 7157 8757
0133 0846 2856 4134 5828 7546 8763
0237 0959 2971 4188 5836 7614 8801
0307 1092 3179 4516 5882 7688 8908
0323 1107 3249 4580 6160 7717 8913
0479 1152 3446 4702 6179 8068 8944
0484 1157 3482 4825 6385 8085 9033
0538 1550 3648 4833 6464 8289 9495
0555 2153 3706 5285 6502 8322 9902
0602 2168 3743 5331 6515 8336 9931
0617 2331 3746 5359 6569 8342
0652 2342 3747 5437 6633 8348
0733 2475 3825 5570 6647 8383
0775 2625 4018 5604 6760 8588
0780 2794 4065 5668 6853 8724

DAY - VISHNU SERIES Dr No:180
1st Prize Rs.50000/- 468976
2nd Prize Rs.7000/- 38491
3rd Prize Rs.3500/-
13712 19945 34206 34718 53180
58073 64190 66415 85894 99583
4th Prize Rs.200/-
2084 2301 3995 4699 5526 6143 7580
8841 9205 9937
5th Prize Rs.100/-
1556 2196 2343 3229 4475 5183 5661
5949 7405 9262
6th Prize Rs.50/-
0002 1187 2384 4174 5664 7261 9181
0025 1199 2494 4235 5736 7315 9203
0092 1213 2599 4490 5899 7522 9284
0207 1284 2995 4722 5900 7548 9373
0268 1417 2998 4858 6196 7769 9492
0333 1437 3128 4871 6225 7904 9550
0514 1692 3130 4874 6241 7932 9598
0543 1762 3151 4940 6301 8412 9687
0673 1830 3383 5053 6361 8561 9873
0688 1836 3713 5245 6431 8847 9970
0695 1923 3781 5319 6540 8857
0803 1980 3861 5489 6754 8876
0888 2179 3863 5498 6946 9036
1039 2245 3901 5556 7009 9158
1109 2352 3908 5615 7123 9165

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:02/04/23

SWARNALAXMI SERIES Dr No:180
1st Prize Rs.50000/- 258354
2nd Prize Rs.7000/- 96458
3rd Prize Rs.3500/-
15764 24784 32423 45895 53798
56088 64409 74261 80943 89456
4th Prize Rs.200/-
0122 1309 1813 3738 6121 6588 6668
7110 8040 9311
5th Prize Rs.100/-
1857 3234 4589 4794 4847 4861 6884
7665 9155 9182
6th Prize Rs.50/-
0149 1376 3312 5264 6361 7859 9161
0209 1514 3399 5291 6480 7924 9295
0297 1525 3455 5293 6652 8114 9416
0385 1910 3470 5388 6849 8139 9429
0455 2040 3617 5510 6854 8272 9499
0628 2059 3818 5580 6858 8552 9646
0660 2090 4045 5590 7086 8593 9787
0695 2349 4331 5660 7095 8689 9829
0713 2475 4459 5726 7115 8710 9909
0783 2514 4547 5838 7137 8867 9973
0900 2740 4606 6057 7219 8877
1155 3034 4711 6089 7353 8884
1165 3155 4833 6108 7392 8975
1338 3196 5001 6155 7491 9002
1343 3231 5192 6233 7624 9041

DAY - LION SERIES Dr No:39
1st Prize Rs.50000/- 824179
2nd Prize Rs.7000/- 48947
3rd Prize Rs.3500/-
13645 28528 31568 42268 51321
67752 72383 84507 96504 98535
4th Prize Rs.200/-
1043 1489 1558 3438 5340 5351 5841
6641 6804 9391
5th Prize Rs.100/-
0496 4258 5591 5864 7232 7672 8027
8460 8465 8512
6th Prize Rs.50/-
0082 1256 2670 3932 6547 7596 8992
0139 1259 2839 4017 6711 7769 9092
0141 1290 2946 4397 6725 7835 9110
0321 1292 3221 4494 6729 7876 9420
0360 1394 3238 4533 6805 7892 9512
0471 1508 3286 4545 6851 7978 9680
0579 1581 3330 4734 6866 8053 9743
0607 1610 3401 4748 7033 8159 9892
0740 1664 3564 4900 7071 8227 9918
0888 1668 3576 5234 7166 8327 9922
0905 2032 3638 5437 7261 8411
0934 2307 3646 6042 7271 8470
1107 2332 3753 6162 7293 8894
1148 2407 3754 6342 7433 8896
1229 2568 3879 6479 7465 8945

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు

నియమించారు. పరీక్షా కేంద్రాల వద్ద నో మొబైల్ జోన్‌గా ప్రకటించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్దులకు అందుబాటులో మంచినీటి సదుపాయం వుంటుంది. ప్రతి కేంద్రంలో ఆరోగ్య కార్యకర్త అందుబాటులో ఉంటారు.ఇక విద్యార్దులు సెల్‌ఫోన్, స్మార్ట్ పరికరాలు మొదలైనవి ఇన్విజిలేటర్లు కుడా తీసుకుని రాకూడదన్నారు. పరీక్షలు జరిగే రోజున పరీక్షా కేంద్రాలు నిర్వహించే పాఠశాలలకి సెలవు ఉంటుంది.పరీక్షల నిర్వహణకి 800ల స్క్వాడ్‌లు ఏర్పాటు చేసారు,అంతేకాకుండా పరీక్షా కేంద్రాల పరిధిలో తనిఖీలుంటాయి.

# వైఎస్సార్సీలో అంతర్మథనం!

కీలక నేతలతో సిఎం జగన్ సమావేశమై పార్టీ పటిష్టత కోసం నేతలకు దిశానిర్దేశం చేయనునట్లు సమాచారం. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీ మరల అధికారంలోకి రావాలంటే పార్టీ అధినేత, సిఎం జగన్ రంగంలోకి దిగి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు నియోజకవర్గ ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలతో స్వయంగా మాట్లాడటం, అసంతృప్తులను బుజ్జగించటంతో పాటు ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ నిత్యం ప్రజల్లో ఉండే విధంగా సిఎం జగన్ ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఇస్రో హెలికాప్టర్ ప్రయోగం సక్సెస్

ల్యాండింగ్ మిషన్ (ఆర్ఎల్‌వీఎల్‌ఇఎక్స్) మిషన్‌ని చిత్రదుర్గలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఎటిఆర్)లో నిర్వహించారు. భారత వైమానిక దళానికి చెందిన చినూక్ హెలికాప్టర్ ద్వారా ఉదయం 7.10 గంటలకు ఆర్ఎల్‌వి టేకాఫ్ అయ్యింది. 4.5 కిలోమీటర్ల ఎత్తుకు ఎగిరిన తర్వాత కంప్యూటర్ కమాండ్ ఆధారంగా ముందుగా నిర్ణయించిన పిల్‌బాక్స్ పారామీటర్లను వినియోగించి ఆర్ఎల్‌వి గాలి నుంచి క్షేమంగా ల్యాండ్ అయ్యింది. ఆర్ఎల్‌వి దిగే సమయాన ప్రాంతం, వేగం, ఎత్తు వంటి వాటిని సరి చూసుకున్నారు.

**నవంబర్‌లోనే జరగాల్సిన ప్రయోగం**

వాస్తవానికి ఈ ప్రయోగం గత ఏడాది నవంబర్‌లో నిర్వహించడానికి ఇస్రో శాస్త్రవేత్తలు సంసిద్ధమయ్యారు. అయితే వివిధ కారణాలతో ఎప్పటికప్పుడు ఇది వాయిదా పడింది. ఒకసారి ప్రయోగించిన రాకెట్‌లోని పరికరాలు సేకరించి మళ్లీ మరో రాకెట్ తయారు చేసుకోవడానికి ఇటువంటి ఆర్ఎల్‌వి ప్రయోగాలు ఉపయోగపడతాయని శాస్త్రవేత్తల నమ్మకం. దీనిద్వారా రాకెట్ల తయారీలో ఖర్చు తగ్గించుకోవడం, సమయం వృధా కాకుండా ఉండటం వల్ల ఇస్రోకు మేలవుతుందని అంచనా వేశారు. 2016లోనే శ్రీహరికోట నుంచి ఆర్ఎల్‌విటిడి పేరుతో ఒక ప్రయోగం విజయవంతంగా నిర్వహించారు. అప్పట్లో ఆ పరికరం క్షేమంగా సముద్రంలో పడిన తర్వాత షిప్‌ల ద్వారా భూమికి చేరవేశారు. ఇప్పుడు ఏకంగా హెలికాప్టర్ ద్వారా ఆకాశంలోకి పంపించి అక్కడి నుంచి రన్‌వే ల్యాండింగ్ నిర్వహించారు. హెలికాప్టర్, ఆర్ఎల్‌వి పరికరం, రన్‌వే ఏర్పాటు, పారాచూట్ల సేకరణ వంటి కార్యక్రమాలను సిద్ధం చేసుకొని వాతావరణాన్ని అంచనా వేసి ఆదివారం ఈ ప్రయోగం చేపట్టారు. ఈ హెలికాప్టర్ ప్రయోగంలో ఎటువంటి కదుపులు లేకుండా, పేలకుండా భద్రంగా దిగిన కారణంగా ఇది విజయవంతమైనట్లు ప్రకటించారు. ఇండియన్ స్పేస్ షటిల్‌గా కూడా శాస్త్రవేత్తలు ఈ ప్రయోగాన్ని అభివర్ణిస్తున్నారు. భవిష్యత్‌లో మానవ సహిత ప్రయోగాలకు సైతం ఇటువంటి పరికరాల అవసరం ఉందని, అంతరిక్షం నుంచి మనుషులను క్షేమంగా కిందికి తీసుకురావడానికి ఉపయోగపడుతుందని చెప్తున్నారు.

ఈ హెలికాప్టర్ ప్రయోగంపై షార్ శాస్త్రవేత్తలు ఆసక్తి కనబరిచారు. పునర్వినియోగ రాకెట్ల పరిశోధనలు షార్ నుంచి గతంలో ఎన్నో జరిగి ఉన్నాయి. గత 20 ఏళ్లుగా ఇస్రో శాస్త్రవేత్తలు వీటి మీద దృష్టి కేంద్రీకరించి ఉన్నారు. ఈ ప్రయోగాత్మక పరికరం చాలా చక్కగా విజయవంతంగా జరిగినట్లు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రకటించారు. అన్నీ నిర్దేశించిన విధంగా ప్రయోగం విజయవంతం చేశామన్నారు. ఇటువంటివి కొనసాగించే అవకాశాన్ని కూడా ఆయన చెప్పారు. మనకు సొంత రీయూజబుల్ రాకెట్ తయారయ్యే రోజు ఎంతోకాలంలో లేదని ఆయన అంటూ, ఇందుకు కష్టపడిన శాస్త్రవేత్తల బృందాన్ని అభినందించారు.

# ముంచుకొస్తున్న ముసురు

ల్బూరు మండలాల్లో ఏప్రిల్ రెండో పక్షంలో వరి కోతకు వస్తుంది. ఆదివారం మధ్యాహ్నం నుంచి ఈదురు గాలులు మొదలవ్వడం కొన్ని చోట్ల వరి నేల మీద పడటం మొదలైంది. వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల వరి కోతలు అయ్యే వరకు రైతుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. డెల్టాలో గత ఏడాది సార్వా వరదల కారణంగా దాదాపు ఆరు మండలాల్లో నూరు శాతం లేకుండాపోయింది. కొన్ని మండలాల్లో పాక్షికంగా ఉండగా, మిగతా చోట్ల పంట పండినా లాభం లేకుండాపోయింది. చివరకు దాళ్వా పంటపై పూర్తి ఆశలు పెట్టుకొని అప్పులు చేసి సాగు చేస్తే అకాల వర్షాలు రైతుకు శాపంగా మారాయి. మార్చి రెండో పక్షంలో కురిసిన వర్షంతో తెగుళ్ల పెరగగా, ఇప్పుడు కురుస్తున్న వర్షాలతో మొత్తం పంట ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు ఏప్రిల్ మొదటి వారంలో భారీ వర్ష సూచన చెబుతున్నారు. దీనికి తోడు ఏప్రిల్ రెండో పక్షంలో తుపాను ఉందని ఇప్పటికే సమాచారాన్ని అందించారు. ఒకవైపు వరి, మరో వైపు ఉద్యాన పంటలకు అకాల వర్షాలు చాలా నష్టాన్ని తెచ్చిపెడుతున్నాయి. ఏజెన్సీలో మొక్కజొన్న, పొగాకు పంటలకు నష్టం వాటిల్లగా నూజివీడు, భీమవరం, నర్సాపురం మండలాల్లో మామిడి తోటలకు తీరని నష్టం వాటిల్లింది. సీజన్‌లో పచ్చళ్లకు మామిడి పండ్లకు కూడా కొరత ఏర్పడుతుందని భావిస్తున్నారు. జీడి తోటలకు వర్షం చేటు కలిగించింది. పలు మండలాల్లో అరటి తోటలకు నష్టం ఏర్పడింది. వర్షాలు వదలకపోతే వానాకాలం ముందే వచ్చిందా? అనే అనుమానాన్ని, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, వరి ధాన్యం మిల్లర్లకు పంపేందుకు కోటికి పైగా గన్నీ బ్యాగ్‌లు సిద్ధం చేస్తున్నారు. డెల్టాలో 13 లక్షలకు పైగా మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని మార్కెట్ చేయాల్సి ఉంది. రైతుల్లో ప్రభుత్వం ఏ మేరకు ధాన్యం కొంటుంది ? ఆ డబ్బులు ఎప్పటికి ఖాతాలో పడతాయి ? అనే భయం గుండెల్లో నెలకొనగా మరో వైపు పిడుగులతో కూడిన వర్షాలతో అసలు ధాన్యాన్ని గట్టుకు తేగలమా ? అనే ఆందోళన రోజు రోజుకు పెరుగుతుంది. సాగు ముందు నుంచి కూడా చాలా సమస్యలతో ఇంత వరకు వచ్చింది. పంట చేతికొచ్చే సమయంలో మబ్బులు కమ్ముకొస్తున్నాయి.

## వారం - వర్జ్యం

**3-4-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి రేవతి
త్రయోదశి పూర్తి; మఖ ఉ.07-03
వర్జ్యం సా.03-49 ల 05-34
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాభివృద్ధి ఆశాజనకం. విహార యాత్రలు చేస్తారు.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. కుటుంబ సౌఖ్యం.

**మిథునం:** సామాన్యంగా ఉంటుంది. మానసిక అలసటకు లోనవుతారు.

**కర్కాటకం:** వ్యాపారులకు నిరాశాజనకంగా గడుస్తుంది. మానసిక భయం.

**సింహం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** నూతన వస్తువులు కొనుగోలు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**వృశ్చికం:** వృత్తి ఉద్యోగస్తులకు లాభం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** బంధువులను కలుసుకుంటారు. కుటుంబ సౌఖ్యం. ఉద్యోగం లభిస్తుంది.

**మకరం:** రుణాలు చేస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కుంభం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మీనం:** రుణాలు చేయాల్సి వస్తుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

03-04Pg3exHMNWJQE:Layout 1 4/3/23 12:16 AM Page 1



# అరసవిల్లి చేరుకున్న అమరావతి రైతుల పాదయాత్ర



## సూర్యభగవానునికి మొక్కులు తీర్చుకున్న రైతులు

### వైఎస్‌జగన్ మొండివైఖరి విడనాడాలంటూ నినాదాలు

### బ్రహ్మరథం పట్టిన జిల్లా టిడిపి శ్రేణులు, అభిమానులు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** రాష్ట్ర వికేంద్రీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన అమరావతి రైతుల పాదయాత్ర శ్రీకాకుళం జిల్లా అరసవిల్లి చేరుకుంది. ఆదివారం అమరావతి రైతులు పాదయాత్రగా రథంతో వచ్చి అరసవల్లి సూర్యభగవానుని దర్శించుకుని రైతు కుటుంబాలు, మహిళలు తమ మొక్కులు తీర్చుకున్నారు. జై అమరావతి, జైజై అమరావతి అంటూ సూర్యనారాయణ స్వామి దేవాలయం ఎదుట నినదించి తమ గోడును స్వామివారికి చెప్పుకున్నారు. ఏకైక రాజధాని అమరావతి లక్ష్యంగా గత ఏడాది సెప్టెంబర్ ఒకటిన అమరావతి నుండి అరసవిల్లి వరకు రైతుల మహాపాదయాత్రను ప్రారంభించిన సంగతి విదితమే. అనివార్య కారణాలవల్ల గత ఏడాది అక్టోబర్ 23న పాదయాత్ర నిలిచిపోయింది. తాజాగా శుక్రవారం నుండి పాదయాత్రను ప్రారంభించి శనివారం సాయంత్రానికి అరసవల్లి చేరుకున్నారు. ఆదివారం స్వామి వారిని రైతులంతా దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. పాదయాత్రగా వచ్చిన అమరావతి రైతులకు శ్రీకాకుళం జిల్లా టిడిపి శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున బ్రహ్మరథం పడుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైతాంగం మాట్లాడుతూ దాదాపు 1202 రోజులు కావస్తుందని మొదటి పాద యాత్రగా తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకుంటే హైకోర్టు న్యాయస్థానం ద్వారా దేవుని తీర్పు రావడం తమకు కాస్త ఊరట కలిగిందని రైతులు చెబుతున్నారు. అయినా కోర్టు తీర్పును కూడా గౌరవించకుండా అమరావతిని రాజధాని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాలం వెళ్లబుచ్చడం అన్యాయమన్నారు. తాము తలపెట్టిన పాదయాత్ర రామచంద్రాపురం వద్ద అడ్డుకట్ట పడిందని, ప్రభుత్వ వ్యతిరేక చర్యలతో రైతులపైన, తమకు మద్దతు తెలిపిన వారిపైన దాడులు జరిపించిన కారణంగా పాదయాత్ర నిలిచిపోయిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు తమకు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఇక్కడి నాయకులు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికీ జరుగుతోందన్నారు. అయినా తమ గోడును విన్నవించుకుని ఏకైక రాజధాని అమరావతి వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపేందుకే తాము ఈ పాద యాత్ర చేసినట్టు రైతులు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వికేంద్రీకరణకు వ్యతిరేకంగా తాము చేస్తున్న ఈ పాదయాత్రద్వారా ఈ ప్రభుత్వాన్ని గద్దెదింపడమే లక్ష్యంగా తాము ఉన్నామన్నారు. 2019 డిసెంబర్ 18వ తేదీన అమరావతికి చెందిన సుమారు 29 గ్రామాల ప్రజలు ఈ పాదయాత్రను ప్రారంభించారు. అన్ని ప్రాంతాల వారు, అన్ని సంఘాల వారి మద్దతుతో తమ డిమాండ్లతో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అనేక అవరోధాలు ఎదుర్కొని ముందుకు సాగారు. గతంలో న్యాయస్థానం నుండి దేవస్థానం వరకు పాదయాత్రను చేసి తిరుపతి పాదయాత్రను సఫలం చేశారు. మరింత ప్రజల్లోకి తీసుకువెళ్లే భాగంగా అమరావతి నుండి అరసవల్లి వరకు మరలా పాదయాత్రతో పాటు రధాన్ని కూడా నడపసాగారు. ఎలాగైనా ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు, అవరోధాలుచేసినా రధాన్ని అరసవల్లి వరకు నడిపి పాదయాత్రను సాగించాలని ముందుకు వచ్చిన వారికి అడుగడుగునా అవరోధాలు ఏర్పడ్డాయి. అప్పట్లో తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం ఘటన ద్వారా మరలా కోర్టు ఇచ్చిన తీర్పును శిరసావహించి పాదయాత్రను నిలుపుదల చేశారు. మరలా తమ మొక్కులు తీర్చుకునేందుకు శ్రీకాకుళం జిల్లాకు వచ్చి అరసవల్లి సూర్యనారాయణ స్వామికి తమ మొక్కులు తీర్చుకుని ఇప్పటికైనా ముఖ్యమంత్రి మనసు మారాలని, ఆ సూర్యభగవానుడు మార్చాలని మొక్కుకున్నారు.

న్యాయం తమవైపే వుందని ఎప్పకైనా అమరావతి ఏకైక రాజధానిగా నిలుస్తుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం విచ్చేసిన అమరావతి రైతులకు అనువనువునా అనూహ్య స్పందన లభించింది. ముఖ్యంగా రాజధానికి భూములు ఇచ్చిన రైతాంగానికి జేజేలు పలికారు. శ్రీకాకుళం నియోజకవర్గం టిడిపి యువనాయకుడు, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గొండు శంకర్‌తో పాటు జిల్లా టిడిపి నాయకులు, అభిమానులు పెద్దఎత్తున స్వాగతం పలికి సంఘీభావం వ్యక్తం చేశారు. అలాగే పాలకొండకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు చౌదరినాయుడు రచించిన అమరావతి కవితల పుస్తకాన్ని వారి సమక్షంలో అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానం వద్ద విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉమ్మడి శ్రీకాకుళం కార్యదర్శి బుడితి అప్పల నాయుడు, పాలవలస రామినాయుడు, వండాన కూర్మారావులతో పాటు పలువురు టిడిపి నాయకులు, దాదాపు 200 మంది అమరావతి రైతులు పాల్గొన్నారు.



కోదండరామాలయాన్ని పరిశీలిస్తున్న అధికారులు

### ఏప్రిల్ 5 న ఒంటిమిట్ట కోదండరాముని

# కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు

### ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం

**ఒంటిమిట్ట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ఒంటిమిట్ట కోదండరామాలయం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లోభాగంగా ఏప్రిల్ 5న జరగనున్న సీతారాముల కాల్యాణానికి జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టామని టిటిడి ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన జిల్లా కలెక్టర్ విజయరామరాజు, రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డితో కలిసి ఏర్పట్లు ను పరిశీలించారు. విభాగాల వారిగా జరుగుతున్న ఏర్పాట్లు పై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణం రోజున ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి ప్రభుత్వం తరుపున ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. కల్యాణ వేదిక వద్ద భక్తులకు గ్యాలరీల్లోకి ప్రవేశంచే ముందే ముత్యంతో కూడిన పసుపు కుంకుమ అన్నప్రసాదం ప్యాకెట్ ఆందిస్తామని, భక్తులు ఎలాంటి తోందరపాటు లేకుండా వీటిని స్వీకరించి సంతృప్తికరంగా కల్యాణాన్ని వీక్షించాలన్నారు. భక్తుల కోసం తగినన్ని మజ్జిగ ప్యాకెట్ల తాగునీరు ఆందుబాటులో ఉంచుతామన్నారు. జిల్లా కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ కల్యాణం రోజున పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు వచ్చే ఆవకాశం ఉన్నందున ఆన్ని రకాల ఏర్పాట్లును ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలాన్నారు. రాముల వారి కాల్యాణాత్సోవాన్ని తిలకించేందుకు కల్యాణ వేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇన్‌చార్జిగా నియమించామని, వారందరూ తమకు ఆప్పగించిన విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించాలన్నారు.

కడప, రాజంపేట వైపు నుంచేఆర్టీసీ బస్సులకు పార్కింగ్ ఆలాగే ఇతర జిల్లా నుంచిఎన్ని బస్సులు వస్తున్నయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకొని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్టీసీ ఆదికారులను ఆదేశించారు. పార్కింగ్ స్థలం నుంచి కల్యాణ వేదికవద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పటు చేయాలన్నారు. స్వామివారి కల్యాణం ముగిసిన తరువాత భక్తులు తమ గమ్యస్థానాలకు వెళ్లెందుకు వీలుగా తగినన్ని బస్సులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన ఆన్ని రకాల మౌలిక కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలాన్నరు. భద్రతా ఏర్పట్లు శానిటేన్ తాత్కాలిక మరుగుదొడ్డు తాగునీరు భక్తులకు ఆన్న ప్రసాదాలు విద్యుత్ సరఫరా ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యాం సూయిక బోర్డులు కంట్రోల్ రూం ఏర్పట్లు సిసి కెమెరాలు ఆగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది,108 సిబ్బంది ఆత్యవసరమందులు వైద్య ఆరోగ్య సిబ్బంది,తాత్కాలిక మెడికల్‌క్యాంపులు ఆక్కడక్కడ హెల్ప్ డెస ్కలు మొదలైన ఆన్ని ఆంశాలను ఎలాంటి కోరత లేకుండా చేయాలని సింబందిత ఆదికారులను ఆదేశించారు. ఆంతకు ముందుగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబందించిన ఆలయ పరిపాలన భవనం వద్ద గత వి శ్రాంతి భవనం,ఆలయ పరిసరా ప్రాంతాలు కాల్యాన వేదిక వద్ద చేపట్టిన ఏర్పాట్లు వారు పరిశీలించారు.

ఈ కార్యక్రమంలోజెసి సాయికాంత్ వర్మ,టిటిడి జెఈవో వీరబ్రహ్మం,ట్రైనీ కలెక్టర్ రాహుల్‌మీనా, డిఆర్‌ఓ గంగాధర్‌గౌడ్,ఆర్డీవోలు ధర్మచంద్రారెడ్డి, వెంకటరమణ, డ్వామా పిపడి యదుభూషన్‌రెడ్డి, ఆదనరసు ఎస్పీ కృష్ణారావు,డియస్‌పి వెంకటశివారెడ్డి, సమగ్రశిక్ష ఏపిసి ప్రబాకర్‌రెడ్డి,డిఎంహెచ్‌ఓ నాగరాజు, సమాచార శాఖ ఏడి వేణుగోపాల్‌రెడ్డి, ఒంటిమిట్ట ఎంపిపి గడ్డంజనార్ధన్‌రెడ్డి, టిటిడి పిఆర్‌ఓ రవి,డిపిఓ ప్రబాకర్‌రెడ్డి,జెడ్ సిఈవో సుదాకర్‌రెడ్డి, పంచాయితీ రాజ్ ఎస్‌ఈ శ్రీనావాసరెడ్డి,ఆర్టీసీ ఆర్‌ఎం గోపాల్‌రెడ్డి,నోడల్ ఆదికారులు, తదితరులు పాల్గొన్నారు.




## పలు నియోజకవర్గాల్లో టిడిపికి అభ్యర్థులే లేరు

### మాజీ మంత్రి పేర్ని నాని

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్త,ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని అనేక నియోజకవరా ్గల్లో పోటీ అభ్యర్దులను పెట్టలేని స్దితిలో తెలుగుదేశం పార్టీ ఉందని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) వ్యాఖ్యానించారు.175 నియోజకవర్గాలో తమ పార్టీని ఓడిస్తామని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అంటున్నారన్నారు. అంత దమ్ము ఆయనకు ఉందా? అని ప్రశ్నించారు. 10పార్టీలను కలుపుకుంటేగాని ఎన్నికల్లో పోటీచేసే దైర్యం చంద్రబాబుకు లేదని విమర్శించారు.వైనాట్ పులివెందుల అంటున్న చంద్రబాబు దైర్యం ఉంటే ఆయన అక్కడ పోటీ చేయాలన్నారు.లేదంటే ఆయన దత్తపుత్రుడిని పెట్టాలని సవాల్ చేసారు.ఆదివారం మీడియాతో మాట్లాడిన పేర్నినాని పవన్‌తో కలిసి సినిమా డైలాగులు కొట్టడంకాదని ఉత్తర కుమార ప్రగల్బాలు పలకడం చంద్రబాబు మానుకోవాలన్నారు.సిపిఐ తీరు చూసి అసలైన కమ్యూనిస్టులు తల్లడిల్లుతున్నారని తెలిపారు.సిపిఐ నారాయణ,రామకృష్ణ ఎందుకు చంద్రబాబు కోసం ఆరాటపడుతున్నారో అర్దంగాని పరిస్దితి అన్నారు.ఎన్ని పార్టీలను కలుపుకొని పోయినా, తలకిందులుగా తపస్సు చేసినా చంద్రబాబు అధికారంలోకి రారని స్పష్టం చేసారు.

# కొత్త బడ్జెట్‌లోనూ ఊసేలేని 'బాలాజీ రిజర్వాయర్'!

**ప్రభాతవార్త ప్రతినిధి, తిరుమల:** కలియుగ ప్రత్యక్షదైం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం రోజూ తిరుమలకు విచ్చేస్తున్న లక్షమంది భక్తులకు తాగునీటి సరఫరా కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిపాదించిన "బాలాజీ రిజర్వాయర్"కు ఈఏడాది బడ్జెట్‌లోనూ కేటాయింపులు ఊసే లేకపోవడం విశేషం. గత నాలుగుసంవత్సరాలుగా దేవదేవుని కరుణాకటాక్షాలతో పుష్కలంగా వర్షాలు కురిసి తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలకు వరదనీరు చేరింది. దీంతో ఏడాదివరకు తాగునీటి సమస్య ఎదురుకాదు. ఈ నేపథ్యంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి టిటిడి ప్రతిపాదించిన బాలాజీ రిజర్వాయర్ పనులకోసం నిధులు 2023-24 వార్షిక బడ్జెట్‌లోనూ కేటాయించకపోడంతో ఈ రిజర్వాయర్ ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నచందంగా తయారైంది. దప్పికవేసినప్పుడే మంచినీటి బావిని తవ్వుతారా!అనే ప్రశ్నలు టిటిడి వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. శేషాచలం కొండల్లోని తిరుమల పుణ్యక్షేత్రానికి శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి "బాలాజీ రిజర్వాయర్" చేపట్టాల్సిన అవసరం ఉందని 2018లోనే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని టిటిడి పాలకమండలి చర్చించి సుమారు 350కోట్ల రూపాయల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది.



తిరుపతి కరకంబాడి వద్ద ఈ రిజర్వాయర్‌ను 3.082 టిఎంసిల నీటిసామర్థ్యంతో నిర్మిస్తే 1 టిఎంసి తిరుమల తాగునీటి అవసరాలకు మరో 2 టిఎంసిల నీటిని మల్లెమడుగు ప్రాజెక్టుకు పంపి అటు తాగునీరు ఇటు 55వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే అవకాశం ఉంటుందని సమాచారం. తిరుమలకు లక్షమందికి పైగా భక్తులు చేరినా, 1టిఎంసి నీరు నిల్వఉంటుందని, అవసరమైన సమయంలో పంపింగ్‌చేసుకునేందుకు వీలుగా ఉంటుందని ఆలోచన.

రిజర్వాయర్ చేపట్టేందుకు 2018లో కొంతవరకు పనులు మొదలయ్యాయి. 2019లో ప్రభుత్వం మారడంతో ఈ రిజర్వాయర్ పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయి. 2021,2022లోనూ ఈ రిజర్వాయర్ చేపట్టాల్సిన అవసరాన్ని టిటిడి పాలకమండలి గుర్తించింది. ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ,ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు రిజర్వాయర్‌ను పరిశీలించారు. ఈ నేపథ్యంలో 2023-24 టిటిడి వార్షిక బడ్జెట్‌లోనూ బాలాజీరిజర్వాయర్‌కు నిధులు మాటే లేకపోడం కొసమెరుపు.

ప్రపంచ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకు దేశ విదేశాల నుంచి లక్షమందికిపైగా భక్తులు రోజువారీగా వస్తుంటారు. 2015సంవత్సరంలో వర్షాభావ పరిస్థితుల్లో నీటిఎద్దడి టిటిడి ఎదుర్కొంది. తిరుమలకు భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా, శాశ్వత పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా బాలాజీరిజర్వాయర్ ప్రధానమని భావించారు. 1టిఎంసి నీటిని తిరుమల తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలనేది టిటిడి అధికారుల ఆలోచన. అందుకు తగ్గట్లు కూడా సిద్ధం చేశారు. అయితే గత నాలుగేళ్ళుగా వరుసగా ప్రతి ఏడాది వరదలు, బలమైన వర్షాలతో తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భండ్యామ్, పాపవినాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార తీర్థాలు పూర్తిస్థాయి నీటిసామర్థ్యంతో ఉంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రధాన రిజర్వాయర్లలోని నీరు ఏడాది వరకు సరిపోతుంది.

# వేసవిసెలవులకు ముందే కొండ కిటకిట

### వెంకన్న సర్వదర్శనానికి 30గంటలు

**తిరుమల, ఏప్రిల్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతంకావడంతో ఆదివారం ఉదయానికి తిరుమలకొండ భక్తులతో కిటకిటలాడుతోంది. సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులకు 5గంటలు దర్శనం సమయం కేటాయిస్తుండగా సాధారణ సర్వదర్శనానికి 30గంటలు సమయం నిరీక్షించాల్సి వస్తోంది. దివ్యదర్శనమ్ టోకెన్లు కూడా ఉదయం 10గంటలకే 15వేలు జారీ చేసేశారు. వేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఆదివారం ఉదయానికే లక్షమంది భక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వేసవిసెలవులకు ముందే ఈ రద్దీ కనిపించడంతో గదుల కోసం సిఆర్ఓ కార్యాలయం వద్ద సామాన్యభక్తులు వర్షంలో తడుస్తూనే నిరీక్షించారు. సాధారణ సర్వదర్శనం కోసం 30గంటలు సమయం పడుతోంది. ఆదివారం రాత్రివరకు 65మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు.

## మోసగాడు మళ్లీ మభ్యపెడుతున్నాడు

# నమ్మారో ఇక అంతే..

### చంద్రబాబుపై నిప్పులు చెరిగిన శ్రీకాళహస్తి ఎంఎల్‌ఏ

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని ఇష్టారాజ్యంగా పరిపాలించి అప్పుల పాల్జేసిన ఘనుడు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మళ్లీ అధికారదాహంతో కల్లబొల్లి మాటలు చెబుతూ మీ వద్దకు వస్తున్నారు. ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పరిపాలిస్తున్న జగనన్నపై అపోహలు కల్పిస్తూ కల్లబొల్లి కబుర్లు చెబుతూ మభ్యపెట్టడానికి వస్తున్నాడు.నమ్మారో ఇక అంతే సంగతులు రాష్ట్రంలో కరువు కాటకాలు తప్పవని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి శివమెత్తారు. ఆదివారం ఇక్కడ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సచివాలయ కన్వీనర్ల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.

**మనం చేసిన మంచిని జనానికి చెప్పాలి**

మోసగాళ్లు అందరూ కలసి జగనన్నను రాబోవు ఎన్నికల్లో ఓడించటానికి గుంపుగా జత కడుతున్నారు. అందరు కలసివచ్చినా మీ ఆదరణ, సహకారం ఉన్నంత కాలం జగనన్నను ఎవ్వరూ ఏమి చేయలేరని ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధనరెడ్డి అన్నారు. మనం నాలుగేళ్లలో ఒక్కొక్క కుటుంబానికి రూ.10లక్షల ఆస్తి(ఇంటి స్థలం) అలాగే వివిధ పథకాల ద్వారా సుమారు మరో పది లక్షలు ఒక్కొక్క ఇంటికి ఏడాదికి అందించిన మహానుభావుడు జగనన్న ఈ విషయాన్ని ప్రతి ఒక కన్వినర్ జనానికి అవగాహన కల్పించాలన్నారు. అందుకే 'మానమ్మకం నువ్వ' జగన్ కార్యక్రమాలను రూపొందించాము. జనంలోకి వెళ్లటానికి ముఖ్యమంత్రి ఆదేశించారని మధుసూధనరెడ్డి అన్నారు.

అలాగే చంద్రబాబునాయుడు పాలనలో ఇచ్చిన మోసపు హామీలు, వైఫల్యాలు జగనన్న పాలనలో జరుగుతున్న అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను అందించారు. ప్రస్తుతం జగనన్న పాలనలో రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రమాణికంగా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఎక్కడికి వెళ్ళినా జగనన్న పరిపాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఏ గ్రామానికి వెళ్ళినా బ్రహ్మరథం పడుతున్నారన్నారు. జనంలో స్పందన లేకుంటే ఎందుకు స్వాగతిస్తారన్నారు.

శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశలో పయనింపజేస్తున్నామన్నారు. స్వర్ణముఖి ఆధునీకరణ, అలాగే శివా టు శివా రోడ్డు రూ.33కోట్లతో చేపట్టనున్నామన్నారు. కైలాసగిరి పర్వత పంక్తుల అభివృద్ధి రోడ్డు గురించి తాము బాధ్యతలు చేపట్టిన తరువాత రూ.18కోట్లతో కైలాసగిరి రోడ్డు నిర్మించామన్నారు.

# శివయ్య సన్నిధిలో ఎటుచూసినా భక్తజనమే



## శివనామస్మరణతో ఆలయం పునీతం

### రికార్డు స్థాయిలో రాహుకేతు పూజలు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. అంతేకాకశనివారం కావటంతో శనీశ్వరుని ఆలయం వద్ద, అభయ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ఇటీవల కాలంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ పెరిగింది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధులతో కళ కళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

నాలుగైదు రోజులుగా పరిమితంగా ఉన్న భక్తుల సంఖ్య ఆదివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. సుమారు పాతికవేల మంది ఆదివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిటకిటలాడింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఏలాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**నామమాత్రంగా మారిన నిబంధనలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చేభక్తులు ఆలయంలో రోజుకొక నిబంధనలతో సతమతమౌతున్నారు. ఇక్కడ అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలుల మొక్కుబడిగా మారాయి. నిబంధనలు రూపకల్పన చేసిన అధికారులు వాటి ఆచరణలో ఎందుకో కఠినంగా వ్యవహరించలేకపోతున్నారు.ముఖ్యంగా అంతరాలయ దర్శనానికి ఆంక్షలు. సెల్‌ఫోన్లు తీసుకురాకూడదనే నిబంధనలతో ఇక్కట్లు పడ్డారు. సినీ సంగీతానికి బారల్లా తెరచిన దేవస్థానం భక్తుల సెల్‌ఫోన్ల మీద ఆంక్షలేమిటనే విమర్శలు చోటు చేసుకున్నాయి. ఇక పిఆర్ఓ కార్యాలయం నుంచి కొందరు విఐపిల ముసుగులో అంతరాలయ దర్శనానికి తీసుకెళ్లటంతో భక్తుల్లో అసహనం చోటు చేసుకుంది. దేవుని ముందు అందరూ సమానులే అంటారు. కానీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో 'పలుకుబడికే' పెద్ద పీట అన్నట్లుమారింది. ఇక్కడ చట్టాలు కొందరికి చుట్టాలుగామారి కనకవర్షం కురిపిస్తుంది. ఇక కొన్ని గేట్ల వద్ద సెక్యూరిటి సిబ్బందేదళారుల అవతారమెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో కౌంటర్ల సమీపంలో సినిమా టిక్కెట్లును బ్లాక్‌లో అమ్మినట్లు అమ్మటం గమనించదగ్గ విషయం. దిశ దేశ నిర్దేశంలేని నిబంధనలతో స్వామి అమ్మవార్ల ఆలయాల వద్ద ఉన్న సిబ్బంది ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

**రికార్డు స్థాయిలో రాహుకేతు నివారణ పూజలు..**

శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ఆదివారం రికార్డు స్థాయిలో పూజలు, అభిషేకాలు జరిగినట్లు ఇఓ వి.కె.సాగర్‌బాబు తెలిపారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా సిబ్బంది పర్యవేక్షించారని తెలిపారు. ఆదివారం సుమారు పాతికవేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. కాగా రాహుకేతుదోష నివారణ పూజలు 4541 జరిగినట్లు తెలిపారు. కాగా అభిషేకాలు 12 జరిగాయని సాయంత్రం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 30 జరిగాయి. అర్చనలు 170,శనీశ్వరాభిషేకాలు 12 జరిగాయని హోమాలు 95 జరిగినట్లు ఇఓ సాగర్‌బాబు వివరించారు.

# ఉపాధి కల్పనలో అల్లూరి జిల్లాకు 5వస్థానం



జిల్లా డ్వామా పిడి రమేష్‌రామన్

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధిహామీ పనులకల్పన లక్ష్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా డ్వామా పిడి రమేష్‌రామన్ అన్నారు. కనీస దినసరి వేతనంలో రాష్ట్రంలో 4స్థానంలో ఉన్నట్లు ఆదివారం ప్రభాత వార్తకు తెలిపారు. అల్లూరి జిల్లాలో ఉపాధిహామీ పనుల కల్పనలో రాజవొమ్మంగి మండల 101 శాతంతో ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. రాజవొమ్మంగి మండలంలో 5లక్షల 91 వేల 759 మంది వేతనదారులకు పనుల కల్పన లక్ష్యంలో 5లక్షల 98 వేల మంది ఉపాధిని ఇచ్చి 101 శాతం లక్ష్యం దాటిందన్నారు. రాజవొమ్మంగి మండలంలో 9002 జాబ్‌కార్డుల్లో 15వేల 731 మంది ఉన్నారన్నారు.

రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర, ఏపిఓ సురేష్‌కుమార్, క్షేత్రస్థాయి సిబ్బందిని పిడి రమేష్‌రామన్ అభినందించారు. అల్లూరిజిల్లా హుంకుంపేట మండలంలో 9లక్షల 43వేల 474 పని దినాలను వేతనదారులకు కల్పించి రెండో స్థానంలో నిలిచిందని వివరించారు .హుంకుంపేట మండలంలో 14వేల 667 జాబ్‌కార్డులు ఉన్నాయన్నారు. 10 లక్షల 37 వేల మందికి ఉపాధిహామీ పని కల్పనలో లక్ష్యం కాగా 9 లక్షల 43 వేల 474 పని కల్పించినట్లు పిడి అన్నారు. అల్లూరి జిల్లాలో కోటి 16 లక్షల లక్ష్యానికి 1కోటి 18 లక్షల 33 వేల 857 మందికి పని కల్పించి రూ.275 కోట్ల 18 లక్షల 89 వేలు వేతనాలను ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో లక్షా 92 వేల 318 కుటుంబాలకు చెందిన 4లక్షల 32వేల 862మంది వేతనదారుల్లో 3లక్షల 53వేల 558 వేతనదారులు పనులకు వస్తున్నారని పిడి రమేష్‌రామన్ వివరించారు. జిల్లాలో 100 రోజులు ఉపాధిహామీ పనిని 22 వేల 664 మంది పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.

3-4Pg4 :Layout 1 4/3/23 12:16 AM Page 1





వార్త


ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వర్తిస్తేచాలు. దేశం ఆర్థికంగా ప్రగతిపథాన ఉంటుంది.

-అరిస్టాటిల్

# చైనాకు చెక్‌పెట్టేందుకే అమెరికాతో దోస్తీ!

తైవాన్‌పై పట్టుకోసం పరిపరివిధాలుగా తపిస్తున్న చైనాకు ఇపుడు తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్‌ఇంగ్‌వెన్ అమెరికాలో పర్యటించడం డ్రాగన్‌కు ఎంతమాత్రం మింగుడుపడటంలేదు. చైనా ప్రత్యక్షంగానే హెచ్చరికలు జారీ చేసినా తైవాన్ అధ్యక్షురాలు తన పర్యటనను విరమించుకోలేదు. ఇప్పటికే తైవాన్ తమ భూభాగం అని సైనిక చర్యతో అయినా తాము స్వాధీనం చేసుకుంటామంటూ హెచ్చరికలు చేసిన చైనా పలుపర్యాయాలు తన యుద్ధవిమానాలతో తైవాన్ గగనతలంలో విన్యాసాలకు సైతం తెగబడింది. దీనితో తైవాన్‌కు ముందునుంచి అండదండలందిస్తున్న అమెరికా ఈ విషయంలో మరో అడుగు ముందుకేసి దక్షిణ చైనా సముద్రజలాల్లో తన యుద్ధనౌకలను మొహరింపచేయడం, అక్కడినుంచే విన్యాసాలకు దిగడంతో చైనా కలవరపాటుకు గురై వెనుకంజవేసింది. అయినా కూడా అప్పటినుంచి తైవాన్‌ను తనలో విలీనం చేసుకునేందుకు చైనా చేయని ప్రయత్నం అంటూ ఏదీలేదు. ఈక్రమంలో తైవాన్ దౌత్యబంధాలను పటిష్టం చేసుకుంటున్నది. తనకు పొరుగుననే ఉన్న హోండురాస్ దశాబ్దాలపాటు కొనసాగించిన బంధాన్ని తెగతెంపులు చేసుకుని చైనాతో దోస్తీకి తహతహలాడుతుండటంతో ఎప్పటికైనా ఆవైపునుంచి తమకు ముప్పు తప్పదని భావించిన తైవాన్ ప్రపంచదేశాలతో సంబంధాలను దౌత్యపరంగా మరింత పెంచుకుంటూ వస్తోంది. ఇందులోభాగంగానే తైవాన్ అధ్యక్షురాలు అమెరికాలో పర్యటించారు. అక్కడినుంచి గ్వాటెమాలాను కూడా సందర్శించిన ఆమె అటుగా మధ్య అమెరికా దేశం బెలిజ్‌లో కూడా పర్యటించారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు తైవాన్ చేపట్టిన కృషిని ప్రపంచ దేశాలకు తెలియజేయాలన్న క్రమంలోనే త్సాయ్ ఈ పర్యటన చేస్తున్నట్లు తెలుస్తోంది. అమెరికా ప్రతినిధుల సభ కెవిన్‌మెక్‌కార్తీని కూడా కలిసి ఆమె చర్చలు జరిపారు. ఒకచిన్న దేశానికి సంబంధించిన అధ్యక్షురాలికి అమెరికా ఇంతటి ప్రాధాన్యత ఇచ్చిందంటే ఆదేశంపై చైనా ఒత్తిడి, ప్రాబల్యం పెరుగుతున్నదనే చెప్పుకోవచ్చు. ఇప్పటికే తైవాన్‌తో సంబంధాలను కేవలం హోండురాస్ మాత్రమే కాకుండా మరికొన్ని దేశాలు నిలిపివేసుకున్నాయి. అలా తెగతెంపులు చేసుకున్న దేశాల్లో నికరాగ్వా, ఎల్‌సాల్వడార్, డొమినికన్ రిపబ్లిక్, పనామా, కోస్టారికా దేశాలు ఉన్నాయి. ఈదేశాలకు భారీ ఎత్తున ఆర్థికసాయం, పెద్దమొత్తంలో పెట్టుబడుల ప్యాకేజీలు ఆఫర్ చేయడం, భారీగా రుణపరపతిని కల్పించి తమ వైపునకు తిప్పుకోవడంతో తైవాన్‌కు ఈ దేశాలు దూరం జరిగాయి. మొత్తంగా చూస్తే తైవాన్‌ను ఏకాకిని చేయాలన్న చైనా వ్యూహం ఇపుడు మరింత కార్యాచరణకు వస్తున్నట్లుగా కనిపిస్తోంది. లాటిన్ అమెరికా దేశాలపై దృష్టిసారించిన చైనా ఇపుడు ఆదేశాల్లో వాణిజ్యం, పెట్టుబడులు, రుణసాయం వంటి వాటితో అన్నింటినీ తమవైపునకు మలుచుకోగలుగుతోంది. లాటిన్ అమెరికా ప్రాంతంలోనే చైనా ఇప్పటివరకూ 130 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టిందని అంచనా. 2035 నాటికి ఈదేశాలతో చైనా వాణిజ్యం సుమారు 700 బిలియన్ డాలర్లకుసైతం పెరుగుతుందని ఆర్థికరంగ నిపుణులుచెపుతున్నారు. తైవాన్‌తో తెగతెంపులు చేసుకున్న తర్వాత ఇపుడు 13 దేశాలు మాత్రమే తైవాన్‌తో జతకడుతున్నాయి. లాటిన్ అమెరికాలో కరీబియన్, బెలిజ్, గ్వాటెమాలా, పరాగ్వే, హైతీ, సెయింట్‌కిట్స్,నెవీస్, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్, గ్రెనడైన్స్ వంటి దేశాలు మాత్రమే ఇపుడు తైవాన్‌తో సంబంధాలు నెరపుతున్నాయి. వీటన్నింటినీ అధిగమించడంకోసమే ఇపుడు తైవాన్ అధ్యక్షురాలు ఇంగ్‌వెన్ అమెరికా, మెక్సికో వంటి అగ్రరాజ్యాల్లో పర్యటించి మద్దతును కూడగడుతున్నారు. ఈదేశాల్లో అమెరికా తన వ్యయాలను తగ్గించుకోవడంతో ఇపుడు చైనా వీటన్నింటినీ తనవైపునకు తిప్పుకుంటున్నది. తైవాన్ ఎప్పటికీ మాదేనని చెపుతున్న డ్రాగన్ కంట్రీ ప్రస్తుత అధ్యక్షురాలు త్సాయ్‌ఇంగ్‌వెన్‌ను వేర్పాటు వాద ప్రభుత్వం నడుపుతున్నారన్న ముద్రకూడా వేసింది. అయినా కూడా తైవాన్ వెనక్కి తగ్గకుండా తనవంతుగా తన మద్దతను కూడగట్టే ప్రయత్నాల్లో ఉంది. ఇప్పటికే క్వాడ్‌కూటమి పరంగా అమెరికా, భారత్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్ దేశాలు దక్షిణచైనా సముద్రజలాల్లో చైనా పట్టును సడలింపచేసే శక్తివంతమైన ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈప్రాంతం తైవాన్ పరిధిలోకి వస్తుండటమే ఇపుడు ఆ దేశంపై చైనా తన పట్టును పెంచుకోడానికి కారణం అవుతోంది. ఈ ప్రాంతం మీదుగానే అంతర్జాతీయ జలరవాణా జరుగుతుంది. ఈ ప్రాంతం తమ ఆధీనంలోకి తీసుకోవ డం ద్వారా మొత్తం జలరవాణాపై ఆధిపత్యం చేయాలని చూస్తోంది. అందుకు తైవాన్‌ను దారిలోకి తెచ్చుకోవాలని భావిస్తోంది. అసలు ఈదేశం తమ దేశంలో అంతర్భాగం అని చెపుతూ సైనిక చర్యకైనా వెనుకాడబోమని చెపు తోంది. ఈ చర్యలను ప్రతిఘటించేందుకే ఇపుడు తైవాన్ ప్రపంచ దేశాల మద్దతును కూడగట్టేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తోంది. ఆ దిశగా కొంత సఫలీకృతం అయినట్లేనని భావించాలి. ఎందుకంటే తైవాన్‌నేత పర్యటించిన ప్రతిచోటా కూడా ఆమె ఆశించిన విధంగా మద్దతు లభించింది. తమదేశాన్ని ఏకాకిని చేయాలన్న చైనా పావులను ఆదిలోనే తిప్పికొట్టేందుకు ఈ దౌత్య బంధాల పటిష్టత ఏకైకమార్గంగా భావించింది. అందుకోసమే ఇరుగుపొరుగునున్న చిన్న లాటిన్ అమెరికా దేశాలతోపాటు ప్రపంచంలోని అగ్రరాజ్యాలను ప్రసన్నం చేసుకోవడం ద్వారా ఇపుడు తైవాన్ తన స్వతంత్ర ఉనికిని చాటుకునేందుకు తపనపడుతోంది. ఆ దిశగా ముందుకుపోతున్న తైవాన్ అధ్యక్షురాలికి అమెరికా ఇపుడు ఎంతమేర అండదండలందిస్తుందో వేచిచూడాల్సిందే.

బాధ్యతలను గుర్తించి, వాటిని సంపూర్ణంగా నిర్వర్తించిన వారికే హక్కు గురించి పోరాడే అధికారం ఉంటుంది.



మహాత్మాగాంధీ

మనిషికి మనిషికి మధ్య ఉన్న అసమానత్వమే బాధలన్నింటికి కారణం.



అంబేద్కర్

## ప్రజావాక్కు



### టోల్‌ప్లాజాల రుసుము

దేశంలో రోడ్లు నిర్మించినందుకు తిరిగి రావలసిన పెట్టుబడిని లాభంతోసహారాబట్టుకోవడానికి టోల్‌పన్నులను వసూలు చేసే విధానంలో భాగంగా వాహనాల నుండి టోల్ పన్ను వసూలు చేస్తున్నాయి. అయితే ఈఏప్రిల్‌నుండి దేశంలో అన్ని టోల్‌ప్లాజాల రుసుము 20శాతం పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయం అసమంజసంగాఉంది. ఇందువలన అన్ని వాహనసర్వీసుల ధరలు పెరిగి, పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది. వాస్తవానికి రోడ్డు,మౌలికసదుపాయాల అభివృద్ధి సెస్ పేరుతో ప్రతి లీటర్ పెట్రోల్‌పైన రూ.5, ప్రతి లీటరు డీజిల్‌పైన రూ. 2అదనంగా వసూలు చేస్తున్నారు. మౌలిక వసతులు అభివృద్ధి సెస్ వసూలు చేసిన తర్వాత మరలా టోల్‌పన్ను వసూలు చేయడం ఏ విధంగా న్యాయమో అర్థంకావడం లేదు. ఎన్ని సంవత్సరాలు లాభంతో కూడిన పెట్టుబడిని టోల్ పన్ను ద్వారా తిరిగి వసూలు చేసుకోవాలి అన్న అంచనా వేసి టోల్ చార్జీలు నిర్ణయించాలి. నిర్దిష్ట కాలపరిమితి తర్వాత టోల్ పన్ను వసూళ్లను నిలిపివేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పేట్రేగిపోతున్న అరాచక శక్తులు!

అమరావతిలో బిజెపి నేతలపై దాడి రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితికిఅద్దంపడుతున్నది. చట్టసభల్లో,బయట కూడా అధికార పార్టీ నేతలదౌర్జన్యాలుశృతిమించిపోతున్నాయి. అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అన్న అనుమానం ప్రతి ఒక్కరికి కలుగుతుంది. నిశితంగా పరిశీలిస్తే ఈ పరిణామాలకు కేంద్ర పెద్దలులాలూచీ రాజకీయం అనిచెప్పకతప్పదు. మూడు సంవత్సరాల క్రితం అమరావతిలోనే మహిళలపై పోలీసులు జులుం ప్రదర్శిస్తే మహిళా కమిషన్ చైర్‌పర్సన రేఖాశర్మ స్వయంగా అమరావతి వచ్చి వాస్తవాలు తెలుసుకుని కూడా ఎటువంటి చర్యలు తీసుకోకుండా మిన్నకుండిపోయారు. ప్రధాన మంత్రి రాష్ట్ర పర్యటనలో అమరావతిలో జరుగుతున్న అరాచకాలు పట్టించుకోలేదు. మరి ఎవరు పట్టించుకోవాలి?

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### విద్యావాక్కు చట్టం

ఆరు నుంచి పద్నాలుగు సంవత్సరాలుగల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడం కోసం విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చింది. చట్టం అమలులోకి వచ్చిపద్నాలుగు సంవత్సరాలు అవుతున్నా నేటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదు. బడుల మంజూరు చేయాలని చట్టంలో ఉంటే హేతుబద్ధీకరణ పేరుతో బడులు మూసివేయడం చేస్తున్నారు.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### మందుల ధరలను తగ్గించాలి

కొవిడ్ తర్వాత నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకేలా పెరిగి పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు దుర్భరమవుతున్నాయి. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందాన మొన్న ఏప్రిల్ ఒకటినుంచి మందుల ధరలు ఏకంగా 12.12 శాతం పెరగటం మరింత బాధాకరం. ఏకంగా 800 మందుల ధరలు పెరిగాయి. పెరిగిన పట్టికలో జ్వరం, ఇన్ఫెక్షన్లు, గుండె జబ్బులు, బిపి, చర్మవ్యాధులు, అనీమియా తదితర చికిత్సల్లో వినియోగించే మందులతోపాటు పెయిన్‌కిల్లర్లు, యాంటిబయాటిక్స్, యాంటీ ఇన్ఫెక్టివ్స్ కూడా ఉన్నాయి. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ముడిపదార్థాలు ప్రధానంగా ఈ ధరల పెంపునకు కారణమని జాతీయ ఔషధ మండలి ప్రకటించింది. అయినా ధరల పెరుగుదలను నియంత్రించడం లేదా ప్రభుత్వమే భరించడం చేయాలి కానీ ప్రజలపై భారం మోపడం భావ్యంకాదు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### మంచిని పెంచి చూడు

వెన్నవంటి మనసు,వెన్నెలవంటిచిరునవ్వుమంచితనానికి మారుపేరు. కానినేడు అవిఎక్కడా కనిపించడంలేదు. ఎక్కడ చూసినా స్వార్థం, స్వలాభం. స్వార్థం లేకుండా ప్రవర్తించే మనుషులను చూడలేకపోతున్నాం. మనసువిప్పి మాట్లాడుకునేందుకు మంచి మనసు దొరకడంలేదు. మనుషులలో మార్పురావాలి. హృదయంలో పరివర్తన రావాలి. సంఘంలో చైతన్యం రావాలి. నలుగురి మంచికోసం పోరాటం చేస్తున్న వారిని చెడ్డవారిగా ప్రచారం చేసే మనస్తత్వం మారాలి. చెడును ఎదుర్కొని ఆశయాన్ని నిలబెట్టుకోవడంలోనే నిజమైనగొప్పతనం ఉందని తెలుసుకోవాలి. మంచితనం పెరగాలంటే ప్రతి మనిషిలో ఆత్మీయత, అనురాగాలుఉండాలి. మంచితనం, మానవత్వం అలవరుచుకోవాలి. మనసులో పుట్టే ప్రేమ, కరుణ, మమకారం జీవనదులాంటివి. అవి ఎప్పుడూ ప్రవహిస్తూ ఉండాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### దేవుడి పేరుతో రాజకీయాలు

దేవుడిమీద ఉన భక్తిని ప్రదర్శించవలసిన అవసరం లేదు. దానికి తోడు స్పీకర్లు హంగు ఆర్భాటం, వీధుల్లోకి వచ్చి హడావిడి చేయడమూ అవసరం లేదు. కాని ఈ మధ్య కొన్ని రాజకీయ పార్టీల వారు ఇలాంటి పనులనే చేస్తున్నారు. పండగలని, దేవుడి ఊరేగింపులని ఎన్నికల ప్రచారంలా మారుస్తున్నారు. దేవుడి పేరుమీద పొలిటికల్ గేమ్‌ఆడుతున్నారు. ప్రజల సెంటిమెంట్‌నుపార్టీ ప్రయోజనాలకోసం ఉపయోగించుకుంటున్నారు. ఇలా చేయడం భావ్యం కాదు.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక అసమానతలను తొలగించేదెవరు?

**నాటి నాయకులు సర్వం త్యాగం చేసి దేశానికి స్వాతంత్ర్యం తెస్తే ఆ తర్వాత డాక్టర్ అంబేద్కర్ దేశ ప్రజలందరికీ సమానమైన ఓటు హక్కును కల్పించారు. ఆనాడే వారు స్వేచ్ఛ సమానతలు సాధించాల్సిన బాధ్యత నేటి పాలకులపైనే ఉందని నొక్కి చెప్పినారు. కానీ అవి యేవి సంపూర్ణంగా అమలు జరగడం లేదు. ప్రజలు నేటి పాలకుల వైఫల్యాలు, స్వార్థ విధానాల మూలంగా దాపురించిన అనుభవాల నుండి చైతన్యం పొందాలి. లేదంటే మళ్లీ రాజకీయ పార్టీ వలలో పడి మోసపోతే చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదని గమనించాలి.**



మేకిరి దామోదర్

భారతదేశంలో గతంలో పరాయి పాలన మూలంగా దేశ సంపద దోపిడీ జరిగిందని, ఆనాటి నాయకులు ఈ దేశ స్వాతంత్ర్యానికై నిస్వార్థంగా రెండు శతాబ్దాలకు పైబడిన పోరాటాన్ని చేశారు. చివరికి స్వాతంత్ర్యాన్ని సాధించి దశాబ్ద కాలంలోనే అన్ని రంగాలను అన్ని విధాలుగా ప్రాధాన్యతల వారీగా సమానతను సాధించాలనే లక్ష్యంతో నాటి మన పాలకులు ప్రణాళికలు వేసుకొని ముందుకు సాగినారు. ఆ తరం నిస్వార్థ నాయకుల త్యాగాలు, విధానాలతో భారత జాతిలో ఎంతో నమ్మకం ఏర్పడింది. కానీ ఆ తదనంతరం గత మూడు దశాబ్దాలుగా పాలకుల విధానాలు ప్రపంచ పరిణామాలమూలంగా త్యాగాలు ఆవిరైపోయి స్వేచ్ఛ, సమానత్వాలు కనుచూపుమేరలో కనబడని పరిస్థితులను చూస్తున్నాం. అత్యంత ప్రమాదకరంగా రాజకీయ అవినీతి, బంధుప్రీతి, ప్రజల్లో ఆర్థిక అసమానతలు పూడ్చలేనిస్థాయికి చేరినాయి. ఇది పాలకుల విధానాల లోపం కాదా! జాతి సంపద కేంద్రీకృతం, స్వేచ్ఛ సమానతలను హరించడం, అధికారాన్ని అడ్డుపెటుకొని రాజకీయ పార్టీలు వంతుల వారీగా పంచుకుతింటున్నారు. ఫలితంగా అప్పుల భారం పేదలపై మోపుతున్నారు. కుబేరులకు జాతి సంపదను దోచిపెట్టుతున్నారు. అలా ప్రపంచస్థాయి అత్యధిక ధనవంతుల జాబితాలోకి మనవాళ్లు చేరడంతోపాటు మనదేశంలోని వందమందికి పైబడిన అత్యంత ధనవంతుల ఆస్తులు పెరిగిపోవడం జరుగుతుంది. కానీ పేదప్రజలు మాత్రం ఎన్నో బాధలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలా భారత దేశంలో ఆర్థిక అసమానతలు అధికంగా ఉన్నాయని అనేక అధ్యయనాలు వెల్లడించినాయి. ఈ మధ్య హక్కుల సంఘం ఆక్స్‌ఫామ్ ఇంటర్నేషనల్ తన వార్షిక నివేదిక వివరాల మేరకు వస్తుసేవల కోసం ధనికులకంటే పేదలే అధిక మొత్తంలో పన్నులు చెల్లిస్తున్నట్లు తెలిపింది. మనదేశంలోని మొత్తం సంపదలో 40 శాతం కంటే అధిక సంపద ఒక్క శాతం జనాభాకు సమానమైన కుబేరుల చేతిలో ఉంది. పేదరికంలోని 50శాతం మందిదగ్గర కలిపి మొత్తం సంపదలో మూడుశాతం మాత్రమే ఉంది. భారత్‌లోని అగ్రభాగంలోని పదిమంది కుబేరుల సంపదనపై ఐదు శాతం పన్ను లేదా 100 మందికి పైబడిన కుబేరుల సంపదపై రెండున్నర శాతం పన్ను విధిస్తే దేశ ఆర్థిక పరిస్థితులు ఎంతో మెరుగుపడతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కుబేరులు, కార్పొరేట్ వ్యాపార దిగ్గజాల సంపాదనపై పన్నులు వేసి ఆర్థిక అసమానతలను పూడ్చాల్సిన పాలకులు సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారు. సంపన్నులకు రాయితీలు ఇస్తూ పేదలకు పన్నులు వేస్తూ ముక్కు పిండి వసూలు చేస్తున్న తీరు చూస్తున్నాం. ఈ ద్వంద్వ విధానాలు మారాలి. పాలకుల ప్రోత్సాహకాలు, రాయితీలతో రికార్డుస్థాయిలో కరోనా సంక్షోభంలో సైతం లాభాలు సంపాదించిన కుబేరులపై పన్నులు విధించాలనే ప్రజల న్యాయమైన డిమాండ్‌ను వెనువెంటనే పాలకులు పరిగణనలోకి తీసుకోవాలి. అలా ఆర్థిక వనరులు పెంచుకొని పేదరికాన్ని, ఆర్థిక అసమానతలను రూపుమాపడంతో పాటు అదేసమయంలో ప్రజల సామాజిక భద్రత,ఆరోగ్యం, విద్య, వైద్యం తదితర రంగాల్లో బడ్జెట్ కేటాయింపులను పెంచాలని నిపుణులు సూచించారు. ఇలా అనేక నివేదికలు పేర్కొంటున్నాయి. 40 శాతం సంపద ఒక శాతం మంది కుబేరుల చేతిలో, 50



శాతం జనాభా వద్ద కలిపి మూడు శాతం సంపదనే అని ప్రపంచ ఆర్థిక నివేదిక సదస్సుల్లో భారత్‌పై ఆక్స్‌ఫామ్ నివేదిక తెలిపింది. ఇలాంటి నిర్దిష్టమైన, ఖచ్చితమైన, విశ్వసనీయ నివేదికల నుండి పాలకులు గుణపాఠం నేర్చుకోవాలి. వారి విధానాలను మార్చుకోవాల్సి ఉంది. అలా కాకుండా ప్రభుత్వాలు ప్రచార పటాటోపంతో అర్ధసత్యాలు, అసత్యాలతో, వెలిగిపోతుందని, ప్రపంచంలో ఆర్థికంగా అభివృద్ధిలో దూసుకుపోతుందనే గోబెల్స్ ప్రచారాలు చేస్తున్నారు. కుబేరులకు పన్నులు వేయడం వదిలేసి పేద జనాలను రక్తం పీల్చే జలగల్లా ఎడాపెడా పన్నుల భారంమోపుతూ అమానవీయంగా వ్యవహరిస్తున్నారు. అంతేకాదు మరోవైపు ఆర్‌బిఐ ప్రపంచ బ్యాంకుల్లో దొరికిన చోటల్లా అప్పులు తీసుకురావడానికి ఎగబడుతున్నారు. ఇలా అప్పులు చేయడంలో కేంద్రం, రాష్ట్రాలు పోటీపడుతున్నాయి. కేంద్రప్రభుత్వం అప్పు రూ. 155.8 లక్షల కోట్లకు చేరిందని, దీనికి వడ్డీ రూపేణా రూ. 9.4 లక్షల కోట్లు అవుతుందని పాలకులు చెప్తున్నారు. 2022-23 సవరించిన బడ్జెట్ అంచనాల్లో కేంద్రప్రభుత్వం అప్పు రూ.155.8 లక్షల కోట్లు కాగా అందులో రూ.148.8 లక్షల కోట్లు దేశీయ అప్పు. రూ.7 లక్షల కోట్లు విదేశీ అప్పుని తెలిపినారు. ఇలా అప్పుల కుప్పలు ఏ యేడాదికి ఆ యేడాది భారీగా పెరుగుతుంది. దేశ స్థూల ఉత్పత్తి జిడిపిలో అప్పుల వాటా 2017-18లో 48.5శాతం, 2018-19లో 49 శాతం, 2019-20లో 52.4 శాతం, 2020-21లో 58.7 శాతం, 2022-23లో(సవరించిన బడ్జెట్లో)57.3 శాతంగా ఉంది. దీన్నిబట్టి చూస్తే జిడిపిలో అప్పుల వాటా కూడా యేడాది యేడాదికి పెరిగిపోతుంది. అలాగే డాలర్‌తో పోలిస్తే దేశీయ కరెన్సీ రూపాయి విలువ రూ.82కు పడిపోయింది. అలాగే గత ఐదేళ్లలో మనదేశంలో కుబేరులకు రూ.8.72 లక్షల కోట్లు మాఫీ చేశారు. ఇది పాలకుల వివక్షకాదా! దీన్ని ప్రజాసేవా అంటారా,ఓట్లు వేసిన ప్రజలకు శఠగోపం? కుబేరులకు కనక వర్షమా! ఇది భావ్యమా? దీని నుండి ప్రజలు చైతన్యవంతులు కావాల్సి ఉంది. వాస్తవాలు తెలుసుకోవాల్సి ఉంది. మనదేశంలోని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో అప్పులకుప్పలు పేరుకుపోతున్నాయి. ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదని మరోవైపు నీతులు బోధిస్తున్నారు. ఇంకోవైపు ప్రభుత్వ ఆస్తులు, సంస్థలను వ్యాపార ధోరణితో కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. దేశ ప్రజలకు రుణభారం పెరిగిపోతుంది. ప్రభుత్వ సంస్థలు, ఆస్తులు తరిగిపోతున్నాయి. ఇలా ప్రజాప్రభుత్వాలు ప్రజలకు సేవలందించాల్సిన బాధ్యతలను విస్మరించి ఆర్థిక అసమానతలు రుణభారం పెంచడం భావ్యమా! ఎన్నికలవేళ ప్రజల సమస్యలను ఏకరువు పెట్టి, ఓటు బ్యాంకు పథకాల వల విసిరి, మరోవైపు భావోద్వేగాలను రెచ్చగొడుతూ ప్రజలను ఓట్ల కోసం మతాలుగా, కులాలుగా, ప్రాంతాలు విభజన రేఖలు గీసి, పూటకో మాటతో విద్వేష పూరిత సందేశాలను ఆత్మగౌరవం పేరుతో రెచ్చగొడుతూ అధికారంలోకి వస్తున్నారు. ఆ తరువాత వారి సొంత ఎజెండాలను అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారు. ప్రజలు ప్రస్తుత సమకాలీన పరిస్థితులు, పరిణామాల నుండి చైతన్యవంతులు కావాల్సి ఉంది. నాటి నిస్వార్థ జాతీయోద్యమంలోని ప్రజా నాయకుల త్యాగాలను విస్మరిస్తున్న తీరును, రాజ్యాంగబద్ధ పాలన సాగించని విధానాల నుండి పాఠం నేర్చుకోవాల్సి ఉంది. నాటి నాయకులు సర్వం త్యాగం చేసి దేశానికి స్వాతంత్ర్యం తెస్తే ఆ తర్వాత డాక్టర్ అంబేద్కర్ దేశ ప్రజలందరికీ సమానమైన ఓటు హక్కును కల్పించారు. ఆనాడే వారు స్వేచ్ఛ సమానతలు సాధించాల్సిన బాధ్యత నేటి పాలకులపైనే ఉందని నొక్కి చెప్పినారు. కానీ అవి యేవి సంపూర్ణంగా అమలు జరగడం లేదు. ప్రజలు నేటి పాలకుల వైఫల్యాలు, స్వార్థ విధానాల మూలంగా దాపురించిన అనుభవాల నుండి చైతన్యం పొందాలి. లేదంటే మళ్లీ రాజకీయ పార్టీ వలలో పడి మోసపోతే చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభం లేదని గమనించాలి. ●

# 'మహా' గోసకు పరిష్కారం లభించేదెలా?

సంపత్ గడ్డం

నిజాం ఆధ్వర్యంలో హైదరాబాద్ సంస్థానంగా కొనసాగిన తెలంగాణ, మహారాష్ట్రలోని ఆరు జిల్లాలు, ఇటు కర్ణాటక ఉన్నాయి. అయితే నిజాం అనంతరం ఏర్పడిన ఆయా రాష్ట్రాలవల్ల హైదరాబాద్ సంస్థానంలోని మహారాష్ట్ర ప్రాంతాలు ఆ పరిధి లోకి కర్ణాటక ప్రాంతాలు చేరాయి. కాగా తెలంగాణను బలవంతం గా ఆంధ్రలో విలీనంచేయడంతో దాదాపు ఏడుదశాబ్దాలు ఈ గడ్డ పడ్డ గోస అందరికి తెలిసిందే. అయినప్పటికీ తెలంగాణ విముక్తి కోసం ఏ నాయకుడు బలంగా కొట్లాడిన దాఖలాలు లేవు. మరో వైపు తెలంగాణకు రావలసిన వాటాపై నిలదీసిన నాయకుడు లేక పోవడంతో తెలంగాణ తరతరాలుగా అన్యాయానికి గురవుతూనే వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే సబ్బండ వర్గాల బతుకులు బాగుపడతాయని ఉద్యమ రథసారథి కెసిఆర్ బలమైనసంకల్పంతో రాష్ట్రాన్ని సాధించుకొని నేడు కేవలం9ఏళ్ల కాలంలోనే దేశానికే మార్గదర్శకంగా నిలిచేలా ప్రస్తుతం తెలంగాణ గడ్డ నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఆరంభం రాజకీయ ఉద్యమంతో నాంది పలికింది. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక సీట్లు సాధించి సత్తానుచాటింది. ఆ ఎన్ని కలతో తెలంగాణ ఉద్యమం ఓ శక్తిగా రూపుదిద్దుకున్నదని చెప్ప వచ్చు. ప్రస్తుతం ఉద్యమ రథసారథి కెసిఆర్ దేశంలో గుణాత్మక మార్పు కోసం కిసాన్ సర్కారును నిర్మించడానికి బిఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారు. కాగా బిఆర్ఎస్ ఏర్పాటుతో మహారాష్ట్ర వాసుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఆదిలాబాద్‌కు ఆనుకొని ఉన్న మహా రాష్ట్రకు చెందిన అనేక పల్లెలు తమ గ్రామాలను తెలంగాణలో కలపాలని ఆనాడే తీర్మానాలు చేశాయంటే అప్పటి నుంచే అక్కడి ప్రజలకు కెసిఆర్ నాయకత్వం పట్ల సుదీర్ఘమైన విశ్వాసం ఉన్న దన్న సంగతి గమనించవచ్చు. ఇటీవల బిఆర్ఎస్ ఆవిర్భావ సభ అనంతరం రెండో సభమహారాష్ట్రలోని నాందేడ్‌లో నిర్వహించారు. దీంతో అక్కడి ప్రాంత వాసుల నుంచి విశేష ఆదరణ వచ్చింది. తమ గోసలు తీర్చే నాయకుడు కెసిఆర్ అనే నమ్మకాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలోనే రైతులు ఆత్మహత్యలు అధికంగా ఉండే రాష్ట్రం మహారాష్ట్రనే ఉండడం బాధాకరం. మహారాష్ట్ర మీదుగా తెలంగాణకు వచ్చే గోదావరి, మంజీర నదుల వంటివి ఉన్న ఆ వనరులను రైతాంగానికి అందించడంలో పాలకుల నిర్లక్ష్యం తీవ్రంగా కనిపిస్తుంది. దీంతో దశాబ్దాలుగా మహా రాష్ట్రలోని ప్రజల బతుకులు మారడం లేదు. మరోవైపు ఇటు తెలంగాణ నుంచి అధిక సంఖ్యలో ముంబాయికి వలసలు ఉండేవి. అయితే ఆయా ప్రాంతాల్లో తెలుగు వారు వివిధ ప్రాంతా ల్లో వ్యాపారాలతో నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం ఇది కూడా బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా కలిసి వచ్చే అవకాశం ఉంది. సిఎం దూరదృష్టితో మహారాష్ట్రలోని గోసను విముక్తి చేయడానికి పక్కా ప్రణాళికలతో కృషిచేయడంతో మహారాష్ట్ర వాసులకు కెసిఆర్ మహా ఆశాకిరణంలా మారారు. దేశవ్యాప్తంగా రైతు సంక్షే మమే ఏకైక ఏజెండాగా ముందకు వస్తున్న కెసిఆర్ మొదటగా కిసాన్ సెల్ బాధ్యులను ఆయా రాష్ట్రాకు నియమిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా మహారాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షునిగా మాణిక్ కదమ్‌ను నియమించారు. దీంతో అక్కడ రైతులు, ఇతర వివిధ ప్రముఖులు బిఆర్ఎస్‌లో చేరి కిసాన్ సర్కారుతో బతుకులను బాగుపరుచుకోవడానికి ముందుకు వస్తున్నారు. పాత హైదరాబాద్ సంస్థానంలోని ఔరంగాబాద్, బీడ్, నాందేడ్, పర్భనీతో వివిధ ప్రాంతాల్లోని ప్రజలు సైతం కలిసిరావడం శుభపరిణామం. మరోవైపు మహారాష్ట్ర నలువైపులా ఇటు కర్ణాటక ప్రాంతాల నుంచి చేరికలు జరుగుతూ బిఆర్ఎస్ పార్టీ వేగంగా విస్తరిస్తోంది. అందుకు ప్రధాన కారణం కెసిఆర్ నాయకత్వమనే చెప్పవచ్చు. ఇటీవల మహారాష్ట్ర ఆప్ పార్టీ ఉపాధ్యక్షు నితోపాటు మరెంతో మంది బిఆర్ఎస్‌లో చేరుతున్నారు. అంటే మహారాష్ట్ర వాసులకు బిఆర్ఎస్ ప్రస్తుతం ప్రత్యామ్నాయంగా కన్పి స్తున్నది. సహజవనరులు ఉన్నా మహారాష్ట్రలోని ప్రజల రైతుల బతకులు బాగుపడలేకపోయాయి. దీంతో మహారాష్ట్రవాసులకు బిఆర్ఎస్ మహా ఆశకిరణంలా నిలుస్తుంది. బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ సైతం మహారాష్ట్రపై ప్రత్యేక దృష్టిసారించారు. అందుకు బిఆర్ఎస్ ఏర్పడిన తరువాత మొదటిసారిగా అక్కడ స్థానిక సంస్థల ఎన్ని కల్లో పోటీ చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని చూస్తుంటే తెలంగాణ రాష్ట్రం సాధన క్రమంలో ఇక్కడ స్థానిక సంస్థల్లో పోటీచేసి గెలుపొంది ప్రభావం చూపినట్లు మహారాష్ట్ర లోను స్థానికసంస్థల ఎన్నికలలో సత్తాచాటి దేశానికి ఓ సందేశాన్ని ఇవ్వడానికి సిద్ధమైందని భావించ వచ్చు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్‌తో కెసిఆర్ కదిలితే దేశంలోని బిజెపి సంపన్నుల తో దోస్తీ చేస్తుంది. ఏదిఏమైనా తెలంగాణ ఉద్యమ రథసారధి మరోసారి దేశం కోసం తీసుకుంటున్న నిర్ణయాలకు మెజారిటీ ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వడివడిగా విస్తరి స్తున్న భారత రాష్ట్రసమితికి మహారాష్ట్ర మణిహారంగా నిలువ నున్నది. బిఆర్ఎస్ ఆవిర్భావం తరువాత నాందేడ్‌లో తొలి సభనిర్వహించగా ఇప్పుడు నిర్వహిస్తున్న కందార్‌సభ మహాప్రభావం చూపిదేశ నలుమూలల బిఆర్ఎస్ వేగంగా విస్తరించనుందని చెప్పవచ్చు. ●

# నోట్ల రద్దు ఎవరికి లాభం?

మోటె చిరంజీవి

నోట్ల రద్దు పూర్తిగా మతిలేని చర్య. అనేక మంది పౌరులు నోట్లరద్దు కారణంగా కష్టాలుపడుతున్నారు. గంటల కొద్దీ ఎటిఎంల ముందు నిలబడి కొత్త కరెన్సీ కోసం అవస్థలు, మితంగా డబ్బులు ఇవ్వడం, ట్రాన్సక్షన్ తగ్గించడం జరిగింది. నోట్లరద్దు వల్ల బ్లాక్ మనీ, ఫేక్ కరెన్సీ మనుగడలో లేకుండాపోతుందని ప్రభుత్వం చెప్పింది. కానీ ఆ లక్ష్యం మాత్రం నెరవేరలేదు. సాధారణంగా ఆర్బీఐ బోర్డు రికమెండ్ చేస్తే నోట్లరద్దు జరుగుతుంది. కానీ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంతో నోట్లను రద్దు చేసింది. డీమానిటైజేషన్ విషయంలో ఇంత మెరుపు వేగంతో ఎందుకు వ్యవహరించారు? నోట్లరద్దు వల్ల కలిగే లాభనష్టాలపై అసలు చర్చించారా అన్న విషయాన్ని ఇప్పటివరకు తెలుపలేదు. నవంబర్ 7న రాసినలేఖ, ఆర్బీఐ బోర్డు అజెండాను ఇంతవరకు పార్లమెంటు ముందు పెట్టలేదు. ఏ పబ్లిక్ డొమైన్‌లో కూడా అదుబాటులో లేవు. దీన్ని బట్టే కేంద్రప్రభుత్వం ఈ విషయంలో ఎలా వ్యవహరించిందో అర్థం చేసుకోవచ్చు. దేశంలోని నల్లడబ్బు దొంగలను పట్టుకునేందుకు అవసరమైనదిగా కేంద్రప్రభుత్వం దీన్ని భావించింది. అది అట్టర్ ఫ్లాప్‌యింది. పెద్దనోట్ల రద్దువల్ల నల్లడబ్బును నియంత్రించకపోగా సామాన్య ప్రజలు అనేక కష్టాలకు గరవుతున్నారు. అంతే కాకుండా బడా కంపెనీలకు బాసట అయింది పెద్దనోట్ల రద్దు. పెద్దనోట్ల రద్దు విషయం జరిగి ఆరేళ్లు దాటిపోయినా, అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయింది కేంద్రప్రభుత్వం. అప్పుడురద్దయిన పెద్దనోట్లు 1000, 500 రూపాయల తాలూకు మొత్తం విలువ 15.41 లక్షల కోట్ల రూపాయలుగా రిజర్వ్‌బ్యాంకు గణాంకాలు చెప్పింది. నోట్ల రద్దు జరిగిన సమయంలో చెలామణిలో ఉన్న కాగితపు కరెన్సీ మొత్తం విలువ 17.74 లక్షల కోట్ల రూపాయలు కాగా 2022 డిసెంబరు 23 నాటికి రిజర్వ్‌బ్యాంకు గణాంకాల ప్రకారం ఈ మొత్తం 32.42 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. ఆశించినంత డిజిటల్ లావాదేవీలు పెరగకపోవడం, ఆన్‌లైన్ లావాదేవీలలో సుంకంపెంచడం, ఆన్‌లైన్ లావాదేవీలను నెలలో కొంత మేరకు మాత్రమే వాడుకోవాలని నియమ, నిబంధనలు పెట్టడం జరిగింది. అయినప్పటికినీ ప్రైవేట్ యాప్‌ల ద్వారా లావాదేవీలు బాగానే జరిగాయి. జరుగుతున్నాయి కూడా. రద్దయిన 1000, 500 రూపాయల నోట్లస్థానంలో వెలువడిన 2000 రూపాయల నోట్లు నేడు సాధారణ చెలామణిలో కనబడడం లేదు. ఈ నోటు బడా బాబులు, బడా కంపెనీలు, రాజకీయనేతలు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, కార్పొరేట్ దిగ్గజాలకు చేతుల్లోమాత్రమే కనిపిస్తున్నాయి. నోట్ల రద్దు లక్ష్యాలు ఏమైనప్పటికీ దాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుసరించిన విధానం చట్ట విరుద్ధంగా ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పెద్దనోట్ల ద్వారా రూపా



యి విలువ కూడా తగ్గిపోయింది. ఒక డాలర్‌కు 82 రూపాయల పైగా పెరిగింది. దీనికి కారణం కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు అనే మాట వాస్తవం. పెద్ద నోట్ల రద్దు అంటూ ఆరున్నరేళ్ల కిందట ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకున్న ఏకపక్ష నిర్ణయంతో దేశ ఆర్థిక వ్యవస్థకు రూ.ఐదు లక్షలకోట్ల వరకూ నష్టంవాటిల్లింది. దేశ జిడిపి వృద్ధికి కీలకంగా పరిగణించే వ్యవసాయం, రియల్ ఎస్టేట్, నిర్మాణరంగం, హెల్త్‌కేర్, టూరిజం, హాస్పిటాలిటీ, మ్యానుఫాక్చరింగ్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసులు, యేవియేషన్, ఆటోమొబైల్ తదితర పదికిపైగా రంగాలు కుదేలయ్యాయి. ఈ ప్రభావంతో దాదాపు 62లక్షలమంది కార్మికులు,ఉద్యోగులు ఉపాధి కోల్పోయారు. మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్, ఏవియేషన్, టెలికం ఇలా మరికొన్ని రంగాలపై కూడా పెద్దనోట్ల రద్దు నిర్ణయం తీవ్ర ప్రభావాన్ని చూపించింది. నగదు చెలామణిలో లేకపోవడం ఒకవైపు, డిజిటల్ చెల్లింపులపై అప్పట్లో అంతగా అవగాహన లేకపోవడంతో ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేక పలువురు కంపెనీలను మూసివేశారు. దీంతో లక్షలాది మంది ఉపాధి కోల్పోయారు. ఆటోమొబైల్ సేల్స్ 70శాతం వరకు పడిపోయాయి. మొత్తం రూ.1.36 లక్షల కోట్ల వరకు ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిలినట్లు ఆర్థికరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. పెద్దనోట్ల రద్దు ప్రకటనతో ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక దుకాణదారులు పాత రూ.500 రూ.1000 నోట్లను తీసుకోవడానికి నిరాకరించారు. డిజిటల్ పేమెంట్ల వాడకం అప్పటికీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంతో రైతన్నలు యాసంగి కాలాన్ని కోల్పోవల్సి వచ్చింది. నేషనల్ సీడ్ కార్పొరేషన్ దగ్గర 1.38 లక్షల క్వింటాళ్ల గోధుమ విత్తనాలు అలాగే ఉండిపోయాయంటే పరిస్థితి ఏ స్థాయిలో అదుపుతప్పిందో అర్థంచేసుకోవచ్చు. మరోవైపు అప్పటికే పంట వేసిన రైతన్నలు కూలీలకు నగదు ఇవ్వలేక కోతలను నిలిపేశారు. దీంతో వేలాది మంది రైతు కూలీలు ఉపాధి కోల్పోయారు. ఇక అప్పటికే చేతికొచ్చిన పంటను విపణిలో విక్రయించడానికి చిన్న, సన్నకారు రైతులు అరిగోసలు పడ్డారు. ఇలా మొత్తంగా పెద్దనోట్ల రద్దు నిర్ణయం వల్ల రెండేళ్లపాటు సాగురంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. భారత స్థూల విలువ జోడింపు (జిడిపి)లో సగభాగంగా పరిగణించబడే వ్యవసాయం, తయారీ, నిర్మాణం వంటి రంగాలు నోట్ల రద్దుతో కుదేలయ్యాయి. దేశంలో ఉద్యోగాలు సృష్టించడంలో ఈ మూడు రంగాలదే కీలకపాత్ర. జీవిఏనుమొత్తం ఉత్పత్తుల విలువ, అందించిన సేవల ఆధారంగా లెక్కిస్తారు. జివిఏ గణాంకాలను విశ్లేషిస్తే ఈ మూడు రంగాలు కొన్నేళ్లుగా ఎనిమిది శాతం వృద్ధిరేటుతో ముందుకు వెళుతున్నాయి. ఈ గణాంకాలు నోట్ల రద్దుకు ముందు నమోదయ్యాయి. కానీ నోట్ల రద్దు తర్వాత గణాంకాలను విశ్లేషిస్తే తర్వాతి రెండు త్రైమాసికాల్లో ఈ రేటు 8 శాతం నుంచి 4.6 శాతానికి పడిపోయింది. పెద్దనోట్ల రద్దు ద్వారా కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు, చిరు వ్యాపారులు, దినసరి కూలీలు, రైతులు, వివిధ రంగాలలో పనిచేసేటువంటి కార్మికులు. సబ్బండ జాతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నోట్ల రద్దు ద్వారా సామాన్య జనంపైన కూడా ప్రభావం పడి, వివిధరకాల పన్నుల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి కట్టడం జరుగుతుంది. ●



## ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ (యూజేఎఫ్) హ్యాండ్ బుక్ రిలీజ్

విశాఖపట్నం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ (యూజేఎఫ్) హ్యాండ్ బుక్ ఆదివారం ఉదయం సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య జీఎస్ఎన్ రాజుకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూజేఎఫ్ వార మాట్లాడుతూ ఈ యూజేఎఫ్ అవిర్భావం నుంచి విలువైన సలహాలు సూచనలు చేస్తూ సంఘ కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న జీఎస్ఎన్ రాజుకి యూజేఎఫ్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యూజేఎఫ్ చేస్తున్న కార్యక్రమాలను రాజు కొనియాడారు. దశాబ్దల కాలం క్రితం తెలంగాణలో ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం ఉద్భృతంగా ఉన్నా సందర్భంలో వెనుకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్ర కోసం గొంతు లేని ప్రజల గొంతుగా ఏర్పడిన యుజెఎఫ్‌కు ఆచార్య జి ఎన్ ఎస్‌రాజు తన వేతనం నుంచి ఆర్థిక సహాయం ఇచ్చి యూ జెఎఫ్ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులు సామాజిక బాధ్య తతో ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధికి కావలసిన అవసరాన్ని గుర్తించి తనవంతు సహాయ సహకారాలు అందించారు. మేధో మధనం మేధావి మౌనం సమాజానికి నష్టం ఒక ప్రాంతానికి ప్రయోజనం జరిగే సందర్భంలో ఇంకొక ప్రాం తంలో అదే తరహా ప్రయోజనం ఉత్తరాంధ్రలో జరగవలసిన సందర్భంలో అచార్యులుగా కీలక భూమిక పోషించారు. విశ్వవిద్యాలయంలో అనేకమంది ఆచార్యులతో వివిధ శాఖల ద్వారా ఉత్తరాంధ్ర ఎలా వెనక్కు నెట్టబడింది. తద్వారా సామాజిక అసమానతలు రాకుం డా ఎలాంటి చర్యలు తీసుకోవాలని అంశాల మీద అనేక సద స్సులు సమావేశాలకు ఆతిధ్యమిచ్చారు. ఈ కార్యక్రమంలో యూజేఎఫ్ ప్రతినిధులు, డి హరనాధ్, కనకరావు, అరుణ్‌కుమార్, అధ్యక్షులు డా.ఎం ఆర్ ఎన్ వర్మ పాల్గొన్నారు.

## ఉపమాక వెంకన్న గుడి అభివృద్ధికి సహకరిస్తా.. కొద్ది రోజుల్లో వస్తా

**వీసం అన్ని పెద్దాయనికి వివరించా - టిటిడి బోర్డు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి**





నక్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఉత్తరాంధ్రా కలియుగ వెంకటేశ్వరస్వామి అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని వైకాపా రీజియన్ కో-ఆర్డినేటర్ టీటీడీ బోర్డు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి చెప్పారు. ఆదివారం ఉదయం కాకినాడ జిల్లా తుని ప్రాంతంలో ఒక కార్యక్రమంలో పాల్గొని విశాఖ వెళుతుండగా అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద కొద్ది సేపు ఆగారు. వైవి సుబ్బారెడ్డిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టన్, విశాఖ దక్షిణనియోజక వర్గపు ఎన్నికల ఇన్‌చార్జి వీసం రామకృష్ణ పార్టీ కార్యకర్తలు మిగతా 7లో

# కీలక నిర్ణయం దిశగా సీఎం జగన్మోహన్‌రెడ్డి

**- మంత్రులు, ఎమ్మెల్యేల్లో టెన్షన్...!? - ఏపీలో రాజకీయం మొదలైంది**



విశాఖపట్నం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఏపీలో ఎన్నికల రాజకీయం మొదలైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నారు. పార్టీ ముఖ్యనేతలతో భేటీ అవుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తరువాత టీడీపీ ఇక విజయం తమదే అంటూ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇటు కీలక నిర్ణయాలకు సీఎం జగన్మోహన్‌రెడ్డి సిద్ధం అవుతున్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం వైపు సీఎం దృష్టి సారించారు. వారి కుటిల రాజకీయాలకు చెక్ పెట్టే దిశగా ఆలోచనలు చేస్తున్నారు.

**పార్టీ నేతలతో కీలకభేటీ:**

ఎన్నికలకు సిద్ధం అవుతున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలుమార్లు గడప గడపకు ప్రభుత్వ వర్క్‌షాప్‌ను సీఎం జగన్మోహన్‌రెడ్డి నిర్వహిం చారు. ఎమ్మెల్యేలకు వారికి ప్రజల్లో ఉన్న గుర్తింపు ...వచ్చే ఎన్నికల్లో సీట్ల కేటాయిం పులపైన సంకేతాలు ఇస్తూ వచ్చారు. కొందరు ఎమ్మెల్యేలకు పనితీరు మెరుగు పర్చుకోవాలంటూ స్పష్టం చేశారు. లేని పక్షంలో రాబోయే ఎన్నికలలో సీటు ఇవ్వడం కష్టం అంటూ సంకేతాలు అందుతున్నాయి.

**ఇక...నెల్లూరు జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు దూరం కావడం:**

నెల్లూరు జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు దూరం కావడంపై వారితో పాటు మరో ఇద్దరు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ చేయడంతో ఆ నలుగురిని పార్టీ సస్పెండ్ చేసింది. అనూహ్యంగా నాలుగు పట్టభద్రుల నియోజకవర్గాలు ... ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానంలో టీడీపీ విజయం సాధించింది. ఈ సమయంలో వారిని పార్టీ సస్పెండ్ చేసింది. ఈ నేపథ్యంలో పార్టీ నేతలతో సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల దిశగా కీలక నిర్ణయాలకు సిద్ధం అవుతున్నారు. 2024లో జరిగే ఎన్నికల సమరానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మిగతా7లో

# కల్యాణ వేడుక.... జగతికి పండుగ

**- కనులవీందుగా సింహాద్రి అప్పన్న కల్యాణం- సింహగిరి శిఖరం భక్తజన సాగరం**

సింహాచలం, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి వార్షిక తిరుకల్యాణం మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఉత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అర్చకులు, ముత్తయిదువులు ఆలయంలో పసుపు కొమ్ములను దంచారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఆలయ ఆస్థాన మండపంలో స్థానాచార్యులు టి.పి.రాజగోపాలచార్యులు ఇన్‌చార్జ్ ప్రధాన అర్చకులు పర్యవేక్షణలో సింహగిరిపై కోట్నాల ఉత్సవం చేపట్టారు. ఉత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం ప్రత్యేకహోమాలు నిర్వహించారు. అనంతరం అష్టదిక్పాలకులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన రాజగోపురానికి ఎదురుగా అన్న ప్రసాదాన్ని పెద్దపోగులా వేసి గ్రామబలిహరణ గావించారు. ప్రహ్లాద వదరుడైన వరహాలక్ష్మి నృసింహస్వామివారిని తిరుకల్యాణోత్సవంలో పాల్గొనేందుకు ఆహ్వానం పలుకుతూ సంప్రదాయరీతిలో గరుడ ధ్వజారోహణం జరిపించారు. గరుడ మండపం వద్ద స్వామివారిని పల్లకిలో ఉంచి ధ్వజస్తంభానికి గరుడ ధ్వజాన్ని ఉంచి షోడశోపచారాలు సమర్పించి శిఖరానికి ఎగురవేశారు. అనంతరం సంప్రదాయాన్ని అనుసరించి ఎదురుసన్నాహం జరిపారు. తూర్పు మాడవీధుల్లో జోడుభద్రాల వద్ద స్వామి, అమ్మవార్లను ఎదురెదురుగా ఉంచి అర్చకులు వధూవరుల గుణగణాలను, గోత్ర, ప్రవరలను చెప్పి కల్యాణానికి అంగీకృతులను చేశారు. కల్యాణోత్సవంలో ప్రధాన వేడుక రథోత్సవం ఘనంగా జరిగింది. గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేకంగా సిద్ధం చేసిన సర్వజనమనోరంజని వాహనంపై అధిష్ఠింపజేశారు. ఇవో వి.త్రినాథ్‌రావు పర్యవేక్షణలో ఆచారం ప్రకారం మత్స్యకారులు కదిరి లక్ష్మణరావు రథోత్సవాన్ని ప్రారంభించారు. కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పుష్పవేదికపై అప్పన్నస్వామి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని, ఉభయదేవేరులను బుగ్గన చుక్కతో అలంకరించి అదిష్టింపజేశారు. వైదికులు విశ్వక్సేనారాధన పుణ్యాహవచనములు చేసిన శుద్ధజలాలతో సంప్రోక్షణ గావించారు. వధూవరులకు కంకణధారణ, వరుడికి నూతన మిగతా7లో









## రంజాన్ పండుగ ఉపాసాలు

**భక్తులకు ఇఫ్తార్ భోజనాలు....**



విశాఖపట్నం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

విశాఖలో రంజాన్ పండుగ సందర్భంగా ఆదివారం ఉపాసాలు చేసే భక్తులకు ఇఫ్తార్ భోజనాల పండుగ నిర్వహించారు. ఈ నేపథ్యంలో జగదాంబ మక్కా మసీదులో రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు, రైటర్స్ అకాడమి వ్యవస్థాపకులు, లీడర్ పత్రికా సంపాదకులు రమణమూర్తి పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి రంజాన్ చేసే భక్తులందరికీ ఇఫ్తార్ భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మా నమ్మకం నువ్వే జగన్

**-జగనన్నే మా భవిష్యత్తు అని జగమంతా చాటాలి**

**-డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు**



విశాఖపట్నం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆశయాలు, ఆదర్శాలు గడప గడపకు చేరేలా చేయడమే ధ్యేయంగా వైసీపీ కన్వీనర్లు పనిచేయాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఇప్పటికే గడపగడపకు అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలలోకి వెళ్తున్నామని నూతనంగా నియమించిన కన్వీనర్లు వారికి కేటాయించిన గృహాలను పరిపాటిగా సందర్శించి జగన్ పరిపాలనపై పొందుకుంటున్న మిగతా7లో



## ఆస్తుల రిజిస్ట్రేషన్లకు కొత్త నిబంధనలు

**-పన్ను చెల్లింపు రసీదులు సమర్పించాలి**

విశాఖపట్నం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఇళ్లు, అపార్టుమెంట్లు, ఖాళీ స్థలాలు వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను విధించింది ముందస్తు సమాచారం లేకుండా ప్రజల్లో అవగాహన కల్పించకుండానే ఈ నిబంధనలను శనివారం నుంచే అమల్లోకి తెచ్చింది. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ దస్తావేజులు, వాటిల్లోని అంశాలు ఈసీ, లింక్ డాక్యుమెంట్లు తదితరాలు ఆధారంగా సబ్ రిజిస్ట్రేషర్ కార్యాలయాల్లో స్టాంపు డ్యూటీ చెల్లిస్తే రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. తాజాగా విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం ఇకపై పన్ను (వేకెంట్ ల్యాండ్ టాక్స్-వీఎల్,) ఇళ్లు లేదా అపార్టుమెంట్‌కు సంబంధిత ఆస్తి పన్ను చెల్లించినట్టు రసీదులు సమర్పించాలి అని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒకవేళ ఎక్కడైనా ఇవి లేకపోతే ప్రత్యామ్నాయంగా లేఅవుట్ ప్లాన్ లేదా ప్లాన్ అప్రూవల్ కాపీని పరిశీలించాల్సి ఉంటుందని సూచించింది. ఖాళీ స్థలం ఆస్తి పన్నును పూర్తిస్థాయిలో చాలామంది యాజమానులు మిగతా7లో

## అనకాపల్లిలో వైసీపీకి ఎదురుదెబ్బ




## వేంపాడు నూకాలమ్మను దర్శించుకున్న గంటా శ్రీనివాసరావు

**వేంపాడులో గంటాకు ఘన స్వాగతం-రాజకీయాలకు అతీతంగా కలిసిన రాజకీయ ప్రముఖులు-మీ అభిమానాన్ని మరచిపోలేను : మాజీ మంత్రి గంటా**





నక్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు నూకాలమ్మను రాష్ట్ర మాజీ మంత్రి, మాజీ ఎంపీ, ఉత్తర నియోజకవర్గపు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం దర్శించుకున్నారు. వేంపాడు వచ్చిన గంటా మిగతా7లో

## పదవ తరగతి పరీక్షలకు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు

**నగర పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్**



విశాఖపట్నం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు...జిరాక్స్ సెంటర్లు మూసివేత పరీక్షా కేంద్రాలకు ఎలాంటి స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు. పరీక్ష కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు మరియు పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది గానీ వ్యక్తులు గానీ ఉండరాదు. మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ వంటి చర్యలకు విద్యార్థులు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం ఈనెల 3 నుంచి ఏప్రిల్ 18 వరకు ప్రతీ రోజు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 మిగతా7లో

## ఐదున్నర దశాబ్దాలు గడిచినా మంత్రి పదవికి నోచుకోని పాయకరావుపేట

**- మంత్రి పదవికోసం కోటిఆశలతో ఎదురుచూస్తున్న ప్రజలు - ఏపార్టీ చేయని సాహసం జగన్‌చేసి.. ఈ నియోజకవర్గానికి మంత్రి పదవి ఇచ్చేనా - గడప గడపకు కాళ్ళు అరిగేలా తిరుగుతున్న గొల్ల**

**- మంత్రి పదవి ద్వారా సీఎం జగన్ బాబూరావులో కొత్త ఉత్సాహాన్ని నింపుతారా**

పాయకరావుపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గ చరిత్ర ఒక్కసారి తిరగేస్తే మొదట్లో పాయకరావుపేట, నర్సీపట్నం, ఎలమంచిలి ప్రాంతాలు కలిపి ఉమ్మడి నియోజకవర్గంగా ఉండేది. 1967లో పాయకరావుపేట ఓ ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పడింది. నియోజకవర్గం ఏర్పడిన ఐదున్నర దశాబ్దాలు గడచినప్ప టికఈ నియోజకవర్గానికి ఒక్కసారి కూడా మంత్రి పదవికి నోచుకోలేదు. ఏపార్టీ అధికారంలోనికి వచ్చినా ఆ పార్టీ అధిష్టానం ఈ నియోజకవర్గంలో ఎప్పుడూ చిన్నకన్నే వేసేది. ఎప్పుడూ మంత్రి పదఇవ్వలేదు. మంత్రి పదవి రాలేదన్న నిరాశ ఆయా పార్టీల ద్వారా గెలుపొందిన ఎమ్మెల్యేలతో పాటు నియోజకవర్గం అందరిప్రజలలో నెలకొంది. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోనికి మిగతా 7లో



## వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహిళామణుల కంఠసీమలో...

**-దేవరాపల్లి అట్టహాసంగా వైఎస్ఆర్ ఆసరా మూడో విడత నగదు పంపిణీ : డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**

విశాఖపట్నం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



గర్భిణీలకు సామూహిక శ్రీమంతల నిర్వహణలో పాల్గొని ఆసరా కార్యక్రమంలో భాగంగా దేవరాపల్లిలో అట్టహాసంగా వైఎస్సార్ ఆసరా మూడో విడత నగదు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పంచాయితీరాజ్ మంత్రి, రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పశుసంవర్ధక శాఖ రైతు భరోసా, ఉచిత వైద్యశిబిరం, కూరగాయల పెంపకం, టెక్స్టైల్స్ స్టాల్‌లను సందర్శించి, 104వైద్య సేవల అంబులెన్స్ ప్రారంభించింది. దేవరాపల్లి మండల వ్యాప్తంగా 10,538 మంది మహిళా లబ్ధిదారులకు 5,6896,465 కోట్ల రూపాయల నగదు పంపిణీ అనుక్షణం పేదవాడి భవిష్యత్తు కోసం తపించే నాయకుడు సీఎం జగన్ అని కొనియాడారు. మండలల్లో అని మట్టి రోడ్లను మిగతా7లో

# ఆర్‌వి నగర్ బస్ షెల్టర్ స్థలం ఆక్రమణ

**- స్థానిక వైసీపీ నేత సహకారంతోనే ఆక్రమించారని పలువురు ఆరోపణ**

**- అధికారులు తక్షణమే స్పందించి బస్‌షెల్టర్ ఆక్రమదారులపై చర్యలు చేపట్టాలని కోరుతున్న ప్రజా సంఘాలు, ప్రయాణికులు**



గూడెం కొత్తవీధి ఏప్రిల్ 2, ప్రభాతవార్త

చింతపల్లి సీలేరు ప్రధాన రహదారికి గూడెం కొత్తవీధి సమీపంలో ఆర్‌వి నగర్‌లో గ్రామంలో సుమారు 10 గ్రామాలు ప్రయాణికులు సేద తీర్చుకునే బస్‌షెల్టర్ మిగతా7లో

# గంటాను కలిసిన పార్టీ నేతలు

## స్వాగతం పలికిన శ్రేణులు



నక్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మాజీ మంత్రి ఉత్తర నియోజక వర్గపు శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావును టీడీపీ పాయకరావుపేట నాయకులు, ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా మాజీ టీడీపీ ఉపాధ్యక్షులు కొల్లపల్లి బాబ్జీరాజు ఇంటికి వచ్చిన సందర్భంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దండు అచ్యుతరామరాజు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, రాష్ట్ర పార్టీ నాయకులు వి.వినోదరాజు, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ జెడ్పీటీసీ కొప్పి శెట్టి కొండబాబు, అల్లు సర్వేసామూర్తి, గోసల చినతాతారావు, మేరుగు నాగేశ్వరరావు, కరి వెంకట సత్యనారాయణ, అల్లాడ రాజు, కళ్లేపల్లి వరహాలు రాజు (బుజ్జి), అప్పలరాజు (దత్తుడు), వెంకటపతిరాజు, రవిరాజు శ్రీనురాజు (బాబిలరాజు), మాజీ సర్పంచ్ సత్తిబాబురాజు, నల్లల ఈశ్వరరావు, దేవవరపు వెంకటేశ్వర్లు, తోలేటి శ్రీను, ప్రగడ వీరబాబు, సీనియర్ నాయకులు, సంఘ సేవకులు గొట్టుముక్కల శ్రీహరిరాజు, అయినంపూడి శ్రీరామచంద్రరాజు, వెలగా సుధాకర్‌లతో పాటు పలువురు ఉన్నారు.





పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు తన కుమారుడు వివాహానికి రావాలని కోరుతూ వైకాపా ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్, టీటీడీ బోర్డు చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కలిసి సత్కరించి ఆహ్వానించిన దృశ్యం. ఆ సమయంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావులను ఆహ్వానించారు. ఇదిలా ఉండగా విశాఖలో ఎమ్మెల్సీ వంశీకృష్ణను ఎమ్మెల్యే బాబూరావు ఆధ్వర్యంలో వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతాబాబులు కలిసి పలు విషయాలు మాట్లాడారు. (నక్కపల్లి -ప్రభాతవార్త)





# గంటాను సత్కరించిన విశాఖ డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ



నక్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు (ఉత్తర నియోజకవర్గపు శాసనసభ్యులు) ను వేంపాడు వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన విశాఖ డెయిరీ సీనియర్ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ సత్కరించారు. ఆయనతోపాటు మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు గొట్టుముక్కల శ్రీహరిరాజులు కలిశారు. గతంలో ఎంపిగా ఉన్నప్పుడు గ్రామాలకు చేసిన అభివృద్ధిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆనాడు వేసిన సిసి రోడ్లు, ఇంకుడు గొయ్యిలు ఈనాడు ఎంతో ఉపయోగపడ్డాయని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు.



# కొప్పిశెట్టిని పరామర్శించిన టీడీపీ రాష్ట్ర మహిళా నేత అనిత



నక్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఇటీవల గుండెకు, కాలుకు సంబంధించి ఆపరేషన్ చేయించుకుని నక్కపల్లిలో ఇంటవద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండల టీడీపీ అధ్యక్షులు సీనియర్ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్‌ను శనివారం రాత్రి రాష్ట్ర టీడీపీ మహిళ్ళా అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గపు ఇన్‌చార్జి వంగలపూడి అనిత పరామర్శించారు. అన్నయ్య త్వరగా కోలుకోవాలని మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొవాలని, ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆమెతో పాటు టీడీపీ నాయకులు వైయిబోయిన వెంకటరమణ, రమాకుమారి, అల్లాడ తాతారావు, సన్యాసిరావులు ఉన్నారు.

# పిడుగు పడి రైతుకు తీవ్ర గాయాలు

## రెండు గేదేలు మృతి



నక్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త


మండలంలోని దొంకాడ శివారు సీతానగరం పొలాల్లో ఆదివారం సాయంత్రం పిడుగు పడిన సంఘటనలో ఒక రైతు తీవ్రంగా గాయపడగా తన రెండు గేదేలు మృతి చెందిన సంఘటన,. ప్రగడ చక్రవర్తి పొలంలో గేదేలు మేపుతుండగా పిడుగు ఒక్కసారిగా పడటంతో చక్రవర్తి గాయపడ్డాడు. నక్కపల్లి ఆసుపత్రికి తరలించారు.




# అమ్మవారిని దర్శించుకున్న పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, చాంబర్ ప్రతినిధుల బృందం

## పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ ప్రధాన అర్చకులు

## ఘనంగా రాజేంద్రప్రసాద్‌కు సర్పంచులు సత్కారం



పాడేరు, ఏప్రిల్ 2,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ మరియు పంచాయితీరాజ్ చాంబర్ ప్రతినిధుల బృందం పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి ఆలయాన్ని ఆదివారం దర్శించుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, బృందం ప్రతినిధులకు రాష్ట్ర పంచాయితీరాజ్ ఉపాధ్యక్షులు, టిడిపి రాష్ట్రకార్యదర్శి బొర్రా నాగరాజు, టిడిపి మహిళా రాష్ట్ర కార్యదర్శి బొర్రా విజయరాణి,మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, టిడిపి సీనియర్ నాయకులు కొట్టగుళ్లి సుబ్బారావు, సర్పంచులు పాంగి పాండురంగస్వామి, బాకూరు వెంకటరమణరాజు, తామర్ల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర తదితరులు ఘన స్వాగతం పలికారు.అనంతరం పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్‌కు ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంశర్మ ఆలయపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతూ అమ్మవారి గర్భగుడిలోకి తీసుకువెళ్లి అమ్మవారి పేరిట ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. అమ్మవారి దర్శనం అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు కొట్టగుళ్లి సుబ్బారావు,సర్పంచులు పాండురంగస్వామి, బాకూరు వెంకటరమణరాజు, మాజీ సర్పంచ్ పిన్నయ్యదొర, ఆలయకమిటీ సభ్యులు వైవిబి రాజేంద్రప్రసాద్‌కు శాలువాలతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా పంచాయితీరాజ్ గౌరవ అధ్యక్షులు పుసులూరి నరేంద్ర, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మిముత్యాలరావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి, పంచాయితీచాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనెపు రామకృష్ణనాయుడు, గౌరవ సలహాదారులు ముల్లంగి రామకృష్ణారెడ్డి,రా ష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపుమునిరెడ్డి, చింతకాయల సుజాత,ముత్యాలు, సోమునాయుడు, చెక్కా ధనుంజయ్ యాదవ్, చిత్తూరు జిల్లా పంచాయితీరాజ్ అధ్యక్షులు కోక ప్రకాష్‌నాయుడు, చిత్తూరు సర్పంచులు సంఘం అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి కుప్పాల మురళి,విశాఖ జిల్లా పంచాయితీరాజ్ అధ్యక్షులు ఎరుకునాయుడు,ఉత్సవ కమిటీ సభ్యులు,టిడిపి నాయకులు మర్మరెడ్డి,బొడ్డేటి వరలక్ష్మి,బొడ్డేటి ఆనందరావు, తెలుగు యువత నాయకులు విక్కినాథం, కొట్టగుళ్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, ప్రతినిధుల బృందం పాడేరులో ఘన స్వాగతం



పాడేరు, ఏప్రిల్ 2,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ఏజెన్సీ పర్యటనలో భాగంగా పాడేరులో పర్యటించిన పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, పంచాయితీరాజ్ చాంబర్ ప్రతినిధుల బృందం పాడేరులో ఆదివారం పర్యటించారు. పాడేరులో మొదటిసారిగా పర్యటించిన పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, పంచాయితీరాజ్ ప్రతినిధులు బృందానికి పంచాయితీరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక సర్పంచులు, టిడిపి నాయకులు,మహిళా నాయకులు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి భారీ చిత్రపటాన్ని అందజేసి శాలువాలను కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా రాష్ట్ర కార్యదర్శి బొర్రా విజయరాణి,మాజీ జిల్లా చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ,మర్మరెడ్డి,బొడ్డేటి వరలక్ష్మి,సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి, విశ్వనాథం తదితరులు స్వాగతం పలకారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా పంచాయితీరాజ్ గౌరవ అధ్యక్షులు పుసులూరి నరేంద్ర,రాష్ట్ర సర్పంచులు సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మిముత్యాలరావు,రాష్ట్ర ప్రధానకార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి,పంచాయితీచాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనెపు రామకృష్ణనాయుడు, గౌరవ సలహాదారులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపుమునిరెడ్డి, చింతకాయల సుజాత,ముత్యాలు, సోము నాయుడు, చెక్కా ధనుంజయ్ యాదవ్,చిత్తూరు జిల్లా పంచాయితీరాజ్ అధ్యక్షులు కోక ప్రకాష్‌నాయుడు,చిత్తూరు సర్పంచులు సంఘం అధ్యక్షులు ,రాష్ట్ర కార్యదర్శి కుప్పాల మురళి, విశాఖ జిల్లా పంచాయితీరాజ్ అధ్యక్షులు ఎరుకునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీలను నిర్వీర్యం చేసిన ప్రభుత్వం

## ఉత్సవ విగ్రహాలుగా సర్పంచులు

## పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్



పాడేరు, ఏప్రిల్ 2,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అంత్యంత దారుణంగా పంచాయితీలను నిర్వీర్యం చేస్తూ గ్రామీణ ప్రజలను దెబ్బతీస్తూ.. సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చివేసి మా పంచాయితీ నిధులను దొంగిలించినప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఉద్యమంలో పాడేరు,అరకు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలకు చెందిన వైసిపి,టిడిపి సర్పంచులు ముందుకు వచ్చి చారి త్రాత్మకమైన ధర్నాలు,భిక్షాటన,శిరోముండనం చేస్తూ అనేక రూపాల్లో ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేసిన గిరిజన సర్పంచులందరికీ పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. అరకు, పాడేరు ఏజెన్సీ పర్యటనలో భాగంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మాట్లాడారు.పంచాయితీరాజ్ చాంబర్,సర్పంచుల సంఘాలు కేవలం సర్పంచులు గురించి వాళ్ల అధికారులు,హక్కుల గురించే కాకుండా మారుమూల ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో గిరిజన గ్రామాల్లో ఉన్న ప్రజలకు జరుగుతున్న అన్యాయాలు అక్రమాలపై ఉద్యమాలు,ఆందోళనలు చేస్తున్నామన్నారు.ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు న్యాయం చేకూర్చాలని మా గ్రామ ప్రజలకు త్రాగునీరు,రోడ్లు,డ్రైనేజీ,వీధి లైట్లు,పారిశుద్ధ్యం,వైద్యం తదితర ప్రాధమిక సౌకర్యాలు కల్పించాలని ఉద్యమాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.పంచాయితీరాజ్ అనేది ఎమ్మెల్యే రాజ్యంగా మారిపోయిందన్నారు.సర్పంచులకు సంబంధంలేకుండా గ్రామ సచివాలయాలను పెట్టి గ్రామ వాలంటీర్ల ద్వారా ఎమ్మెల్యేలు అధికార పార్టీ పరిపాలన కొనసాగిస్తున్నారని రాజేంద్రప్రసాద్ అన్నారు.ప్రభుత్వం గ్రామ సచివాలయాలను.వాలంటీర్లను తీసుకువచ్చి పంచాయితీల్లో విలీనం చేయాలని పంచాయితీరాజ్ చాంబర్,సర్పంచులు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. పంచాయితీలకు, సర్పంచులకు వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించి అవి దొడ్డిదారిన జిల్లా కలెక్టర్ ద్వారా ఎమ్మెల్యేలకు ఇచ్చి ఒక్కొక్క సచివాలయానికి 20 లక్షలు ఇచ్చి ఎమ్మెల్యేలు నిర్ణయించిన పనులు గ్రామాల్లో చేస్తున్నారని చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ఆరోపించారు.దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు.ఆ నిధులు మా గ్రామ ప్రజలవి.పంచాయితీ నిధులని ఆయన స్పష్టం చేసారు.పంచాయితీ నిధులను ఎమ్మెల్యేలకు దానం చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి జగన్ ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు.సర్పంచులకు,ఎంపిటిసిలకు గౌరవ వేతనం 15వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని అలాగే ఎంపిపిలకు,జెడ్పీటిసిలకు 30 వేల రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలని పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.12 డిమాండ్లతో రాష్ట్ర ప్రభుత్వంపై పంచాయితీరాజ్,సర్పంచులు సంఘాలు ఉద్యమాలు చేస్తున్నామని అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేస్తూ అందరి అభిప్రాయాలను తీసుకొని సర్పంచులు హక్కుల సాధనకు,నిధులు మంజూరుకు పెద్ద ఎత్తున ఉద్యమం త్వరలో చేపట్టనున్నామని రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ స్పష్టం చేసారు. రాజకీయాలకు అతీతంగా మహాత్మగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యమే సాధనే ద్యేయంగా ఎమ్మెల్యే రాజ్యం రద్దు చేయించి చట్టబద్ధంగా రాజ్యాంగ బద్దంగా రావలసిన నిధులు,విధులు అధికారాన్ని సాదించడం కోసం గాంధేయ మార్గంలో ఈ ఉద్యమాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నామని ఆయన స్పష్టం చేసారు.కేంద్ర ప్రభుత్వం పంచాయితీలకు ఇస్తున్న 14,15 ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లుల పేరుతో దొంగదారిన దొంగిలించారని పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ఆరోపించారు.ఈ సమావేశంలో పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు,తెలంగాణా పంచాయితీరాజ్ గౌరవ అధ్యక్షులు పుసులూరి నరేంద్ర,రాష్ట్ర సర్పంచులు సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మిముత్యాలరావు,రాష్ట్ర ప్రధానకార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి, పంచాయితీ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనెపు రామకృష్ణనాయుడు,గౌరవ సలహాదారులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపుమునిరెడ్డి,చింతకాయల సుజాత, ముత్యాలు, సోమునాయుడు, చెక్కా ధనుంజయ్ యాదవ్, చిత్తూరు జిల్లా పంచాయితీరాజ్ అధ్యక్షులు కోక ప్రకాష్‌నాయుడు,చిత్తూరు సర్పంచులు సంఘం అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి కుప్పాల మురళి,విశాఖ జిల్లా పంచాయితీరాజ్ అధ్యక్షులు ఎరుకునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విడిచి పెట్టిన బ్యాగును అప్పజెప్పిన హైవే సిబ్బంది... అభినందనలు

నక్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

బస్సులో ప్రయాణం చేస్తూ దిగే స్టేషన్ వచ్చే సరికి దిగిపోయిన ఆ మహిళా కానిస్టేబుల్ బ్యాగ్‌ను హుటాహుటిన స్పందించిన ఆ బస్సును వెంబడించి ఆ బ్యాగ్‌ను గుర్తించి బాధితురాలకు నక్కపల్లి హైవే సిబ్బంది అప్పజెప్పిన సంఘటన. విశాఖకు చెందిన మహిళా పోలీసు ఆదివారం నక్కపల్లిలో ఆమె ఎక్కిన బస్సు దిగారు. ఆమెకు సంబంధించిన బ్యాగ్ మరచిపోయి దిగినట్లు గుర్తించిన ఆమె పోలీసులకు సంప్రదించి ఆ బ్యాగ్‌లో పావుతులం బంగారం, 7 వేల నగదు ఉందని చెప్పడంతో నక్కపల్లి పోలీసులు స్పందించి ఎక్కిన బస్సును వెంబడించి ఆ బ్యాగ్‌ను స్వాధీన పరుచుకుని ఎస్ఐ శిరీషా సమక్షంలో అందజేయగా సిబ్బందిని అభినందించారు.

# చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో చిల్డ్రన్ క్లబ్



నక్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంలో ఆదివారం గ్రంధాలయాధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో చిల్డ్రన్ క్లబ్ కార్యక్రమం నిర్వహించారు. ఈచిల్డ్రన్‌క్లబ్‌లో విద్యార్థులచే నీతికథలు, పుస్తకాలు చదివించారు. వివిధ పాఠశాలల నుంచి 20మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎ.అప్పలరాజు, ఉపాధ్యాయులు సిహెచ్‌సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పాల్తేరులో ఏకాహ భజన కార్యక్రమం



పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం పాల్తేరుగ్రామంలో జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం ముత్యాలమ్మ అమ్మవారి గుడివద్ద గల రామాలయంలో ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకూ 24 గంటల పాటు జరుగుతున్న ఏకాహం భజన కార్యక్రమానికి హారతులు ఇచ్చి ప్రారంభించారు. దివంగత దేవవరపులోవరాజు కుమారులు హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలలో పాల్తేరు, అంకంపేట గ్రామాలకు చెందిన భజనబృందాలు పాల్గొనన్నుట్లు అలాగే ఆదివారం ఉదయం మొదలుకుని 3వ తేదీ సోమవారం ఉదయం వరకూ రామాలయంలో 24 గంటల పాటు ఏకాహం భజనకార్యక్రమం జరుగుతుందని దేవవరపు రాంబాబు తెలిపారు. వచ్చిన భజన బృందాలకు ఫలహారం, భోజనం, ప్రసాదాలు ఏర్పాటుచేయనున్నట్లు రాంబాబు చెప్పారు. ప్రతిఏడాది ఒక్కడ శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, భక్తులు శ్రీముత్యాలమ్మ గుడిసెంటర్ రామాలయం ఆలయకమిటీ పాల్గొన్నారు.


# అంబేద్కర్ కరపత్రం విడుదల చేసిన కృష్ణస్వరూప్



పాయకరావుపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

డాక్టర్ అంబేద్కర్ జయంతి మహోత్సవాలను పురస్కరించుకుని దళిత బహుజన పార్టీ(డిబిపి) వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆదివారం కరపత్రం విడుదల చేశారు. ఐక్యరాజ్య సమితి యుఎన్‌ఒచే విశ్వవిజ్ఞా నవంతుడుగా ప్రకటించిన ప్రపంచమేధావి అంబేద్కర్‌గా కృష్ణస్వరూప్ అన్నారు. ఇండియా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించే మహోత్సవాలను విజయవంతం చేయాలని పౌరసమాజానికి పిలుపు ఇస్తూ నేడు దళిత బహుజన పార్టీ అధ్యక్షులు కృష్ణస్వరూప్ పాయకరావుపేటలో పరివర్తన నిలయంలో కరపత్రంలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డిబిపి జిల్లాఅధ్యక్షులు దువ్వాడదావీదు (చంటిబాబు) పేట పట్టణ అధ్యక్షులు జెక్కల సూరిబాబు, కార్యదర్శి చిరుకూరి రమణ, డిబిఎస్ఎఫ్ జిల్లాకన్వీనర్ పెదపాటి నూకరాజు, ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఈలపు నాగబాబు, మాల మహానాడుపేట అసెంబ్లీ ఇంచార్జు గారా విజయ్‌బాబు, నాయకులు బడుగు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైవి సుబ్బారెడ్డిని సత్కరించిన వైసిపి నాయకులు





పాయకరావుపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

టిటిడి బోర్డుచైర్మన్ ఉత్తరాంధ్రా జిల్లాల కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డికి పాయక రావుపేటలో వైసిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఆదివారం కాకినాడ నుంచి విశాఖపట్నం వైపుగా వెళుతున్న వైవి సుబ్బారెడ్డిని మార్గమధ్యం పాయకరావుపేట తాండవా జంక్షన్ జాతీయ రహదారి వద్ద పేట వైసిపినాయకులు పిఎల్‌పురం మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు గూటూరు శ్రీనివాస్, జెడ్పీటీసి లంక సూరిబాబు, గారా ప్రసాద్ తదితరులు కలిశారు. పుష్పగుచ్ఛం వైవి సుబ్బారెడ్డి చేతికి ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఇదిలా ఉండగా రెడ్‌కాన్వెంట్ వీదిలో మమతామల్టీస్పెషల్ ఆసుపత్రిని రాష్ట్ర రహదారులు భవనాలశాఖామాత్యులు దాడిశెట్టిరాజా, టిటిడి బోర్డు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి చేతులమీదుగా ప్రారంభోత్సవం జరిగింది. దాడిశెట్టి రాజా, వైవి సుబ్బారెడ్డి సమక్షంలో ఐసియు విభాగాన్ని పిఎల్‌పురం మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు గూటూరు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ విజిట్




చోడవరం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

చోడవరం వాసవి క్లబ్, వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో జోన్ చైర్మన్ పూపర్ల సతీష్ ఫ్రెండ్లీ విజిట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ప్రెసిడెంట్ పసుమర్తి శేష అశోక్, సెక్రటరీ పుట్టా నరేష్, ట్రెజరర్ బోగవిల్లి గణేష్ వాసవి క్లబ్ సభ్యుల సంఘం డైరెక్టర్లు మరియు వాసవి సంఘ సభ్యులు విచ్చేశారు. జోన్ చైర్మన్ పూసర్ల సతీష్ ను పసుమర్తి హరిబాబు ప్రెసిడెంట్ పసుమర్తి శేష అశోక్ చేతుల మీదుగా సన్మానించి బహుకరించారు.

# ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికుల సంక్షేమ సమగ్ర సర్వేయాత్ర



చోడవరం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఏపీ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికుల సంక్షేమ సమగ్ర సర్వేయాత్ర-2 ప్రారంభిస్తున్నట్టు సెక్రటరీ తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అయిదు లక్షల ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం వారికి విన్నవిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్మికశాఖ ద్వారా భవన నిర్మాణ అదర్ కన్‌స్ట్రక్షన్స్ సంక్షేమం బోర్డు నుంచి కార్మికులకు సంక్షేమ పథకాలు గత మూడు సంవత్సరాలుగా నిలిపివేశారు. కావున సంక్షేమ బోర్డులో గుర్తింపు పొందిన కార్మికులకు సంక్షేమ పథకాలు మరలా అందజేయాలి. ప్రైవేటు ఎలక్ట్రికల్ కార్మికుల వృత్తికి సంబంధించిన పరికరాలు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ద్వారా రూ.2 లక్షల సబ్సిడీతో లోను సదుపాయం కల్పించాలి. ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికులు, ఎలక్ట్రికల్ షాక్ వల్ల చనిపోయినవారికి రూ.10 లక్షల పరిహారం అందజేయాలి. ఎలక్ట్రిషియన్ డే ను ప్రభుత్వం గుర్తించాలి. ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి మండలానికి ఎలక్ట్రికల్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎల క్ట్రికల్ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. రాష్ట్ర వ్యాప్తంగా రూ.5 లక్షల మంది ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికులు వారి కుటుంబాలు ఈ వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారికి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# నేటి నుంచే పదోతరగతి పరీక్షలకు నాలుగు కేంద్రాల్లో ఏర్పాట్లను తనిఖీ : ఎంఇఓ కె.తాతబ్బాయిదొర



రాజవొమ్మంగి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఏప్రిల్ మూడో తేదీ నుండి ప్రారంభమయ్యే పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, నాలుగు పరీక్షాకేంద్రాల్లో ఏర్పాట్లను రాజవొమ్మంగి ఎంఇఓ కె.తాతబ్బాయిదొర ఆదివారం సాయంత్రం తనిఖీ చేశారు. నాలుగు పరీక్షాకేంద్రాల్లో 491 మంది విద్యార్థులు 24 గదుల్లో 28 మంది ఇన్వజిలేటర్లు, నాలుగు సిఓలు, డిపార్టుమెంట్ ఆఫీసర్ల పర్యవేక్షణలో పరీక్షలను వ్రాయనున్నారన్నారు. సింగంపల్లి పరీక్షాకేంద్రానికి కారకస్టోడియన్, సిట్టింగ్ స్కాడ్‌గా రాజవొమ్మంగి హైస్కూల్ హెచ్.ఎం శ్రీనివాసరావు విధులు నిర్వహించనున్నారని అన్నారు. ఇన్వజిలేటర్లు కూడా జంబ్లింగ్ పద్ధతిలో మార్పు జరుగుతుందని, అల్లూరి జిల్లా విద్యాధికారి పర్యవేక్షణ పరీక్షలు జరుగుతున్నట్లు వెల్లడించారు. జెడ్డంగి పరీక్షాకేంద్రంలో జెడ్డంగి హైస్కూల్, ఆశ్రమ హైస్కూల్, బోర్నగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాల నుండి 124 మంది విద్యార్థులు ఏడు గదులు, సింగంపల్లి పరీక్షా కేంద్రంలో సింగంపల్లి, అమీనాబాద్ గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలకు చెందిన 76 మంది విద్యార్థినులు, నాలుగు గదులు, రాజవొమ్మంగి జెడ్‌పి హైస్కూల్, లాగరాయి జెడ్‌పి హైస్కూల్, రాజవొమ్మంగి ఎపిఆర్ బాలికల ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ బాలురు, బాలికల పాఠశాలలు కలిపి 291 మంది విద్యార్థులు ఉండగా వారిలో రాజవొమ్మంగి బాలురు ఆశ్రమ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 130 మంది, రాజవొమ్మంగి జెడ్‌పి హైస్కూల్ పరీక్షా కేంద్రంలో 161 మంది పరీక్షలను వ్రాస్తున్నట్లు యంఇఓ తెలిపారు.

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించిన విద్యార్థులు



పీఎం పాలెం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులం సెంట్రల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ మధురవాడ, విశాఖపట్నం పాఠశాలలో చదువుతున్న 5 విద్యార్థినులు, ఒక ఉపాధ్యాయులు టి.రాంబాబు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. ముగ్గురు విద్యార్థినులు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఏటిఎల్ మారథాన్ 7వేల ప్రాజెక్టుల నుంచి మొదటి 10 స్థానాల్లో నిలిచి బెంగళూరులో జగరబోయే నాలుగు రోజుల షిప్రెన్యూర్ లో డెల్ గ్లోబల్ టీం యుఎస్ఎ వారితో ఇంట్రాక్ట్ అవుతారు. ఇలాంటి ప్రతిభా పాఠవాలు చూపిన విద్యార్థినులను సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డా.మేరుగు నాగార్జున అభినందించి ప్రశంసా పత్రాలను అందజేసి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులం సమన్వయ కర్త ఎస్.రూపవతి, సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ డి.వి.రమణమూర్తి, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కొమ్మాది ప్రిన్సిపాల్ టి.నాగమణి, విద్యార్థినుల గైడ్ టీచర్ డా.టి.రాంబాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఉపాధి కల్పనలో జిల్లాకు 5వ స్థానం

## : అల్లూరి జిల్లా డ్వామా పిడి రమేష్‌రామన్ - జిల్లాలో రాజవొమ్మంగి ప్రధమస్థానం



రాజవొమ్మంగి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధిహామీ పనులకల్పన లక్ష్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా డ్వామా పిడి రమేష్‌రామన్ అన్నారు. కనీస దినసరి వేతనంలో రాష్ట్రంలో 4స్థానంలో ఉన్నట్లు ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. అల్లూరి జిల్లాలో ఉపాధిహామీ పనుల కల్పనలో రాజవొమ్మంగి మండల 101 శాతంతో ప్రధమస్థానంలో నిలిచిందన్నారు. రాజవొమ్మంగి మండలంలో 5లక్షల 91 వేల 759 మంది వేతనదారులకు పనుల కల్పన లక్ష్యంలో 5 లక్షల 98 వేల మంది ఉపాధిని ఇచ్చి 101 శాతం లక్ష్యం దాటిందన్నారు. రాజవొమ్మంగి మండలంఓ 9002 జాబ్‌కార్డుల్లో 15వేల 731 మంది ఉన్నారన్నారు. రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర, ఏపిఓ సురేష్‌కుమార్, క్షేత్రస్థాయి సిబ్బందిని పిడి రమేష్‌రామన్ అభినందించారు. అల్లూరిజిల్లా హుంకుంపేట మండలంలో 9లక్షల 43వేల 474 పని దినాలను వేతనదారులకు కల్పించి రెండోస్థానంలో నిలిచిందని వివరించారు. హుంకుంపేట మండలంలో 14వేల 667 జాబ్‌కార్డులు ఉన్నాయన్నారు. 10 లక్షల 37 వేల మందికి ఉపాధిహామీ పని కల్పనలో లక్ష్యం కాగా 9 లక్షల 43 వేల 474 పని కల్పించినట్లు పిడి అన్నారు. అల్లూరి జిల్లాలో కోటి 16 లక్షల లక్ష్యానికి 1కోటి 18 లక్షల 33 వేల 857 మందికి పని కల్పించి రూ.275 కోట్ల 18 లక్షల 89 వేలు వేతనాలను ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో లక్షా 92 వేల 318 కుటుంబాలకు చెందిన 4లక్షల 32వేల 862మంది వేతనదారుల్లో 3లక్షల 53వేల 558 వేతనదారులు పనులకు వస్తున్నారని పిడి రమేష్‌రామన్ వివరించారు. జిల్లాలో 100 రోజులు ఉపాధిహామీ పనిని 22 వేల 664 మంది పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.

# నేటి నుంచే.. 'టెన్'షన్.. 'టెన్'షన్..

## - పదో తరగతి పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు

## -మూడు పరీక్షాకేంద్రాలు.. హాజరుకానున్న 645 మంది విద్యార్థులు




కొయ్యూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొయ్యూరులో ఈనెల 3 నుంచి పదోతరగతి పరీక్షల సందడి ప్రారంభంకానుంది. మండల కేంద్రంలోని కొయ్యూరు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కొయ్యూరు గిరిజనసంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల-1, కొయ్యూరు ప్రభుత్వోన్నత పాఠశాల మూడుకేంద్రాల్లో ఈనెల 3 నుంచి 18 వరకు పదోతరగతి పరీక్షలు జరగనున్నాయి. ఇందులో గురుకుల పాఠశాల పరీక్షాకేంద్రంలో 240మంది, గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల-1 కేంద్రంలో 231మంది, ప్రభుత్వోన్నత పాఠశాల కేంద్రంలో 174మంది విద్యార్థులు మొత్తం 645మంది విద్యార్థులు పరీక్షరాయనుండగా ఇప్పటికే పరీక్షాకేంద్రాలద్ద ఏర్పాట్లు పూర్తిచేశారు. ఇందులో గురుకుల పాఠశాలలో డి.బాలమురళీకృష్ణ, ఆశ్రమ పాఠశాల బాలుర-1లో కె.బాలన్న, ప్రభుత్వోన్నత పాఠశాలలో పి.అప్పారావు డిపార్ట్‌మెంట్ అధికారులుగా వ్యవహరించనున్నారు. ఒక్కో పరీక్షాకేంద్రం వద్ద ఇద్దరుచొప్పున విఆర్వోలు సిట్టింగ్ స్క్వాడ్‌గా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. ఈ మూడు పరీక్షాకేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్టు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, బాలుర-1 హెచ్‌ఎం ఎస్‌బిమూర్తి, ప్రభుత్వోన్నతపాఠశాల హెచ్ఎం రామారావు ఒకప్రకటనలో తెలిపారు. పరీక్షాకేంద్రాల వద్ద వైద్యసిబ్బంది, ప్రధమ చికిత్స పరికరాలు, తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండనున్నట్టు వివరించారు. ఇదిలా ఉండగా పరీక్షాకేంద్రాల వద్ద ఎటువంటి అల్లర్లు జగరక్కుండా ఉండేందుకు పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. పరీక్ష ప్రారంభసమయానికి ముందే విద్యార్థులు పరీక్షాకేంద్రాలకు చేరుకోవాల్సి ఉంది. తమ విద్యార్థులు పదోతరగతి పరీక్షలు ఎలా రాస్తారో? నంటూ మరోవైపు విద్యార్థుల తల్లిదండ్రులు టెన్షన్ పడుతున్నారు. ఇదిలా ఉండగా పదో తరగతి పరీక్షల నిర్వహణపై సంభంధిత ఉన్నతాధికారులు డేగకన్ను వేసినట్టు తెలుస్తోంది. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్టు మండల విద్యాశాఖాధికారి జి.బోడంనాయుడు తెలిపారు.

# కీలక నిర్ణయం దిశగా సీఎం జగన్మోహన్‌రెడ్డి

5వ పేజీ తరువాయి

తన అస్త్రాలకు పదునుపెడుతున్నారు. సమావేశాలలో వైసీపీ నాయకులకు సరైన దిశ, దిశానిర్దేశం చేస్తున్నారు.ప్రజలకు సంక్షేమ పథకాలు చేరుతున్నాయా లేదా ఆ దిశగా పనిచేయాలని కోరారు. ప్రతి వైసిపి నాయకులు, కార్యకర్తలు కష్టించి పని చేసి ఓట్లరను ఓటు వేయమని అడగండి అని ఆదేశించారు. ప్రజలు తప్పక తమని గుండెలో పెట్టుకొని ఓటు వేస్తారన్న ధీమాను వ్యక్తం చేశారు.

# కల్యాణ వేడుక.... జగతికి పండుగ

5వ పేజీ తరువాయి

యజ్ఞోపవీత సమర్పణ చేశారు. మహసంకల్పం చెప్పి శుభముహూర్త వేళ జీలకర్ర బెల్లం పెట్టారు. తరువాత లక్ష్మి అష్టోత్తర శతనామావళితో మాంగళ్యధారణ జరిపించారు. ముత్యాలు కలిపిన అక్షింతలతో తలంబ్రాలు కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. స్వామివారి కల్యాణంలో పలువురు రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారలు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో వైసీపీకి ఎదురుదెబ్బ



విశాఖపట్నం, మార్చి 2, ప్రభాతవార్త

అనకాపల్లి నియోజకవర్గం అనకాపల్లి చెందిన వైసీపీ ముఖ్యనాయకులు పల్లెల గణేష్ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి తన 70మంది అనుచరులతో ఆదివారం జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి పరుచూరి భాస్కరరావు జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈసందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయాల్లో మార్పు కేవలం పవన్‌కళ్యాణ్ తోనే సాధ్యం అని అన్నారు. రాష్ట్రంలో తనసొంత డబ్బుతో ప్రజలకు సేవ చేస్తున్న ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ ని పేర్కొన్నారు. పార్టీ మీద నమ్మకంతో పల్లెల గణేష్ లాగా ఇంకా ఎంతో మంది నాయకులు సిద్ధంగా ఉన్నారు. అని అన్నారు. జనసైనికులు సమిష్టి కృషితో అనకాపల్లి లో రాష్ట్రంలోని జనసేన జెండా తప్పకుండా ఎగురుతుంది అని తెలిపారు. అనంతరం పల్లెల గణేష్ మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలు తమను ఎంతో ఆకర్షించాయి అని అన్నారు. అనకాపల్లిలో జనసేన పార్టీని గెలిపించి భాస్కరరావు ని అసెంబ్లీకి పంపించేందుకు తాము అందరం కృషి చేస్తాము అని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు మంగా ఈశ్వర్ గెంజి సత్యారావు, రాందాస్, గోవింద్, మాట్రూ దామోదర్, రాయి జనార్ధన్, నగిరెడ్డి, పవన్, కోన దుర్గ , నాగేశ్వరరావు, బంటు రవి, కొసిరెడ్డి త్రినాధ్, సేనపతి రవి, పోతిన సాధుబాబు, కోనేటి లోవరాజు కోమురు ప్రసాద్, కరణం రాము, బొబ్బది రమణ తదితరులు పాల్గొన్నారు.

# వేంపాడు నూకాలమ్మను దర్శించుకున్న గంటా శ్రీనివాసరావు

5వ పేజీ తరువాయి

శ్రీనివాసరావుకు నక్కపల్లి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు, మాజీ పీఎసిఎస్ అధ్యక్షులు కళ్లేపల్లి చినఅప్పలరాజు (బాబ్జీరాజు) ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు ఘనంగా స్వాగతం పలికారు. బాబ్జీరాజు అమ్మవారి విశిష్టను ఆయనకు వివరించిన అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కళ్లే బాబ్జీరాజు వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన గంటా శ్రీనివాసరావుకు పువ్వుల వర్షం కురిపించారు. కుటుంబసభ్యులు క్షేత్రానికి వచ్చిన ఆయనను ఘనంగా సత్కరించారు. బాబ్జీరాజు పట్టుదల ఉన్న వ్యక్తని ఇటువంటి వ్యక్తులు పార్టీకి అవసరమని, 2024లో చంద్ర బాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని నమ్ముకున్న వారికి నష్టం జరగదని, గంటా శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆయనను భుజం తట్టి అభినందించి అన్నారు. వ్యవసాయ క్షేత్రం వద్ద గంటా వస్తున్న విషయం తెలుసుకున్న అభిమానులు, పార్టీ శ్రేణులు ఆయనను కలిశారు. బాబ్జీరాజు గంటా శ్రీనివాసరావుకు బొబ్బిలి వీణను ఇచ్చి సత్కరించారు. గంటాను కలిసిన వారిలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు తోటనగేష్, జనసేన పార్లమెంటు నాయకులు గెడ్డం బుజ్జి, రాష్ట్ర సర్పంచ్ సంఘం మాజీ అధ్యక్షులు వి.వినోద్‌రాజు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలంకాశీనాయుడు, మాజీ ఉపాధ్యక్షులు, గొర్ల రాజుబాబు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, నల్లల వెంకట్రాజు, విశాఖ డెయిరీ సీనియర్ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ, బుద్ధరాజు రమేష్‌రాజు, దండు అచ్చుతరామరాజు, మీగడ సత్యనారాయణమూర్తి, రవిరాజు,కోసూరి శ్రీను, కర్రి వెంకట సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ కొప్పిశెట్టి బుజ్జి, యువనాయకులు మేడేటి శంకర్, గోసల చినతాతారావు, అల్లు రామ్మూర్తి, బ్లూ వాటర్ రాజు, రాంబాబురాజులతో పాటు పెద్దఎత్తున యువకులు, పలువురు ప్రజాప్రతినిధులుకలిసిన వారిలో ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు

5వ పేజీ తరువాయి

గంటల వరకు నిర్వహించు పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులులేకుండా చర్యలు తీసుకున్నామని పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లును మూసివేయిస్తున్నామని తెలిపారు. నగర వ్యాప్తంగా 136కేంద్రాలలో 29607 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారని ప్రతి పోలీసు స్టేషన్ వారు వారి పరిధిలో ఉన్న కేంద్రాలలో అవసరమైన మేరకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి ఆవకతవకలు మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకబ్బందిగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు సీపీ ఆదేశించారు. పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణ నిర్వహించేందుకు ఇతర శాఖల సమయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేశామని ప్రతి సర్కిల్‌కు మొబైల్ పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేశామని పరీక్షలు జరుగు సమయంలో ఫ్లయింగ్ సా ్వడ్లు నిరంతరం తిరుగుతూ ఉంటాయని పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. విద్యార్థులు ఉదయం 9.30గంటలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోనికి అనుమతించబోరని కావున దయచేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి సరైన సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా చూడాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులతో పాటు పరీక్ష విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బంది ఎవరు కూడా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని, పరీక్ష కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు మరియు పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది వ్యక్తులు గానీ ఉండరాదని అన్నారు.చిట్టీలు, పుస్తకాలు పెట్టి మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కు విద్యార్థులు ఎవరైనా పాల్పడిన వారికి ఎవరైనా సహకరించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నగర వ్యాప్తంగా ఏ పరీక్ష కేంద్రం వ్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన వెంటనే 9493336633 కు సమాచారం అందించాలని సీపీ తెలియజేశారు.

# వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మహిళామణుల కంఠసీమలో...

5వ పేజీ తరువాయి

సిసి సిమెంట్, తారు, రోడ్లుగా అభివృద్ధి చేశాం. జల్ జీవన్ మిషన్ ద్వారా 190 కోట్ల రూపాయలతో ఇంటింటికి తాగునీరు అందిస్తున్నాం అని అన్నారు. అమ్మఒడి నాడు-నేడు జగనన్న గోరుముద్ద, ఆసరా, సున్నా వడ్డీ, ఆరోగ్య శ్రీ ఇలా అన్ని సంక్షేమ పథకాలు ద్వారా ప్రజల అవసరాలు తర్చేన ప్రభుత్వం వైసీపీ అని అన్నారు నియోజకవర్గం పరిశీలకులు ఉరుకూటి అప్పారావు మాట్లాడుతూ మంచి చేశాను అని నమ్మితే మాత్రమే ఓటు వేయండి అని చెప్పే దమ్మున్న నాయకుడు సీఎం జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈ నేపథ్యంలో మహిళా అధ్యక్షురాలు ఈర్ల అనురాధ మాట్లాడుతూ పారదర్శకంగా అవినీతి లేకుండా పథకాలు అందిస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డికి, డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడుకి మంచి పేరు తెచ్చేలాగా మండలంలో పనిచేస్తాం అని అన్నారు. మాజీ ఎంపీపీ కిలపార్తీ భాస్కర్ గత ప్రభత్వం మనల్ని మోసం చేస్తే మనందరి ప్రభుత్వం ప్రజలందరినీ ఆదుకోంది. జడ్పిటీసీ కర్రి సత్యం, ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌వి నగర్ బస్ షెల్టర్ స్థలం ఆక్రమణ

5వ పేజీ తరువాయి



ఆక్రమణకు గురైంది. ఆర్‌వి నగర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి స్థానిక వైసీపీ నేత అండదండలతో బస్ షెల్టర్ స్థలాన్ని ఆక్రమించి షెడ్డు నిర్మించి వేరొక వ్యక్తికి నెలకు 1500 రూపాయలకు అద్దెకు ఇవ్వడం పలు విమర్శలకు తావిస్తోంది. ఆర్‌వి నగర్ గ్రామంలో సుమారు 20 ఏళ్ల క్రితం నిర్మించిన బస్ షెల్టర్ పక్కనే ఉన్నటువంటి చెట్టు తొలగించే క్రమంలో బస్ షెల్టర్ దెబ్బతిని శిధిలావస్థకు చేరుకుంది. పై కప్పు కూలిపోవడంతో గ్రామంలో పెద్దమనిషిగా చలామణి అవుతున్న వ్యక్తి ఆ స్థలాన్ని ఆక్రమించి రేకుల షెడ్డు ఏర్పాటు చేసి స్వప్రయోజనాల వినియోగించుకొని వేరొక వ్యక్తికి 1500 రూపాయలు అద్దెక ఇవ్వడం జరిగింది. ఇదంతా స్థానిక వైసీపీ నేత కనుసన్నల్లోనే జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ బస్‌షెల్టర్ లేకపోవడంతో చుట్టుపక్కల సుమారు 10 గ్రామాల ప్రజలు తలదాచుకోవడానికి నీడ లేక మండుటెండలలో చెట్ల కింద ప్రయాణికులు నిరీక్షించాల్సి న పరిస్థితి ఏర్పడింది. ప్రజల పక్షాన్న నిలబడి ప్రజలకు న్యాయం చేయాల్సి న నేతలు గిరిజనేతరులకు వత్తాసు పలుకుతూ ప్రయాణికులకు ఇబ్బంది పెట్టడంపై పలువురు వైసీపీ నేతలపై మండిపడుతున్నారు. గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తూ కబ్జాలకు పాల్పడిన గిరిజన ఇతరులపై కేసులు నమోదు చేసి వెంటనే బస్ షెల్టర్ ఆక్రమదారులపై చర్యలు చేపట్టి నిధులు కేటాయించి బస్ షెల్టర్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ప్రజా సంఘాల నేతలు, ప్రయాణికులు అధికార ప్రజా ప్రతినిధులకు కోరుతున్నారు.

# ఐదున్నర దశాబ్దాలు గడిచినా మంత్రి పదవికి నోచుకోని పాయకరావుపేట

5వ పేజీ తరువాయి

వచ్చిన తర్వాత రాజకీయాల్లో చాలామార్పులు వచ్చాయి. కులసమీకరణలతో పాటు ఇప్పటివరకూ మంత్రి పదవులు ఇవ్వని నియోజకవర్గాలపై కూడా సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టి సారించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గానికి మంత్రి పదవి ఇచ్చి నియోజకవర్గం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకూ ఏపార్టీ చేయని సాహసం తమ పార్టీ చేసిందని ప్రజల్లో మంచిస్థానం సంపాదించే ఆలోచన సీఎం జగన్ చేయవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అత్యంత వీరవిధేయుడు నమ్మకస్తుడుగా పేరొందిన అనకాపల్లి జిల్లా పాయకరావుపేట రిజర్వుడు నియోజకవర్గ ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు అతిత్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు ఊపందున్నాయి. ప్రభుత్వం చేపడుతున్న గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు వయసులో పెద్దవాడైనా నడవడానికి ఇబ్బందికరం అనిపించినప్పటికీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు పాయకరావుపేట నియోజకవర్గం 4 మండలాలలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఇంటింటికీ తిరిగి జగన్మోహన్‌రెడ్డితో శభాష్ అనిపించుకున్న ఎమ్మెల్యేలలో గొల్ల బాబూరావు ఒకరు. 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున గొల్ల బాబూరావు ఎమ్మెల్యేగా గెలుపొంది అనంతరం రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం జరిగిన రాజకీయ పరిణామాల్లో మొట్టమొదట కాంగ్రెస్‌పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన తొలి ఎమ్మెల్యేగా సీఎం జగన్ గుండెల్లో గొల్ల ముద్ర వేసుకున్నారు. అనంతరం జరిగిన బైఎలక్షన్‌లో 15 వేలకు పైగా మెజార్టీతో 2019లో జరిగిన ఎన్నికల్లో 35 వేలకుపైగా మెజార్టీతో పాయకరావుపేట నియోజకవర్గంలో ఓటమి ఎరుగని నాయకుడిగా గొల్ల బాబూరావుకు ముద్రపడ్డారు. 2019 తొలిమంత్రివర్గంలోనే ఆయనకు మంత్రిపదవి దక్కుతుందని అందరూ ఆశపడ్డారు. కానీ ఆయనకు పదవి వరించలేదు. మళ్ళీరెండవసారి మంత్రివర్గ విస్తరణలో ఖచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని ఆశించారు. అయినా మంత్రి పదవి దక్కలేదు. ఆ సమయంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కొంత అసంతృప్తికి లోనైన విషయం అందరికీ తెలిసిందే. అధిష్టానం సముదాయించడంతో గొల్ల బాబూరావు మళ్ళీ నియోజకవర్గంలో యాక్టివ్‌రోల్ పోషించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు కొంతసమ్మతివర్గం ఉన్నప్పటికీ అసమ్మతి వర్గం విషయంలో ఏనాడు కన్నెర్ర చేయలేదు. ఈ అసమ్మతి వర్గం వల్ల ఎమ్మెల్యేకు 2024 ఎన్నికల్లో టికెట్ రాదని ప్రచారం కూడా జరిగింది. ఎమ్మెల్యే గొల్లకు ప్రస్తుతం ఉన్న వయస్సురీత్యా 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని హామీ ఇచ్చి మరొకరికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని అధిష్టానం ఆలోచన చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అసమ్మతి వర్గం ఉత్తరాంధ్రాలో మిగిలిన ఎమ్మెల్యేలు, మ ంత్రులతో లాబీయింగ్ చేసుకుంటూ నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వ్యవహరించినప్పటికీ ఎమ్మెల్యే గొల్ల అవన్నీ పట్టించుకోకుండా చూసీచూడనట్టు వ్యవహరించేవారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. నిజంగా ఎమ్మెల్యే తలుచుకుంటే వ్యతిరేక వర్గీయులపై అధిష్టానంతో చెప్పి ఎలాంటి చర్యలకైనా గొల్ల బాబూరావు ముందడుగు వేయవచ్చు. కానీ కాలమే అసమ్మతి వర్గానికి సమాధానం చెపుతుందని అసమ్మతివర్గం ఎన్నికల సమయానికి తరకు దగ్గరవుతుందనే ఆశతో ఉన్నారు. అధిష్టానం తలుచుకుంటే ప్రస్తుతం ఉన్న కొంతసమ్మతివర్గం ఎమ్మెల్యే గొల్ల బాబూరావుతో చేతులు కలిపి గతంలో మాదిరిగా పనిచేస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని పలువురి అభిప్రాయం. ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం మంత్రి వర్గవిస్తరణ జరుగుతుందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మళ్ళీ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పేరు తెరపైకి వచ్చింది. మంత్రివర్గంలో ఉన్న ఎస్సీ మంత్రులైన తానేటివనిత, విశ్వరూప్, మేరుగు నాగార్జున తదితర మంత్రుల్లో ఎవరోఒకరిని మార్చి ఈసారా ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు మంత్రిపదవి వచ్చే అవకాశాలు ఉన్నట్లు భోగట్టా. పాయకరావుపేట నియోజకవర్గం ఏర్పడిన తర్వాత 5 దశాబ్దాలు గడిచినప్పటికీ ఏపార్టీ ఒక్కసారి కూడా పాయకరావుపేట నియోజకవర్గానికి మంత్రి పదవి ఇవ్వలేదు. అది పాయకరావుపేట ప్రజలు చేసుకున్న పాపమో లేక ఎమ్మెల్యేలకు ఉన్న శాపమో తెలియదుగాని ఈ నియోజకవర్గానికి మంత్రిపదవి రాలేదు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈసారి పాపాలకు, శాపాలకు స్వస్థిచెప్పి ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు మంత్రిపదవి ఇచ్చి రాష్ట్రస్థాయిలో ఏ పార్టీ పాయకరావుపేటకు మంత్రిపదవి ఇవ్వలేదన్న అపవాదు నుంచి పాయకరావుపేట ప్రజలకు విముక్తి ప్రసాదించాలని సీయం జగన్ ఆలోచిస్తే బాగుంటుంది. గతంలో టిటిడి దేవస్థానం బోర్డుసభ్యులుగా ప్రభుత్వ నామినేట్ చేసినప్పటికీ ఎమ్మెల్యే గొల్ల ఆపదవి వదులుకున్నారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తన రాజకీయ జీవితంలో ఒక్కసారైనా మంత్రి పదవి చేయాలని కోటిఆశలతో ఉన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అత్యంత నమ్మకస్తుడు విధేయుడు విజ్ఞానవంతుడు ఏఒక్కరికీ అపకారం చేయరనే పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు మంత్రి పదవి ఇచ్చి సీఎం జగన్మోహన్‌రెడ్డి నూతన శకానికి నాందిపలుకుతారని అంతా భావిస్తున్నారు.

# మా నమ్మకం నువ్వే జగన్

5వ పేజీ తరువాయి

లబ్ధిపై పూర్తి స్థాయిలో అవగాహన ప్రజలకు కల్పించాలని డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని తారువ గ్రామంలో ఏర్పాటు చేసిన కన్వీనర్లు సమీక్షా సమావేశంలో వారికి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు ఉరుకూటి అప్పారావు, మాడుగుల నియోజకవర్గంలోని నాలుగు మండలాల కన్వీనర్లు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తుల రిజిస్ట్రేషన్లకు కొత్త నిబంధనలు

5వ పేజీ తరువాయి

కట్టడం లేదా దాంతో ఈ నిబంధనల వల్ల రిజిస్ట్రేషన్ల సమయంలో క్రమ విక్రయాలకు ఇబ్బందులు తప్పవన్న అభిప్రాయం వ్యక్తిమవుతోంది. ఈ ఆదేశాలు రిజిస్ట్రేషన్ చట్టం స్ఫూర్తికి వ్యతిరేకమని ఆస్తులు రిజిస్ట్రేషన్లను కొత్త నిబంధనలు పలువురు విమర్శిస్తున్నారు. మరోపక్క రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాఫీగా జరగాలంటే ఈసీ పత్రాల జారీ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని వారు సూచిస్తున్నారు. జీపీఏ ద్వారా వ్యయసాయ భూముల క్రయ, విక్రయాల దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు అడంగల్, 1 బి కాపీని సబ్జిస్ట్రార్లు పరిగణనలోకి తీసికోవడం లేదు ఇప్పుడు తప్పనిసరిగా అడంగల్ 1 బిలో జీపీఏ పొందిన వారి పేర్లు ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. వ్యవసాయ భూములకు సంబంధించి సర్వే నెంబర్లు డాక్యుమెంట్లలో తప్పుపడితే ఎమ్మార్వో నుంచి ఎంజాయ్‌మెంట్ సర్టిఫికేట్ తెచ్చుకుంటే సబ్ రిజిస్ట్రేర్ సరిచేసి వారు. తాజా ఉత్తర్వుల్లో ఎమ్మార్వో ద్వారా ఎమా ్మర్వో ద్వారా అడంగల్ సవరణ చేయించుకుని వస్తేనే తదుపరి చర్యలు తీసుకోవాలని సబ్ రిజిస్ట్రేషన్ సరిచేసే వారు తాజా ఉత్తర్వుల్లో ఎమ్మార్వో ద్వారా అడంగల్ లో సవరణ చేయించుకుని వస్తేనే తదుపరి చర్యలు తీసుకోవాలని సబ్ చర్యలు తీసుకోవాలని సబ్ రిజిస్ట్రేర్లను ప్రభుత్వం ఆదేశించింది. భాగస్వామ్యం విభాగ పరిష్కారాలున హక్కు విడుదల దస్తావేజుల (పార్టిషనర్ రిలీజ్ ఆప్ రైట్)కు కొత్త నిబంధన విధించింది కుటుంబ యాజమాని చనిపోయినా పూర్వార్జిత ఆస్తులకు డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ జరగాలన్నా లీగల్ హెయిర్ సర్టిఫికేట్ ఇవ్వాలి.

# ఉపమాక వెంకన్న గుడి అభివృద్ధికి సహకరిస్తా.. కొద్ది రోజుల్లో వస్తా

5వ పేజీ తరువాయి

నాయకులు స్వాగతం పలికారు. వైవి సుబ్బారెడ్డిని వీసం రామకృష్ణ ఉపమాక వెంకన్న చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. ఆ సమయంలో ఆలయాభివృద్ధికి సహకరించాలని, ఒకసారి ఆలయానికి రావాలని కోరగా స్పందించిన ఆయన తప్పని సరిగా అభివృద్ధి చేద్దామని అంటూ మోటుమర్రసత్రం విషయాన్ని దృష్టికి వీసం వీసం తీసుకు వెళ్లారు. ఆ సమయంలో రామకృష్ణ ముఖ్యమంత్రికి అన్ని విషయలు తెలిపారు. అన్ని విన్నారు ఫర్వాలేదు అన్ని సర్దుకుంటాయని, కొద్దిరోజుల్లో కబురు వస్తాదన్నారు. రామకృష్ణ కష్టపడేవారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటాదని, పెద్దాయనికి అన్ని తెలుసునని, భవిష్యత్తు ఉన్నవాడినని వైవి వీసంను భుజం తట్టి అభినందించారు. వైవిని కలిసిన వారిలో సర్పంచ్ నేతల జయరత్నకుమారి, ఎంపిటిసి కొల్నాటి బుజ్జి, ఉపసర్పంచ్ వీసంరాజు, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, గొడుగుల బంగార్రాజు, కొల్నాటి నానాజీ, మాజీ సర్పంచ్ ఎల్లేటి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వెదుళ్ల పాపారావు, సర్పంచ్ వెదుళ్ల రమణ, దేశెట్టి గంగానాగేశ్వరరావు కర్రి బాబ్జీ, వ్యాపారవేత్త మామిడి తాతాజీలు ఉన్నారు.

# వెంకుపాలెం కాఫీవిత్ క్యాడర్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యానారాయణ



అనకాపల్లి, ఏప్రిల్ 2,ప్రభాతవార్త

అనకాపల్లి మండలం, వెంకుపాలెం గ్రామంలో జరిగిన కాఫీ విత్‌క్యాడర్ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. 120 గ్రామాలు, 13 వేల మంది రైతుల జీవితాలు షుగర్‌ఫ్యాక్టరీపై ఆధారపడి ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేయొద్దని ప్రభుత్వాన్నీ కోరారు. త్వరలోనే ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొణతాల శ్రీనివాసరావు, దొడ్డి సూరిబాబు, మాజీఎంపిటిసి రాపేటిరాము, గ్రామ కమిటి అధ్యక్షుడు బుద్ద శంకరరావు, ఆడారి నారాయణరావు,కోయిలాడ జగదీష్, రామకృష్ణ, మోసా నూకరాజు, కొండబాబు, దాడినాగరాజు, వెంకటేష్, ప్రకాష్, వెంకుపాలెం గ్రామ టిడిపినాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
సోమవారం, 03 ఏప్రిల్ 2023

### నిరంతర కృషి, శ్రమ, నిబద్ధత

# తమ లక్ష్య సాధనకు సోపానాలు

### – రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె.మన్మథరావు



**విజయనగరం, ఏప్రిల్2 (ప్రభాత వార్త) :** దేశంలో న్యాయ వాద వృత్తిలో మార్పులు, పరిణామాలు మెళుకువలపై ఆదివారం స్థానిక న్యాయ సేవా సదన్ భవన్‌లో సెమినార్ జరిగింది. ఈ కార్య క్రమాన్ని సెంటర్ ఫర్ర్పమోషన్ లీగల్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకులు కె.రామ జోగేశ్వరరావు, స్థానిక న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.దామోదర రావుల సంయుక్త ఆద్వర్యంలో సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె.మన్మథ రావు మాట్లాడుతూ న్యాయ వాదులు నిరంతర కృషి, శ్రమ నిబద్ధత తమ లక్ష్య సాధనకు సోపానాలు అని అన్నారు. చట్టాల్లో మార్పులు, నూతన చట్టాలపై ఎప్పటికప్పుడు సమీక్షలు విశ్లేషణలు చెయ్యడం వలన వృత్తిలో దోహద పడుతుందన్నారు. సీని యర్లు వారి అనుభవాలు, మెళుకువలు, విధి విధానాలు జూనియర్లకు సమీక్షల ద్వారా తెలియజేస్తే బావి తరాల వారికి దోహద పడతాయన్నారు. సీనియర్లు ప్రస్తుత కాలంలో ఎంతవరకు జూని యర్లకు సహకరిస్తున్నారో ఆత్మ విమర్శ చేసుకోవలసి వుందన్నారు. అదేవిధంగా జూనియర్లు వారి బాధ్యత ఎంత వరకు పాటిస్తున్నారో ఆలోచించుకోవాలన్నారు. ప్రస్తుత మారిన జీవన సరళిలో కక్షిదారులకు అనుగుణంగా తమ వృత్తి ధర్మాలను పాటిస్తున్నారన్నారు. గౌరవ అతిథి నేషనల్ కంపెనీలా ట్రిబ్యునల్ మెంబరు యన్.వి.బద్రినాథ్ మాట్లాడుతూ గతంలో సామాజిక బాధ్యతగా విధులు నిర్వర్తించే వారు. వృత్తిలో ఎదురయ్యే ఒడిదుడుకులు తట్టుకుని కృషి, నిబద్ధతతో శ్రమించినపుడే మంచి ఫలితాలు అందికొగలరన్నారు. న్యాయ వ్యవస్థలో సాంకేతిక విప్లాత్మకమైన మార్పులు చేపట్టారు. తద్వారా ఉన్న చోటు నుండే దేశంలో నలుమూల కోర్టులో వాద, ప్రతి వాదనలు చెప్ప వచ్చునన్నారు. కాలానుగుణంగా వచ్చే మార్పులు, విజ్ఞానంపై అవగాహన పెంచు కోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. గతంలో వ్యక్తి నైపుణ్యంపై ఆధారపడివుంది. నేడు సాంకేతిక విజ్ఞానం జత అవ్వడం న్యాయ వ్యవస్థలో ఎంతో ఉయోగపడుతుందన్నారు. కక్షిదారుల ఆలోచన విధానాలకు అనుగుణంగా వ్యవస్థలో పెను మార్పులు జతచేసి న్యాయ ఫలాలు అందించే దిశలో చర్యలు ఇప్పటికే చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు బి.వి.కృష్ణ రెడ్డి, బైపా అరుణ కుమార్, సీనియర్లు ఐ.సురేష్, యస్.యస్.రాజులు వారి అనుభవాలు, మెళుకువలు వివరించారు. ఈ సెమినార్‌లో జిల్లా అదనపు న్యాయ మూర్తులు కె.రాధరత్నం, షేక్ సికిందర్ భాషా, యం.మీనాదేవి, సీనియర్ న్యాయ మూర్తులు జె.శ్రీనివాస రావు, బి.హెచ్.లక్ష్మీ కుమారితో పాటు సంఘం కార్యవర్గ సభ్యులు ఎ.అంజనీ కుమార్, వి.జి.సంతోష్, పీటర్ మార్టిన్, సుబ్రమణ్య జి.రాంబాబు పలువురు న్యాయ వాదులు సభ్యులు హాజరయ్యారు. సెమినార్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె.మన్మధ రావు, సెమినార్‌లో హాజరైన న్యాయ మూర్తులు, న్యాయ వాదులు పాల్గొన్నారు.

## పెదమానాపురం ఎస్ఐగా శిరీష



**దత్తిరాజేరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** పెదనాపురం ఎస్ఐగా శిరీష ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడపనిచేసేన ఎస్.ఐ బమ్మిడి భాగ్యం బొబ్బిలి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లిపోవడంతో గుర్ల పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన నేను బదిలీపై ఇక్కడికి రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా బాల్య వివాహాలు గ్రామాల్లో తగాదాలు, మహిళలపై అత్యాచారం, తగాదాలు లేకుండా దృష్టి సారిస్తామన్నారు.

## కేంద్రమంత్రి ఆంధ్రా గో బ్యాక్ అనడానికి హక్కులేదు

### – డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర



**సాలూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** నిన్న జరిగిన ఘటనలో కేంద్రమంత్రి ఆంధ్రా పోలీస్ వారిని చూసి మీరు ఎవరిని ఇది ఒరిస్సా భూభాగమని ఆంధ్ర అధికారులకు ఇక్కడ ఏం పనని ఆంధ్రా గో బ్యాక్ అనడం దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని డిప్యూటీ సీఎం పీడికి రాజన్నదొర స్పష్టం చేసారు.ఆదివారం ఉదయం ఆయన నివాసం వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2006 మార్చి 30న సుప్రీంకోర్టు కొటియా గ్రామాల వివాదంపై ఈ భూభాగం ఎవరికి హక్కు లేదని ఒరిస్సా, ఆంధ్రా సమస్య పరిష్కారం అయిన అంతవరకు తటస్థంగా ఉండాలని తీర్పు ఇచ్చిందన్నారు.ఈ తీర్పును చిన్న వారైనా పెద్దవారైనా కట్టుబడి ఉండాలని, ప్రధానిమంత్రి అయినా ఉప ముఖ్యమంత్రి అయిన కోర్టు తీర్పును గౌరవించాలని, భారత దేశ విద్యాశాఖ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వివేకం కోల్పోయి ఆంధ్రా గో బ్యాక్ అనడాని హక్కు లేదన్నారు. అంతేకాకుండా ఇలాంటి ఘటనలు మరల చోటు చేసుకోకూడదని కొటియా వివా దాస్పద గ్రామాల విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహ న్ రెడ్డి ఉపముఖ్యమంత్రి అయిన నేను సమస్య పరిష్కారం అయిన వరకు సమన్వయం పాటిస్తున్నామని తెలియజేశారు జేశారు.

**బోయివాల్మీకిలను గిరిజనులలో కలపడంపై ఉపముఖ్యమంత్రి స్పందన :**

ఎట్టాకేలకు గిరిజనుల ఆవేదన బోయ వాల్మీకుల గిరిజ నులలో కలపడంపై డిప్యూటీ సీఎం స్పందించారు. మా గిరిజనులు మనోభావాలు దెబ్బతినడం నిజమని కాక పోతే తెలుగుదేశం పార్టీ నాయకులు దీనిని ఆసరాగాతీ సుకుని సీఎం ని నన్ను విమర్శించే హక్కు వారికి లేదన్నారు. ఎందుకంటే 2017 డిసెంబర్ 2వ తేదీ ముఖ్యమంత్రి గా చంద్రబాబునాయుడు ఉన్నప్పు డు రాష్ట్రంలో ఉన్న బోయ వాల్మీకులను అందరిని ఎస్టీల్లో కలపాలని శాసనసభలో తీర్మానం చేశారన్నారు. అలాంటప్పుడు టిడిపి అండ్ కోకు మా ప్రభుత్వ నిమర్శించే హక్కు లేదన్నారు. ఏజెన్సీ గిరిజనులకు హక్కులు భంగం వాటిల్లకుండా చూస్తానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారని ఈ సందర్భంగా రాజన్నదొర స్పష్టం చేశారు.

## ధ్యానంతోనే మానసిక ప్రశాంతత : ఎంపీపీ



**శృంగవరపుకోట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** ధ్యానంతోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని ఎంపీపీ సోమేశ్వరరావు తెలిపారు. ఆదివారం మండలంలోని గౌరీ పురం గ్రామంలో ఎస్.కోట బ్రహ్మ కుమారీస్ ఆశ్రమ ఇన్ ఛార్జ్ సోదరి బి.కె శైలజ ఆధ్వర్యంలో శివపరమాత్మ జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ సోమేశ్వరరావు పాల్గొని అనంతరం మాట్లాడుతూ నైతిక విలువలు లోబడినపుడు సమాజంలో చాలామంది అనేక ఒత్తిళ్లకు గురవుతున్నారని ఈ బ్రహ్మకుమారీస్ సేవాకేంద్రాలలో ఒత్తిళ్లను అదిగమించే విధంగా మెడిటేషన్ నేర్పించి ఉన్నతమైన జీవితాన్ని గడపడానికి బ్రహ్మకుమారీలు చేస్తున్న సేవలు అమోఘమని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు,మాజీ ఎంపీటీసీ బీశెట్టి అరుణ,శ్రీగౌరీవిద్యానికేతన్ ప్రిన్సిపాల్ శ్రీనువాసరావు, సుంకరి బుల్లి, ఎస్.కోట, గవరపాలెం, గౌరీపురం, బొద్దాం, రాజీపేట, శివరామరాజుపేట లోనున్న బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

## నేడు జరగబోవు టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**గుమ్మలక్ష్మీపురం ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** మండలంలోని ఏర్పాటుచేసిన ఐదు పరీక్ష కేంద్రాల్లో 1050 మంది విద్యార్థినీ విద్యార్థులు టెన్త్ పరీక్షలు సోమవారం నుంచి రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖ అధికారి నారాయణస్వామి ఆదివారం ప్రభతవార్తకు తెలిపారు ఈ మేరకు మండలంలోని రేగిడి గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత ఆశ్రమ పాఠశాల, టిక్కబాయ్ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత ఆశ్రమ పాఠశాల, మండల కేంద్రమైన గుమ్మలక్ష్మీపురం జడ్పీ హైస్కూల్, భద్రగిరిలోని పిటిజి బాలికల పాఠశాల, బాలురు గురుకుల పాఠశాల విద్యార్థులకు సౌకర్యంగా పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ఈ ఐదు పరీక్ష కేంద్రాల్లో 52 మంది సిబ్బంది.పరీక్షలు నిర్వహణ విధులు నిర్వహి స్తారని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు,వైద్య సౌకర్యాలను ఏర్పాటు చేశామన్నారు అలాగే ఈ పరీక్షల్లో విద్యార్థులు మాస్ కాపింగ్‌కు పాల్పడకుండా కొన్ని సెంటర్లో సీసీ కెమెరాలు నిఘాను ఏర్పాటు చేశామన్నారు అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధిస్తూ పోలీస్ భద్రతను ఏర్పాటు చేశామని ఎంఈఓ తెలిపారు.

## జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలి

### ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య



**దత్తిరాజేరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అక్క చెల్లెమ్మలు అండగా నిలిచి ఆశీర్వదించాలని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్స య్య కోరారు, ఆదివారం మండలపరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఎంపీపీ సింహాద్రప్పలనాయుడు అధ్యక్షతన మూడో విడత వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీకి సంబంధించిన బహిరంగ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన బొత్స అప్పలనరసయ్య మాట్లాడుతూ ఇచ్చిన మాట కోసం రాష్ట్రము ఎన్నో ఇబ్బందులు ఉన్నా ఎంతో ధైర్యంతో డ్వాక్రా సంఘాల సభ్యులకు రుణమాఫీ చేస్తానని మాటకు కట్టుబడి జగన్మోహన్‌రెడ్డి నిలిచాడని ఆయన గుర్తు చేశారు.ఈ మండలానికి సంబంధించిన. 975 స్వయం సహాయక సంఘాలకు. 11379 మంది మహిళలకు 5 కోట్ల. 56 లక్షల 13 వేల. 203. రూపాయలను మహిళలకు జమ చేయడం జరిగిందన్నారు. మహిళలకు ఇంత రుణమాఫీ ఏ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చేశారన్నారు జగన్మోహన్ రెడ్డి మహిళలకు అండగా నిలుస్తూ అమ్మ ఒడి చేయూత వంటి పథకాలు నేరుగా తల్లుల ఖాతాకే జమవుతున్నాయని తెలిపారు. గ్రామాల్లో సచివాలయ ఏర్పాటు చేసి. సచివాల సిబ్బంది ప్రజలకు అన్ని సేవలు అందిస్తున్నారని. రైతులకు రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసి. ఈ క్రాప్ ద్వారా రైతులు పండించే పంటలను ప్రభుత్వం ధరకే కొనుగోలు చేస్తూ రైతుకు న్యాయం చేస్తుందని తెలిపారు జగన్మోహన్ రెడ్డి ప్రజలును నమ్ముకుని అన్ని విధాలుగా అనునిత్యం ప్రజల కోసం ఆలోచించి న్యాయం చేయడం తప్ప ప్రతిపక్ష వాళ్ళు లాగా జన్మభూమి కమిటీలు పెట్టి వారి సొంత మనుషులకే పెన్షన్ కానీ ఇల్లు కానీ ఏ పథకం కావాలన్నా కమిటీ తీర్మానం లేనిదే ఇచ్చేవారు కాదని అటువంటిది ఈ ప్రభుత్వంలో రాజకీయ పార్టీలు తో సంబంధం లేకుండా కుల మత బేదం లేకుండా అందరికీ సమానంగా చూసే వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని గర్వంగా చెప్పొచ్చు అన్నారు గత టిడిపి ప్రభుత్వం ఈ మండలానికి. ఏటి చేశారు చెప్పాలని సవాల్ విసిరారు నేను రెండుసార్లు ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఈ మండలానికి ప్రతి గ్రామానికి తారు రోడ్డు పిల్లలు చదువుల కొరకు షికారు గంజిలో ఒక మోడల్ స్కూల్ దత్తరాజేరు కస్తూర్బా బాలికల పాఠశాల కొత్తవలసలో గురుకుల పాఠశాలను అలాగే ఒక జూనియర్ కాలేజ్‌ను తెచ్చానన్నారు. అన్ని గ్రామాలకు మహిళల కోసం ఇంటింటి కోళాయిలు సిమెంట్ రోడ్లు సి.సి కాలువలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను నేరుగా వాలంటీర్ ద్వారా ఇంటి వద్దకే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే ఈ మండలానికి ఒక గిరిజన యూనివర్సిటీ తేవడం జరిగిందని ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఇవన్నీ చూసి ప్రతిపక్షాలు ఓర్వ లేక బురద జల్లుతున్నారని అన్నారు. మహిళలందరూ ఆలోచన చేసి ఏ ప్రభుత్వం ఏ ఏ పనులు చేసిందో ఆలోచించి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు. జడ్పిటిసి రౌతు రాజేశ్వరి. వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు. రెండో వైస్ ఎంపీపీ. మిత్తరెడ్డి రమేష్ నాయుడు. జిల్లా బీసీ సెల్ మెంబర్ మంత్రి అప్పలనాయుడు ఏఎంసి చైర్మన్ మండల శ్రీనివాసరావు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం వివిధ గ్రామాల నుండి వచ్చిన సర్పంచులు ఎంపీటీసీలు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ఆర్‌బికెలతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు



**పాచిపెంట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** రైతులకు ఆధునిక వ్యవసాయంలో సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించడం కోసమే ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం వలన రైతులకు ఎన్నో ప్రయోజనాలు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. మండలంలో కేరంగి పంచా యతీ నంద్యాడవలస, రాయిగుడ్డివలస రైతుభరోసా కేంద్రాల్లో ఎంతమంది రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనం నుంచి విత్తనం వరకు కావలసిన పూర్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతుభరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాలలో ఒక దృశ్య శ్రవణ (టీవీ) యంత్రాన్ని ఏర్పాటు చేసిందని వివిధ రకాల సేవలు కోసం ఒక కియోస్క్‌ను ఏర్పాటు చేసిందని మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులకు సాంకేతిక సాగు సలహాలు అందించటం కోసం ఒక డిజిటల్ లైబ్రరీని అందుబాటులోకి తేవడంతో పాటుగా తీరిక వేళల్లో చదువుకోవడం కోసం లైబ్రరీని ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. అలాగే రైతు భరోసా అనే మాస పత్రికను సంవత్సరానికి 300 రూపాయల చందాపై రైతులకు అందిస్తుందని తెలిపారు. దీంతో పాటుగా ఆర్‌బికే ఛానల్ అనే ఛానల్‌ను ఏర్పాటుచేసి దాని ద్వారా నిష్ణాతులైన శాస్త్రవేత్తలు మరియు అనుభవజ్ఞులైన రైతులతో సాగులో సలహాలు ఇస్తా గోష్టి చర్చలు రైతుల సాగు సమస్యలకు సూచనలు వంటివి అందిస్తుందని రైతులకు తెలియజేశారు. ఈనెల 3న ఉద్యాన పంటలలో అడవి పందుల బెడద మీద 4న సేంద్రియ ఉత్పత్తుల మార్కెటింగ్, మొక్కజొన్నలో సమస్యలు 6న పశువుల వ్యాధులు నివారణ 11 న ఆహార ఉత్పత్తులలో పురుగుల మందుల అవశేషాలు ప్రభావం 13 న విత్తనం ద్వారా వ్యాపించే తెగుళ్ల అలాగే మల్బరీ సాగు పూల సాగు వరి పంటలో కొత్త రకాలతో పాటుగా రైతుకు ఏడాది పాటు ఆదాయం వచ్చే ప్రణాళిక వంటి వివిధ అంశాలపై ఉదయం 11 గంటలకు, సాయంత్రం నాలుగు గంటలకు ప్రతిరోజు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రైతుల వీటిని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు కోరారు. ఈ కార్యక్రమంలో విఏఏలు అనిల్, సాయికిరణ్ పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**గుర్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** రాష్ట్రంలో నేటి నుండి జరగబోవు పదవ తరగతి పరీక్షలు సందర్భంగా పరీక్షా కేంద్రాలలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు అధికారులకు ఆదేశించారు. ఆదివారం గుర్ల మండల కేంద్రం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పరిక్షా కేంద్రాలలో మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉండేవిదంగా చూడాలన్నారు. రవాణా శాఖ అధికారులను బస్సులను అందుబాటులో ఉండేటట్టు ముందస్తు చర్యలు సూచించామన్నారు. ముఖ్యమైన కూడళ్ళలో విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటోలు, బస్సులు, ఇతర వాహనాలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ చేయాలని, విద్యుత్ కోతలు అమలు విదించరాదని విద్యుత్ సరఫరాకి అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులు కు సూచించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాలలో అత్యవసర వైద్య చికిత్స కోసం అవసరమగు వైద్య సిబ్బందిని నియమించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో పలువురు పదవ తరగతి విద్యార్థులకు కేసలి స్వచ్ఛంద సేవా సంస్థ సమకూర్చిన పరీక్షలు రాయ డానికి సంబంధించిన మెటీరియల్‌ను అందచేశారు.

## వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**కొత్తవలస, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** మండలంలో తుమికాపల్లి గ్రామంలో ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విశ్వనాథ హరికుమార్ ఆధ్వర్యంలో 36 మంది ఒంటరి వృద్ధులకు 12 రకాల నిత్యవసరకులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయనగరం ఎక్సైజ్ సూపరెంట్ సుధీర్, తీగల గుప్తా, పూసర్ల రామన్, రిటైర్డ్ రైల్వే ఎంప్లాయ్ రమణ, వెంకటరత్నం పాల్గొన్నారు. ముఖ్య అతిథి ఎక్సైజ్ సూపర్డెంట్ సుదీర్ మాట్లాడుతూ హరి ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని అన్నారు, రానున్న రోజుల్లో ట్రస్ట్ విషయంలో సహాయ సహకారాలు అందిస్తానని మాటలతో కొనియాడారు. అనంతరం ముఖ్య అతిథులు అయినటువంటి ఎక్సైజ్ సూపర్డెంట్ సుధీర్ కు ఘనంగా సన్మానించడం జరిగింది. సుధీర్ చేతుల మీదుగా తీగల గుప్తాకు, రిటైర్డ్ రైల్వే ఎంప్లాయి రమణకు సన్మానం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ట్రస్ట్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రవి, సభ్యులు నగేష్, వరహాలు, ప్రసాద్, ధర్మ,గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.కెటివి

## ఎడ్యుకేషన్ సెక్రటరీ పోస్టు భర్తీపై జాప్యం

### – అమలు కాని మేయర్ ఆదేశాలు




**విజయనగరం కార్పొరేషన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** నగరంలోని 13వ సచివాలయంలో వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీ పోస్టు చాలా రోజుల నుంచి ఖాళీగా ఉంది. ఈ పోస్టును భర్తీ చేయాలని మేయర్ వెంప డాపు విజయలక్ష్మి ఆదేశించినా, కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు, అసిస్టెంట్ కమీషనర్ ప్రసాదరావు పట్టించుకోక పోవడంతో విపరీతమైన జాప్యం జరుగుతోంది. ఇక్కడ వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీని నాలుగు నెలల క్రితం 5వ వార్డుకు బదిలీ చేశారు. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. ఈ కారణంగా సచివాలయంలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ సచివాలయ పరిధిలో 9,10,11 వార్డులకు చెందిన కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. ఇందులో 11వ వార్డుకు మేయర్ విజయలక్ష్మి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఈ సచివాలయం పరిధిలో సుమారు నాలుగు వేల మంది జనాభా ఉన్నారు. ఈ సచివాలయం పరిధిలో ఎక్కువగా స్లమ్ ఏరియా ఉంది. కాటవీధి, కోట్లమాదప్పవీధి, అంబటి సత్రం, బెస్తవారికాలనీ, చందాలవారివీధి, అశోక్‌నగర్ తదితర ప్రాంతాలు 13వ సచివాలయం పరిధిలో ఉన్నాయి. ప్రభుత్వ పథకాలకు సంబంధించి డేటాఎంట్రీ ఆపరేటర్ కేవలం ఎడ్యుకేషన్ సెక్రటరీ మాత్రమే చేయాల్సి ఉండటంతో మిగతా సెక్రటరీలపై అదనపు భారం పడుతుంది. దీనికి తోడు పాలనపరంగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం అమలు చేసే అనేక సంక్షేమ పథకాలకు సంబంధించి డేటా ఎంట్రీ ఆపరేట్ చేసేందుకు ఎడ్యుకేషన్ సెక్రటరీ లేకపోవడంతో ప్రజలు ముప్పుతిప్పలు పడుతున్నారు.

### ఖాదర్ బాబా దర్బార్‌లో

## రంజాన్ మాస దశమ ఇఫ్తార్



**విజయనగరంటౌన్, ఏప్రిల్2 (ప్రభాత వార్త) :** పవిత్ర రంజాన్ మాస దశమ ఉపవాస దినాన్ని పురస్కరించుకుని హజ రత్ ఖాదర్ బాబా ఔలియా దర్గా దర్బార్ షరీఫ్‌లో ఆదివారం సాయంత్రం దశమ ఇఫ్తియార్ లంగర్ ఘనంగా జరిగింది. దర్గా దర్బార్ షరీఫ్ ధర్మకర్త డా.ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ (ఖలీల్ బాబు) ప్రేమ పూర్వక ఇఫ్తార్ దావత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా రంజాన్ ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు ఖాదర్ బాబా అన్నప్రసాదాన్ని అందించారు.

## సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరించే బాధ్యత గృహ సారథులదే



**గరివిడి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** జగనన్నే మానమ్మకం, మాధైర్యం అనే నినాదంతో గృహ సారథులు ప్రతి ఇంటి తలుపుతట్టి సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరించాలని గృహ సారథు లకు ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు సూచించారు. ఆదివారం మండలంలోని కొండదాడి, రేగటి ఆగ్రహారం పంచాయతీల్లో గృహ సారథులకు జగనన్నే మా నమ్మకం, మాధైర్యం కార్యక్రమానికి సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మీసాల, వాకడలు మాట్లాడుతూ ఈ నెల 7 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమంలో ప్రతీ సచివాలయ పరిధిలో కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు సమన్వయం చేసుకుని ప్రభుత్వ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్ళి ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అర్థమయ్యేలా వివరించాలని దిశానిర్దేశం చేశారు. నవరత్న పథకాలు ప్రజలకు తెలపాలన్నారు. మానమ్మకం జగన్ అన్నది ప్రజల్లో బలంగా తీసుకుపోయే బాధ్యత గృహ సారథుదేనని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎ.ఎం.సి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపిపి కొణిశి కృష్ణం నాయుడు, వైస్‌ఎంపిపి-2 గుడివాడ వెంకట శ్రీరాములునాయుడు, కొండదాడి, రేగటి, అర్తమూరు, నీలాద్రిపురానికి చెందిన వైకాపా నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : ఎస్ఐ



**గజపతినగరం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ విధిగా నిబంధనలు పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని స్థానిక ఎస్.ఐ సి.హెచ్. గంగరాజు హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం ఆయన ఆటోడ్రైవర్లకు ఆటో స్టాండ్‌లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల ఓవర్ లోడుతో వాహనాలు నడపరాదన్నారు. మోటార్ వాహన చట్టాలను పాటించాలని సూచించారు. నిర్దేశించిన స్థలాల్లోని వాహనాలు పార్కింగ్ చేయాలని, ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలుపరాదన్నారు.

## సినీనటుడు నిర్మాణ, కాస్ట్యూమ్స్ కృష్ణ మృతి పట్ల సంతాపం



**లక్కవరపుకోట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** మండలంలోని ఎల్.కోట మేజర్ పంచాయతీ సంగవ వీధికి చెందిన సినీనటుడు నిర్మాత అయిన మహాదాస్ కృష్ణ (కాస్ట్యూమ్ కృష్ణ) ఆదివారం అనారోగ్యం కారణంగా చెన్నైలో మృతి చెందారు. ఈ వార్త తెలియగానే ఎల్.కోట గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. దాదాపు ఎనిమిది సినిమాలను నిర్మించి ఎన్నో సినిమాలలో విలన్‌గా, తండ్రిగా ముఖ్య పాత్రల్లో నటించి ప్రేక్షకుల మన్ననలు పొందిన ఆయన ఎల్.కోట వాసి కావడంతో ఎల.కోట వాసులకు గర్వకారణంగా ఉండేదన్నారు. ఈయన తన మాతృమూర్తి మహాదాస్ చినన తల్లి జ్ఞాపకార్థం ఎల్.కోట హాస్టల్ జంక్షన్ వద్ద బస్సు షెల్టర్ నిర్మించారు. ఈయనకు ఈ గ్రామంలో వ్యవసాయ భూమి కూడా ఉంది. పేదరికంతో పొట్ట చేతపట్టుకుని చెన్నై వెళ్ళిపోయిన ఈయన కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా స్థిరపడి నటుడిగా నిర్మాతగా రాణించి మంచి పేరు తెచ్చుకున్న ఈయన మృతి పట్ల గ్రామస్తులు కుటుంబీకులు విచారం వ్యక్తం చేస్తూ తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఎన్నోసార్లు ఎల్.కోట వచ్చి తన బంధువులతో గడిపిన ఈయన ఎల్.కోట మండలం నుంచి మొట్టమొదటి నటుడు, నిర్మాత ఈయనకు సినీ ఇండస్ట్రీలో మంచి పేరు ఉంది. ఈయనకు ఇద్దకు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఇద్దరు కొడుకులు చెన్నైలో ఉంటూ సినిమాలలో నటిస్తున్నారు. అందరికి వివాహాలు జరిగినట్లు ఒక కుమారెత విశాఖలోను, ఒక కుమార్తె హైదరాబాద్‌లో ఉంటున్నట్లు ఎల్.కోటలోని కృష్ణ బందువులు తెలిపారు. ఎల్.కోటలో ఇప్పటికే ఇంటి స్థలం ఉందని ఆయన ప్రతి దీపావళికి వచ్చి గౌరమ్మ పూజలలో పాల్గొనేవారని వారు తెలిపారు. అంత్యక్రియలు సోమవారం జరగనున్నాయని తెలిపారు.

### జాతీయ స్థాయి టైక్వాండో పోటీల్లో

## విజయనగరం క్రీడాకారుల హవా








**విజయనగరంటౌన్, ఏప్రిల్2 (ప్రభాత వార్త) :**

ఈనెల 28 నుండి 31వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రంలో కోట యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన జాతీయస్థాయి సబ్ జూనియర్ క్యాడిట్ పోటీల్లో విజయనగరం చెందిన ముగ్గురు క్రీడాకారులు సి.హెచ్.హర్షవర్ధన, బి.యశస్విని, ఎం.షణ్ముఖ సిద్ధార్థ వివిధ విభాగాల్లో మూడు కాంస్య పథకాలు కైవసం చేసుకున్నారు. జాతీయస్థాయి టైక్వాండో పోటీల్లో మూడు పథకాలు రావడం అనేది ఇదే మొదటిసారి అని జిల్లా టైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గురాన అయ్యలు, సి.హెచ్.వేణుగోపాలరావు తెలిపారు. న్యూఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి పోటీలకు వెళ్లిన ముగ్గురు క్రీడాకారులు సబ్ జూనియర్ భాగంలో మూడు పథకాలు సాధించడమనేది రాష్ట్రానికి ఇదే మొదటిసారి అని అధ్యక్షులు గురాన అయ్యలు పేర్కొన్నారు. సి.హెచ్.వేణుగోపాలరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా టైక్వాండో క్రీడను విజయనగరం జిల్లాలో నేర్పిస్తున్నానని అంతేకాకుండా స్పోర్ట్స్ కోటాలో చాలావరకు ఉద్యోగాలు కూడా వచ్చాయని, అయితే జాతిస్థాయిలో మూడు పథకాలు తేవడం అనేది అంతులేని ఆనందం కలిగిందని, ఇంకా ముమ్ముందు క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇస్తానన్నారు. వీరు విజయం పట్ల జిల్లా ఒలింపిక అసోసియేషన్, క్రీడా సంఘాలు, క్రీడా అభిమానులు అభినందించారు.

## రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే!



**వీరఘట్టం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

ఎన్నికలు ఎప్పుడు జరిగినా... ఏ క్షణంలో వచ్చినా తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలకు సిద్ధంగా ఉందని, రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని మాజీ మంత్రులు, సీనియర్ తెలుగుదేశం నాయకులు శత్రచర్ల విజయరామరాజు, కిమిడి కళా వెంకటరావులు అన్నారు. ఆదివారం మండలంలోని కంబర గ్రామం లోని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎఎంసి చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, విజయరమణి దంపతుల మనమరాలు సాన్వి రజస్వల వేడుకలకు హాజరైన సందర్భంగా మాట్లాడారు. ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని ఇక వైకాపా ప్రభుత్వానికి ఇంటిబాట తప్పదని వారన్నారు. అరాచక వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో ఎన్నడూ లేని విధంగా తిరుగుబాటు మొదలైందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోరుకునే వారందరూ తెలుగుదేశం పార్టీ గెలవాలనీ కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని వారన్నారు. వైసిపి ప్రభుత్వం అవినీతి, దోపిడీ, అక్రమాలను ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. ఈ శాసన మండలి ఎన్నికల్లో తేటతెల్లం కావడంతో వైసిపి నేతల్లో గుబులు మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ, వీరఘట్టం పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మినారాయణ, వీరఘట్టం, పాలకొండ మండల శాఖ అధ్యక్షులు వుదయాన ఉదయ్‌కుమార్, గండి రామినాయుడు, సీనియర్ నాయకులు కర్నేన అప్పలనాయుడు, తెలుగు యువత నియోజకవర్గం మండల అధ్యక్షులు పారిశర్ల వెంకటరమణ, మాచర్ల అనిల్‌బాబు, బల్ల హరిబాబు, పప్పల మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**సంతకవిటి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

మండలంలో మంగళవారం సోమవారం నుంచి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని నిర్వాహకులు తెలిపారు. మంచినీరు, వైద్యం ఇతర సౌకర్యాలతో పాటు గాలి వెలుతురు ఉండేటట్లు చర్యలు తీసుకున్నామన్నారు, నాలుగు కేంద్రాల్లో 760 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు పరీక్ష కేంద్రాల హెచ్‌ఎంలు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మంచినీటి సౌకర్యంతో పాటు బెంచీల ఏర్పాటు గాలి, ఫ్యాన్లు, వెలుతురు వైద్యశాల అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే గడపగడపకు

### – గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య



**గంట్యాడ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా అందించిన లబ్ధిని వివరించడంతోపాటు ప్రజాసమస్యలు తెలుసుకునేందుకే గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. నందాం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేరిన లబ్ధిని వివరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పథకాలను వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజల ఇంటికే చేర్చవేయడం జరుగుతుందని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరవేసిన ఘనత వైయస్సార్ ప్రభుత్వనిదేనని తెలుగుదేశం ప్రభుత్వంలో అర్హులకు సంక్షేమ పథకాలు అందేవి కావని సీఎం జగన్మోహన్‌రెడ్డి నాలుగేళ్లుగా అవినీతి రహిత పాలన అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పి హైమావతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పి జైహింద్ కుమార్ తహసీల్దార్ ప్రసన్న రాఘవ ఈవోపీఆర్డి భానోజీరావు మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీ రాజు, మండల వైయస్సార్‌సిపి నాయకులు, ఎంపీటీసీలు వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వం నిరుద్యోగ యువతిని మోసం చేసింది



**బొబ్బిలి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను ఉద్యోగాలు కల్పించ కుండా మోసం చేసిందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్‌వికెకె రంగా రావు అన్నారు. ఆదివారం స్థానిక దర్బార్ మహాల్లో విలేకర్లతో మాట్లాడుతూ నాలుగేళ్ళ పాలనలో వైసిపి పాలనలో నిరుద్యోగ యువత ప్రభుత్వం నుంచి సహకారంలేక యువత భవిత ప్రశ్నార్ధకంగా మారిందని ,ఉపాధి ఉద్యోగాలు లేక ఆనేక మంది యువత ఆత్మహత్యలు చేసుకొన్నారన్నారు. ఈ విషయాన్ని పార్లమెంటులో కేంద్రమంత్రి చెప్పడం విశేషయమన్నారు. గత టిడిపి సమయంలో రెండుసార్లు డిఎస్సీ తీసారని అన్నారు. అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాలు కల్పింస్తామని అన్నారు. ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలండర్ రూపొందిస్తామని అన్నారు. నిలువునా ఉద్యోగాలు ఇస్థామని దోపిడి చేసి రోడ్లుపై తిప్పుతున్నారని అన్నారు. ఇక నైనా ప్రభుత్వ కళ్ళ తెరిచి యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలన్నారు.

## టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం



**రామభద్రపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

ఈ నెల 3 నుంచి రామభద్రపురంలో మండలంలో జరగబోయే టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు ఎంఇఒ తిరుమల ప్రసాద్ శనివారం తెలిపారు. మండలం లో రెండు కేంద్రాల్లో 534 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 నుంచి వారికి కేటాయించిన పరీక్ష గదుల్లోకి అనుమతి ఇస్తామని తెలిపారు. ఎవరైనా మాల్‌ప్రాక్టిస్, చూచిరాతలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జనసైనికుని మృతికి తుమ్మగుంట సంతాపం



**గరివిడి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

మండలంలోని శేరీపేట గ్రామానికి చెందిన పొట్నూరి రాజేష్ అనే జనసేన పార్టీ కార్యకర్త మృతి చెందడం పట్ల చీపురుపల్లి నియోజకవర్గ జనసేన నాయకుడు, గెడ్డపువలస సర్పంచ్ తుమ్మ గుంట సూరినాయుడు తీవ్ర దిగ్భ్రాంతికి గురై ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడు రాజేష్ ఇంటికి వెళ్ళి ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధకరమని ఆయన ఆత్మకు శాంతి కలగాలని తుమ్మగుంట కోరుతూ శ్రద్ధాంజలి ఘటించారు.

## ఎంసెట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ



**భోగాపురం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త :**

లోకం మాధవి ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభమైన ఎంసెట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ దానిలో భాగంగా ఆదివారం మండలంలోని హైస్కూల్ నుంద ఇంటర్ పూర్తయిన విద్యార్థులకు రిజిస్ట్రేషన్ చేయబడుతోంది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పల్లా రాంబాబు, పల్లంట్ల జగదీష్, మండల కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు అల్‌దబెస్ట్ చెప్పిన మాజీ ఎమ్మెల్యే



**లక్కవరపుకోట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో సోమవారం నుంచి పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయనుండగా ఎస్.కోట నియోజకవర్గం నుంచి ఈ పరీక్షల్లో పాల్గొని విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని ఆకాంక్షిస్తూ శుభా కాంక్షలు టీడీపీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఎల్.కోట విలేకర్ల సపమావేశంలో మాట్లాడుతూ పదోతరగతి పరీక్షలకు కష్టపడి చదివి పరీక్షలో వందకి వంద శాతం మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థినీ విద్యార్థులందరికీ అల్‌దబెస్ట్ చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**గంట్యాడ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

గంచాడ మండలం మోకాలపాడు జంక్షన్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజాన దాలినాయుడు 34 మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం మృతుడు బోనంగి పనిమీద వెళ్లి తిరిగి తన స్వగ్రామమైన కొత్త వెలగాడ గ్రామానికి వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలో అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న బోర్డును ఢీకొనడంతో తలకు బలమైన గాయమైఅక్కడికక్కడే మృతి చెందాడు. గంట్యాడ ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు కేసు నమోదు చేసి పంచనామా అనంతరం పోస్ట్ మొత్తం నిమిత్తం విజయనగరం కేంద్ర ఆసుపత్రికి తరలించారు.

## రోడ్లు సరే...! తాగునీటి పైపులైన్ల సంగతేంటి?



**వీరఘట్టం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

మండల కేంద్రం వీరఘట్టంలో రహదారి విస్తరణ పనులు చకచకా జరుగుతున్నాయి. బి.టి.రహదారికి రెండువైపులా మట్టిని తీసి రహదారిని నిర్మించే పనిలో నిమగ్నమై ఉన్నారు. అంత వరకూ బాగానే ఉంది అయితే విస్తరణ పనులలో ఇటీవల తాగునీరు కొళాయిల కోసం కొత్తగా పైపులైనును ఏర్పాటు చేశారు. ముందుగా ఉన్నటువంటి ప్రస్తుతం కొళాయిల ద్వారా వస్తున్న పైపులైను నుంచి నూతనంగా ఏర్పాటు చేసిన పైపులైన్‌కు కనెక్షన్ ఇవ్వలేదు. ప్రస్తుతం ఆయా పైపులైన్లు వేసిన స్థానంలో బిటి రహదారికి ఇరువైపులా అడుగు లోతు వరకు జెసిబిల సాయంతో మట్టిని తీస్తున్నారు. ఈ స్థానంలోనే పాతపైపులైన్లు, కొత్తగా ఏర్పాటు చేసిన పైపులైన్లు ఏర్పాటు చేసి ఉన్నాయి. మట్టిని తీస్తున్న దానిపై చిప్స్, మెటల్‌ను వేసి రోలింగ్ చేస్తున్నారు. దీని కారణంగా వాటి లోపల ఉన్న పైపులైన్లు కొత్త రహదారి నిర్మాణంలో కప్పబడుతున్నాయి. ఇలా జరగడం వలన పైపులైన్లకు కనెక్షన్లు ఇవ్వాలంటే మరలా నిర్మిస్తున్న రహదారిని తవ్వాల్సి ఉంది. దీని కారణంగా నూతనంగా నిర్మిస్తున్న రహదారి స్వరూపం కోల్పోయే ప్రమాదముంది. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ముందుగానే మేల్కొని రహదారి నిర్మాణం జరుగుతున్నప్పుడే తాగునీటి పైపులైన్లుకు కూడా మార్పు చేసి కొత్తగా ఏర్పాటు చేసిన పైపులైన్లకు కనెక్షన్లు కలిపితే పని భారం తగ్గినట్లవుతుంది. నూతనంగా ఏర్పాటు చేసిన రహదారిని కట్ చేయాల్సిన అవసరమూ తప్పుతుంది. ఇదే విషయంపై గుత్తేదారులు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, పంచాయతీ అధికారులు పునరాలోచ చేయాల్సిందిగా పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## అప్రజాస్వామికంగా జగన్ రెడ్డి పరిపాలన

**వంగర, ఏప్రిల్2 (ప్రభాత వార్త) :**

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అందరిని మోసం చేసి, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి, మాజీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకట రావు విమర్శలు గుప్పించారు. ఆదివారం ఆయన వంగర మండలంలోని రాజుల గుమ్మడ గ్రామంలో ఆలుబెల్లి వెంకట నాయుడు భార్య సుమలత మరణించిన సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడసానుభూతిని తెలియ జేశారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలన్‌పై మండి పడ్డారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని ధ్వజమెత్తారు. నిరుద్యోగ యువతను మోసం చేశారని మండిపడ్డారు. జగన్ రెడ్డి అప్రజాస్వామికంగాను, ఆటవికరాజ్యంగా పరిపాలన ఉందని, ఆ పరిపాలనకు చరమగీతం పాడాల్సిన సమయం వచ్చింద న్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత నాలుగేళ్ల వైసిపి పాలనలోనిరుద్యోగ యువతకు ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిత ప్రశ్నార్థకంగా మారిందని ఆయన వైసీపి ప్రభుత్వంపై విమర్శించారు. గత టిడిపి హయాంలో రెండు సార్లు కానిస్టేబుల్, ఎస్‌ఐ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా, ఉపాధ్యాయ పోస్టులు కూడా రెండు విడతలుగా భర్తీ చెయ్యడం జరిగిందని, గ్రూప్-1, 2 పోస్టులను పెద్ద ఎత్తున భర్తీ చేసి పోస్టులను పెద్ద ఎత్తున భర్తీ చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ముఖ్యమంత్రి, రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు సమాధానం చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## వెంగళరాయసాగర్‌కు అందని సాగునీరు



**మక్కువ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:**

మండలంలోని వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ పరిధిలోని బ్రాంచ్ కాలువలకు చుక్కనీరు కూడా అందని దయనీయ పరిస్థితి ఏర్పడింది. కాలువలు ఏర్పరిచిన కొద్దికాలం నుండే ఈ దుస్థితి రైతులు ఎదుర్కొన్నప్పటికీ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. తూతూ మంత్రంగా కాంట్రాక్టు పనులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు తప్ప ఏ విధమైన ప్రయోజనం లేదని రైతులు వాపోతున్నారు. 6.4 కిలోమీటర్ల వద్ద కాదంబర గెడ్డ వద్ద నిర్మించిన సైఫన్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. గతంలో దీని మరమ్మత్తులు చేస్తూ దండిగా సొమ్ము చేసుకున్నారు. అయినప్పటికీ కొద్ది రోజుల్లోనే సైఫన్ యథాస్థితికి చేరుకోవడంతో భూములకి వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. ఎడమ బ్రాంచ్ కాలువ పరిధిలోని 10 ఆర్ మొదలుకొని చివరి వరకు చుక్క నీరు కూడా నోచుకోక సుమారు 4000 ఎకరాలు బీడు భూములుగా ఏర్పడే పరిస్థితి ఏర్పడింది అని రైతులు కలవరం చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కదిరివలస పెదగాసిల పాత గాసిల మార్కొండ పుట్టి చెల్లూరువలస మరివాని వలస పెద్దవలస తదితర గ్రామాలకు సాగునీరు ఇవ్వాలని ఆయా గ్రామ రైతులు కోరుతున్నారు.

**ఉప ముఖ్యమంత్రి గ్రామానికి కూడా సాగునీరు అందని పరిస్థితి :**

రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్న దిర సొంత గ్రామమైన మరివాని వలస గ్రామ పరిధిలోని ఆయకట్టు భూములు కూడా సాగునీరు అందని పరిస్థితి దశాబ్దాల కాలం నుండి సాలూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా ఉపముఖ్యమంత్రిగా హోదాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రాజెక్టు ఏర్పడిన కాలం నుండి ఇప్పటివరకు ఎల్బీసీ పరిధిలో కాలువలకు నీరు రానప్పటికీ పట్టించుకోవటం లేదని ఈ ప్రాంత రైతులు గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గిరిజన ప్రాంత రైతులు సాగు చేసుకునే భూములకు సాగునీరు సక్రమంగా అందేలా ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర చొరవ చూపాలని ఎల్బీసీ బ్రాంచ్ కాలువల రైతాంగం కోరుతున్నారు.

## పగడ్బందీగా పదవ తరగతి పరీక్షలు : ఎంఇఓ

**రాజాం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :**

నేటి నుండి పదవ తరగతి పరీక్షలు పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, కేవలం రాజాం కేంద్రంలోని మొత్తం 10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఉదయం 9:30 నుండి 12:45 గంటల వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించని తెలియజేశారు విద్యార్థులు ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులో హాల్ టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చు అని తెలిపారు. ఈ పరీక్షకు రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు మొత్తం కలిపి 1643 మంది హాజరవుతున్నారు.

## సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకున్న ఎమెల్యే బడ్డుకొండ



**విజయనగరం, ఏప్రిల్2 (ప్రభాత వార్త) :**

ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని ఆదివారం ఉదయం నెల్లిమర్ల శాసన సభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఘనంగా స్వాగతం పలికారు. వారికి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి స్వామివారి జ్ఞాపికను ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ అందజేశారు.

## నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు

**బొబ్బిలి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తామని ఎంఇఓ చెల్లా లక్ష్మణరావు తెలియజేసారు. నేటి ఉదయం 9.30 గంటలనుండి 12-45 గంటలవరకు 8 సెంటర్లులో నిర్వహిస్థామని అన్నారు. రూరల్‌లో చింతాడ గ్రామం జెడ్పీ స్కూలో నిర్వహిస్తామన్నారు. ఇన్విజ్ లేటర్లు 82 మంది కాగా విద్యార్దులు 2092 మంది విద్యార్దులు పరీక్షులకు జాయిన్ అవుతారని అన్నారు. 18మంది డిపార్టు మెంట్లు అధికార్లు, చీఫ్, కష్టోడియన్‌ల అదికార్లు ఉంటారని అన్నారు. పరీక్షులు పక్కాజరపడానికి అన్ని నిభందలు పాటించాలన్నారు.

### కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని

## వెంటనే భర్తరఫ్ చెయ్యాలి

### – లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి





**విజయనగరం టౌన్, ఏప్రిల్2 (ప్రభాత వార్త) :**

గడచిన 55 సంవత్సరాలుగా ఆంధ్ర ప్రదేశ్, ఒడిశా రెండు రాష్ట్రాల వివాదాస్పద సరిహద్దు ప్రాంతాల్లోనున్న కొఠియా గ్రామాల పరిధిలో పర్యటించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విజ్ఞత కోల్పోయినట్టు ప్రవర్తించారని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వెంటనే ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రి పదవి నుండి తొలగించాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి డిమాండ్ చేశారు. ఆదివారం విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ దేశ సమగ్రత, ప్రజల మధ్య శాంతి సౌభాగ్యాలు కోసం పని చేస్తానని ప్రమాణం చేసి మంత్రిగా బాధ్యతలు తీసుకున్న వ్యక్తి ఆంధ్రప్రదేశ్ కి చెందిన పంచాయతీ పగులు చెన్నూరులో పర్యటించి ఆంధ్రప్రదేశ్ పోలీసులను అవమానిస్తూ స్వయంగా కేంద్రమంత్రే ఆంధ్ర గోబ్యాక్ అంటూ ఎలా నినాదాలు ఇస్తారని ప్రశ్నించారు. చట్టంపై, రాజ్యాంగంపై గౌరవం లేని వ్యక్తికి కేంద్రమంత్రిగా ఉండే అర్హత లేదని, రెండు రాష్ట్రాలకు సమాన హక్కులు ఉన్నాయనే సుప్రీంకోర్టు తీర్పుని కాదని మాట్లాడిన మంత్రిపై సుప్రీంకోర్టు తగిన చర్యలు తీసుకోవాలని భీశెట్టి డిమాండ్ చేశారు. కొఠియా సమస్య 1968 నుండి ఉందని 1988లో సుప్రీంకోర్టు స్టేటస్కో ఇచ్చిందని పార్లమెంట్‌లో ఉభయులు చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరిందని, 2006లో మరోమారు సుప్రీంకోర్టు ఒడిశా రాష్ట్రాన్ని మందలిస్తూ ఆర్టికల్ 131 ప్రకారం రాష్ట్రాల హద్దులు సుప్రీంకోర్టు చెప్పదని కాంపిటెంట్ ఫోరమ్‌లో నిర్ణయించుకోవాలని చెప్పిందని గుర్తు చేశారు. 21 గ్రామాల గిరిజనులు తాము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉంటామని అక్కడ పథకాలు తమకి కావాలని పంచాయతీల తీర్మానాలు కూడా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి అందచేసిన సంగతి కేంద్ర మంత్రి తెలుసుకోవాలని ఆయన అన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రధాన మంత్రికి రాష్ట్ర పతికి, రాష్ట్ర గవర్నర్‌కి వివరాలతో లేఖలు రాస్తామని, కొఠియా గిరిజన ప్రాంతాల్లో త్వరలోనే పర్యటిస్తామని భీశెట్టి తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు శిమ్మ శ్రీను, భాస్కర్, ఎర్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్‌ను నాశనం చేస్తున్న వైకాపా ప్రభుత్వం

### – చీపురుపల్లి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ కిమిడి నాగార్జున



**చీపురుపల్లి, ఏప్రిల్ 2 (ప్రభాత వార్త) :**

ఒక్కసారి అవకాశం ఇవ్వండంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేసిందని చీపురుపల్లి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ కిమిడి నాగార్జున ఆరోపించారు. నాగార్జున ఆదివారం రాత్రి మండలంలోని కర్లాం గ్రామంలో పల్లె నిద్ర చేశారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే తమ దృష్టికి వచ్చిన సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని ఆయన హామీ నిచ్చారు. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రంలో ఉన్న యువత భవిష్యత్తు నాశనం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెస్కోను ఏపీ ఈ పీడీసీఎల్‌లో విలీనం చేసి చీపురుపల్లి నియోజకవర్గం రైతులకు తీవ్ర అన్యాయం చేసిన ఘనత మంత్రి బొత్స సత్యనారాయణకే దక్కుతుందన్నారు. మంత్రి బొత్స చీపురుపల్లి అభివృద్ధిని గాలికి వదిలేసారని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలెండర్ అని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కి నాలుగు సంవత్సరాలు అయినప్పటికీ ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. కర్లాం గ్రామాన్ని అభివృద్ధి చేసి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. గ్రామాన్ని దత్తత తీసుకొని అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించామని నాగార్జున గుర్తు చేసారు. సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పి పేదొడు కొనుగోలు చేసే నిత్యావసర ధరల నియంత్రణను గాలికి వదిలేశారని విమర్శించారు. మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి ప్రతి గ్రామాన్ని బెల్టు షాప్‌గా మార్చేసిన ఘనత వైసీపీకే చెల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, బాణాన రామకృష్ణనాయుడు, దుగ్గ మల్లేశ్వరరావు, కెల్ల రామారావు, దుగ్గ రామకృష్ణ, బాణాన రాము, మహంతి అప్పలనాయుడు, అరతి సాహు, సారిక మోహన్, శనపతి శ్రీనివాసరావు, పనస మణికంఠ, దన్నాన సూరపనాయుడు, గవిడి నాగరాజు, మీసాల నవీన్, గొర్లె లక్ష్మణరావు, గడే సన్యాసప్పల నాయుడు, సబ్బి సోనియా తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ హాస్పిటల్స్ పల్మోనాలజీ విభాగం ప్రత్యక్ష ప్రదర్శనతో ఫోకస్డ్ వర్క్‌షాప్

## పాల్గొన్న వివిధ హాస్పిటల్స్ వైద్యులు




విశాఖపట్నం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

విశాఖలోని ఎంవిపి కాలనీలోని మెడికవర్ హాస్పిటల్స్ ఫోకస్ ఈబస్ వర క్షాప్ ను విజయవంతంగా నిర్వహించింది. ఈ వర్క్‌షాప్ (ఎండోబ్రోంకియల్ అల్ట్రాసౌండ్స్)లో సరికొత్త సాంకేతికతలు పురోగతులపై వైద్య నిపుణులకు అవగాహన కల్పించడం, శిక్షణ ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో వివిధ హాస్పిటల్స్ ప్రముఖ వైద్య నిపుణులు 100 మందికి పైగా పాల్గొని సరికొత్త సాంకేతికతను పేషెంట్స్‌కు అ ందుబాటులో తీసుకొనిరాడంపై, వచ్చిన డాక్టర్లకు వాటి ప్రాముఖ్యత వివరించడం జరిగింది. గౌరవ అతిథి ఆంధ్రా మెడికల్ కాలేజ్ పల్మనరీ మెడిసిన్ ప్రో.డా. సునీల్‌కుమార్, మెడికవర్ అనస్తీషియా విభాగం హెచ్‌ఓడి డా. రాజశేఖర్ ఫోకస్డ్ ఈ బస్ వర్ క్షాప్ ప్రారంభించారు. ఆర్గనైజింగ్ ఛైర్మన్ డా.ప్రేమ్‌కుమార్ ఈ వర్క్‌షాప్‌ను విజయవంతం చేసినందుకు అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫోకస్డ్ ఈబస్ అలోచనలను మార్పిడి చేసుకోవడానికి ఒకరి అనుభవల నుంచి మరొకరు నేర్చుకోవడానికి వేదిక అని అన్నారు. ఊపిరితిత్తుల సమస్యలు ఎక్కువ వస్తున్నాయి. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో భవిష్యత్తులో నిర్వహించి అత్యాధునిక సాంకేతికను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. డా.సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఎండోబ్రోంకియల్ అల్ట్రాసౌండ్ అనేది ఊపిరితిత్తుల క్యాన్సర్ ను నిర్ధారించడానికి, దశలవారీగా అంబులేటరీ సెట్టింగ్‌లలో ఉపయోగించే అతితక్కువ ఇన్వేసివ్ ప్రక్రియ. ఈ కార్యక్రమంలో డా.హరికిషన్ గోనుగుంట్ల, డా.నాగార్జున, డా.మయాంక్ మిశ్రా, డా.నిస్తాల శ్రీనివాస్, డా.సత్యశ్రీ, డా.సుధీర్, డా. మోనిషా, డా.సత్యపద్మజ, డా.కార్తీక్, డా.మైఖేల్, లైవ్ కేస్ ప్రదర్శన నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసినందుకు అందరికి అభినందనలు తెలిపారు.

## ట్రాఫిక్ డిపార్టుమెంట్ ఇంటర్ సెక్షన్ ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్ విజేతకు బహుమతి అందజేత

గాజువాక, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



ట్రాఫిక్ డిపార్ట్మెంట్ ఇంటర్ సెక్షన్ ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్ ఆదివారం ఉక్కునగరం కృష్ణ గ్రౌండ్‌లో జరిగింది. ఈ లీగ్‌లో ట్రాఫిక్ డిపార్ట్మెంట్ నుండి నాలుగు టీమ్‌లు పాల్గొనగా విజేతగా సీ టీమ్ నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ డిపార్ట్మెంట్ హెచ్‌ఓడీ విజయ్‌కుమార్ పాల్గొని బహుమతి ప్రధానం చేశారు. ఆటలు మానసిక ఉత్సాహం కలిగిస్తాయి అని నిరంతరం కుటుంబ పోషణ, విధి నిర్వాహణలో కాలం గడిపే కార్మికులకు ఆటలు ఉత్తేజాన్ని కలిగిస్తాయి అని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ డిపార్ట్మెంట్ డీజీఎం ఎన్‌ఎస్‌ఎన్ రాజు, సత్యనారాయణ, ఈశ్వరరావు, యూనియన్ నాయకులు హరినాథ్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, రామన్న, నారాయణరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ 'మోడి హటావో దేశ్ బచావో' ఆందోళన



జగదాంబ, ఏప్రిల్ 2,ప్రభాతవార్త

ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో 'మోడీ హటావో దేశ్‌బచావో' పేరిట ఆందోళన కార్యక్రమాన్ని ఆదివారం నగరంలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ సీతల్‌మదన్ మాట్లాడుతూ విద్య, వైద్యం, యువతకు ఉపాధి పట్టని మోడీ దేశాన్ని అప్పులపాలు చేస్తూ, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని, డిగ్రీ పట్టా చూపమంటే ఉలుకెందుకని ప్రశ్నించారు. కో ఆర్డిరేటర్ ధీరరమేష్‌కుమార్ మాట్లాడుతూ దేశ ఐక్యతను నాశనం చేస్తూ, దేశ పంపదను అతికొద్దిమంది సంపన్నుల చేతిలో పెడుతున్న ప్రస్తుత ప్రధాని మోడీపాలనకు చరమ గీతంపాడి, దేశాన్ని కాపాడుకోవాలన్నారు. ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ వరదరాజ సాంచి మాట్లాడుతూ చదువు విలువతెలియని మోడీ, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ పరిపాలన సాగిస్తున్నారని రాష్ట్ర ఐటి ఇన్‌చార్జి పవన్ భీమిశెట్టి మాట్లాడుతూ అవకాశవాద, నీచరాజకీయ శక్తుల నుండి అత్యంత తెలివైన మానవ వనరులతో పాటు ఎన్నో సహజ సంపదలు కల్గిన మనదేశాన్ని కాపాడుకోవడానికి విద్యావంతులైన ప్రధానమంత్రి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాళ్ళ లోకనందం, జాతీయ కార్యదర్శి బూరాడ యజ్ఞ, ఈస్ట్ అసెంబ్లీ ఇన్‌చార్జి కెఎం.రాజు, నాయకులు ఉమ జె.జిల్లా కన్వీనర్ నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన శ్రీదేవిమహానటి సినీ సంగీత విభావరి

జగదాంబ, ఏప్రిల్ 2,ప్రభాతవార్త



శ్రీదేవి (మహానాటి) సాంస్కృతిక సేవా సంస్థ, విశాఖపట్నం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో 'నా జీవన బృందావనిలో ఆమని ఉదయంలో' సినీ సంగీత విభావరిని నిర్వహించారు. కార్యక్రమం యావత్తు సంస్థ గౌరవాధ్యక్షులు జెఎంఆర్ నెహ్రు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సినీ సంగీత విభావరిలో సంస్థ గాయనీ, గాయకులు సినీ గీతాలను మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో కళారంగ సంస్థల ప్రతినిధులు సిహెచ్‌వి సత్యనారాయణ, కొణతాలరాజు, జెఎంఆర్ నెహ్రు, చెన్నా తిరుమలరావు, సన్‌మూర్తి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సంజయ్‌గాంధీ కాలనీలో మహాఅన్నదానం

ఆరిలోవ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



స్థానిక 9వ వార్డు సంజయ్‌గాంధీ కాలనీ గ్రామ ప్రజల ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవం పురస్కరించుకుని ఆదివారం ఆలయ ప్రాంగణంలో మహాఅన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వైసీపీ సీనియర్ నాయకులు అక్కరమాని వెంకటరావు హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదుగా భక్తులు ప్రసాదం వితరణ చేశారు. అమ్మవారి ప్రసాదం స్వీకరించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి సేవా స్ఫూర్తి చేయూత



ఆరిలోవ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు బిఎన్ఆర్ నగర్‌లో ఓ నిరుపేద కుటుంబంలో నాగరత్నం ఐలయ్య అనే వృద్ధ దంపతులు తీవ్ర అనార్యోగంతో బాధపడుతూ గత కొన్నళ్ళుగా సాయం కోసం ఎదురు చూస్తుండడంతో విషయం తెలుకున్న సేవా స్ఫూర్తి అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు తన సభ్యులతో కలిసి ఆదివారం ఆ వృద్ధ దంపతులకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులను ఆయన చేతులు మీదుగా అందజేసి చేయుతగా నిలిచారు. ఆయనతో పాటు ఎం.పి. పాత్రుడు, ఎం.వి అప్పలరాజు, ఇమంది లక్ష్మణ్‌రావు, నమ్మి గణేష్, ఒమ్మి మోహన్ పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

ఆరిలోవ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



జీవీయంసీ 12వ వార్డు పెదగదిలి ప్రాంతంలో గ్రామ అధ్యక్షులు బొట్ట అప్పలరాజు సహాయ సహాకారంతో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. రెండు నెలలు పాటు టైలరింగ్ శిక్షణ పూర్తియిన గ్రామ మహిళలకు వైసీపీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ చేతులు మీదుగా ధృవీకరణ పత్రాలు అందజేశారు. తదుపరి బ్యాచ్‌ను కూడా ప్రారంభం అయినట్లు అప్పలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల ఆర్.పి ఎస్.సత్య, టైలరింగ్ మాస్టర్ జ్యోతి, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

సింహాచలం, ప్రభాతవార్త



సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని జస్టిస్ శ్రీమతి వెంకట జ్యోతిర్మయి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు, సహాయ నిర్వహణిధికారి రమణామూర్తి, పర్యవేక్షకులు అప్పలనాయుడు పూలమాలలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానించారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



అనకాపల్లి, ఏప్రిల్ 2,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీనూకాంబిక అమ్మవారి జాతరతర్వాత రెండో ఆదివారం సందర్భంగా అమ్మవారికి కుంకుమ పూజలు, ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా దేవాదాశాక అధికారులు ఏర్పాట్లు చేశారు. క్యూలైన్‌లో ఉన్న భక్తులకు మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. బాలింతలకు ఆలయం వద్ద పిల్లలకు పాలిచ్చేందుకు ప్రత్యేకంగా ఒక గది తయారు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్‌కమిషనర్ ఎస్.సుజాత, ఆలయ ఇఒ బందారుప్రసాద్, భక్తులు, పట్టణ సిఐ దాడి మోహన్‌రావు ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఉత్తరాంధ్ర మంత్రులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్



అనకాపల్లి, ఏప్రిల్ 2,ప్రభాతవార్త

లక్షలకోట్లు అప్పులచేసి దోచుకుంటున్న వైసిపి ప్రభుత్వం అమరావతిలో భూములు వైసిపి కార్యకర్తలకు పంచిపెట్టేయడానికి సిద్ధమైన జగన్‌రెడ్డి ప్రభుత్వానికి సిగ్గు లజ్జ వంటివి ఉంటే బొత్స,సత్యనారాయణ ఈ విధంగా మాట్లాడారని తెలుగుదేశంపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధనాగజగదీశ్వరరావు బొత్సపై విరుచుకుపడ్డారు. రైతుప్రభుత్వం అనేది చెప్పుకునే ఈ ప్రభుత్వానికి రైతులను విస్మరించడం, అమరావతి ప్రాంత రైతులు 29 గ్రామాల ప్రజలు 1200 రోజులుగా ఉద్యమం చేస్తుంటే ఒక్క ప్రజాప్రతినిధి కూడా వారి సమస్య ఏమిటని అడగలేదు. కాని వారిచ్చిన భూముల్లో దోచుకోవడానికి తక్కువ పెట్టడానికి ఏవిధంగా ధ్వంసం చేయాలని నిత్యం ఆలోచనతో జీఒలు చేయడం కోర్టుల ద్వారా మొట్టికాయలు తినడం అలవాటు చేసుకున్న దే తప్పా, తప్పు తెల్సుకోవడానికి ప్రయత్నం చేయడం లేదని, నాదు అమరావతిలోఒక్క ఇటుక పడలేదని, శ్మశానమని, ఎడారి అని లక్షలకోట్లు ఖర్చు అవుతుందని ప్రజలను తప్పుదోవ పట్టించుకోవడానికి క్యాబినెట్ మంత్రులతో సహ ప్రజా ప్రతినిధులు అందరూ జగన్‌బాబే చెప్పారని ఇప్పుడిప్పుడే కొంతమంది ఎమ్మెల్యేలు బయటకు వచ్చి అమరావతి మద్దతుగా మాట్లాడుతున్నారని వాస్తవ పరిస్థితులు తెల్సుకుంటున్నారని ధ్వంసమైనటువంటి మాట్లాడే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, ఇక ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖ ప్రజలు అవుతుందని విస్తృత ప్రచారం చేసినప్పటికి ఉత్తరాం మంత్రులకు సామంతరాజు వైవి సుబ్బారెడ్డికి పోటీచేసిన అభ్యర్థులకు గట్టి బుద్ధిచెప్పారని పశువుల మంత్రి సొంత పార్టీ కార్యకర్తలతో చెక్కించబడిన సీదరి అప్పలరాజు లోకేష్ గురించి మాట్లాడే అర్హత లేదని, లోకేష్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక నాటి ముఖ్యమంత్రి కొడుకు ముఖ్యమంత్రి అవుతాడని అప్పలరాజు మాట్లాడటం వింతగా ఉందని, మహానేత రాజశేఖరరెడ్డి కుమారుడుజగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పుడు లోకేష్ ముఖ్యమంత్రి అయితే నీకు బాధ ఎందుకు అని నాగజగదీష్ మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు బాధ్యత తీసుకుంటానని చెప్పారు. కనుక తక్షణమే బొత్స, ధర్మాన, సీదిరి అంధ్ర కెపి పాల్, గుడివాడ అమర్నాథ్ రాజీనామా చేయాలని నాగజగదీష్ డిమాండ్ చేశారు. మాది ప్రజాప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం మూడున్నర కోట్లుకూడా మర్చిపోతున్నారని, జగన్‌రెడ్డి ప్రభుత్వానికి, పరిపాలనా విధానానికి, ఉత్తరాంధ్ర రజకులను నిత్యం మాయ చేస్తూ దోపిడీ చేస్తున్న విషయానికి పట్టభద్రులు బుద్ధిచెప్పారని నాగజగదీశ్ ఎద్దేవా చేసారు. విలేకరుల సమావేశంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి కడిమిశెట్టి నరసింహారావు ముస్లిం మైనార్టీసెల్ అధ్యక్షులు షేక్ బాబర్ తదితరులు పాల్గొన్నారు.

## నజ్‌రీన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రైస్తవ సంఘాల భారీ ర్యాలీ

### ముఖ్యఅతిథిగా బొల్లవరపు జాన్‌వెస్లీ



జగదాంబ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

నగరంలోని నజ్‌రీన్ మినిస్ట్రీష్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం బీచ్‌రోడ్డులో గల నొవాటెల్ హటల్ నుంచి కోస్టల్ బ్యాటరీ వరకు నగరంలోని సుమారు 500 క్రైస్తవ సంఘాల పాల్గొని రెవరెండ్ జోసఫ్‌ప్రకాష్ ఏర్పాటు చేసిన క్రైస్తవ ఆధ్యాత్మిక ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరై ర్యాలీ ప్రారంభించి మాట్లాడుతూ మట్టల ఆదివారం విశిష్టతను తెలియజేశారు. యూదులకు రారాజుగా యేసుక్రీస్తు ప్రభువు పట్టాభిషేకం చేయడమే మట్టలాదివారంపు ముఖ్యమైన ఉద్దేశ్యంగా వివరించారు. మనందరి పాపాలను ఆలయ సిలువమీద మోసి తన ప్రాణాలను త్యాగం చేసి మనకు విముక్తి కలుగజేశారన్నారు. ప్రతి క్రైస్తవుడు నిన్ను వలే నీ పొరుగువారిని ప్రేమించు అనే యేసుక్రీస్తు ప్రభువు చెప్పిన మాటలను ఆచరించాలని ఉద్బోదించారు. రెవరెండ్ జోషఫ్ ప్రకాష్ మాట్లాడుతూ క్రైస్తవులంతా ఐకమత్యంతో కలిసి మెలిసి ఉండి ఇతరులకు యేసుక్రీస్తు బోధనలను అందించే విధంగా ఉండాలని కోరారు. క్రైస్తవ్యం అంటేనే లోకానికి ఎదురీదడం అని, ఇతరులను మంచి మార్గంలో నడిపించేవిధంగా మనప్రవర్తన ఉండాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి క్రైస్తవుల పట్ల చేస్తున్న సేవలను జాన్‌వెస్లీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హోలీక్రాస్‌చర్చ పాస్టర్ రెవరెండ్ విల్సన్‌బాబు, ట్రినిటీ లూథరన్‌చర్చి పాస్టర్ పాల్‌నెల్సన్‌స్మిత్, ఆంధ్రా బాపిస్ట్ చర్చి పాస్టర్‌కే. డేవిడ్‌విక్టర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ విభాగం అధ్యక్షులు బోని రామకృష్ణ, వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ సిటీ సెక్రటరీ ఈతలపాక శ్యాంప్రసాదు, అధిక సంఖ్యలో క్రైస్తవ సంఘాల నాయకులు, క్రైస్తవులు పాల్గొన్నారు

## ఆధ్యాత్మికవేత్త రాజశేఖర్‌కు రోటరీక్లబ్ ఉగాది పురస్కారం

జగదాంబ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త




రోటరీక్లబ్ విశాఖ పోర్ట్ సిటీ కమిటి ఆధ్వర్యంలో దసపల్లా నివేదికలో శోభకృత నామసంవత్సరానికి స్వాగతం శ్రీరామతత్వం పేరిట ఆధా యాత్మిక ఉత్సవం నిర్వహించారు. శోభకృత్‌నామ సంవత్సరానికి స్వాగతం పలికి శ్రీరామతత్వంపై ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రసంగించారు. అనంతరం గత 30 సంవత్సరాలకు పైగా మహానగర విశాఖలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక రంగాలకు నిస్వార్థంగా సేవలందిస్తున్నందుకు గాను ఆచార్య సార్వభౌమ డా.వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి చేతుల మీదుగా శోభకృత్ నామ సంవత్సర ఉగాది పురస్కారాన్ని ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ పోర్ట్‌సిటీ అధ్యక్షులు ఉపాధ్యాయుల సుబ్రహ్మణ్యశర్మ, కార్యదర్శి సుదీర్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు. పురస్కారాన్ని అందుకున్న ఆధ్యాత్మికవేత్త రాజశేఖర్‌సంస్థ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎఎంఎఎ హైస్కూల్-1973 పూర్వ విద్యార్థుల కలయిక



అనకాపల్లి, ఏప్రిల్ 2,ప్రభాతవార్త

స్థానిక ఎఎంఎఎ హైస్కూల్ 1973 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ ఆదివారం స్థానికార్టీసికాంప్లెక్స్ వద్ద ఉన్న వివేకానంద చారిటబుల్ ట్రస్టు సమావేశాలలో తమ బ్యాచ్ స్వర్ణోత్సవాలు సందర్భంగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. 40 మంది విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొని తమకు విద్యనేర్పిన గురువులుఎల్ఎన్ శాస్త్రి, వెంకట్‌రాజులను దుశ్శాలువతో ఘనంఆ సత్కరించి మెమెంటోలు అందచేసారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల రుణం తీర్చుకోవాలన్న ఉద్దేశ్యంతో గత రెండు సంవత్సరాలుగా పాఠశాలకు 2 లక్షల 30 వేల రూపాయల ఫర్నిచర్‌ను అందచేసామని తెలిపారు. పాఠశాల క్రమశిక్షణకు మారుపేరని ఉపాధ్యాయుల శిష్యరికంలో విద్యను అభ్యసించామని తమ అభ్యున్నతికి కారకులైన గురువులను జీవితాంతం తమ హృదయాలలో గుర్తుంచుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా మిత్రులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పాఠశాలలో వారు గడిపిన తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ప్రతి సంవత్సరం ఒక పండగలా ఆత్మీయ సమావేశాలు నిర్వహిం చుకోవాలని ఆకాంక్షించారు. గురునాధరావు, పాండురంగ, దొడ్డి వెంకటసత్యనారాయణ (బాబు),బుద్దరామ కృష్ణ, సుధాకర్, శంకరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజు కొనసాగిన గడప గడపకు వైకాపా కార్యక్రమం

గాజువాక, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



జీవీఎంసీ 68వ వార్డు మింది సచివాలయం పరిధిలో మూడవ రోజు కూడా గడప గడపకు వైకాపా కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి హాజరై ప్రతీ గడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో మన ప్రభుత్వం మరెన్నో గొప్ప పథకాలు ప్రవేశ పెట్టనుందని చెప్పారు.



ఇప్పటి వరుకు ఉన్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయని అర్హులైన వారు ఇంకా ఎవరైనా ఉంటే సచివాలయంలో సంప్రదించాలని కోరారు. స్థానిక సమస్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్, నాయకులు, పెద్దలు రెడ్డిపల్లి చిట్టిబాబు, శ్రీహరి, వెంకటరమణ, చిన్న, నాగేంద్ర, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, డ్వాక్రా ఆర్పీలు. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## మార్టుపూడి రాము దంపతులకు సత్కారం

గాజువాక, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



జీవీఎంసీ 78వ వార్డు సీడబ్ల్యూసీ-1 వద్ద వైఎస్ఆర్‌టీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఉద్యోగ విరామం అయిన మార్టుపూడి రాము దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులగా మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తిరెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, నాయకులు మంత్రి రాజశేఖర్ హాజరయ్యారు. అతిధులు చేతుల మీదుగా రాము దంపతులను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అతిధులు మాట్లాడుతూ రాము కోకోవెన్ డిపార్ట్మెంట్‌లో విధులు నిర్వహిస్తూ రిటైర్మెంట్ అవ్వడం జరిగిందని ఆయన విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో 34సంవత్సరం సర్వీస్ చేయడం జరిగిందని అలాగే ఆయన అంచెలంచెలుగా ఎదుగుతూ స్టీల్‌ప్లాంట్‌లో కబడీ జట్టుతో నుండి ప్రధాన పాత్ర పోషిస్తూ ఓ క్రీడాకారుడుగా ఎన్నో గెలుపులు పొంది అలాగే ఎస్సీ ఎస్టీ అసోసియేషన్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా చేస్తూ రాము తన సేవలందించారన్నారు. కార్యక్రమంలో వై.మస్తాన్రావు, గంట్యాడ గురుమూర్తి, గొందెశి మహేశ్వరరెడ్డి, పిట్టారెడ్డి, నక్క వెంకటరమణ, అండిబోయిన అప్పారావు, గంట్యాడ పైడిరాజు, రాజారావు, టేటేటి శ్రీను, సంపూర్ణం, గరికి రవి, చంద్రశేఖర్, కనతి వెంకటరావు, ములకలపల్లి అనిల్, దొప్పా నరసింహారావు, అతతోటి సురేష్, వెంపాడ అప్పారావు, ప్రభాకర్‌రెడ్డి, సుమన్‌రెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## చినఅప్పారావు సేవలు అజారామృతం



గాజువాక, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

వర్తక సంఘం అభివృద్ధికి తిప్పల చిన అప్పారావు చేసిన సేవలు అజారామృతం అని స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. చిన అప్పారావు మూడో వర్ధంతి కార్యక్రమం ఆతని భార్య తిప్పల అరుణమ్మ, కుమారులు నితిష్, నతీష్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి పాల్గొని చినఅప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు నాలుగు శతాబ్దాల పాటు వర్తక సంఘ అధ్యక్షులుగా ఆయన చేసిన సేవలు మరువలేవన్నారు. వంశీరెడ్డి మాట్లాడుతూ గాజువాక ప్రాంతంలో ఉన్న కళాశీల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన వ్యక్త చిన అప్పారావు అని కీర్తించారు. కార్యక్రమంలో వెంకన్నపాలెం గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు పాల్గొని చిన అప్పారావుకి నివాళులు అర్పించారు.

## కార్మిక నాయకుడికి కన్నీటి వీడ్కోలు

గాజువాక, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



ప్రజా సేవే లక్ష్యంగా నిరంతరం ప్రజల కోసమే పోరాటాలూ చేస్తూ ఎన్నో కర్మాగారాల యాజమాన్యాలను, పలు విభాగాల అధికారులను ప్రశ్నిస్తూ కార్మికుల పక్షాన పోరాడిన వ్యక్తి సీపీఎం నాయకులు జి.సుబ్బారావు. ఇటీవల ఆయన అనారోగ్యంతో బాధపడుతూ శనివారం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. ఆయన భౌతికకాయాన్ని షీలానగర్‌లోని ఆయన నివాసంలో అందుబాటులో ఉంచగా పార్టీలకతీతంగా నాయకులు, కార్మికులు, విలేకర్లు పెద్ద ఎత్తున ఆయన మృతదేహం వద్దకు చేరుకొని పూలమాలలు సమర్పించి ఘననివాళులు అర్పించారు. గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి నాయకుడిని కోల్పోయామని ఇంతమంది అభిమానాన్ని సంపాదించుకున్న సుబ్బారావు మన మధ్యలో లేకపోవడం బాధాకరమన్నారు. అనంతరం భారీ ఊరేగింపుతో ఆయన అంతిమ యాత్ర సాగింది.



## వి.నారాయణరావు మాష్టారు ఇకలేరు

జగదాంబ, ఏప్రిల్ 2,ప్రభాతవార్త

ప్రముఖ గాయకుడు, వైశాఖీ మ్యూజికల్ ఎంటర్‌టైనర్స్ అధినేత, ప్రభుత్వ కళాశాలల లెక్చరర్ వి.నారాయణరావు మాస్టర్ (72) గత కొద్ది మాసాలుగా అనారోగ్యంతో చికిత్సపొందుతూ శనివారం బెంగుళూరులో కన్నుమూశారు. అనకాపల్లికి చెందిన వి.నారాయణరావు మాస్టర్ ప్రభుత్వ కళాశాలల లెక్చరర్‌గా విశాఖలో పనిచేస్తూ అనేక రాష్ట్రాల్లో జరిగిన సినీపాటల పోటీల్లో పాల్గొని ఘంటసాల పాటలు పాడుతూ ఎన్నో బహుమతులు సాధించారు. వైశాఖీ ఎంటర్‌టైనర్స్ అనే సంస్థ స్థాపించిన మాస్టర్ కొణతాల రాజు, ఎసిటిఒ నాగేశ్వరరావు, ఆర్.నాగేశ్వరరావుతో చక్కని కమిటి వేసి కళాభారతి, వైశాఖి జల ఉద్యానవనంలో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చేవారు. భార్య అనారోగ్యం, పిల్లలు ఉద్యోగ రీత్యా పదేళ్ళక్రితం బెంగుళూరులో స్థిరపడిన మాస్టారు మూడు నెలలుగా కోమాలో ఉంటు నిన్న తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్యకుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. ఆదివారం సాయంత్రమే అంత్యక్రియలు నిర్వహించారు వారి మృతికి విశాఖ కళాకారులు, సంగీత కళాకారుల తరపున సంతాపం తెలియచేస్తున్నామని ఘంటసాల స్పోర్ట్స్ అండ్‌కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చెన్నా తిరుమలరావు తెలిపారు.

## విద్యార్థులకు ద్రోణంరాజు శ్రీవత్సవ్ మార్గదర్శకాలు

జగదాంబ, ఏప్రిల్ 2,ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద ఫ్రీ ట్యూషన్ సెంటర్‌లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు యువనాయకుడు, ప్రముఖ సంఘసేవకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ్ తన అమూల్యమైన సలహాలు,సూచనలు ఇచ్చారు. గతంలో చాలాసార్లు శ్రీవాత్సవ్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, జికె బుక్ స్, డిక్షనరీలను విద్యార్థులకు అందించి చాలా ప్రోత్సహించారు. ఇది పరీక్షల సమయమని, సంవత్సరం అంతా కష్టపడి చదివారు, బాగా పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. ఈ వేసవిలో సమ్మర్‌క్యాంప్‌లో ఉచిత యోగా తరగతులు,ఉచిత కూచిపూడి శిక్షణా శిబిరాలు నిర్వహించడానికి ప్రయత్నిస్తున్నానని ఆయన తెలిపారు. విద్యార్థులు అందరితో శ్రీవత్సవ హాట్‌చాట్, పానీపూరి, బాదంమిల్క్ తదితర స్నాక్‌ను తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసి విద్యార్థులపై తన అభిమానాన్ని పంచుకుని ముచ్చటించారు. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు మాట్లాడుతూ పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటుచేసి పిల్లలకు మొదటి గురువు తల్లిదండ్రులేనని, వాళ్ళని మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. స్కూల్లో నైతిక విలువలు నేర్పించి, విద్యార్థులుగా టీచర్లు తీర్చిదిద్దుతారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## వర్షంతో జాతీయ రహదారి పనుల వద్ద భారీగా నిలిచిన రాకపోకలు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో తంటికొండ గ్రామ సమీపంలో జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనుల వద్ద ఆదివారం కురిసిన వర్షానికి డైవర్షన్ గ్రావెల్ రోడ్డులో వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చాలా సమయం అనంతరం వాహన రాకపోకలు ప్రారంభమయ్యాయి. ద్విచక్ర వాహన చక్రాల్లో మట్టి కూరుకుపోయి చాలా ఇబ్బందులు పడ్డారు. వర్షం కురుస్తూనే ఉంది.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

యలమంచిలి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

నేటి నుండి పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రతి రూములను బెంచీలు అన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులు 9:30 నిమిషం తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇచ్చే ప్రసక్తే లేదని తెలిపారు ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. యలమంచిలి పట్టణంలో సెంట్ మేరీ స్కూల్ కొత్తపేట స్కూల్ జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల చైతన్య పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారని సుమారు 900 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని ఉదయం 9:30 నుండి 12:45 వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతిపక్ష కేంద్రం వద్ద కట్టుబద్ధమైన భద్రత ఏర్పాట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ ఆదేశాల మేరకు ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు టౌన్ ఎస్ఐ పాపి నాయుడు తెలిపారు.

## జనసేన పార్టీ బలోపేతం : నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం అవుతుందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. ఆదివారం నర్సీపట్నం మున్సిపాలిటీ 2వ వార్డు బిసి కాలనీలో నర్సీపట్నంటౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ ఆధ్వర్యంలో సూర్యచంద్ర సమక్షంలో బిసి కాలనీకి చెందిన వైసిపి నాయకులు మెండి శివ నేతృత్వంలో 20 మంది కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ మేరకు సూర్యచంద్ర పార్టీ కండువా చేసి సాధనంగా ఆహ్వానించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన పార్టీ రోజురోజుకు పుంజుకుంటుందన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి భారీ స్థాయిలో జనసేనలో చేరికలు పెరిగిపోయాయన్నారు. రానున్న ఎన్నికల్లో జన సేన ప్రభంజనం సృష్టించడం ఖాయమని, నర్సీపట్నం నియోజకవర్గంలో వైసిపి నాయకులు జనసేన తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. 204 ఎన్నికల తర్వాత వైసిపి పార్టీ ఖాళీ అవుతుందన్నారు. పార్టీలో చేరిన వారు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను అనుగుణంగా పని చేసి రాబోయే రోజుల్లో అధికారం కోసం కృషి చేయాలని కోరారు. బీసీ కాలనీకి చెందిన పోతల అజయ్, సాలాపు ముకేష్, పాతల సంజయ్ కార్తీక్, గానుగుల శ్యామ్, ద్వారపూడి సిద్ధు, పిట్ల జశ్వంత్, మంగళగిరి రాజా, షేక్ అలీ, చింతపల్లి సతీష్ కుమార్, మంగళగిరి లోహిత, వడ్డాది దుర్గాప్రసాద్‌లు పార్టీలో చేరిన వారు ఉన్నారు. మాకవరపాలెం మండల నాయకులు నమ్మి రమణరాజు, ప్రోగ్రాం కమిటీ మెంబర్ కొత్తకోట రామశేఖర్, 13వ వార్డు ఇన్‌చార్జ్ మూడెపు తాతబాబు, లంక పాత్రుడు, మాక్రెడ్డి వెంకటరమణ, చిరంజీవి శ్రీను పాల్గొన్నారు.

## టేకు తోటలను పరిశీలించిన అటవీశాఖ అధికారులు

### అక్రమ కలప నరికివేతకు చర్యలు తప్పవు : డీఎఫ్ఓ సూర్యనారాయణ

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



మండలంలో మాలిగూడ టేకు తోటలను పిసిసిఎఫ్ అధికారి అజయ్ కుమార్, డిఎఫ్ఓ సూర్యనారాయణ పరిశీలించారు. అక్రమంగా టేకు తోటలు నరికిన వారిపై చర్యలు చేపట్టాలని ఆర్‌వి నగర్ పరిధిలో అటవీ శాఖ అధికారులకు సూచించారు. కలప అక్రమంగా తరలి వెళ్లకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అధికారుల నిఘా నీడలో టేకు తోటలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డిఎఫ్ఓ సూర్యనారాయణ, ఏఆర్ఓ వీరేంద్ర, ఎఫ్ఎస్ఓ చిరంజీవి, ఎఫ్‌బిఓ ఈశ్వరరావు, భూషణ్, క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ వి.రామిరెడ్డి పాడేరు జిల్లా ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ

పాడేరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ వి.రామిరెడ్డి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా తెలిపారు. సికిల్ సెల్ అనీమియా, తలసీమియా నిర్ధారణ కొరకు జిల్లా ఆసుపత్రి పాడేరులో నూతనంగా నిర్మితమైన హెచ్‌పీసీఎల్ బయోర్యాడ్ మెషిన్, ల్యాబ్‌ను పరిశీలించారు. ల్యాబ్‌లో ఇప్పటివరకు సేకరించిన నమూనాలు, నిర్ధారించిన కేసుల వివరాలను డి.సి.హెచ్.ఎస్ డా.శంకర్ ప్రసాద్‌ని అడిగి తెలుసుకున్నారు. గిరిజన ప్రాంతంలోని, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న అనుమానిత విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియా, తలసీమియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అనంతరం గుర్తించిన రోగులకు మెరుగైన వైద్యంతో పాటు పౌష్టికాహారం అందించడం, బ్లడ్ బ్యాంక్ ద్వారా అవసరమైన రోగులకు రక్త యూనిట్లు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థుల సిక్ వార్డు, ఎన్.ఆర్.సి విభాగ వార్డు, అత్యవసర రోగుల వార్డు, ననరల్ ల్యాబ్‌ను టెస్టుల యంత్ర పరికరాలు పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు త్వరితగతిన నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ వి.రామిరెడ్డి ఆదేశించారు. జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులను, రికార్డులను పరిశీలించారు. జిల్లా ఆసుపత్రిలో, పి.హెచ్.సీల్లో సిబ్బంది కొరత లేదని, ఎపిడమిక్ సీజన్ సమీపిస్తున్నందున వైద్యులు, సిబ్బంది అన్నివేళల అందుబాటులో ఉంటూ రోగులకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా, అల్లూరి సీతారామ రాజు జిల్లా డి.సి.హెచ్.ఎస్ డా.శంకర్ ప్రసాద్, జిల్లా మలేరియా అధికారి సాంబమూర్తి, వైద్యులు పాల్గొన్నారు.

## కరకపుట్టు గ్రామంలో ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం

పాడేరు, ఏప్రిల్ 2,ప్రభాతవార్త



పాడేరు మండలం కరకపుట్టు గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థం ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం అవరణలో అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. అభయాంజనేయ స్వామి తీర్థం సందర్భంగా ట్రైకార్ చైర్మన్ శతక ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ప్రచారకర్త రామకృష్ణ పరమ హంస, కూడా సింహాచలం గ్రామస్తులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు శుభాకాంక్షలు: ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ

పాడేరు, ఏప్రిల్ 2,ప్రభాతవార్త

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. గిరిజన విద్యార్థుల ఉన్నత చదువులకు, పోటీ పరీక్షలకు ఐటీడీఏ అండగా ఉంటుందని చెప్పారు.

## పీటి ఉషకు సన్మానం

పీఎం పాలెం, ఏప్రిల్ 2,ప్రభాతవార్త



రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం విజయవాడలో ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు పిటి ఉషని పౌర సన్మా సభలో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ టి.హర్షవర్ధన్ ప్రసాద్ సన్మానించారు. స్పోర్ట్స్ అసోషియేషన్‌లు గురించి తైక్వాండో పేడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్, ఆంధ్ర ప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ టి.హర్షవర్ధన్ ప్రసాద్ మాట్లాడుతూ క్రీడలు అన్ని మంచి అబివృద్ధి చెందేలా ప్రణాళికలపై, అలాగే రాష్ట్రంలో క్రీడా పాలషి, ఇంటర్నేషనల్ స్టేడియంలు తీసుకురావాలని, ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో కూడా సాయి (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసెలా తగు చర్యలు తీసుకోవాలని ఆయన కొరినట్లు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, కోచ్ పల్లం మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియషన్ సెక్రటరీ, టెక్నికల్ చైర్మన్‌లు, కోచ్‌లు చంద్రమౌళి, తైక్వాండో శ్రీను, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం : టిటిడి బోర్డు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

నక్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



కొద్దీ నెలల్లో రాష్ట్రంలో ఉన్న వర్కింగ్ అందరికి ఇండ్ల స్థలాలను కేటాయించేందుకు కసరత్తును ప్రారంభించామని, ఉత్తరాంధ్ర వైసీపీ కో-ఆర్డినేటర్ టిటిడి బోర్డు చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి చెప్పారు. కాకినాడ నుంచి విశాఖపట్నం వెల్తుండగా మార్గ మధ్యంలో నక్కపల్లి వద్ద ఆగినాయనను జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కోరాడ చంద్రరావు నక్కపల్లికి చెందిన పాత్రికేయ మిత్రులు పాయకరావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆచంట రామకృష్ణుడు కలిశారు. ఆ సమయంలో జర్నలిస్ట్ ఇండ్ల స్థలాల విషయమై ఆయన దృష్టికి తీసుకెళ్లారు వర్కింగ్ జర్నలిస్టులు ఎవరు బాధపడాల్సిన అవసరం లేదని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అక్రిడేషన్ జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలను ఇచ్చేందుకు చర్చిస్తున్నారని, ఈ సంవత్సరం పూర్తయ్యేయటానికి అందరికీ దశల వారీగా ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్రలో ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ఆయాప్రాంత అధికారులకు సమాచారం అందజేస్తామని వైవి సుబ్బారెడ్డి కలిసిన జర్నలిస్టులకు చెప్పారు.

## ఘనంగా మట్టల ఆదివారం జరుపుకున్న క్రైస్తవులు

చింతపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



మండలంలోని క్రైస్తవులు మట్టల ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈస్టర్‌కు ముందు వచ్చే ఆదివారంను మట్టల ఆదివారంగా ఆచరించడం ప్రతి ఏడాది ఆనవాయితీ క్రీస్తు శిలువ మరణానికి ముందు బెతనీయ పట్టణం నుండి యెరుషలెం పట్టణంనకు వెళ్ళినప్పుడు ప్రజలు ఆయన వెంట ఒలీవ మట్టలు, ఈతమట్టలు పట్టుకొని వెళ్ళారు. అందుకు చిహ్నంగా ఆదివారం క్రైస్తవులు ఈతమట్టలను ప్రత్యేకంగా అలంకరించి ప్రార్ధనా మందిరాలకు మట్టలతో వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఈ మట్టల ఆదివారంను మండలంలోనున్న వివిధ క్రైస్తవమందిరాలలో ఘనంగా జరుపుకున్నారు.

## వాకర్స్ ఉద్యమ చైతన్య స్ఫూర్తి ప్రధాత స్వర్గీయ సుంకర ఆళ్వార్ దాస్

### వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా.ఎస్పి రవీంద్ర

మాధవధార, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



వాకర్స్ ఉద్యమ చైతన్య స్ఫూర్తి ప్రధాత స్వర్గీయ సుంకర ఆళ్వార్ దాస్ అని నడవండి - నడిపించండి నినాదంతో 1986లో ఆయన స్థాపించిన వాకర్స్ ఇంటర్నేషనల్ నేడు దేశ విదేశాల్లో ఆరువందల శాఖలుగా రెండులక్షలకు పైగా వాకర్స్ సభ్యులతో విరాజిల్లుతూ ఆరోగ్య పరిరక్షనార్థం అనేక స్వచ్ఛంద సేవలనందిస్తూ సమాజానికి దిశా నిర్దేశకులుగా ఎదుగుతూ వాకర్స్ అందిస్తున్న సేవలు ఆధునిక సమాజానికి స్ఫూర్తినీయమని వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా.ఎస్‌పి రవీంద్ర పేర్కొన్నారు. ఎంవీపీ కాలనీలోని ఐఐఎం సెమినార్ హాల్లో ఆదివారం వాకర్స్ ఇంటర్నేషనల్ నిర్వహించిన రెండవ కేబినెట్ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని రవీంద్ర ప్రసంగించారు. డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ ఉప్పలపాటి శుభ అధ్యక్షతన అత్యంత ఘనంగా జరిగిన ఈ సమావేశంలో వాకర్స్ ఇంటర్నేషనల్ అడిషనల్ సెక్రటరీ జనరల్ ఆర్.సత్యనాథం, కేబినెట్ ప్రధాన ప్రతినిధులు డా.డిడి నాయుడు, ఎ.లక్ష్మీ రెడ్డి, టి.రంగారావు, కె.ద్వారకానాథ్, ఎం.రాంజీ, సిహెచ్.జ్యోతి, కమల్ బైద్, వంశీ చింతలపాటి, శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమలో పాల్గొన్న వాకర్స్ క్లబ్స్ అధ్యక్షులను, కార్యదర్శిలను, కోశాధికారులను, మహాత్మా గాంధీ ఫెలోషిప్ సభ్యత్వం తీసుకున్న 75 మందిని, మేజర్ డోనర్లను ఎస్‌పి రవీంద్ర, శుభ ఘనంగా సత్కరించారు. విశాఖ సాటిలైట్ సిటీ వాకర్స్ అసోసిషన్ అధ్యక్షులు పి.కృష్ణంరాజు ఆధ్వర్యంలోఅతిధులందరికీ ఘనమైన విందుతో ఆతిధ్యం అందించడ మేగాకుండా పి.నికుంజ్ నేతృత్వంలో ఓమినీ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి పైగా ఉచిత రక్త పరీక్షలను చేసుకొని వైద్య సహాయం పొందారు. శ్రీ వరాహ నృసింహస్వామి ఫోటోతో ఉన్న 350 నూతన సంవత్సర కేలెండర్లని వాకర్ నాగార్జున అందించారు.

## నాగాపురంలో జగన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

గొలుగొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం సిహెచ్ నాగాపురం గ్రామంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆదేశాల మేరకు నాగాపురం గ్రామంలో జగన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల సీనియర్ నాయకులు నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు మండల జడ్పిటిసి సుర్ల వెంకటగిరిబాబు, మండల అధ్యక్షులు ఎంపీపీ గజ్జెలపు మణికుమారి, మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, మండల కన్వీనర్ పాణి శాంతారాం పాల్గొని సచివాలయం కన్వీనర్స్ గృహ సారధులుకి వాలంటీర్స్‌కి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని 7 నుంచి 18 ఏప్రిల్ వరకు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలు వివరించి గత ప్రభుత్వంలో ప్రజలకి ఏమైనా మంచి జరిగిందా ఈ ప్రభుత్వంలో పార్టీలు అతీతంగా గాని వర్గాలు గాని కులాలు చూడకుండా జగనన్న ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందాలని మండల నాయకులు తెలిపారు. గ్రామ సర్పంచ్ యలమంచిలి రఘురాం చంద్రావు ఉప సర్పంచ్ పాసిల బాలసుబ్రమణ్యం వైఎస్సార్ నాయకులు గంట్ల బుచ్చిబాబు ఎర్రబాబులు వార్డ్ మెంబర్ వి.శ్రీను పళ్ళ చిన్నబ్బాయి కన్వీనర్లు గృహసారధులు వాలంటీర్స్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల భవిష్యత్ టీడీపీతోనే : మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు

గొలుగొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలు భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే నని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఇదేమి ఖర్మ కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం పాత కృష్ణదేవిపేట, కొంగ సింగి పంచాయితీల్లో నిర్వహించారు. గ్రామాల్లో వీధుల వెంట అయ్యన్నకు హారతులు పట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రస్తుత పాలన తీరు, అభివృద్ధి కుంటుపడిన విధానంపై వివరిస్తూ ముందుకు సాగారు. యువత పూర్తిగా ఉపాధి కోల్పోయిందని పంచాయితీ నిధులు దోపిడి గురయ్యాయని, పంచాయితీలు పూర్తిగా నిర్వీర్యం దిశగా కొనసాగుతున్నాయని అన్నారు. అలాగే ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన సమావేశాల్లో మాజీమంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తూ బట్ అన్న పదం తప్ప ప్రజా శ్రేయస్సు, భావితరాల భవిష్యత్తుకు ఎక్కడ కనిపించకుండా పోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఈ నాలుగు సంవత్సరాల్లో పాలన దౌర్జన్యం, కేసులు, కొట్లాటలుగా సాగిందని విమర్శించారు. ప్రజలు గమనించాలని గత గడచిన ఐదేళ్లలో ఎందుకంటే అభివృద్ధి జరిగింది గ్రామాలకు ఎంత మేర సుభిక్షంగా ఉన్నాయో ప్రజల గమనించాలన్నారు. ఇంతటి దుర్మార్గమైనపాలనతో సామాన్యుడు బ్రతకలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. నిత్యావసర సరుకులు జీవన విధానంలో భారమైన బ్రతుకులుగా ప్రస్తుత పాలన ఉందన్నారు. గ్రామాల్లో ఇదేమి ఖర్మ స్టిక్కర్లను ఆవిష్కరించారు. పంచాయితీల్లో ప్రభుత్వ పాలన తీరును ఎండగడుతూ కరపత్రాలను అందజేసి ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల గొంతు నులుముతున్న నేతలకు బుద్ధిచెప్తాం

వి.ఆర్.పురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



ఆదివాసీల ఓట్లతో గెలిచి, ఆదివాసీల గొంతు నులుముతున్న ప్రజా ప్రతినిధులకు తగిన బుద్ధి చెప్తామని, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి, వి.ఆర్.పురం మండల జె.ఏ.సి నాయకులు పులి సంతోష్ కుమార్, జెఏసి నాయకులు, బురక కన్నారావు, వేటకాని మల్లయ్యలు అన్నారు. వైసిపి ఎంఎల్ఎ తెల్లం బాలరాజు, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బెంతు ఒరియాలు, బోయ, వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని సమర్థిస్తూ, మాట్లాడటం పట్ల గిరిజన సంఘం నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదివారం పలుచోట్ల రోడ్ల పైకి వచ్చి నిరసన తెలిపారు. నీ రాజకీయ స్వప్రయోజనం కోసం ఇష్టానుసారంగా మాట్లాడితే, గిరిజనులు చూస్తు ఊరుకోబోరని, ఎంఎల్ఎ బాలరాజును వారు హెచ్చరించారు. ఐదు సంవత్సరాల పదవి కోసం, తరతరాలుగా కాపాడాల్సిన జాతి సంస్కృతి, సాంప్రదాయాలు, చట్టాలు, హక్కులకు ద్రోహం చేయటం సిగ్గు మాలిన చర్యని వారు విమర్శించారు. ఇప్పటికైనా మీ కుటిల స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేయడం మాని, ఆదివాసీ జాతి పరిరక్షణ కోసం పాటుపడాలని వారు బాలరాజుకు హితవు పలికారు. నిరసన కార్యక్రమంలో ఆదివాసి నాయకులు, యువత పాల్గొన్నారు.

## గిరిజనేతరులకు ఇచ్చే ఇంటి నిర్మాణం పరిహారం రూ.5 లక్షలకు పెంచాలి

వి.ఆర్.పురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేస్తున్న గిరిజనేతరులకు ఇంటి నిర్మాణం కోసం ప్రస్తుతం ప్రకటించిన రూ.2.80 లక్షలు ఎందుకు సరిపోదని, దాన్ని రూ.5.లక్షలకు పెంచాలని జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రం వి.ఆర్.పురం కెవిఆర్ డిగ్రీ కాలేజి ఆవర్ణలో తహశీల్దార్ ఎన్.శ్రీధర్ అధ్యక్షతన పోలవరం గ్రామ సభ జరిగింది. గ్రామసభలో ముంపుకు గురవుతున్న ఇళ్ళ యజమానుల వివరాలను వెల్లడించి, అభ్యంతరాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి రంగారెడ్డి, టిడిపి నాయకులు బొర్రా నరసింహారావులు మాట్లాడారు. నిర్వాసితుల విషయంలో గిరిజనులు, గిరిజనేతరులనే వ్యత్యాసం తగదన్నారు. అందరికి సమన్యాయం చేయాలని ప్రభుత్వానికి సూచించారు. స్థానికంగా ఉండని వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి వర్తించదని ముంపు గ్రామాల్లో ఇళ్ళు, ఆస్తులుండి, స్థానికంగా ఉండకుండా, ఇతర ప్రాంతాల్లో వ్యాపారాలు, ఉద్యోగాలు చేసుకునే వారికి కేవలం వారి ఇళ్ళు, ఆస్తులకు మాత్రమే నష్టపరిహారం లభిస్తుందని, అట్టి వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి వరించదని తహశీల్దార్ శ్రీధర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఎక్కడెక్కడో స్థిరపడ్డవారు ఇక్కడ ఆస్తులున్నంత మాత్రాన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి వస్తుందని ఆశపెట్టుకోవద్దని, ఆవిధంగా ఇతరులు చెప్పే మాటలు నమ్మవద్దని ఆయన సూచించారు. గ్రామసభలో ఎంపిపి కారం లక్ష్మి, సర్పంచ్ నర్సమ్మ, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ నూకాలమ్మ ఆలయ ప్రధాన పూజారి మృతి

భీమునిపట్నం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



భీమునిపట్నం గ్రామదేవత శ్రీ నూకాలమ్మ వారి ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త, ఆలయ ప్రధాన పూజారి చౌదరి సత్యారావు (79) ఆదివారం మధ్యాహ్నం వారి స్వగృహం భీమునిపట్నం నందు స్వర్గస్తులయ్యారని తెలియజేయుటకు చింతిస్తూ, వారిఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని వారి అంత్యక్రియలు సోమవారం ఉదయం నిర్వహించడం జరుగుతుందని వారి కుమా రులు సత్యారాజులు, వెంకటేష్, మారుతి తెలిపారు.

## ఎండోమెంట్స్ ఇన్‌స్పెక్టర్, ఈవోలకు సన్మానం

నక్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



దేవదాయ, ధర్మదాయశాఖ యలమంచిలి డివిజన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు, ఈవో మురళీకృష్ణను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఉపమాక శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు ఘనంగా సత్కరించారు. ఉపమాక శివాలయంలో శివ, పార్వతుల కళ్యాణోత్సవాలను పర్యవేక్షించేందుకు వచ్చిన ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు, ఈవో మురళీకృష్ణలను దుశ్శాలువలతో సత్కరించి, స్వామివారు, అమ్మవారి చిత్రపటాలను బహూకరించారు. ఆదివారం రాత్రి నక్కపల్లిలో నిర్వహించిన ఎదురు సన్నాహ మహోత్సవంలో వారిని ఘనంగా సత్కరించారు. ఇందులో కొల్లాటి బుజ్జి, కొప్పిశెట్టి హరిబాబు, చక్రరావు, బాబాజీ, సింగంశెట్టి నానీ, సతీష్ పాల్గొన్నారు.

## కమనీయంగా సీతారామస్వామి కళ్యాణం

నక్కపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



సీతారామస్వామి వారి కళ్యాణం కమనీయంగా జరిగింది. ఆదివారం రాత్రి అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు గ్రామంలో కొలువై యున్న శ్రీసీతారామస్వామి కళ్యాణంను రుత్విక్కుల వేద మంత్రోచ్ఛరణల మధ్య భక్తజనుల జయజయధ్వానాల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలలో శ్రీరామనవమి నాడు రాములోరి కళ్యాణం నిర్వహిస్తుంటారు. ఈ గ్రామంలో అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం ఏకాదశి రోజున స్వామి వారి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీ. ఆ ఆనవాయితీని అనుసరించి తాడుపెద్దిని తీసుకొచ్చి ఆలయంలో స్వామి వారి సన్నిధిలో సువ్వారాటతో ప్రారంభించి స్వామి వారి కళ్యాణంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో గ్రామపెద్దలు చేకూరి శ్రీరామచంద్రరాజు, కొరపాటి గోపాలం, పుట్టాసుధాకర్, కోరా రామారావు, కొంగర రాజు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీలేరు పరిసరాల అభివృద్ధి కోసం వినతిపత్రం

మోతుగూడెం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూ.11వేల కోట్ల 5 ఏళ్లలో 1350 మెగావాట్ల అదనపు జలవిద్యుత్ ఉత్పత్తి కోసం ఎగువ సీలేరు వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్మించ బోయో పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టుపై కాలుష్య నియంత్రణ మండలి కమిటి ఆధ్వర్యంలో శనివారం సీలేరు గ్రామంలో ప్రజాభిప్రాయాల నివేదికను సేకరించే దశగా కార్యక్రమంను డి.ఏ.వి స్కూల్ ఆవరణలో నిర్వహించారు. సుమారు 2500 మంది వరకు పరిసర గ్రామాల ప్రజలు విచ్చేరసి వారి వారి అభిప్రాయాలను తెలిపారు. జాయింట్ కలెక్టర్ శ్రీనువాస్ సబ్ కలెక్టర్ (పాడేరు) వి.అభిషెక్ ఏ.పి.జెన్‌కొ అధికారులు హైడెల్ డైరెక్టర్ ఎం.వి.సత్యనారాయణ చీఫ్ ఇంజనీర్లు సుజయ కుమార్ శేషారెడ్డి బి.శ్రీధర్ ఎస్.ఇ వెంకటేశ్వరరావు కె.వివి ప్రశాంత్ కుమార్ డి.ఇ బాలకృష్ణ ఇఈ బాబురావు చింతపల్లి ఏఎస్.పి కిషోర్ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ అరకు బిసి.సెల్ అధికార ప్రతినిధి నక్కా హరిహర తిరుమలరావు తమ అభిప్రాయాలను తెలియచేస్తూ వినతిపత్రంను అధికారులకు అందించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎగువ సీలేరు పరిసర ప్రాంతాలలో వున్న అనేక గ్రామాల అభివృద్ధి కొరకు కృషిచేయాలని గిరిజనులు బడుగు బలహీన వర్గాల వారిని అభివృద్ధి పథంలో తీసుకుని వెల్లటానికి ప్రాజెక్టు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టబోయే ప్రాంతంలో నష్టపోయే వారికి భూమికి భూమి ఇల్లుకు ఇల్లు షాపులకు షాపులు తిరిగి నిర్మించుకునే లా ఆర్థికంగా ఆదుకోవాలని ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఏవిధమైన కాలుష్యం ఏర్పడకుండా చూడాలని పచ్చదనం పెంపొందించేలా అటవి విస్తీర్ణం పెంచేలా చర్యలు తీసుకోవాలని మన్యవాసుల ఆరోగ్యంగా జీవించేలా మల్టి స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని కార్పొరేట్ స్థాయిలో విద్యా కాలేజీలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సబ్ కలెక్టర్‌కు విన్నవించామని స్పందించిన వారు దశల వారిగ అభివృద్ధికి అన్ని విధాల చర్యలు చేపడతామని వారు హామీ ఇచ్చినట్లు తెదేపా అరకు బిసి సెల్ అధికార ప్రతినిధి నక్కా. హరిహర తిరుమలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐలు స్వామినాయుడు అశోక్ కుమార్ ఎస్సైలు అప్పలసూరి, లోకేష్ రామకృష్ణ సి.ఆర్.పి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసీ ద్రోహి బాలరాజు రాజీనామా చెయ్యాలి

మోతుగూడెం/ చింతూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బోయ వాల్మీకిలను ఎస్టి జాబితాలో చేరుస్తూ అసెంబ్లీలో చేసిన తీర్మానానికి మద్దతు తెలిపిన ఎం.ఎల్ ఏ బాలరాజు ఆ తీర్మానం రద్దు చేయాలని యావత్ ఆదివాసీ సమాజం నిరసనలు తెలుపుతూ ఉద్యమం చేస్తుంటే ఆ తీర్మానం వల్ల ఆదివాసీలకు ఏ విధమైన అన్యాయం జరగదని ప్రెస్‌మీట్ పెట్టి చెప్పడం దురదృష్టం అని ఎస్టి రిజర్వేషన్‌లో ఎం.ఎల్.ఏ అయిన బాలరాజు తక్షణమే రాజీనామా చేయాలని ఆయన వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసనగా అజాక్ చింతూరు కమిటీ ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను చింతూరు సెంటర్‌లో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఏసి నాయకులు జల్లి నరేష్ సీసం సురేష్ సున్నం వెంకటరమణ చిన్నారెడ్డి మడివి రాజు సాయి కుంజ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సహోదరులకు అయ్యప్ప భక్తులు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు


మోతుగూడెం/చింతూరు ఏప్రిల్2, ప్రభాతవార్త



చింతూరు మండల కేంద్రంలోని మసీద్ యాసీన్‌లో ఆదివారం చింతూరు మండల అయ్యప్ప యూత్ వారు ముస్లిం సహోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటుకున్నారు. 30 రోజుల కఠిన ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు రోజా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు. గతంలో అయ్యప్ప స్వామి భక్తులకు ముస్లిం యూత్ సభ్యులు అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులకు ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటు కొన్నారు. కుల మతాలు వేరైనా మనమంతా ఒక్కటే నోయి భాషలు వేరైనా భావం ఒకటేనని అందరి దైవం ఒకటే అంటూ సోదర భావం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరా చారి, మణి రాజు హరి అయ్యప్ప గణేష్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యార్థులకు కంప్యూటర్ కోర్స్ సర్టిఫికెట్లు అందజేత

ఆనందపురం ఏప్రిల్ 2, ప్రభాతవార్త



ఆనందపురం మండలం కస్తూర్భా గాంధీ బాలికల ఇంటర్మీడియట్ విద్యార్థులకు జన శిక్షణ సంస్థ డైరెక్టర్ రామరాజు కంప్యూటర్ కోర్స్ ఎంఎస్ ఆఫీస్ సర్టిఫికెట్లు అందజేశారు జనశిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ చదువుతున్న 40 మంది విద్యార్థులకు మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి అనంతరం సర్టిఫికె ట్లు అందజేశారు. శిక్షణకు అవసరమైన ఒక్కొక్క విద్యార్థికి రూ.300 ఫీజులు జనకులం ఫౌండేషన్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్లు అందజేసి కంప్యూటర్ కోర్సులను విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి చంద్రకళ, జనశిక్షణ సంస్థ చైర్మన్ రామరాజు, డైరెక్టర్ నాయుడు, జనకులం ఫౌండర్ సత్యదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## కోటవురట్లలో ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం

కోటవురట్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



కోటవురట్ల మండల కేంద్రంలో గల శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో కోదండ రామస్వామి సీతామాతల కళ్యాణోత్సవం శనివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేకంగా కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేసి శాస్త్రోక్తకంగా స్వామివారి కళ్యాణ ఘట్టాలను భక్తులకు వివరిస్తూ కళ్యాణోత్సవం జరిపించారు. కోటవురట్ల ఎంపీటీసీ పుత్రేవు సూర్యారావు ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో ఈ కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సిద్ధ బత్తుల ఉమాదేవి సత్యనారాయణ, గ్రామ పెద్దలు జానకి శ్రీను, తుమ్మలపల్లి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్సీ డివిఎస్ఎన్ రాజు, స్థానిక ఎస్సై నారాయణరావు దంపతులు, దాసరి వెంకటరావు భక్తులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా 10వ తరగతి పరీక్షలకు సిద్ధం

అనందపురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

మండలంలోని సోమవారం నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ అమృత బాలమణి పేర్కొన్నారు. మండలంలో 11 హైస్కూలు ఒక కేజీబీవీ పాఠశాల, ప్రైవేట్ పాఠశాలల నుండి 1090 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఇందుకుగాను ఐదు కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. అనందపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో రెండు కేంద్రాలు, సొంత్యాం హైస్కూల్, బోయపాలెం హైస్కూల్, పెద్దపాలెం నారాయణ హైస్కూల్లో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 నిమిషాల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని సిఐ రామచంద్రరావు పర్యవేక్షణలో పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# నితీష్‌కుమార్‌కు తలుపులు మూసేసిన బిజెపి



కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**నవాదా(బీహార్), ఏప్రిల్ 2:** బీహార్‌ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌కు బిజెపి తలుపులు మూసేసిందని అలాగే ఆయన దేశ ప్రధాని కావాలన్న కలలు భ్రమగానే మిగిలిపోతాయని, ఎందు కంటే అక్కడ పోస్టు ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టంచేసారు. బీహార్‌లోని నవాదాలో జరిగిన ఒక బహి రంగసభలో ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగసభనుంచే నేను స్పష్టంచేయాలని భావిస్తున్నాను, లలన్‌బాబు అంటే జెడియు జాతీయ అధ్యక్షుడు రాజీవ్‌రంజన్‌సింగ్ అలియాస్ లలన్‌సింగ్‌నుద్దేశించి అమిత్‌షా మాట్లాడుతూ బిజెపి మరె ప్పటికీ కూడా నితీష్‌కుమార్‌కు తలుపులు మూసేసిందని గుర్తుంచుకోవాలని ఆయన ప్రకటించారు. ఇదేసభలో మాజీ నవాదా బిజెపి ఎంపి కేంద్ర మంత్రి గిరారాజ్‌సింగ్ కూడా ఉన్నారు. గత ఏడాదిసెప్టెంబరులో పూర్ణియాలో జరిగిన బహిరంగసభలో కూడా అమిత్‌షా ఇదేవిధంగా ప్రకటించారు. నితీష్‌కుమార్‌కు బిజెపి తలుపులు మూసేసిందని అప్పట్లో ప్రక టించారు. నితీష్‌కుమార్ పార్టీ జెడియు బిజెపితో గత ఏడాది ఆగస్టులో బంధం తెంచేసుకుని మహాఘటబంధన్‌ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ కూటమిలోజెడియుతోపాటు మరో ఆరు పార్టీలున్నాయి. వీటిలో రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్ పార్టీలు కూడా భాగస్వాములే. మళ్లీ ఆదివారం నవాదా సభలో అమిత్‌షా నితీష్‌కుమార్‌నుద్దేశించి ఘాటు వ్యాఖ్యలుచేసారు. ఒకరు దేశానికి ప్రధాని కావాలని కలలు కంటున్నారని, మరొకరు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని తహతహపడు తున్నారని, అయితే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీహార్‌ప్రజలు మాత్రం తప్పులుచేయరని, మొత్తం 40 లోక్‌సభ స్థానాల్లో ప్రధానిమోదీకోసం ఓటువేయాలని నిర్ణయించుకున్నారని అన్నారు. ఎప్పటికీ కూడా ఆయన లాలూప్రసాద్ తొడలమీదనే కూర్చొనే దురదృష్టవంతుడని, ఆయన వాయూ మొత్తం జం గిల్‌రాజ్‌గా నడిచిందని ఆయనకు తెలిసినా నితీష్ ఆయనతోనే పోతున్నారన్నారు. గతంలో నితీష్‌కుమార్‌ను తప్పుడు మామ, పాములలాంటివాడని, మోసగాడు అని వ్యాఖ్యలుచేసిన తేజస్వి యాదవ్‌తోనే ఇపుడు నితీష్ అన్నీ మరిచిపోయి చేతులు కలి పారని ఎద్దేవాచేసారు. ఎన్నికల్లో ప్రజలు అన్నీ గుర్తిస్తారని, ఈ మహాఘటబంధన్‌ను పాతిపెట్టాలని పిలుపునిస్తున్నామని ఆయన అన్నారు. ఇదేరోజు ససారాంలో కూడా బహిరంగసభలో ప్రసం గించాల్సి ఉండగా ఉద్రిక్తవాతావరణం నెలకొనడంతో పర్యటన రద్దు చేసుకున్నారు. ససారాంను మరోసారి సందర్శిస్తానని, సామ్రాట్ అశోక్‌ను గౌరవభావంతో పర్యటిస్తానన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దాడులుచేసే ఆం దోళన కారులకు గుణపాఠం చెపుతామని అన్నారు.

## ఎలాంటి పరిస్థితికైనా సాయుధ దళాలు

# సన్నద్ధం కావాలి

### కమాండర్ల ముగింపు సమావేశంలో ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** భారత్‌కు ఎదురవుతున్న సవాళ్లనుప్రతిఘటించేందుకు సన్నద్ధం కావాలని మిలిటరీ కమాండర్లకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. జాతినిర్మాణంలోను, భద్రత కల్పించడంలోను, ప్రకృతి వైపరీత్యాల్లో అందిస్తున్న మానవతా సాయంపై మిలిటరీ కమాండర్లను మోదీ అభినందించారు. అలాగే మిత్రదేశాల్లో కూడా కమాండర్ల దళాలను ప్రశంస నీయంగా ఉన్నాయన్నారు. ఎదురయ్యే సవాళ్లను ప్రతి ఘటించేందుకువీలుగా సాయుధ దళాలకు అవసరమైన ఆయుధాలు, టెక్నాలజీని కూడా అందిస్తున్నట్లు ఆయన అన్నారు. మిలిటరీ కమాండర్ల సదస్సు ముగింపు రోజున ఆయన త్రివిధదళ కమాండర్ల సమావేశంలో పాల్గొనిప్రసంగించారు. కమాండర్ల సదస్సులోనే ప్రధానమంత్రి సాయుధదళాల సన్నద్ధతను సమీక్షించారు. భద్రతాపరిస్థితిని కూడా పరిశీలించా రన్నారు. సిడిఎస్ జనరల్ అనిల్‌చౌహాన్ ప్రధానిమోదీకి మొత్తం సాయుధదళాల భద్రతా సన్నద్ధతపై పూర్తి నివేదిక ఇచ్చారు. డిజిటైజేషన్, సైబర్ సెక్యూరిటీ, సోషల్‌మీడియా సవాళ్లు, రక్షణరంగంలో స్వయంసమృద్ధి, అగ్నివీరులను మిలిటరీ దళాల్లోకి చేర్చుకోవడం వంటివాటిపై చర్చలుజరిగాయి. త్రివిధ దళాలనుంచి సైనికులస్థాయినుంచి కూడా ఈ సదస్సులో ముఖాముఖీ జరిగింది. అండమాన్ నికోబార్ కమాండ్ సైతం ఈసారి సదస్సులో పాల్గొన్నట్లు రక్షణమంత్రిత్వశాఖ మోదీ ప్రసంగం అనంతరం ప్రకటన విడుదలచేసింది. శత్రుదేశాలనుంచి భారత్‌కు భద్రతాపరంగా తరచూ ముప్పు ఎదుర్కొంటున్నామని, సరిహద్దుల్లోనే కాకుండా త్రివిధ దళాలవరకూ ఎలాంటి పరి స్థితిని అయినా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని ప్రధానిమోదీ సందర్భంగా కమాండర్ల సమావేశంలో పిలుపునిచ్చారు.



## అమెరికా టోర్నడోల వల్ల 26 మంది మృతి

**వియాన్నె(యుఎస్),ఏప్రిల్ 2:** అమెరికా దక్షిణప్రాంతంలోను, మిడ్‌వెస్ట్‌ప్రాంతాల్లో ఏర్పడిన టోర్నడోలు సుమారు 26 మందిని పొట్టనపెట్టుకున్నాయి. చిన్న పట్టణాల నుంచి పెద్దనగరాలను సైతం ఈ టోర్నడోలు ముంచెత్తాయి. ఆర్కాన్సాస్ రాజధాని ఇల్లినాయిస్‌లో అత్యంత రద్దీగా జరుగుతున్న ఒక కార్యక్రమంపై ఇంటిపైకప్పుపడి అనేకమందిని గాయాలపాలుచేసింది. ఎనిమిది రాష్ట్రాల్లో టోర్నడోలు ఇళ్లు, వ్యాపా రాలను ధ్వంసం చేసాయి. చెట్లను కూల్చివేసాయి. ఇరుగుపొరుగుప్రాంతాలపై చెట్లు కూలిపడ్డాయి. టెన్నెసీ కౌంటీలోనే తొమ్మిదిమంది చనిపోయారు. మరో నలుగురు వియాన్నె, అర్కాన్సాస్, సల్లివాన్, ఇండియానా, ఇల్లినాయిస్ వంటి పట్టణాల్లో చని పోయారు. అలబామా, మిస్సిసిపీ, లిటిల్‌రాక్ వంటిప్రాంతాల్లో కూడా భారీ నష్టం సంభవించింది. సుమారు 2600కుపైగా భవనాలు దెబ్బతిన్నాయి. వియాన్నె పట్ట ణంలో సుమారు 8వేలమంది ప్రజలు నివసిస్తున్నారు. మెంఫిస్, టెన్నెసీకి పశ్చి మప్రాంతంలో ఈ పట్టణంఉంటుంది. ఒక హైస్కూలు పైకప్పు కూలిపడి తీవ్రనష్టం కలిగించింది. భారీవృక్షాలు నేలకొరిగాయి. బీటలువారిన గోడలు, కిటికీలు, పైకప్పు లు అన్నీ దర్శనమిస్తున్నాయి మొత్తంగాచూస్తే టోర్నడోలు గతంలో ఎన్నడూలేనంత నష్టాన్ని అమెరికాలోని దక్షిణప్రాంత ప్రజలకు కలుగచేసినాయని స్పష్టం అవుతోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 3823, మృతి నాలుగు

## దేశంలో మొత్తం బాధితులు 4,47,22,605

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3823 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితులసంఖ్య 4,47,22,605కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,73,335 మంది కోలుకోగా 18,389 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,881కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలు కుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,44,780కి చేరగా, 79,93,015మంది వరకు కోలుకున్నారు. 1,48,441మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,37,567కి చేరింది. అందులో 67,60,990 మంది కోలుకున్నారు. 71,624మంది మర ణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,77,636కి చేరింది. అందులో 40,36,053 మంది కోలుకున్నారు. 40,324మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,96,946కి చేరింది. అందులో 35,58,060 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# అసోం వస్తే జైలుకు పంపిస్తామన్న వ్యాఖ్యలు సిఎం హోదాకు తగవు

## గువాహతిలో భారీ ఆప్ ర్యాలీలో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్



**గువాహతి, ఏప్రిల్ 2:** అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తనకు చేసిన హెచ్చరికలకు ధీటుగా కేజ్రీవాల్ ఆదివారం అస్సాం రాజధాని గువాహతిలో భారీ ర్యాలీ నిర్వ హించారు. బిశ్వశర్మ నాయకత్వంలో రాష్ట్రానికి ఒర గబెట్టిందేమీ లేదని, మురికి రాజకీయాలు చేస్తున్నారని, గడచిన ఏడేళ్లుగా రాష్ట్రానికి మంచిచేసిందేమీ లేదన్నారు. అస్సాం ముఖ్యమంత్రి భార్య నడుపుతున్న కంపెనీకి ఢిల్లీలో పిపిఇ కిట్ల సరఫరాకకు కాంట్రాక్టు ఇవ్వాలని సిఎం ఒత్తిడితెచ్చారని గతంలో డిప్యూటీసిఎం మనిష్ సిసోడియా చేసిన వ్యాఖ్యలపై అస్సాం సిఎం అస్సాం కనుక వస్తే ఈ ఆరోపణలపై తాను వెంటనే జైలులో పెడతానని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై గువాహతి పర్యటనకు వచ్చిన కేజ్రీవాల్ అస్సాం ప్రజలు ఎంతో సహృదయులని హిమంతబిశ్వశర్మలాంటివారు కాదని, ఇకనుంచి అయినా శర్మ అస్సాం ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవాలని సూచించారు. తాను అస్సాం ముఖ్యమంత్రిని ఢిల్లీకి ఆహ్వానిస్తానని, ఢిల్లీ మొత్తం పర్యటింపచేస్తానని, తన ఇంటికి ఆహ్వానించి తేనీటి విందు ఇస్తానని కానీ శర్మ తరహాలో హెచ్చరి కలుచేయడం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తులకు తగదని కేజ్రీవాల్ వెల్లడించారు. ఇప్పటికీ తాను మోడీ విద్యార్హతలపైనే ప్రశ్నిస్తున్నానని, విద్యావంతులు స్ఫూర్తిదాయకమైన యువతను తక్కువ విద్యార్హతలున్న వారు పాలించడాన్ని ఈ తరం అంగీకరించరని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీ మోడల్‌లో ఈశాన్యరాష్ట్రంలో అభి వృద్ధిని తెస్తామన్నారు. ఏడేళ్లపాలనలో సుపరిపాలన పేరిట ఈశాన్యప్రాంత ప్రజలను పార్టీలు మోసం చేసాయని, నిలువుదోపిడీ చేసాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి 52 ఏళ్లు పగ్గాలిచ్చారని, పదేళ్లపాటు అసోం గణపరిషద్, బిజెపికి ఏడేళ్లపాటు అధికారం ఇచ్చారని, వారినుంచి మీరు సాధించిందేమిటని కేజ్రీవాల్ పేర్కొన్నారు. అందుకోసమే ఢిల్లీ ఇపుడు అస్సాంకంటే అభివృద్ధితో నడుస్తోందని, అదే తరహా అభివృద్ధిని అసోంలో కూడా ప్రవేశపెడతామన్నారు. పంజాబ్‌లో కూడా ఇదే తరహా ప్రగతి ప్రాజెక్టులు నడుస్తున్నాయని, అస్సాంలో అవకాశం వస్తే ఇక్కడ సైతం మంచి పనులుచేస్తామని కేజ్రీవాల్ అన్నారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్‌కూడా ఢిల్లీ సిఎం వెంట అస్సాం పర్యటనలో పాల్గొన్నారు. ఇదిలా ఉంటే అస్సాంలో కేజ్రీవాల్ పార్టీ మెగా భారీ ర్యాలీ నిర్వహించడంపై ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ మాట్లాడుతూ ఒక పిరికిపంద అని కేసులనుంచి తప్పిం చుకుంటూ ఢిల్లీ అసెంబ్లీ మాటున అబద్ధాలు వల్లెవేస్తు న్నారని ఎద్దేవాచేసారు. తనపై అవినీతికేసు ఉందని, పెం డింగ్‌లో ఉందని ఢిల్లీ ముఖ్యమంత్రిని చెప్పుకోనీయండి మనీష్ సిసోడియాపై నమోదుచేసి జైలుకు పంపించినట్లే తాను కూడా కేజ్రీవాల్‌పై కేసువేసి చర్యలు తీసుకుం టానని అస్సాం ముఖ్యమంత్రి స్పష్టం చేసారు.



## రాహుల్‌పై హరిద్వార్ కోర్టులో మరో పరువు నష్టంకేసు

**డెహ్రాడూన్, ఏప్రిల్ 2:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు, వాయనాడు మాజీ ఎంపి రాహుల్ గాంధీపై మరో పరువునష్టం కేసు దాఖలు అయింది. మోదీ ఇంటిపే రును అవమానించారని సూరత్‌లో పరువునష్టంకేసు దాఖలుకాగా ఈసారి ఆర్ఎస్ ఎస్‌నుద్దేశించి కౌరవులని సంభోదించడంపై పరువునష్టంకేసు దాఖలు చేసారు. భారత్ జోడోయాత్రలో రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్‌నుద్దేశించి కౌరవ సమూహం అని సం భోదించడంపై న్యాయవాది అరుణ్ భదౌరియా పిటిషన్ వేయడంతో కేసు రిజిష్టరుచేసారు. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ కోర్టులో ఈమేరకు కేసు విచారణకు స్వీకరించారు. హర్యానాలో రాహుల్ తన జోడోయాత్రలో మాట్లాడుతూ ఆర్ఎస్ ఎస్ 21వ శతాబ్దపు కౌరవ సమూహం అని వ్యాఖ్యానించినట్లు బదౌరియా ఆరో పించారు. ముఖ్యకూడలి సమావేశంలో భారత్ జోడోయాత్ర సందర్భంగా హర్యానా లోని అంబాలాలో ఈ ఏడాది జనవరి 9వ తేదీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఆర్ ఎస్ఎస్‌సభ్యులు 21వ శతాబ్దపు కౌరవులని సంభోదించారని ఆయన ఆరోపించారు. కౌరవులు ఎవరని, 21వ శతాబ్దపు కౌరవులుగురించి నేను చెప్పాలని భావిస్తున్నట్లు చెప్పిన రాహుల్ వారంతా ఖాకీ నిక్కర్లు తొడిగి, లాఠీ చేతబట్టినవారని, భారత్‌లోని ఇద్దరుముగ్గురు బిలియనీర్లు ఇపుడు ఈ కౌరవులతో కలిసి పయనిస్తున్నారని వ్యాఖ్యలుచేసినట్లు బదౌరియా ఆరోపించారు. విచారణను స్వీకరించిన కోర్టు ఈనెల 12వతేదీకి వాయిదావేసింది. జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ శివసింగ్ ఈకేసును మిస్లేని యస్ కేసుగా పరిగణించి విచారణ చేస్తామని తెలిపారు. హరిద్వార్‌లోని కంఖల్ ప్రాంతానికి చెందిన రుద్రవిహార్ గ్రామస్తుడు అయిన కమల్ భదౌరియా ఆరెస్సెస్ సంఘ్ సభ్యునిగా పనిచేస్తున్న సంగతి తెలిసిందే. రాహుల్‌గాంధీ వ్యాఖ్యలవల్ల మొత్తం ఆర్ఎస్ఎస్ సభ్యులు ఎంతో మానసిక ఆందోళనకు గురయ్యారని ఆయన వ్యాఖ్యలు తనను కూడా ఎంతో బాధించాయని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# 68.40 కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్‌కేసులు

## 68.32 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు



**జెనీవా, ఏప్రిల్ 2:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు భారీ ఎత్తున పెరుగుతున్నాయి. కొత్తకొత్త వేరియంట్లు, ఉపవేరియంట్లు, ఇన్‌ఫ్లుయేంజాలతో ప్రపంచదేశాలు కల్లోలం అవుతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.40కోట్లమందికిపైగా వైరస్‌బారినపడి 68.32 లక్షలమంది చనిపోయినట్లు తేలింది. మరో 39,908 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంటే రికవరీలు భారీగానే ఉన్నాయి. 65.69 కోట్లమంది కోలుకున్నట్లు తేలింది. మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.79 కోట్లమంది కరోనాబారినపడి 20.30 లక్షలమంది చనిపోయారు. మరో 6427మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.51 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.56 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 16.22 లక్షలమందిచనిపోయారు. 7149 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.12 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.52 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.40 లక్షలమందిచనిపోయారు. మరో 15,551 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.83 కోట్లకుపైగా కరోనా కేసులునమోదు కాగా 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రిక వరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,76,237 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 2,58,663 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,71,395 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,702 మందిచనిపోయారు. రిక వరీలు 1.38 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,51,707 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్ బులిటెన్లు విడుదలచేసాయి.

# ట్రంప్‌కు వెల్లువెత్తిన విరాళాలు

## 24 గంటల్లో రూ.33 కోట్లు



**వాషింగ్టన్, ఏప్రిల్ 2:** లైంగిక వేధింపుల కేసు ఎదుర్కొంటున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అభిమానుల నుంచి సానుభూతి వ్యక్తమవుతోంది. పోర్న్‌స్టార్ స్టార్మీ డేనియల్స్ వివాదంలో విచారణకు మాన్‌హట్టన్ గ్రాండ్ జ్యూరీ అనుమతి ఇచ్చినట్లు వార్త వెలువడిన 24గంటల్లోనే ఆయనకు 4 మిలియన్ డాలర్ల(సుమారు రూ.33 కోట్లు) విరాళాలను అభిమానులు పంపించారు. అందులో 25 శాతం మంది తొలిసారి ట్రంప్ పట్ల అభిమానంతో విరాళాలు పంపినవారే కావడం గమనార్హం. అమెరికాలోని 50 రాష్ట్రాల నుంచి విరాళాలు వచ్చాయి. ట్రంప్ ప్రచా రానికి వస్తున్న సగటు విరాళం34 డాలర్లే. దీన్నిబట్టి ఎంతమంది సాధారణ ప్రజలు విరాళాలు ఇస్తున్నారో గుర్తించండి. న్యాయవ్యవస్థను ఆయుధంగా వాడుకోవడాన్ని అమెరికన్లు తిరస్కరిస్తున్నారని క్షేత్రస్థాయిలో వస్తున్న విరాళాలను బట్టి తెలుస్తోంది అని ట్రంప్ ప్రచార బృందం పేర్కొంది. 2024 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి ట్రంప్ ఇప్పటికే ఆసక్తి చూపిన విషయం తెలిసిందే.

### డేనియల్స్‌కూ పెరిగిన ఇమేజ్..!

ట్రంప్‌పై ఆరోపణలు చేసిన పోర్న్‌స్టార్ స్టార్మీ డేనియల్స్‌కూ కలిసొస్తోంది. ఆమె ఫోటోలు, సంతకంతో కూడిన మర్చెండైజ్‌ను కొనేందుకు జనం ఎగబడుతున్నారు. డేనియల్స్ బికినీ ధరించిన చిత్రంలోపాటు ఆమె సంతకం ఉన్న టీ షర్టులకు ఆర్డర్లు పెరుగుతున్నాయి. ఒక్కోటీషర్ట్‌ను రూ.1600 నుంచి1700 వరకు విక్రయిస్తున్నారు.



## లోయలో పడ్డ బస్సు, ఇద్దరు మృతి

**డెహ్రాడూన్, ఏప్రిల్ 2:** ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ముస్సోరీ నుంచి డెహ్రా డూన్ వెళ్తున్న ఓ బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, డ్రైవర్‌సహా మరో 20మందికి గాయా లయ్యాయి. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇండో టిబెటన్ బార్డర్ పోలీసుల సాయంతో గాయపడినవారిని సమీపం లోని ఆస్పత్రులకు తరలించామని ముస్సోరీ పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన బస్సు ఉత్తరాఖండ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు చెం దింది. ప్రమాదసమయంలో 25మంది ప్రయా ణీకులు బస్సులోఉన్నారు. శేర్‌ఘాటీ సమీపంలో అదుపుతప్పి లోయలో పడింది. సుమారు 70 అడుగుల లోయలో పడినట్లు తెలుస్తోంది.

# సుపారీ ఇచ్చిన వారి పేర్లు చెప్పండి

### విచారించే అవకాశముంటుంది ప్రధాని మోడీకి కపిల్ సిబల్ సూచన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 :** తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కొం దరు ప్రయత్నిస్తున్నారని, అందుకోసం సుపారీ కూడా ఇచ్చారని ప్రధాని నరేంద్రమోడీ చేసిన వ్యాఖ్యలపై రాజ్య సభ సభ్యుడు కపిల్ సిబల్ స్పందించారు. సుపారీ ఇచ్చిన వారి పేర్లు చెప్పాలని, అలాంటి వారిని విచారించేందుకు అవకాశముంటుందని ప్రధాని మోడీకి సిబల్ విజ్ఞప్తి చేశారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కొందరు రక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. తన సమాధి కట్టేం దుకు కూడా కొందరు సుపారీ ఇచ్చారని మోడీజీ ఆరో పించారు. 1 వ్యక్తులు 2 సంస్థలు 3 దేశాలు..అందులో ఎవరున్నా..వారి పేర్లు చెప్పండి. ఇది దేశ రహస్యం కాకూడదు. వారిని విచారిద్దాం అని కపిల్ సిబల్ అన్నారు.

శనివారం భోపాల్‌లోని రాణి కమలాపతి స్టేషన్‌లో వందేభారత్ రైలును ప్రారంభించిన అనంతరం మోడీ మాట్లాడుతూ సుపారీ వ్యాఖ్యలు చేశారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు దేశం లోపల, దేశం బయట కొందరు పని చేస్తున్నారని ప్రధాని ఆరోపించారు. భారత్‌లో ప్రజా స్వామ్యం ప్రమాదంలో పడింది అని లండన్‌లో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఇటీవల వ్యాఖ్యానించడం పట్ల బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఓ క్రిమినల్ పరువు నష్టం కేసులో రాహుల్‌ను దోషిగా స్థానిక కోర్టు తేల్చడం, ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దు కావడం గమనార్హం. ఈ సంఘటనలను దృష్టిలో పెట్టుకొని భారత్‌లోని పరిణామాల్ని గమ నిస్తున్నామని బ్రిటన్, జర్మనీ ప్రకటించిన నేపథ్యంలో ప్రధాని మోడీ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి.



# ఐఐటి మద్రాస్‌లో పిహెచ్‌డి స్కాలర్ ఆత్మహత్య

### ఈ యేడాదిలో మూడో ఘటన

**చెన్నై, ఏప్రిల్ 2 :** ఐఐటి మద్రాస్‌లో మరో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సచిన్‌కుమార్‌జైన్(32) అనే పిహెచ్‌డి విద్యార్థి చెన్నైలోని వేలాచెరిలో తాను అద్దెకుంటున్న నివాసంలో ఉరేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. మృతుడు పశ్చిమబెంగాల్‌కు చెందిన విద్యార్థి. ఈ యేడాది ఐఐటి మద్రాస్‌లో ఇది మూడో ఆత్మహత్య కాగా, 2018 నుంచి 11 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు.




పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్మహత్యకు పాల్పడిన సచిన్..మార్చి 31న 'ఐయామ్ సారీ..అంత మంచిగా ఏమీ లేదు అని వాట్సాప్ స్టేటస్ పోస్ట్ చేశాడు. దాంతో, మిత్రులు కొందరు అతని నివాసానికి వెళ్లి చూడగా..గదిలో ఉరేసుకొని కనిపించాడు. అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించగా..అప్పటికే అతడు మృతి చెందినట్లు నిర్ధారించారు. సచిన్ మృతిపట్ల ఐఐటి మద్రాస్ ఓ ప్రకటనలో సంతాపం తెలిపింది. సచిన్ ఆత్మహత్యకు పాల్పడటం తమను తీవ్ర ఆందోళనకు గురి చేసిందని, ఉన్నత ప్రతిభావంతుడైన విద్యార్థిని కోల్పోవడం తీరని లోటని పేర్కొంది. అతని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించింది. ఈ యేడాది మార్చి 14న బిటెక్ మూడో సంవత్సరం విద్యార్థి వాయిపు పుష్పక్‌శ్రీసాయి(20) కూడా ఐఐటి మద్రాస్ క్యాంపస్‌లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థి. ఫిబ్రవరి 14న మహారాష్ట్రకు చెందిన రీసెర్చ్ స్కాలర్ కూడా అదే క్యాంపస్‌లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# బిజెపిలో చేరిన జెడిఎస్ ఎమ్మెల్యే ఎటి రామస్వామి

**బెంగళూర్, ఏప్రిల్ 2:** జెడిఎస్ ఎమ్మెల్యే ఎటి రామ స్వామి(71) బిజెపిలో చేరారు. గత ఎన్నికల్లో జెడిఎస్ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికైన రామస్వామి శుక్రవారమే తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేశారు. శనివారం కేంద్రమంత్రి అనురాగ్‌ఠాకూర్ సమక్షంలో కాషాయం కండువా కప్పుకున్నారు. ఆర్కల్‌గూడు నుంచి రామ స్వామి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గతంలో కాంగ్రెస్‌లోనూ ఆయన పని చేశారు. వక్కలిగ వర్గానికి చెందిన రామస్వామి..డబ్బులతో నడుస్తున్న రాజకీయాల్లో తాను ఇమడలేనంటూ ఇటీవల వ్యాఖ్యానించారు. ఆయన ప్రాతినిధ్యం వహించిన ఆర్కల్‌గూడు స్థానాన్ని గతంలో తనకు ప్రత్యర్థిగా నిలుచున్న ఎ.మంజుకు జెడిఎస్ కేటాయించడం రామ స్వామికి ఆగ్రహం తెప్పించింది.

దాంతో, ఆయన బిజెపి లో చేరినట్లు భావిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడు దలైన తర్వాత జెడిఎస్‌ను వీడిన రెండో ఎమ్మెల్యే రామ స్వామి. గుబ్బి నియోజకవర్గం ఎమ్మెల్యే ఎస్ఆర్ శ్రీనివాస్ జెడిఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. బిజెపికి చెందిన కుడ్లిగి ఎమ్మెల్యే కూడా శాసన సభ్యత్వానికీ, పార్టీకి రాజీనామా చేశారు. బిజెపి నుంచి ఈసారి ఆయ నకు టికెట్ రాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.



# చత్తీస్‌గఢ్‌లో గ్రామస్థులను భయపెట్టిన కింగ్ కోబ్రా

### పట్టుకొని అడవిలో వదిలేసిన ఫారెస్ట్ సిబ్బంది

**రాయ్‌పూర్, ఏప్రిల్ 2:** చత్తీస్‌గఢ్‌లో ఓ కింగ్ కోబ్రా హల్‌చల్ చేసింది. కోర్బా జిల్లా పవన్‌ఖేడ్ గ్రామంలోని ఓ వ్యక్తి ఇంటి పెరట్లో 11 అడుగుల పొడవున్న కింగ్‌కోబ్రాను చూసి స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ విషయాన్ని వెంటనే అటవీ అధికారులకు తెలియజేశారు. ఘటనాస్థలికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు జనాలను దానికి దూరంగా పంపించారు. అనంతరం జితేంద్రసారథి నేతృత్వంలోని అటవీ బృందం కోబ్రాను చాకచక్యంగా పట్టుకొని సమీపంలోని అడవిలో వదిలేసింది. దాంతో, గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. కింగ్ కోబ్రాను స్థానిక భాషలో పహార్ చిట్టి అని పిలుస్తారు. సాధారణంగా ఇలాంటి కింగ్‌కోబ్రాలు 20 నుంచి 21 అడుగుల వరకూ పెరుగుతాయి. ఈ జాతి కింగ్ కోబ్రాలు అరుదుగా కనిపిస్తాయి. ఇది ప్రపంచంలోనే అత్యంత పొడవైన, ప్రమాదకరమైన పాములలో ఒకటని జితేంద్రసారథి తెలిపారు.



# నీతా ముఖేష్, అంబానీ కల్చరల్ సెంటర్ లాంచింగ్

## అందాలను ఆరబోసిన క్రేజీ బ్యూటీలు




'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి కి ఇద్దరు కూతుళ్లు ఉన్న సంగతి తెలిసిందే. వారిలో జాన్వీ కపూర్, ఖుషీ కపూర్.. అయితే శ్రీదేవికి ఉన్న అతిలోకసుందరి అనే బిరుదు వీరిద్దరి లో ఎవరికి చెందు తుందనే సందేహం వచ్చినపుడు ఆల్‌రెడీ ఇండస్ట్రీలోకి వచ్చిన జాన్వీ కీ అంకిత మిస్తే, ఇపుడు రెండో కూతురు ఖుషీని ఏమని పిలవాలంటే ఆమెను జూని యర్ స్వేర్ అతి లోక సుందరి అని పిల వాలని ఫ్యాన్స్ కోరుకుం టున్నారు. ఆమేరకు ఆమెలో అంత అందం కన్పిస్తోందని అంటు న్నారు. ఇటీవల నీతా ముఖేష్, అంబానీ కల్చ రల్ సెంటర్ లాంచింగ్ వేడుకలో జాన్వీతోపాటు ఖుషీ చెలరేగిపోయింది.. వేదిక వద్ద ఇతర నట వారసు రాళ్లతో పోలిస్తే ఖుషీ తన అందచం దాలతో ఆకట్టుకుందనే కామెంట్లు విన్పిం చాయి. ఆమె తన అందాన్ని పదింతలు ఎలివేట్ చేసే డిజైనర్ లుక్‌తో ఖుషీ తళుక్కు మెరిసింది.. బంగారు ఛాయ ఛమ్కీల డిజైనర్ లెహంగాలో ఖుషీ ఎంతో అందంగా కన్పించింది. జాన్వీ కంటే ఎత్తులో అధికరంగా ఉన్న బ్యూటీ ఖుషీ స్ఫూరద్రూపం ఎంతో హాట్‌గా కన్పించింది.. ఆర్యన్‌ఖాన్, మహానా ఖాన్, అనన్యపాండే వంటి ఇతర భామాలతో పోటీపడుతూ అమ్మడు వేదిక వద్ద హైలెట్‌గా నిలిచింది.. కాగా ఎన్ఎంఎసిసి గాలాలో అందరి దృష్టిని ఆకర్షించిన బ్యూటీస్‌లో ఖుషీ పేరు ప్రముఖంగా విన్పించటం విశేషం. దేశపు అతి పెద్ద సాంస్కృతిక వేదిక అయిన నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ గ్రాండ్ లాంచ్ ఈవెంట్ సోషల్ మీడియాను అత్యంత ఆకర్షించిన సెలబ్రిటీ సిస్టర్స్‌గా జాన్వీ, ఖుషీ పేర్లు మార్మోగాయి.. రెండు రోజులపాటు జరిగిన ఈగ్రాండ్ ఈవెంట్‌కు హాలీవుడ్ సహా భారతీయ చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు.

## కూతురుతో కలిసి గ్లామర్‌షో

బాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా తనదైన ముద్రవేసు కున్న నటి కాజోల్ మాజీ బ్యూటీగా బాలీవుడ్‌లో చాలా మంది స్టార్ హీరోలతో నటిం చింది.. తర్వాత అజయ్ దేవగన్‌ను ప్రేమించి పెళ్లిచేసు కుంది. పెళ్లి తర్వా త సినిమాలకు చాలా ఏళ్లపాటు గ్యాప్ ఇచ్చింది.. మరలా ఇపుడిపుడే నటిగా బిజీగా అయ్యే ప్రయత్నం చేస్తుంది.. కాగా కాజోల్ కూతురు నైషా కూడ టీనేజ్ లోకి వచ్చింది. కూతుళ్ల ను కూడ బాలీవుడ్ సెలబ్రి టీస్ హీరో యిన్లు గా ఇండస్ట్రీకి పరిచ యం చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా కాజోల్ కూతురుతో నైషా తో కలిసి ఒక ఫ్యాషన్ ఈవెం ట్‌కు హాజరైంది.. అక్కడ తన కూతు రుని మీడియాకు పరిచ యం చేసింది.. మోడర్ అవుట్‌ఫిట్ తో ఆకట్టుకుంది..




తల్లీకూ తుళ్ల కలిసి ఫొటోలకుపోజులు ఇస్తున్న వీడియో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.. ఈ వీడియోలో నౌషా ఒక్కసారి ఫొటోలకు ఫోజులు ఇచ్చింది.






# 'రావణాసుర' మామూలుగా ఉండదు: రవితేజ

రవితేజ క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రావణాసుర'.. సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని అభిషేక్‌పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్ బ్యానపై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ట్రైలర్, టీజర్‌తో ఇప్పటికే భారీ అంచనాలను పెంచేసింది.. హర్ష వర్ధన్, భీమ్స్ సిసిరోలియో ద్వయం సంగీతం అందిసు న్నారు. ఏప్రిల్ 7న ఈచిత్రం రిలీజ్ కాబోతున్న నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. రవితేజ మాట్లాడుతూ, ఈచిత్రంతో అందరూ ఎంజాయ్ చేస్తార న్నారు. రోజ్ డ్యాన్స్‌లను అందరూ ఎంజాయ్ చేస్తారన్నారు. మేఘా, దక్ష కాంబినేషన్‌కి బ్రైట్ ఫ్యూచర్ ఉంటుందన్నారు. చాలా నమ్మకంగా ఉన్నామన్నారు. ఈసినిమా అందరినీ ఎంతగానో అలరిస్తుందని అన్నారు.. ఏప్రిల్ 7న విజల్స్ పడతాయన్నారు. యూనిట్ సభ్యులు, అన్నిశాఖలు సమిష్టిగా పనిచేశాయని అన్నారు. ఈచిత్రం పెద్ద విజయం సాధించి అందరికీ మంచి పేరు తెస్తుందనే నమ్మకంతో ఉన్నామ న్నారు.. సుధీర్ ఈచిత్రంతో నెక్ట్స్ లెవల కు వెళ్లాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రం కచ్చితంగా హిట్ అవుతుందని, చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నామన్నారు.. ఈచిత్రం మామూలుగా ఉండదని, సౌండ్ దద్దరిల్లుతుందన్నారు. జై సినిమా అని అన్నారు. దర్శకుడు సుధీర్‌వర్మ మాట్లాడుతూ, నా మొదటి చిత్రం స్వామిరారా తర్వాత నాకు వచ్చిన మొదటి ఫోన్‌కాల్ రవితేజగారిదే అన్నారు. అప్పటినుంచి ఆయనతో సినిమా చేయాలని అనుకున్నానని కానీ కుదరలేదని, ఇప్పటికీ ఆ కోరిక తీరిందన్నారు.. అద్భుతమైన కథ, ఇంత మంచి కథ డైరెక్టు చేయటానికి నన్ను ఎంచుకోవటం ఆనం దంగా ఉందన్నారు. హీరోయిన్స్ అందరూ అద్భుతంగా చేశారన్నారు. సుశాంత్ మరో సర్‌ప్రైజ్ అన్నారు . ఆయన్నికొత్తగా చూపించానని భావిస్తున్నానని అన్నారు. శ్రీకాంత్ అద్భుతమైన కథ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో సుశాంత్, నిర్మాత అభిషేక్ నామా, హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో, పూజిత,దక్ష,మేఘా ఆకాష్, వంశీ, ఎస్కేఎన్, సురేష్‌బాబు, గోపీచంద్ మలినేని, హను రాఘవపూడి, వివేక్ కూచిభొట్ల, హైపర్ ఆది, శ్రీకాంత్ విస్సా, కాసర్ల శ్యామ్ తదితరులు



## తైవాన్‌లోనూ షూటింగ్

'లోకనాయకుడు' కమల్‌హాసన్ మూవీ 'ఇండియన్2 ' చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది.. ఇటీవలే వైజాగ్, చెన్నై షెడ్యూల్స్ కూడ పూర్తయ్యాయి. రెండు భారీ షెడ్యూల్స్ అయినా ఎక్కడా విరామం తీసుకోకుండా వాటిని పూర్తిచేసింది యూనిట్. ఇందుకు యూనిట్ రెయింబవళ్లు శ్రమించింది. కమల్‌హాసన్ సహా కీలక నటీనటులలపై కీలకసన్నివేశాలను చిత్రీకరించారు. ముఖ్యంగా వైజాగ్ షెడ్యూల్‌లో సేనాపతిపై చిత్రీకరించిన సన్నివేశాలు కర్షణగా నిలుస్తాయని మేకర్స్ చెబుతు న్నారు.. అయితే తైవాన్ షెడ్యూల్ అంతకుమించిగా ఉండబోతుందని తెలుస్తోంది. ఇపుడు తైవాన్ లో షూట్ ప్లాన్‌చేసినట్టు తెలిసింది.. కీలక యాక్షన్ సన్నివేశాలు కోసం యూనిట్ తైవాన్‌కు




వెళ్తున్నట్టు అధికారికంగా ప్రకటన చేశారు. ఇందులో కమల్, ఎస్‌జె సూర్యలపై కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. ఇవి ఎంతో నాచురల్‌గా ఉంటాయని, తైవాన్‌లోని కొన్ని ప్రత్యేకమైన లొకేషన్ల లో అక్కడ లోకల్ ఫైటర్స్‌తో ఈసన్నివేశాల చిత్రీకరణ ఉంటుందని అంటున్నారు. సాధారణంగా ఇలాంటి నేపథ్యమున్నసినిమాల కోసం శంకర్ విదేశీ లొకేషన్లకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వరు వీలైనంత వరకూ సెట్‌లోనే షూట్ చేస్తారు కానీ ఈసారి తైవాన్ వెళ్లటం వెనుక ఆసక్తికరమైన విష యాలు చాలానే కన్పిస్తున్నాయని అంటున్నారు. ఈ షెడ్యూల్‌తో దాదాపు చిత్రీకరణ పూర్తవుతుందని సమాచారం. ఆ తర్వాత పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ప్రారంభం కానున్నాయని తెలుస్తోంది.

## శింబు కొత్త సినిమా 'పత్తు తల'

క్రేజీ స్టార్ శింబు హీరోగా నటించిన సినిమా పత్తు తల... ఒటెలి ఎన్ కృష్ణ దర్శకత్వం వహించారు. రీసెంట్‌గా మార్చి 30న రిలీజ్ అయిన ఈచిత్రం శింబు కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ రాబట్టుకుంది.. 2017లో కన్నడలో సూపర్‌హిట్ అయిన మఫ్తీ చిత్రానికి రీమేక్‌గా వచ్చింది.. శింబు గెటప్‌తో పాటు అద్భుతమైన నటనకు ప్రశంసలు దక్కాయి.. ఏజీ రావణన్ అనే గ్యాంగ్‌స్టర్ పాత్రలో ఆయన నటించారు. మామూలుగా శింబు సినిమాలంలే తమినాట ఫ్యాన్ షోస్ ఉంటాయి.. ఈచిత్రానికి ఫ్యాన్ షోస్ లేకపోయినా వర్కింగ్ డే అయినా రెగ్యులర్ రేట్స్‌తోనే ఆయన కెరీర్‌లోనే మోస్ట్ ఓపె నింగ్స్ తెచ్చుకుంది. ఈ మూవీ మొదటి రోజు 12.03 కోట్ల వసూళ్లు సాధించి సత్తా చాటిం ది... దీంతో ఇది కేవలం శింబు చరిష్మాతోనే సాధ్యమైందంటూ కోలీవుడ్ టాక్ రీమేక్ మూవీ అయినా తమిళ్‌తోపాటు జనరల్ ఆడియెన్స్‌కు కూడ కనెక్ట్ అయ్యే లా రూపొందించారు దర్శకుడు కృష్ణ.. అందుకు తగ్గట్టుగానే అద్భుతమైన రివ్యూస్ కూడ రావటంతో రెండో రోజు ఏకంగా 14 కోట్లు వసూలు బ్లాక్‌బస్టర్‌దిశగా దూసుకుపోతోందని మేకర్స్ తెలిపారు. గౌతమ్ కార్తీక్, ప్రియా భవానిశంకర్, అనుసితారా, గౌతమ్ మీనన్ ఇతర పాత్రల్లో నటించారు. ఏఆర్ రెహమాన్ సంగీతం మరో హైలెట్‌గా నిలిచింది. మొత్తంగా శింబుకు ఇది హ్యాట్రిక్ విజయంగా నిలిచింది..



## పిజ్జా తయారీ నేర్పించిన చెల్లెలు



స్టార్ హీరో రానా దగ్గుబాటి తన భార్య మిహికా బజాజ్ పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్‌లోని వారి ఇంట్లో ఆమె కోసం క్యాండిల్ లైట్ పిజ్జా పార్టీని ఏర్పాటు చేసిన సంగతి విదితమే. అపుడు ఆర్డర్ చేసిన పిజ్జాలు డెలివరీ అయ్యాయి కానీ ఇపుడుఅలా కాదు. ఆయన తన సోదరి అశ్రిత (వెంకటేష్ కుమార్తె)తో కలిసి నేరుగా పిజ్జాలు లైవ్‌లో తయా రు చేశారు. పిజ్జా ఎలా తయారవు తుందో అన్నా చెల్లెళ్లు ఇద్దరూ వివరించిన తీరుఎంతగానో ఆకట్టుకుంది. తనకు ఛీజీ నాన్ వెజ్ పిజ్జా చాలా ఇష్టమని ఆశ్రిత అన్నయ్యతో చెప్పినతీరు ఫన్నీగా అన్పించింది.. రామానాయుడు నివాసం ఉన్న ఆ పాత ఇంట్లోకి కొంత గ్యాప్ తర్వాత రానా తన సోదరితో కలిసి అడుగుపెట్టారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

## సీనియర్ నటుడు 'కాస్ట్యూమ్స్'కృష్ణ కన్నుమూత

తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ కాస్ట్యూమ్స్ డిజైనర్, సీనియర్ నటుడు కృష్ణ కన్నుమూశారు.. 90,90ల్లో టాలీవుడ్‌లోని ఎందరో ఆర్టిస్టులకు ఆయన కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పనిచేశారు. వృద్ధాప్య సమస్యలతో చెన్నైలోని తన నివాసంలో ఆదివారం ఉదయం తుది శ్వాస విడిచారు.. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం లక్కవరపు కోటలో జన్మించిన కాస్ట్యూమ్స్ కృష్ణ పలు సినిమాల్లో కూడ నటించారు. దివంగత దర్శకుడు కోడి రామకృష్ణ దర్శకత్వం వహించిన భారత్ బంద్‌తో ఆయన తన నట జీవితాన్ని ప్రారంభించారు.. కోడి రామకృష్ణ దర్శకత్వంలో వచ్చిన అనేక సినిమాల్లో కాస్ట్యూమ్స్ కృష్ణ నటించి ప్రశంసలు అందుకున్నారు. 'దేవుళ్లు', అల్లరి మొగుడు, పుట్టింటికి రా చెల్లి వంటి పలు సినిమాల్లో నెగెటివ్ రోల్స్‌లో నటించి మెప్పించారు.. విలన్‌గా క్యారెక్టర్ ఆర్టిస్టుగా, తాతగా, తండ్రిగా అనే పాత్రలతో మెప్పించిన కాస్ట్యూమ్స్ కృష్ణ పెళ్లిపందిరితో నిర్మాతగా కూడ మారా రు.. తన కెరీర్‌లో 8 చిత్రాలను నిర్మించారు. కాస్ట్యూమ్ కృష్ణ కుటుం బానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తమ ప్రగాఢ సాను భూతిని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరంలోని లక్కవరపు కోటలో జన్మించిన కృష్ణ.. కోడి రామకృష్ణ దర్శకత్వం వహించిన భారత్ బంద్ చిత్రంతో తన నట జీవితాన్ని ప్రారం భించారు.. నటుడిగా మారక ముందే మాదా సు కృష్ణ ఆలియాస్ కాస్ట్యూమ్స్ కృష్ణ సినిమాలకు అసిస్టెంట్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా తన కెరీర్‌ను ప్రారం భించారు.. సీనియర్ ఎన్టీఆర్, అక్కినేని, చిరంజీవి, బాలకృష్ణ, మోహన్‌బాబు, వెంకటేషన, నాగార్జున వంటి స్టార్ హీరోలతో పాటు వాణిశ్రీ, జయసుధ, జయ ప్రద,శ్రీదేవి వంటి టాప్ హీరోయిన్లకు కాస్ట్యూమ్స్ అందించి అతి తక్కువ కాలంలోనే కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే నటనపై ఉన్న మక్కువ కారణంగా 1991లో భారత్ బంద్ చిత్రంలో విలన్‌గా అరంగేట్రం చేశారు.. ఆ తర్వాత మూడు దశాబ్దాల కెరీర్‌లో 100కిపైగా చిత్రాల్లో నటించారు.. తను తన ప్రత్యేకమైన నటనా శైలికి లాగ్ డెలివరీకి ప్రసిద్ధి చెందారు.. తెలుగు సినిమాకు కాస్ట్యూమ్స్ కృష్ణ అందించిన సహకారం ఎనలేనిది. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున వంటి దిగ్గజ నటుల ఎదుగుదలను చూసిన తెలుగు సినిమా స్వర్ణయుగంలో అతడు, పెళ్లాం చెబితే వినాలి, పోలీసు లాకప్, అల్లరి మొగుడు దేవుళ్లు, మా ఆయన బంగారం, విలన్, శాంభవి ఐపిఎస్, పుట్టింటికి రా చెల్లి వంటి చిత్రాల్లో గుర్తుండిపోయే పాత్రలు పోషించారు.. తన నటనా నైపుణ్యంతో పాటు కాస్ట్యూమ్స్ కృష్ణ నిర్మాతగా సుపరి చితుడు.. ఆయన తెలుగులో అనేక చిత్రాలను నిర్మించారు. అత్యం ప్రశంసలు పొందాయి.. విశిష్టమైన నటనాశైలి, డైలాగ్ డెలివరీ గురించి ఎక్కువమంది



## 'పరారీ' సక్సెస్‌మీట్

గాలి ప్రత్యూష సమర్పణలో శ్రీ శంకర్ ఆర్ట్స్ పతాకంపై యోగేశ్వర్, అతిధి జంటగా సాయి శివాజీ దర్శకత్వంలో, జివివి గిరి నిర్మించిన లవ్ అండ్ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ పరారీ.. ఈచిత్రం నుంచి విడుదలైన టీజర్‌కు, పాటలకు మంచి స్పందన వచ్చింది. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి 30న విడుదలైంది.. ఈచిత్రం అన్ని థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శింప బడుతోంది. ఈసందర్భంగా యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. సీనియర్ నటుడు సుమన్ మాట్లాడుతూ, ఎంతో కష్టపడి నిర్మాత గిరి గారికి పరారి సినిమా హిట్ అయినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. యోగేష్ నటించిన ఈచిత్రం చాలా బాగుందన్నారు. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. మేం ఊహించినదానికంటే అద్భుతమైన స్పందన రావటం ఆనందంగా ఉందన్నారు. నాతోపాటుచాలా మంది సీనియర్స్ నటించటం విశేషం అన్నారు. సస్పెన్స్‌థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈచిత్రం అందరికీ నచ్చుతోందన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత గిరి మాట్లాడుతూ, సుమన్‌గారు బ్యాక్‌బోన్‌గా ఉంటూ మాకు మంచి సహకారం అందించారని థాంక్స్ అన్నారు. మా అబ్బాయి నటించిన పరారీ చిత్రాన్ని చూసి ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో హీరో యోగీశ్వర్, మహిత్ నారాయణ, ప్రొడ్యూసర్ స్నేహితుడు పవన్ తదితరులు మాట్లాడారు.



# ఖాళీ జాగా కనిపిస్తే పాగా...!



**ఆమదాలవలస, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

ఆమదాలవలస పట్టణంలో ఖరీదైన స్థలాల్లో అక్రమాలు రోజురోజుకు పెరుగుతున్నా అడిగేవారు లేకపోవడంతో అధికార పార్టీ చోటానాయకులు రెచ్చిపోతున్నారు. ఖాళీ జాగా కనిపిస్తే రాత్రికి రాత్రే పాగా వేసి ఆక్రమించుకుంటున్నారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా ఆమదాలవల పట్టణంలో ఆక్రమణలు జరుగుతున్నా కనీసం అడిగే నాధుడే లేడా అని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. కనీసం ఆమదాలవలసలో ప్రతిపక్షం ఉందా అని ముక్తకంఠంతో ప్రశ్నిస్తున్నారు. మున్సిపాలిటీలో పలు ప్రధాన కూడళ్ల దగ్గర ఈ చోటా నాయకులు కన్ను పడితే చాలు తెల్లవారేసరికే అక్కడ బడ్డి ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల ఈ ఆక్రమణలు పర్వం ఎక్కువైంది. కనీసం అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఎందుకంటే ప్రతిపక్షం వారు అడగడం లేదనే ధైర్యంతో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇటీవల పాలబంద చెరువుకు ప్రభుత్వ స్థలమని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినప్పటికి రాత్రికి రాత్రే ఆరు బడ్డీలు ఏర్పాటు చేశారు. చెరువు గర్భంలో ఆక్రమించరాదని జీఓలు ఉన్నప్పటికి ఇక్కడ బేఖాతర్ చేస్తూ ఆక్రమించుకున్నారు. ఇక్కడ ఒక వైకాపా చోటానాయకుడు బడ్డిల యజమానుల దగ్గర ఎంతో కొంత మొత్తం వసూలు చేసి ఈ మాఫియాకు సూత్రధారిగా వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఈ బడ్డీలకు భారీ మొత్తంలో చేతులు మారుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. పట్టణ నడిబొడ్డున కృష్ణాపురం రెవెన్యూ సర్వే నెంబరు 129లో కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష నాయకులు ఏమి చేస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలో గతంలో పెద్దచెరువు, పాలబంద చెరువు, కిల్లివారి చెరువు, ఇలా చెరువులన్ని ఆక్రమించుకుపోతే భవిష్యత్ తరానికి ఇబ్బందులు తప్పవని పర్యావరణ ప్రేమికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఇచ్చట జరుగుతున్న ఆక్రమణలపై కొరడా ఝుళిపించాలని పలువురు పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఆమదాలవలస పట్టణంలో పలు ఆక్రమణలు వైకాపా చోటా నాయకులు, అనుచరులు కబ్జా చేస్తున్నా పట్టించుకునే నాయకులే కరువయ్యారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం నీతివంతమైన పాలన ప్రజలకు అందిస్తుంటే ఆయన పేరు చెప్పుకుని కొందరు చోటా వైకాపా నాయకులు సీతారాంకు చెడ్డపేరు తెస్తున్నారని, ఇప్పటికైనా తమ్మినేని సీతారాం అలాంటి వ్యక్తులపై దృష్టి పెట్టాలని నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# సమాచారహక్కు చట్టంపై అవగాహన సదస్సు



**ఆమదాలవలస, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

మండలం చిట్టివలస గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జె.రవిబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరం 6వ రోజు కార్యక్రమంలో భాగంగా సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని దీని కోసం అన్ని విషయాలపైన అవగాహన పెంపొందించుకోవాలని సమాచార హకు్క చట్టం రక్షణ వేదిక శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గివలస రాంప్రసాద్ అన్నారు. ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన సమాచారం పొందేందుకు సమాచార హక్కు చట్టం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆమదాలవలస ఎన్ఎస్ఎస్ విభాగం ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరంలో ముఖ్యఅతిథిగా రాంప్రసాద్ పాల్గొన్నారు. మధ్యాహ్నం కార్యక్రమంలో భాగంగా పల్లె తేజలక్ష్మి రోటరీక్లబ్ సెక్రటరీ విచ్చేసి మహిళా సాధికారత అనే అంశంపై అవగాహన కల్పించి వాలంటీర్లకు చర్చా వేదిక నిర్వహించడం జరిగింది. ఆమె ప్రసంగిస్తూ మహిళా సాధికారత అనేది మహిళల దృక్కోణాలను అంగీకరించడం వాటిని వెతకడానికి ప్రయత్నం చేయడం మరియు విద్య, అవగాహన, అక్షరాస్యత మరియు శిక్షణల ద్వారా మహిళల స్థితిని పెంచడం వంటి అనేక సమస్యల ద్వారా జీవితాన్ని నిర్ణయించే నిర్ణయాలు తీసుకోవడానికి మహిళలను సన్నద్ధం చేయాలని సూచించారు. అంతేగాకుండా సమాజంలో మహిళలు, పురుషులు సమానమైన గౌరవాన్ని స్థితిని పొందగలగాలి. వారు పొందగలిగే ప్రతి అవకాశాన్ని అందించాలి. ప్రతి నిర్ణయంలో మహిళలకు సమానమైన స్థితిని కలిగించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్టివలస గ్రామ ప్రజలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# మబ్బులతో రైతులు ఆందోళన

**గార, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

వాతావరణంలో మార్పులు కారణంగా ఆకాశంలో మబ్బులు వాటిల్లడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చేతికి వచ్చిన మొక్కజొన్నతో పాటు పెసర, మిరప పంటల రైతులు భయాందోళన చెందుతున్నారు.

# పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**గార, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

నేటి నుంచి జరుగబోయే పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఎంఇఓ సోమేశ్వరరావు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చేసినట్లు తెలిపారు. కేంద్రాల వద్ద త్రాగునీరు ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పది పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు ఇన్‌చార్జ్ తహశీల్దార్ ప్రసాద తెలిపారు. విద్యార్థులను ఉదయం 8.30 నిమిషాలకు కేంద్రాలకు చేరుకోవాలని ఒక్క నిమిషం ఆలస్యం అయినా అనుమతించమని తెలిపారు.


# ట్రాఫిక్‌తో స్తంభించిన కంబర గ్రామం



**వీరఘట్టం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

ప్రజానేత, ప్రజలలో ఎంతో పేరుగాంచి ప్రజల అభిమానాన్ని చూరగొన్న మహానాయకులు, పిలిచిన వెంటనే నేనున్నానంటూ పలికే వీరాభిమాని మండలంలోని కంబర గ్రామానికి చెందినమాజీ ఎఎంసి చైర్మన్, సీనియర్ తెలుగుదేశం నాయకులు పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, విజయరమణి దంపతుల ముద్దుల మనమరాలు సాన్వి శుభకార్యాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అయితే ఈ వేడుకలను చూసి ఆశీర్వదించేందుకు పార్టీలకు అతీతంగా ఈ గ్రామానికి తరలి రావడంతో గ్రామంలోని రహదారులన్నీ కిటకిటలాడి ట్రాఫిక్‌తో స్తంబించిపోయాయి. విఐపిలతో పాటు జిల్లా, మండలస్థాయి నాయకులు భారీగా రావడంతో రహదారులు కిక్కిరిసిపోయి గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అయితే గ్రామ ప్రజలే ముందుకు వచ్చి ఎప్పటికప్పుడు ట్రిఫిక్‌ను నియంత్రించి అంతరాయానికి కొంత వరకు బ్రేకులు వేశారు. ఈ వేడుకలతో కంబర గ్రామమంతా జనసంద్రంలా తయారైంది. వచ్చిన వారందరికీ విందుతోపాటు చక్కని ఏర్పాట్లు చేయడంతో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

# జలుమూరులో ఐదు కేంద్రాల్లో పది పరీక్షలు



**జలుమూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

మండలంలో పదవ తరగతి పరీక్షలు ఐదు పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు ఎంఇఓ బమ్మిడి మాధవరావు తెలిపారు. పరీక్షలు మూడవ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జెడ్పీహెచ్ఎస్ శ్రీముఖలింగం, చల్లవానిపేట, తిమడాం ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజ్ఞానదుర్గా పాఠశాల కేంద్రాల్లో 85, 150, 148, 226, 118 మంది విద్యార్థులు ఎస్ఎస్‌సి పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. మండలంలో సమస్యాత్మాక కేంద్రాల్లో మొత్తం రాస్తున్న విద్యార్థులు 727 మంది అని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో రాస్తున్న విద్యార్థులు కూర్చోటానికి బెంచీలు, త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లుతో పాటు అన్ని వసతులు కల్పించినట్లు ఎంఇఓ తెలిపారు. విద్యార్థులకు 9.30 నుంచి 12.45 వరకు పరీక్షలు జరుగును. పరీక్షా కేంద్రంనకు గంట ముందుగా అంటే 8.30 నిమిషాలకు రావల్సి ఉంటుందని తెలిపారు. పరీక్షలు రాసేప్రతి విద్యార్థి గమనించవల్సిన విషయము నిమిషం ఆలస్యమైనా పరీక్ష రాయుటకు అనుమతించమని ఎంఇఓ బి.మాధవరావు తెలిపారు. పరీక్షా కేంద్రాలను అన్నింటిని పరిశీలించగా ఎంఇఓ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాలఎగ్జామినేషన్ చీఫ్ డిపార్ట్‌మెంట్ అధికారి కోటబొమ్మాళి ఎంఇఓ, ప్రస్తుతం బాలురఉన్నత పాఠశాల హెచ్ఎం సి.హెచ్.గోవిందరావు, వీరితోపాటు సిఆర్‌పి వైకుంఠరావుపాల్గొన్నారు.

# రాక్షస పాలన పోవాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి : గౌతుశిరీష



**పలాస, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

పలాస మండలం అల్లుకోల గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో వైసిపి పాలన భయంకరంగా ఉందని, రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలంటే టీడీపీ అధికారంలోకి రావల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను అసమర్ధతను ప్రజలకువివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందులు నిరుద్యోగ సమస్య, నిత్యావసర ధరలు, మద్యపానం, కుంటుపడిన అభివృద్ధి తదితర అంశాలపై మహిళలు వివరించారు. వైసిపి పాలనలో జరిగిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌతు శిరీష, అమ్మఒడి అని చెప్పి కుంటుసాకులు చెప్పి అమ్మఒడి ఇవ్వడం లేదని, ఇంటి కొలతలు వేసి పింఛనుఅనేస్తున్నారని గౌతు శిరీష అధికార పార్టీపై మండిపడ్డారు. రానున్న 2024 ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయాలని కంకణం కట్టుకోవాలని కోరారు. ఇప్పటికే పట్టభద్రులు ఎమ్మెల్సీని గెలిపించి అధికారపార్టీకి చెమటలు పట్టించారని త్వరలో సామాన్య ప్రజలు సైతం వారి ఆవేదన వ్యక్తం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని గౌతుశిరీష పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాబూరావు, పార్లమెంట్ ప్రధానకార్యదర్శి విఠల్, గంగారాం, కూర్మారావు, పోలయ్య, బుర్లె రాజు, మోహనరావు,పాపారావు, యాదగిరి, నాయకరావు, పైల సూర్యనారాయణ, శాంతమ్మ, ధనుంజయ,విజయ్, అరియాపల్లి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే రెడ్డిశాంతి



**కొత్తూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:**

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు దేశానికే ఆదర్శమని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. ఆదివారం మధ్యాహ్నం మండలానికి చెందిన కర్లెమ్మ గ్రామ పంచాయతీ పరిధిలోని మహసింగి గ్రామంలో అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక సంఘం సౌజన్యంతో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మండలానికి చెందిన పలువురు దళితుల సమక్షంలో విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలు దేశానికి ఆదర్శమన్న సంగతిని గుర్తు చేశారు. అలాగే అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. పీడిత ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువరానివన్నారు. అంతకంటే ముందు మండలంలోని కుంటిభద్ర కాలనీలో రక్షిత మంచినీటి పథకంలో భాగంగా నీళ్లట్యాంక్‌లు ప్రారంభించారు. అలాగే కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. వీటితో పాటు మండల కేంద్రంలోని పాత తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో సుమారు రూ.15లక్షలతో రైతు ఉత్పత్తుల సేకరణ కేంద్రం భవన నిర్మాణానికి శాసనసభ్యురాలు రెడ్డి శాంతి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు, హిరమండలం ఎఎంసి ప్రతినిధి గోగుల వరప్రసాదరావునాయుడు, కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, జెడ్పీటిసి కామక భాగ్యవతి, పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మీనారాయణ, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, తోట కిరణ్‌కుమార్, పొన్నుటూరు సర్పంచ్ ప్రతినిధి ఎద్దు సంతోష్‌కుమార్, బమ్మిడి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి రామకృష్ణ, తిర్లంగి కృష్ణమోహన్,పిన్నింటి రామారావునాయుడు, ఎడ్ల గోవిందరావు, జడ్డు రామకృష్ణ, పంకజ్‌దాస్, కామక త్రినాధరావు, దళిత నేతలు అంబేద్కర్ పూలే వారసుల ఐక్యవేదిక సంఘం సభ్యులు వైకాపా నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ అవకాశాలు లేక నిర్వీర్యం చేసిన ఘనత వైకాపాదే : కలమట



**కొత్తూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లేక నిర్వీర్యం చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి ఎద్దేవా చేశారు. కొత్తూరు మండలం మాతలలోని కలమట క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులు లేక యువత చెడు అలవాట్లుకు బానిసలవుతున్నారని ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. గత నాలుగేళ్లలో జగన్మోహన్‌రెడ్డి యువతను నట్టేట ముంచేసారని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. ప్రతి ఏడాది జనవరి ఒకటో తేదీన విడుదల చేస్తామన్న జాబ్‌క్యాలెండర్ ఎక్కడ అని విమర్శలు గుప్పించారు. ప్రధానంగా ప్రతి ఏడాది తీస్తామన్న మెగా డిఎస్సీ ఏమైందని సూటిగా ప్రశ్నించారు. చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతకు ఉద్యోగాలు లేక చెడు అలవాట్లకు బానిసలుగా మార్చడం మీకు న్యాయమా అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకుని రావడం అంటే సిఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టిలో చేపల మార్కెట్, మాంసం షాపులు ప్రారంభం చేయడంగా మాజీ ఎమ్మెల్యే కలమట అభివర్ణించారు. రాష్ట్రంలో యువత అధిక ప్రాధాన్యత ఉన్న ఉద్యోగాలు చేయాలంటే రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉంటేనే సాధ్యపడుతుందన్న సంగతిని కలమట గుర్తు చేశారు.

# నేడు పాతపట్నం ఎస్‌పి రాక



**పాతపట్నం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతమైన పాతపట్నం ప్రధాన జాతీయ రహదారిపై జిల్లా ఎస్‌పి రాధిక ఆదేశాల మేరకు సిఐ ఎం.వినోద్‌బాబు పర్యవేక్షణలోఎస్సై ఎన్.కామేశ్వరరావు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల యూనిట్ ప్రారంభోత్సవం సోమవారం జిల్లా ఎస్పీ రాధిక చేతుల మీదుగా ప్రారంభించబడుతుందని పాతపట్నం ఎస్సై ఎన్.కామేశ్వరరావు మీడియాకు తెలిపారు. దీని వలన వాహన ప్రమాదాలు, అక్రమ రవాణాలు అరికట్టవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పాతపట్నం మెయిన్‌రోడ్డు వ్యాపార వర్గాలు పెద్దలు, నాయకులు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆయన కోరారు.

# నేటి నుంచి పది పరీక్షలు

**పాతపట్నం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

పాతపట్నం మండల పరిధిలోని పది పరీక్షల సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పాతపట్నం ఎంఇఓ మణికుమార్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఏర్పాట్లపై ఆయా విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అలాగే పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉంటుందని, ఆ ప్రాంతంలో ఇతరులు ఎవరూ ఉండరాదని పాతపట్నం ఎస్సై ఎన్.కామేశ్వరరావు తెలిపారు.

# అచ్చెన్నాయుడును కలిసిన అమరావతి రైతులు



**కోటబొమ్మాళి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యులు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడును ఆదివారం తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో అమరావతి రైతులు మర్యాదపూర్వకంగా కలుసుకుని పలు విషయాలపై చర్చించారు. అలాగే మండలం హరిశ్చంద్రపురం పంచాయతీకి చెందిన దుంపల నర్సింహమూర్తి (న్యాయవాదుల సంఘం అధ్యక్షులు) ఎల్.రామప్పడు, జి.అప్పన్న, హనుమంతు అప్పలరాజు తదితరులుకలుసుకుని తాజా రాజకీయ విషయాలపై చర్చించారు. అలాగే బడగాం పంచాయతీ కాశీరాజు కాశీపురం నాయకులు, కార్యకర్తలు కలుసుకున్నారు. సంతబొమ్మాళి మండలం మరువాడ, కాశీపురం, వడ్డితాండ్రకు చెందిన కార్యకర్తలు, నందిగాం మండలం ముండ్రాయివలస పంచాయతీకి చెందిన కార్యకర్తలు, టెక్కలి మండలం తెలుసూరుపల్లికి చెందిన కార్యకర్తలు కలుసుకున్నారు.

టీడీపీలో పలువురు చేరిక:టెక్కలి మేజర్ పంచాయతీ గొల్లవీధి నుంచి కోరాడ శంకర్, పర్ల రమేష్, కోనారి మల్లి, గొండపు రామారావు, పిల్లల సింహాచలం, కాలరి జడ్డయ్య, కోనారి ప్రసాద్, మల్లెల కిరణ్, బర్ల సంతోష్, కోనారి కొండయ్య, శనగల భాస్కరరావు, బుయ్యాన కృష్ణ, కొర్రాయి ఆనంద్‌తో పాటు మరో 50 కుటుంబాలు టెక్కలి ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో అచ్చెన్నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ ఆయన టీడీపీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు.

# పది పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్



**రేగిడి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

మండలంలోని సంకిలి, రేగిడి, లక్ష్మీపురం, అంబాడ, వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నుంచి నిర్వహించనున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు ఎస్సై ఈ.శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం విలేకర్లకు తెలిపారు. 10వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 9.30 నుంచి 12.45 వరకుపరీక్ష నిర్వహణ ఉంటుందన్నారు. ఈ పరీక్ష కేంద్రాలకు పోలీస్‌బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల లోపు ఎటువంటి జిరాక్స్ షాపులు, నెట్‌సెంటర్లు ఉండరాదని పేర్కొన్నారు. ఒకవేళ ఉన్న యెడల పరీక్షసమయంలో గంట ముందే దుకాణాలు మూసి వేయాలని సూచించారు. పరీక్షసమయంలో పరీక్ష కేంద్రాల వద్ద మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడకుండా గట్టి ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా సరే పరీక్ష కేంద్రాలకు వచ్చినా, విద్యార్థులకు ఇబ్బందులు పెట్టినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం




**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

స్థానిక ఆంధ్రా బాపిస్ట్ చర్చి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం (ఫాం సండే) నిర్వహించారు. యేసుక్రీస్తు శిలువ వేసే గుడ్‌ఫ్రైడేనకు ముందు వచ్చే ఆదివారం మట్టల ఆదివారంగా నిర్వహిస్తారు. జెరుసలెంలో జయప్రవేశం చేసిన సందర్భంగా పురస్కరించుకుని కార్యక్రమం నిర్వహించారు. గొల్లవీధి, మెయిన్‌రోడ్డు, బస్టాండ్, దాసన్నపేట మీదుగా ఈత కొమ్మలకు పువ్వులు గుచ్చుతూ ఈ కార్యక్రమాన్ని ప్రార్ధన గీతాలు ఆలపిస్తూ నిర్వహించారు. కార్యక్రమంలో చర్చ్ అధ్యక్షులు ప్రత్తి విజయ్‌కుమార్, కార్యదర్శి తాతాజీబాబు, కోశాధికారి వజ్రపు వెంకటేష్, క్రిస్టియన్‌మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్, ఫాస్టర్ ప్రవీణ్‌కుమార్, జోష్‌కుమార్, వీరబాబు, లక్ష్మినారాయణ, కిరణ్‌కుమార్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మేధోసన్మాన్ ప్రతిభా పరీక్ష



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఒరియా టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్రాహ్మణవీధి పాఠశాలలో మేధోసన్మాన్ ప్రతిభా పరీక్ష నిర్వహించారు. 5వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన పరీక్ష పేపర్లను ఉత్తరాంధ్ర మైనార్టీ అధ్యక్షులు సత్యన్నారాయణపాడి ఆవిష్కరించారు. పెదిని కవిరాజురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షల్లో ఒరియా డిఐ దుర్గాప్రసాద్ చౌదరి, రాష్ట్ర కార్యదర్శి బృందావన్ దొళాయి తదితరులు పాల్గొనగా పరీక్ష విజేతలుగా ఈదుపురం పాఠశాలకు చెందిన శివానీ బెహరా, జ్ఞానరంజన్ బెహరా, ఒరియా పాఠశాలకు చెందిన పవిత్ర సాహులు నిలిచారు

# మిషన్ వాత్సల్య పథకానికి ధరఖాస్తులాహ్వానం

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పర్యవేక్షణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మిషన్‌వాత్సల్యపథకానికి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి ఒక ప్రకటనలో తెలిపారు. అనాధలైన చిన్నారులకుచదువుకునేందుకు నెలకు 4వేల రూపాయలుచొప్పున అందజేస్తారని చెప్పారు. విడాకులు తీసుకున్న లేదా వితంతువు తల్లి పిల్లలు తల్లిదండ్రులు కోల్పోయి ఇతర కుటుంబాల్లో నివశిస్తున్న అనాధ పిల్లలు, ప్రాణాంతక వ్యాధితో బాధ పడుతున్న తల్లిదండ్రుల పిల్లలు, పిల్లలను పెంచలేని తల్లిదండ్రుల పిల్లలు, హెచ్ఐవి బాధిత పిల్లలు, వికలాంగులు, యాచకులు తదితరులు గ్రామీణ ప్రాంతంలో 72వేలు, పట్టణ ప్రాంతంలో96వేలు ఆదాయం మించకుండా 18 సంవత్సరాల్లోపు వారు అర్హులని చెప్పారు. ధరఖాస్తులను అంగన్వాడీ కార్యకర్త, సచివాలయం మహిళా పోలీస్‌ద్వారా అందజేయాలని తెలిపారు.

# వైఎస్ ఆసరా ద్వారా ఆర్దికంగా నిలదొక్కుకోవాలి



**పాలకొండ, మార్చి 2 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ నరెడ్డి మహిళా సాధికారతకు, మహిళల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, అదే కోవలో మహిళలు ఆర్దికంగా నిలదొక్కుకునేందుకు వైఎస్ఆర్ ఆసరా ఎంతగానో దోహదపడుతుందని పాలకొండ ఎంఎల్ఎ విశ్వాసరాయి కళావతి, ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్‌లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వీరఘట్టం రోడ్డులో వున్న కళ్యాణమండపంలో పాలకొండ నగరపంచాయతీ పరిధికి సంబంధించి వైఎస్ఆర్ ఆసరా మూడో విడత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ, ఎంఎల్‌సి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మ్యానిఫెస్టోలో తొమ్మిది పథకాలలో ఒకటి వైఎస్ఆర్ ఆసరా అన్నారు. ప్రతి ఒక్క మహిళ అర్థికంగా పురోగతి చెందేందుకు ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ఈ ఆసరా పథక ద్వారా పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందన్నారు. పాలకొండ నగరపంచాయతీకి సంబంధించి 5753 మంది మహిళలకు 4 కోట్ల 46 లక్షల 31 వేల 954 రూపాయలు మంజూరైందని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాధాకుమారి, కమిషనర్ సర్వేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు వెలమల మన్మధరావు, దుప్పాడపాపినాయుడు, కడగల వెంకటరమణ, పల్లా భాను, కోడెం సాయిక్రిష్ణ, తూముల లక్ష్మణరావు, కిల్లారి మోహనరావు, కొరికాన గంగునాయుడు, నీలాపు శ్రీనివాసరావు, భాసూరు కాంతారావుతో పాటు మెప్మా సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు, నగరపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నా గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు




**పాలకొండ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

తన గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి, టిడిపి నాయకులకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎంఎల్‌సి వేపాడ చిరంజీవరావు తెలిపారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇప్పటివరకు నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని, గ్రూప్ 2 కోసం నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులు సాధన చేస్తున్నా ఇప్పటివరకు సిలబస్‌ను ఖరారు చేయకపోవడం శోచనీయమన్నారు. తాను ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మొదటి లేఖగా ఎపిపిఎస్‌సీ కార్యాలయంలో తపాలా సెక్షన్‌లో అందజేశానన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై సాధ్యమైనవి తప్పకుండా శాసనమండలిలో లేవనెత్తుతానని తెలిపారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంఇఓ సూర్యనారాయణ, పాలకొండ ఎపిటిఎఫ్ మండల నాయకులు శాసపు వాసుదేవరావు, మరడాన సంపత్‌కుమార్, కొడుకుల పద్మజ, రైతునాయకలు బుడితి అప్పలనాయుడు తదితరులున్నారు.

# నేటి నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు

**సారవకోట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

సారవకోట మండలంలో సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కెజిబివి చిన్నకిట్టాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సవరబొంతు గిరిజన ఆశ్రమ పాఠశాల, అలుదు ఉన్నత పాఠశాలల విద్యార్థులు మొత్తం 287 మంది పబ్లిక్ పరీక్షలకు హాజరై రాస్తున్నట్లు ఎంఇఓ ఎం.వి.రమణ, వరండా చీఫ్ భగీరధపురం హెచ్ఎం, స్థానిక హెచ్ఎం ఆర్.రామకృష్ణ తెలిపారు. అన్ని సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు జరిగాయన్నారు.

# ఘనంగా జ్ఞానసరస్వతిదేవి పూజ

**సారవకోట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జ్ఞాన సరసవ్తఇదేవి పూజ హెచ్ఎం ఆర్.రామకృష్ణ, సత్యారావు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు విదా ్యర్థులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఆట



# తొలిమ్యాచ్‌లోనే ఆరెంజ్ ఆర్మీ ఓటమి

## 72 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్ విక్టరీ

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌ని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమితో ప్రారంభించింది. ఉప్పల్‌స్టేడియంలో ఆదివారంజరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్‌రాయల్స్ 72 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. అత్యంత అవమానకర స్థితిలో ఆరెంజ్ ఆర్మీ ఓటమి చవిచూసింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన రాజస్థాన్ రాయల్స్ ఐదు వికెట్ల నష్టానికి 203 పరుగులుచేయగా ఛేదనలో హైదరాబాద్ తడబడి చివరకు ఎనిమిది వికెట్ల నష్టానికి 131 పరుగులు మాత్రమేచేసింది. 204 పరుగుల ఛేదనలో ఆరంభంనుంచే హైదరాబాద్‌కి వరుసగా ఎదురు దెబ్బలు తగిలాయి. మొదటి ఓవర్‌వేసిన ట్రెంట్‌బౌల్ట్ వరుసగా ఓపెనర్ అభిషేక్‌శర్మ, మూడోనెంబరు రాహుల్‌త్రిపాఠిని డకౌట్‌గా పెవిలియన్‌కు పంపించాడు. అయితే మరో ఓపెనర్ మయాంక్ అగర్వాల్ 33 బంతుల్లో మూడు ఫోర్లతో 27 పరుగులుచేసి క్రీజులో నిలిచినా దూకుడులేదు. మరోవైపు వికెట్లు పతనం కూడా తగ్గలేదు. భారీ అంచనాల నడుమ మ్యాచ్ ఆడిన హ్యారీబ్రూక్ 13 పరుగులకే పరిమితం అయ్యాడు. 21 బంతుల్లో తీవ్ర ఒత్తిడికి లోనయ్యాడు. వాషింగ్టన్‌సుందర్ ఒకేఒక్కపరుగుచేస్తే గ్లెన్‌ఫిలిప్స్ ఎనిమిది పరుగులతోనే తేలిపోయారు. దాంతో బంతులు,పరుగులమధ్య అంతరం భారీగాపెరిగింది. చివరిలో కాసేపు క్రీజులో నిలిచిన ఆదిల్‌రషీద్ 18 పరుగులుచేసాడు. ఇంపాక్ట్‌ప్లేయర్ అబ్దుల్‌సమద్ 32 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఉమ్రాన్ మాలిక్ 19 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. వికెట్ల పతనాన్ని ఒకవిధంగా వీరిద్దరే అడ్డుకోగలిగారు. రాజస్థాన్ బౌలర్లలో స్పిన్నర్ యుజ్వేందర్‌చాహల్ నాలుగు వికెట్లు తీయగా ట్రెంట్ బౌల్ట్ రెండు,జేసన్ హోల్డర్, అశ్విన్‌చెరోవికెట్‌తీసారు. అంతకుముందురాజస్థాన్ ఓపెనర్లు జోస్ బట్లర్ 54పరుగులుచేసాడు. 22 బంతుల్లో ఏడు ఫోర్లు మూడుసిక్స్‌లు కూడా సాధించాడు. యశస్విజైస్వాల్ 54పరుగులుచేసాడు. 37 బంతుల్లో తొమ్మిదిఫోర్లుచేసాడు. అలాగే కెప్టెన్ సంజుశాంసన్ 55పరుగులుచేసి అర్థశతకాలు బాదడంతో రాజస్థాన్ రాయల్స్ ఐదు వికెట్లనష్టానికి 203 పరుగులుచేసింది. హైదరాబాద్ బౌలర్లలో నటరాజన్, ఫరూః చెరోరెండు వికెట్లు తీసారు. ఉమ్రాన్ మాలిక్ మరో వికెట్‌తీసాడు. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా జోస్‌బట్లర్ నిలిచాడు.

## సన్‌రైజర్స్ డగౌట్‌లో మెరిసిన కావ్యమారన్!



**హైదరాబాద్:** ఉప్పలవేదికగా జరిగిన రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ జట్టు ఓనర్ కావ్య మారన్‌తళుక్కుమని మెరిసింది. సన్‌రైజర్స్ డగౌట్‌లో తెల్లటి దుస్తుల్లో మెరిసిన ఆమె సన్‌గ్లాసెస్‌ధరించి బాలివుడ్ హీరోయిన్‌ను తలపించింది. మ్యాచ్‌లో ఆటతీరును పరికిస్తున్న కావ్యమారన్ హావభావాలతోకూడిన ఫోటోలు ఇపుడు నెట్టింట వైరల్ అయ్యాయి. తమజట్టు బౌలర్ల చెత్త బౌలింగ్‌పై కావ్యమారన్ బాధ పడటం కూడా అభిమానులు తట్టుకోలేక పోతున్నారు.

కావ్యమారన్‌కోసమైనా మెరుగైన ప్రదర్శన చేయాలని ట్వీట్లు చేసారు. కావ్యబాధపడటం చూస్తుంటేమనసు బాధేస్తోందని, నవ్వేలా ఆడాలని సన్‌రైజర్స్ టీమ్‌ను రిక్వెస్ట్‌చేస్తు ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. టీమ్ ఆటతీరుకంటే కావ్యమారన్ ఇచ్చే హావభావాలు ఆమె అందానికి కోట్లసంఖ్యలో అభిమానులున్నారు. సౌతాఫ్రికా టి20 లీగ్‌లోకూడా ఇదే విషయం స్పష్టం అయింది. ఓఅభిమాని ఏకంగా తనను పెళ్లిచేసుకోవాలని కావ్యమారన్‌ను ప్రపోజ్‌చేసాడు. దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో సందడిచేసిన కావ్య ఐపిఎల్ 2023 సీజన్ తొలి మ్యాచ్‌కు కూడా హాజరయి సందడిచేసింది.



## పేసర్ మాలిక్ దెబ్బకు పల్టీలు కొట్టిన స్టంప్!

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023లో ఆరెంజ్ ఆర్మీ పేసర్‌ఉమ్రాన్ మాలిక్ బోణీ అదిరిపోయింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గంటకు సగటున 145 కిలోమీటర్ల వేగంతో బంతులు వేసిన ఉమ్రాన్ మాలిక్ ఒక వికెట్‌కూడా తీసాడు. కానీ ఆతనితో కేవలం మూడు ఓవర్లు మాత్రమే హైదరాబాద్ కెప్టెన్ భువనేశ్వర్ ఆడించాడు. వేసిన ఆ మూడు ఓవర్లలో 32పరుగులిచ్చిన ఈ కాశ్మీరీ పేసర్ దేవదత్ పడిక్కల్ వికెట్‌తీసాడు. ఇన్నింగ్స్ 15వ ఓవర్‌వేసిన ఉమ్రాన్‌మాలిక్ మొదటి బంతినే గంటకు 149.3 వేగంతో విసిరాడు. వికెట్లపైకి దూసుకొచ్చిన ఆ బంతిని అడ్డుకునేందుకు పడిక్కల్‌యత్నించినా లాభంలేకపోయింది. ఆతని బ్యాట్‌కి దొరకని బంతి వేగంగా వెళ్లి ఆఫ్‌స్టంప్‌ను తాకింది. దెబ్బకు గాల్లోకి ఎగిరిన స్టంప్ పల్టీలు కొడుతూ స్లిప్‌లో పడింది. ఈ వికెట్‌ను మాలిక్ ఎంతో ఎంజాయ్‌చేసాడు. మ్యాచ్ ఆరంభంలోనే రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్లకు ఉమ్రాన్ టార్గెట్ అయ్యాడు.

## భారత్‌క్రికెట్ దిగ్గజం సలీమ్ దురాని కన్నుమూత



**ముంబయి:** టీమిండియా క్రికెట్ దిగ్గజం సలీమ్ దురాని కన్నుమూసారు. అనారోగ్య కారణలతో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో తన సోదరుడు జహంగీర్‌దురానీతో సలీమ్ ఉంటున్నారు. తొడ ఎముక విరగడంతో ఈఏడాది జనవరిలోనే శస్త్రచికిత్స జరిగింది. అయితే ఇటీవల కేన్సర్ బారినపడటంతో పరిస్థితి విషమంగా మారింది. ఆదివారం కన్నుమూఐసారు. కాబూల్‌లో 1934లో పుట్టిన సలీమ్ 1960నుంచి 1973 వరకూ భారత్ తరపున టెస్ట్‌మ్యాచ్‌లు ఆడారు. 29 టెస్టులు ఆడి 59 ఇన్నింగ్స్‌లో ఒక సెంచరీ, ఏడు అర్థ శతకాలతో 1202 పరుగులుచేసాడు. 1961:62 సీజన్‌లో ఇంగ్లండ్‌ను ఐదు టెస్టుల సిరీస్‌లో 2:0తేడాతో భారత్ ఓడించడంతో సలీమ్‌దురాని కీలకపాత్రపోషించాడు. తన ఆటతోనే కాకుండా డ్రెస్సింగ్ స్టైల్, ఆడంబరమైన జీవనశైలితో ప్రత్యేకఆకర్షణగానిలిచాడు. ఆఫ్ఘన్‌లోజన్మించిభారత్‌లో టెస్టుక్రికెట్ ఆడిన ఏకైక ఆటగాడు సలీమ్‌దురాని. టీమిండియ ఆమాజీ ప్రధానకోచ్ రవిశాస్త్రి ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## చెలరేగిన రాజస్థాన్ టాపార్డర్



### ముగ్గురు బ్యాటర్లు మూడు అర్థశతకాలు

**హైదరాబాద్:** సన్‌రైజర్స్ హైదరాబాద్‌తోజరిగిన రాజస్థాన్‌రాయల్స్ మ్యాచ్‌లో ఆరార్ జట్టు టాపార్డర్ చెలరేగింది. ఈమ్యాచ్‌లో జోస్ బట్లర్ 22 బంతుల్లో ఏడు ఫోర్లతో 54పరుగులుచేసాడు. యశస్విజైస్వాల్ 37 బంతుల్లో తొమ్మిది ఫోర్లతో 54పరుగులుచేసాడు. కెప్టెన్ సంజుశాంసన్ 32 బంతుల్లో మూడుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 55 పరుగులుచేసి ముగ్గురూ అర్థశతకాలు బాదడంతో టాస్‌ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన రాజస్థాన్ రాయల్స్ ఐదు వికెట్లనష్టానికి 203 పరుగులతో విజయం సాధించింది. యశస్విజైస్వాల్, జోస్‌బట్లర్లుఆకాశమే హద్దుగా చెలరేగారు. కెప్టెన్ భువీ బౌలింగ్‌లో సిక్స్‌తో గేర్‌మార్చి ఆ తర్వాత నటరాజన్‌కి ఒకే ఓవర్‌లో నాలుగుఫోర్లు, వాషింగ్టన్‌సుందర్‌కి ఒకే ఓవర్‌లో రెండు సిక్సర్లు, ఒకఫోర్, ఫరూః ఓవర్‌లో మూడు ఫోర్లు బాదేశాడు. ఈ క్రమంలో 20 బంతుల్లోనే 50 పరుగులుచేసిన బట్లర్ ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో ఔట్ అయ్యాడు. అయినా కూడా ఆరు ఓవర్లకే రాజస్థాన్ వికెట్‌నష్టానికి 85 పరుగులుచేసింది. జోస్‌బట్లర్ తర్వా తస్కోరు బోర్డుబాధ్యతను కెప్టెన్ సంజు తీసుకున్నాడు. యశస్విజైస్వాల్‌తోకలిసి వ్యూహాత్మకంగా ఆడిన సంజు పేరస్‌ఉమ్రాన్‌మాలిక్ టార్గెట్‌గా భారీ షాట్లు ఆడాడు. ఈక్రమంలో రెండో వికెట్‌కి ఈ జోడి 54 పరుగులు భాగస్వామ్యం తెచ్చింది. సంజుశాంసన్, జైస్వాల్ అర్థసెంచరీలతర్వాత వికెట్లు నష్టపోయారు. తర్వాత బ్యాటింగ్‌కి వచ్చిన దేవదత్‌పడిక్కల్ రెండు,రియాన్‌పరాగ్ ఏడుపరుగులతో తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. చివరిలో సిమ్రాన్ హెట్‌మెయిర్ 22పరుగులతో నాటౌట్‌గా నిలిచి మ్యాచ్‌కు విజయం తెచ్చాడు.

## ప్లే ఆఫ్స్‌చేరడమే మాలక్ష్యం..ఆర్సీబీ కెప్టెన్

### మంచి క్రికెట్ ఆడితే గెలుపుతథ్యం: రోహిత్



**బెంగళూరు:** ఐపిఎల్ 2023సీజన్‌లోముంబయి ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆర్సీబీ టాస్‌గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. డ్యూప్రభావం నేపథ్యంలో ఛేజింగ్‌కు మొగ్గుచూపించినట్లు కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ తెలిపాడు. తనతోపాటు బ్రేస్‌వెల్, మ్యాక్స్‌వెల్, టోప్లీ విదేశీ ఆటగాళ్లుగా బరిలోకి వస్తున్నారన్నాడు. ఆలా రోజుల తర్వాత హోంగ్రౌండ్‌లో ఆడుతుండటం ఉత్సాహంగా ఉందని తెలిపాడు. తమ మొదటి లక్ష్యం ప్లే ఆఫ్స్ చేరడమేనని డుప్లెసిస్ అన్నాడు. టార్గెట్‌దిశగా ముందుకు సాగుతామన్నాడు. టాస్‌గెలిచినా బ్యాటింగ్ ఎంచుకుంటానని ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌శర్మ తెలిపాడు. కొత్తరూల్స్ నేపథ్యంలో జట్లన్నీ ఛేజింగ్‌వైపే ఉన్నాయని, మంచి క్రికెట్ ఆడితే గెలుపు తథ్యమన్నాడు. టిమ్‌డేవిడ్, కామెరూన్‌గ్రీన్, జోఫ్రా ఆర్చర్, జాసన్ బెహండార్ఫ్‌లు విదేశీ ఆటగాళ్లుగా ఉన్నారని రోహిత్‌వెల్లడించాడు.

# రెపోరేట్లు మరోసారి పెరిగితే కష్టమే: 'క్రెడాయ్' !

**ముంబై, ఏప్రిల్ 2:** ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఇళ్ల రుణాలపై వడ్డీరేట్లు రికార్డుస్థాయికి చేరాయి. ఇప్పుడిప్పుడే కరోనా వల్ల ఏర్పడిన ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కే సామాన్యులకు వడ్డీరేట్ల భారంతో సొంత ఇళ్ల విషయంలో వెనకడుగు వేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే రుణాలు తీసుకున్న వారు



పెరిగిన నెలవారీ ఇఎంఐ చెల్లింపుల కోసం ఎక్కువ వెచ్చిస్తున్నారు. గతేడాది నుంచి అధిక ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ పరిణామాలు, మాంద్యం ఆందోళనల మధ్య భారతీయ రిజర్వ్ బ్యాంకు వరుస సమావేశాల్లో కీలక వడ్డీరేట్లను పెంచింది. 2022 మే నుంచి ఇప్పటి వరకు 250 బేసిస్ పాయింట్లు పెరగడంతో కీలక రెపో రేటు 6.50 శాతానికి చేరింది. తాజాగా వచ్చే నెల జరగబోయే ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన (ఎంపిసి) సమావేశంలో మరో 25 బేసిస్ పాయింట్లు పెంచవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో జరిగే పాలసీ సమావేశంలో కీలక రేటును పెంచవద్దని రియల్టర్ల సంఘం క్రెడాయ్ ఆర్‌బిఐని అభ్యర్థించింది. మరో పెంపు నిర్ణయం తీసుకోవడం వల్ల బిల్డర్లు, ప్రజలు రుణ ఖర్చులను భరించలేదని క్రెడాయ్ అభిప్రాయపడింది. తద్వారా దేశవ్యాప్తంగా ఇళ్ల అమ్మకాలపై ప్రభావం తీవ్రంగా ఉంటుంది. క్రెడాయ్ పెంపు వల్ల ఎదురయ్యే, సవాళ్లను ఆర్‌బిఐకి వివరిస్తూ, ఇప్పటికే డెవలపర్లు ఆర్థిక సవాళ్లను, ఇల్ల అమ్మకాల్లో క్షీణతను చూస్తున్నారు. గడచిన యేడాది కాలంలో రెపో రేటు 4శాతం నుంచి 6.50 శాతానికి పెరిగింది. మరో పెంపు వల్ల డెవలపర్లకు రుణ ఖర్చు భారమవుతుందని క్రెడాయ్ జాతీయ అధ్యక్షుడు హర్ష్ వర్ధన్ పటోడియా అన్నారు. ప్రస్తుతానికి డెవలపర్లందరూ నిర్మాణ వ్యయాన్ని ఎదుర్కొంటున్నారు. కాబట్టి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయని, అలాగే గృహ రుణాల రేట్లు ఆల్‌టైమ్ రికార్డుస్థాయికి చేరుకోవడంతో వినియోగదారుల గిరాకీ మరింత క్షీణిస్తుందని క్రెడాయ్ పేర్కొంది. గడచిన యేడాది కాలంలో ఇళ్ల ధరలు 5-6శాతం పెరిగాయి. రెపోరేటు మరోసారి పెరగడం వల్ల ప్రాజెక్టుల వ్యయం, ఇళ్ల ధరలు మరింత పెరుగుతాయి. బిల్డర్లకు లాభాల మార్జిన్లు తగ్గుతాయి. అదేవిధంగా గృహ రుణాలపై వడ్డీరేట్లు దాదాపు రెండంకెలకు చేరుతాయని, ప్రత్యేకించి టైర్ 1 నగరాల్లో ప్రాపర్టీ కొనుగోళ్లకు ప్రజలు దూరమవుతారని క్రెడాయ్ తెలిపింది. దానివల్ల మొత్తం స్థిరస్తి రంగం మందగిస్తుందని, సొంత ఇంటిని కలిగి ఉండాలనే వినియోగదారులు ఇళ్ల కొనుగోళ్లు, నిర్మాణాలను వాయిదా వేస్తారని, కరోనా సవాళ్ల నుంచి బయటపడుతున్న తరుణంలో ఈ ప్రతికూల పరిస్థితి దెబ్బ తీయవచ్చని క్రెడాయ్ హెచ్చరించింది. వడ్డీరేట్లు పెరిగితే అమ్మకాలు పడిపోతాయని ప్రాపర్టీ కన్సల్టెంట్లు, డెవలపర్లు కూడా భావిస్తున్నారు. ఇళ్ల కొనుగోలు నిర్ణయాలు గృహ వడ్డీరేట్లు మరోసారి పెరిగే కష్టమే. రుణాల రేట్ల ఆధారంగానే కాకుండా వివిధఅంశాలపై ఆధారపడి ఉంటాయి. కాబట్టి ఆర్‌బిఐ కీలక రేట్ల పెంపు రియల్ ఎస్టేట్ డిమాండ్‌పై ప్రభావం చూపుతుందని హౌసింగ్ డాట్ కామ్ సిఇఒ ధృవ్ అగర్వాలా చెప్పారు. ప్రస్తుతం గృహ రుణాలపై ప్రారంభ వడ్డీరేట్లు 9.5శాతం ఉండగా, గరిష్ఠంగా రెండంకెలపైనే ఉంది. ఇప్పటికే వినియోగదారులు ఇఎంఐలు పెరిగినందున, వడ్డీరేటు మరింత పెరిగితే సామాన్యులు ఇంకాస్త ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని కొలియర్స్ ఇండియా రీసెర్చ్ హెచ్ విమల్ నాడార్ అన్నారు. ఏప్రిల్ 6న జరిగే ఆర్‌బిఐ పాలసీ సమావేశంలో కీలక రేట్లు పెంచితే గృహ రుణాల వడ్డీ రేట్లు కూడా 10 శాతానికి మించి పెరిగి పోతుందని పేర్కొన్నారు.

# లే ఆఫ్‌లతో ఐటి రంగానికి అన్నీ సవాళ్లే

**ముంబై, ఏప్రిల్ 2:** కొత్త ఆర్థిక సంవత్సరం 2024లో ఐటి పరిశ్రమ వృద్ధిపై కీలక నివేదిక వెలువడింది. ప్రస్తుతం రాకెట్ వేగంతో దూసుకుపోతోన్న ఈరంగం పరిస్థితి 2024లో ఎలా ఉండబోతోందో అందులో వివరించబడి ఉంది. ఏదో సాధారణ కంపెనీ కాదు ప్రముఖ రేటింగ్ సంస్థ క్రిసిల్ దీనిని విడుదల చేసింది. బిఎఫ్ఎస్ఐ ఇండస్ట్రీ భవిష్యత్తుపై తన అంచనాలనూ అందులో పొందుపరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023లో 10 లక్షల కోట్ల ఆదాయమున్న ఐటి రంగం దాదాపు 20 శాతం వృద్ధితో ప్రస్తుతం మంచి జోరు మీదుంది. అయితే ఇది ఎంతోకాలం కొనసాగదంటూ, ప్రముఖ రేటింగ్స్ సంస్థ క్రిసిల్ బాంబు పేల్చింది. ప్రస్తుత వేగం నెమ్మదించడంతో సగానికి పైగా అంటే 10-12 శాతానికి వృద్ధిరేటు కుచించుకుపోవచ్చని అంచనా వేసింది. యూరప్, అమెరికాలోని బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ మార్కెట్లో ఏర్పడిన సంక్షోభం, దేశీయ ఐటి కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపనున్నట్లు క్రిసిల్ సీనియర్ డైరెక్టర్ అనూజ్ సేథీ అభిప్రాయపడ్డారు. సిలికాన్ వ్యాలీ బ్యాంకు కుప్పకూలిన తర్వాత ఈ సెగ్మెంట్ రెవెన్యూ గ్రోత్ సగానికి తగ్గి మిడ్-సింగిల్ డిజిట్‌కు చేరుకుంటుందన్నారు. 50 లక్షల మందికిపైగా ప్రత్యక్షంగా ఉపాధినిచ్చే ఈ రంగం, ఇటీవల పలు మార్పులకు గురైంది. కొన్ని అగ్రశ్రేణి కంపెనీలు కూడా ఉద్యోగాల్లో కోతను నివేదించాయి. 10.2 లక్షల కోట్ల విలువైన ఇండియన్ ఐటి రంగ ఆదాయంలో 71శాతం వాటా కలిగిన 17 కంపెనీల డేటాను రేటింగ్ ఏజెన్సీ విశ్లేషించింది. గత రెండేళ్ల పరిశ్రమకు ఉత్తతమైనవిగా గుర్తించింది. ఈ కాలంలో 19 శాతం ఆదాయాన్ని అందుకున్నట్లు పేర్కొంది. భారతీయ ఐటి కంపెనీల క్రెడిట్ నాణ్యత స్థిరంగా ఉంటుందని క్రిసిల్ అభిప్రాయపడింది. రూపాయి విలువలో గణనీయమైన పెరుగుదల, లోతైన మాంద్యం పొడకలు గమనించాల్సిన అంశాలని తెలిపింది.



# 'ఉచితాలు' నిలిపివేస్తున్న గూగుల్!

**వాషింగ్టన్, ఏప్రిల్ 2:** గూగుల్ కార్యాలయం అంటే ముందుగా గుర్తొచ్చేది అక్కడి సౌకర్యాలే. అక్కడి సౌకర్యవంతమైన పని వాతావరణం మరెక్కడా ఉండదని గూగుల్‌లో పనిచేసిన వారు చెప్పే మాట. కార్యాలయంలో ఉద్యోగులు సౌకర్యవంతంగా ఫీలయ్యేందుకు కంపెనీ అనేక ఉచితాలను అందిస్తోంది. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఫుడ్ తయారు చేసుకునేందుకు వీలుగా మైక్రో కిచెన్లు, ఉచిత లాండ్రీ సర్వీసులు, కంపెనీ స్వయంగా స్పాన్సర్ చేసే మధ్యాహ్న భోజనాలు ఇలా చెప్పుకున్నా తక్కువే. అయితే వీటన్నింటికీ గూగుల్ త్వరలో ముగింపు పలకనున్నట్లు తెలిసింది. ఖర్చులు తగ్గించుకు నేందుకు పొదుపు మంత్రం పఠిస్తున్న గూగుల్ ఈ ఉచితాలన్నింటినీ తొలగించనుందని తెలుస్తోంది. ఈ మేరకు ఉద్యోగులకు ఓ నోటీసు అందినట్లు కూడా ఒక నివేదిక తెపిలింది. ఈ నోటీసులను సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ రుత్ పొరాట్ స్వయంగా పంపించినట్లు, ఈ ఉచితాలు తాలూకు నిధులను ఇతర ప్రాధాన్యాల వైపు మళ్లించడమే తమ లక్ష్యమని తన లేఖలో స్పష్టం చేసినట్లు తెలిపింది. కొత్త నియామకాలను కూడా తగ్గించామని, ప్రస్తుతమున్న ఉద్యోగులనే హై ప్రయారిటీ పనులకు వినియోగించుకుంటామని చెప్పుకొచ్చినట్లు, గూగుల్ కార్యాలయం ఏ ప్రాంతంలో ఉందనే దాన్ని బట్టి ఉచితాలకు కోతలు విధించనున్నారని తెలిపింది.



# వాణిజ్యం

# ఐపిఓకు ఓయో కసరత్తు

**ముంబై, ఏప్రిల్ 2:** హాస్పిటాలిటీ టెక్ సంస్థ ఓయోని నిర్వహిస్తున్న ఒరావెల్ స్టేస్ స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీకి తన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్‌ను ఫైల్ చేసింది. ఈ యేడాది దీపావళి నాటికి ప్రారంభ పబ్లిక్ ఆఫర్ తీసుకురావొచ్చని కంపెనీకి సన్నిహిత వర్గాలు తెలిపాయి. సెబి ఆమోదం లేదా తుది పరిశీలన తర్వాత 12నెలల్లోపు కంపెనీలు ఐపిఒని ప్రారంభించాల్సి ఉంటుంది. ఇష్యూ పరిమాణం 400-600 మిలియన్ డాలర్లకు తగ్గించినట్లు తెలుస్తోంది. ఓయో దాని ఐపిఒ పరిమాణాన్ని మూడింట రెండు వంతుల తగ్గించింది. సాఫ్ట్ బ్యాంకు ఈ స్టార్టప్‌లో సగం వాటాను కలిగి ఉంది. కంపెనీ 2024లో అంటే రాబోయే ఆర్థికసంవత్సరంలో దాదాపు రూ.800 కోట్ల ఆదాయం ఆశిస్తున్నామని ఓయో కంపెనీ వ్యవస్థాపకుడు రితేష్‌అగర్వాల్ చెప్పారు. తమ వద్ద ప్రస్తుత నగదు బ్యాలెన్స్ సుమారు రూ.2,700 కోట్లు ఉందన్నారు. ప్రస్తుత కార్యకలాపాల కోసం చాలా తక్కువగా వినియోగించుకుంటామన్నారు. తమ నగదు ప్రవాహం మెరుగుపడిందన్నారు. ఓయోను 2012లో రితేష్ అగర్వాల్ ప్రారంభించారు. ఓయోకి మైక్రోసాఫ్ట్, లైట్‌స్పీడ్ వెంచర్ పార్ట్ నర్స్, సీక్వోయా కేపిటల్ ఇండియా, ఇతర సంస్థలు కూడా మద్దతు ఇస్తున్నాయి.



# పసిడి ధరలకు, రుణాలకు లింకు!

**ముంబై, ఏప్రిల్ 2:** బంగారంపై రుణం పొందడం మిగిలిన అన్ని రకాల లోన్స్ కంటే సులభతరమైనది. పైగా రుణాలిచ్చే ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకులకు కూడా ఇది సేఫ్ వ్యాపారం. సంక్షోభ సమయాల్లో డబ్బుకు బదులుగా చాలా మంది బంగారాన్ని కొని దాచుకుంటుంటారు. ఇలాంటి బంగారం విషయంలో అనేక లాభ నష్టాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం దేశంలో 10 గ్రాములు 24 క్యారెట్ల బంగారం ధర రూ.60వేల మార్కును దాటేసింది. బంగారంపై రుణం అనగానే మనలో చాలా మందికి ముందుగా గుర్తొచ్చేది ముత్తూట్ ఫైనాన్స్, మణప్పురం గోల్డ్ లోన్. ఈ రెండు సంస్థలు దేశంలోని బంగారంపై రుణాల వ్యాపారంలో చాలా ప్రాచుర్యం పొందాయి. వీటి గ్రూప్ వ్యాపారాల్లో 98 శాతం గోల్డ్ లోన్స్‌దే. మార్కెట్లో బంగారం ధర పెరగడం వల్ల దానిపై రుణాలు తీసుకునే వారి సంఖ్య భారీగా పెరుగుతోందని తెలుస్తోంది. దీనికి తోడు వారు తీసుకునే అప్పు విలువ కూడా ధరలకు అనుగుణంగా పెరుగుతుంది. ఇది ఫైనాన్స్ సంస్థలతో పాటు ఇటు కస్టమర్లకు కూడా మేలు చేకూరుస్తుంది. లోన్ టు వాల్యూ రేషియో తక్కువగా ఉన్నట్లయితే మార్కెట్లో బంగారం ధర పెరగడం వల్ల ఇప్పటికే రుణం పొందిన కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందిలేకుండా తాకట్టులో ఉన్న బంగారంపై అదనపు లోన్ పొందవచ్చు. ఇది పరోక్షంగా గోల్డ్ ఫైనాన్షియర్‌లకు రుణ వృద్ధికి మరింత సహాయం చేస్తుంది. ఇది కంపెనీలకు బలమైన రాబడులను తెచ్చిపెడుతుంది. ధరలు పెరగడం వల్ల రుణ సంస్థలకు మరింత వ్యాపార అవకాశాలు ఉంటాయని వెల్లడైంది. కస్టమర్లు కూడా గతంలో కంటే ఎక్కువగా గోల్డ్ లోన్ తీసుకునేందుకు బంగారాన్ని తాకట్టు పెడుతున్నారు. ఎందుకంటే ఒక పర్సనల్ లోన్ పొందటానికి బ్యాంకింగ్ రూల్స్ ప్రకారం క్రెడిట్ స్కోర్‌తో పాటు ఇతర అనేక ప్రాథమిక అంశాలను పూరించాల్సి ఉంటుంది. కానీ గోల్డ్ లోన్ విషయంలో అలాంటి అడ్డంకులు ఉండవు కాబట్టి, ధరల పెరుగుదల బంగారం ఫైనాన్షియర్ల లాభదాయకతపై కూడా సానుకూల ప్రభావం చూపుతుంది. పైగా ఈ తరహా రుణాలకు వడ్డీరేటు తక్కువగా ఉండడం కారణంగా చాలా మంది గోల్డ్ లోన్ తీసుకునేందుకు మక్కువ చూపుతున్నారు. ప్రస్తుతం చాలా రాష్ట్రాల్లో పెళ్లిళ్ల సీజన్ నడుస్తున్నందున ఆభరణాలకు డిమాండ్ భారీగానే పెరిగింది. బంగారంకొనుగోలుదారులు షాపింగ్ చేస్తున్న సమయంలో అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితుల కారణంగా రేట్లు భారీగా పెరుగుతున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

3-4Pg10:Layout 1 4/3/23 12:17 AM Page 1






# తొలిమ్యాచ్‌లోనే ఆరెంజ్ ఆర్మీ ఓటమి

## 72 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్ విక్టరీ

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌ని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమితో ప్రారంభించింది. ఉప్పల్‌స్టేడియంలో ఆదివారంజరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్‌రాయల్స్ 72 పరగుల భారీ తేడాతో విజయం సాధించింది. అత్యంత అవమానకర స్థితిలో ఆరెంజ్ ఆర్మీ ఓటమి చవిచూసింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన రాజస్థాన్ రాయల్స్ ఐదు వికెట్ల నష్టానికి 203 పరుగులుచేయగా ఛేదనలో హైదరాబాద్ తడబడి చివరకు ఎనిమిది వికెట్ల నష్టానికి 131 పరుగులు మాత్రమేచేసింది. 204 పరుగుల ఛేదనలో ఆరంభంనుంచే హైదరాబాద్‌కి వరుసగా ఎదురు దెబ్బలు తగిలాయి. మొదటి ఓవర్‌వేసిన ట్రెంట్‌బౌల్ట్ వరుసగా ఓపెనర్ అభిషేక్‌శర్మ, మూడోనెంబరు రాహుల్‌త్రిపాఠిని డకౌట్‌గా పెవిలియన్‌కు పంపించాడు. అయితే మరో ఓపెనర్ మయాంక్ అగర్వాల్ 33 బంతుల్లో మూడు ఫోర్లతో 27 పరుగులుచేసి క్రీజులో నిలిచినా దూకుడులేదు. మరోవైపు వికెట్లు పతనం కూడా తగ్గలేదు. భారీ అంచనాల నడుమ మ్యాచ్ ఆడిన హ్యారీబ్రూక్ 13 పరుగులకే పరిమితం అయ్యాడు. 21 బంతుల్లో తీవ్ర ఒత్తిడికి లోనయ్యాడు. వాషింగ్టన్‌సుందర్ ఒకేఒక్కపరుగుచేస్తే గ్లెన్‌ఫిలిప్స్ ఎనిమిది పరుగులతోనే తేలిపోయారు. దాంతో బంతులు,పరుగులమధ్య అంతరం భారీగాపెరిగింది. చివరిలో కాసేపు క్రీజులో నిలిచిన ఆదిల్‌రషీద్ 18 పరుగులుచేసాడు. ఇంపాక్ట్‌ప్లేయర్ అబ్దుల్‌సమద్ 32 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఉమ్రాన్ మాలిక్ 19 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. వికెట్ల పతనాన్ని ఒకవిధంగా వీరిద్దరే అడ్డుకోగలిగారు. రాజస్థాన్ బౌలర్లలో స్పిన్నర్ యుజ్వేందర్‌చాహల్ నాలుగు వికెట్లు తీయగా ట్రెంట్ బౌల్ట్ రెండు,జేసన్ హోల్డర్, అశ్విన్‌చెరోవికెట్‌తీసారు. అంతకుముందురాజస్థాన్ ఓపెనర్లు జోస్ బట్లర్ 54పరుగులుచేసాడు. 22 బంతుల్లో ఏడు ఫోర్లు మూడుసిక్స్‌లు కూడా సాధించాడు. యశస్విజైస్వాల్ 54పరుగులుచేసాడు. 37 బంతుల్లో తొమ్మిదిఫోర్లుచేసాడు. అలాగే కెప్టెన్ సంజుశాంసన్ 55పరుగులుచేసి అర్ధశతకాలు బాదడంతో రాజస్థాన్ రాయల్స్ ఐదు వికెట్లనష్టానికి 203 పరుగులుచేసింది. హైదరాబాద్ బౌలర్లలో నటరాజన్, ఫరూః చెరోరెండు వికెట్లు తీసారు. ఉమ్రాన్ మాలిక్ మరో వికెట్‌తీసాడు. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా జోస్‌బట్లర్ నిలిచాడు.

# సన్‌రైజర్స్ డగౌట్‌లో మెరిసిన కావ్యమారన్!



**హైదరాబాద్:** ఉప్పలవేదికగా జరిగిన రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ జట్టు ఓనర్ కావ్య మారన్‌తళుక్కుమని మెరిసింది. సన్‌రైజర్స్ డగౌట్‌లో తెల్లటి దుస్తుల్లో మెరిసిన ఆమె సన్‌గ్లాసెస్‌ధరించి బాలివుడ్ హీరోయిన్‌ను తల పించింది. మ్యాచ్‌లో ఆటతీరును పరికిస్తున్న కావ్యమారన్ హావభావాలతోకూడిన ఫోటోలు ఇపుడు నెట్టింట వైరల్ అయ్యాయి. తమజట్టు బౌలర్ల చెత్త బౌలింగ్‌పై కావ్యమారన్ బాధ పడటం కూడా అభిమానులు తట్టుకోలేక పోతున్నారు.

కావ్యమారన్‌కోసమైనా మెరుగైన ప్రదర్శన చేయాలని ట్వీట్లు చేసారు. కావ్యబాధపడటం చూస్తుంటేమనసు బాధేస్తోందని, నవ్వేలా ఆడాలని సన్‌రైజర్స్ టీమ్‌ను రిక్వెస్ట్‌చేస్తు ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. టీమ్ ఆటతీరుకంటే కావ్యమారన్ ఇచ్చే హావభావాలు ఆమె అందానికి కోట్లసంఖ్యలో అభిమానులు న్నారు. సౌతాఫ్రికా టి20 లీగ్‌లోకూడా ఇదే విషయం స్పష్టం అయింది. ఓఅభిమాని ఏకంగా తనను పెళ్లిచేసుకోవాలని కావ్యమారన్‌ను ప్రపోజ్‌చేసాడు. దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో సం దడిచేసిన కావ్య ఐపిఎల్ 2023 సీజన్ తొలి మ్యాచ్‌కు కూడా హాజరయి సందడిచేసింది.





# పేసర్ మాలిక్ దెబ్బకు పల్టీలు కొట్టిన స్టంప్!

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023లో ఆరెంజ్ ఆర్మీ పేసర్‌ఉమ్రాన్ మాలిక్ బోణీ అదిరిపోయింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గంటకు సగటున 145 కిలోమీటర్ల వేగంతో బంతులు వేసిన ఉమ్రాన్ మాలిక్ ఒక వికెట్‌కూడా తీసాడు. కానీ ఆతనితో కేవలం మూడు ఓవర్లు మాత్రమే హైదరాబాద్ కెప్టెన్ భువనేశ్వర్ ఆడించాడు. వేసిన ఆ మూడు ఓవర్లలో 32పరుగులిచ్చిన ఈ కాశ్మీరీ పేసర్ దేవదత్ పడిక్కల్ వికెట్‌తీసాడు. ఇన్నింగ్స్ 15వ ఓవర్‌వేసిన ఉమ్రాన్‌మాలిక్ మొదటి బంతినే గంటకు 149.3 వేగంతో విసిరాడు. వికెట్లపైకి దూసుకొచ్చిన ఆ బంతిని అడ్డుకునేందుకు పడిక్కల్‌యత్నించినా లాభంలేకపోయింది. ఆతని బ్యాట్‌కి దరొకని బంతి వేగంగా వెళ్లి ఆఫ్‌స్టంప్‌ను తాకింది. దెబ్బకు గాల్లోకి ఎగిరిన స్టంప్ పల్టీలు కొడుతూ స్లిప్‌లో పడింది. ఈ వికెట్‌ను మాలిక్ ఎంతో ఎంజాయ్‌చేసాడు. మ్యాచ్ ఆరంభంలోనే రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్లకు ఉమ్రాన్ టార్గెట్ అయ్యాడు.

# భారత్‌క్రికెట్ దిగ్గజం సలీమ్ దురాని కన్నుమూత



**ముంబయి:** టీమిండియా క్రికెట్ దిగ్గజం సలీమ్ దురాని కన్నుమూసారు. అనారోగ్య కారణలతో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో తన సోదరుడు జహంగీర్‌దురానీతో సలీమ్ ఉంటున్నారు. తొడ ఎముక విరగడంతో ఈఏడాది జనవరిలోనే శస్త్రచికిత్స జరిగింది. అయితే ఇటీవల కేన్సర్ బారినపడటంతో పరిస్థితి విషమంగా మారింది. ఆదివారం కన్నుమూఐసారు. కాబూల్‌లో 1934లో పుట్టిన సలీమ్ 1960నుంచి 1973 వరకూ భారత్ తరపున టెస్ట్‌మ్యాచ్‌లు ఆడారు. 29 టెస్టులు ఆడి 59 ఇన్నింగ్స్‌లో ఒక సెంచరీ, ఏడు అర్ధ శతకాలతో 1202 పరుగులుచేసాడు. 1961:62 సీజన్‌లో ఇంగ్లండ్‌ను ఐదు టెస్టుల సిరీస్‌లో 2:0తేడాతో భారత్ ఓడించడంతో సలీమ్‌దురాని కీలకపాత్రపోషించాడు. తన ఆటతోనే కాకుండా డ్రెస్సింగ్ స్టైల్, ఆడంబరమైన జీవనశైలితో ప్రత్యేకఆకర్షణగానిలిచాడు. ఆఫ్ఘన్‌లోజన్మించిభారత్‌లో టెస్టుక్రికెట్ ఆడిన ఏకైక ఆటగాడు సలీమ్‌దురాని. టీమిండియ ఆమాజీ ప్రధానకోచ్ రవిశాస్త్రి ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

# చెలరేగిన రాజస్థాన్ టాపార్డర్



## ముగ్గురు బ్యాటర్లు మూడు అర్ధశతకాలు

**హైదరాబాద్:** సన్‌రైజర్స్ హైదరాబాద్‌తోజరిగిన రాజస్థాన్‌రాయల్స్ మ్యాచ్‌లో ఆరార్ జట్టు టాపార్డర్ చెలరేగింది. ఈమ్యాచ్‌లో జోస్ బట్లర్ 22 బంతుల్లో ఏడు ఫోర్లతో 54పరుగులుచేసాడు. యశస్విజైస్వాల్ 37 బంతుల్లో తొమ్మిది ఫోర్లతో 54పరుగులుచేసాడు. కెప్టెన్ సంజుశాంసన్ 32 బంతుల్లో మూడుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 55 పరుగులుచేసి ముగ్గురూ అర్ధశతకాలు బాదడంతో టాస్‌ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన రాజస్థాన్ రాయల్స్ ఐదు వికెట్లనష్టానికి 203 పరుగులతో విజయం సాధించింది. యశస్విజైస్వాల్, జోస్‌బట్లర్లుఆకాశమే హద్దుగా చెలరేగారు. కెప్టెన్ భువీ బౌలింగ్‌లో సిక్స్‌తో గేర్‌మార్చి ఆ తర్వాత నటరాజన్‌కి ఒకే ఓవర్‌లో నాలుగుఫోర్లు, వాషింగ్టన్‌సుందర్‌కి ఒకే ఓవర్‌లో రెండు సిక్సర్లు, ఒకఫోర్, ఫరూః ఓవర్‌లో మూడు ఫోర్లు బాదేశాడు. ఈ క్రమంలో 20 బంతుల్లోనే 50 పరుగులుచేసిన బట్లర్ ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో ఔట్ అయ్యాడు. అయినా కూడా ఆరు ఓవర్లకే రాజస్థాన్ వికెట్‌నష్టానికి 85 పరుగులుచేసింది. జోస్‌బట్లర్ తర్వా తస్కోరు బోర్డుబాధ్యతను కెప్టెన్ సంజు తీసుకున్నాడు. యశస్విజైస్వాల్‌తోకలిసి వ్యూహాత్మకంగా ఆడిన సంజు పేసర్‌ఉమ్రాన్‌మాలిక్ టార్గెట్‌గా భారీ షాట్లు ఆడాడు. ఈక్రమంలో రెండో వికెట్‌కి ఈ జోడి 54 పరుగులు భాగస్వామ్యం తెచ్చింది. సంజుశాంసన్, జైస్వాల్ అర్ధసెంచరీలతర్వాత వికెట్లు నష్టపోయారు. తర్వాత బ్యాటింగ్‌కి వచ్చిన దేవదత్‌పడిక్కల్ రెండు,రియాన్‌పరాగ్ ఏడుపరుగులతో తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. చివరిలో సిమ్రాన్ హెట్‌మెయిర్ 22పరుగులతో నాటౌట్‌గా నిలిచి మ్యాచ్‌కు విజయం తెచ్చాడు.

# ప్లే ఆఫ్స్‌చేరడమే మాలక్ష్యం..ఆర్సీబీ కెప్టెన్

## మంచి క్రికెట్ ఆడితే గెలుపుతథ్యం: రోహిత్




**బెంగళూరు:** ఐపిఎల్ 2023సీజన్‌లోముంబయి ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆర్సీబీ టాస్‌గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. డ్యూప్రభావం నేపథ్యంలో ఛేజింగ్‌కు మొగ్గుచూపించినట్లు కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ తెలిపాడు. తనతోపాటు బ్రేస్‌వెల్, మ్యాక్స్‌వెల్, టోప్లీ విదేశీ ఆటగాళ్లుగా బరిలోకి వస్తున్నారన్నాడు. ఆలా రోజుల తర్వాత హోంగ్రౌండ్‌లో ఆడుతుండటం ఉత్సాహంగా ఉందని తెలిపాడు. తమ మొదటి లక్ష్యం ప్లే ఆఫ్స్ చేరడమేనని డుప్లెసిస్ అన్నాడు. టార్గెట్‌దిశగా ముందుకు సాగుతామన్నాడు. టాస్‌గెలిచినా బ్యాటింగ్ ఎంచుకుంటానని ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌శర్మ తెలిపాడు. కొత్తరూల్స్ నేపథ్యంలో జట్లన్నీ ఛేజింగ్‌వైపే ఉన్నాయని, మంచి క్రికెట్ ఆడితే గెలుపు తథ్యమన్నాడు. టిమ్‌డేవిడ్, కామెరూన్‌గ్రీన్, జోఫ్రా ఆర్చర్, జాసన్ బెహండార్ఫ్‌లు విదేశీ ఆటగాళ్లుగా ఉన్నారని రోహిత్‌వెల్లడించాడు.

# రెపోరేట్లు మరోసారి పెరిగితే కష్టమే: 'క్రెడాయ్' !

**ముంబై, ఏప్రిల్ 2:** ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఇళ్ల రుణాలపై వడ్డీరేట్లు రికార్డుస్థాయికి చేరాయి. ఇప్పుడిప్పుడే కరోనా వల్ల ఏర్పడిన ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కే సామాన్యులకు వడ్డీరేట్ల భారంతో సొంత ఇళ్ల విషయంలో వెనకడుగు వేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే రుణాలు తీసుకున్న వారు



పెరిగిన నెలవారీ ఇఎంఐ చెల్లింపుల కోసం ఎక్కువ వెచ్చిస్తున్నారు. గతేడాది నుంచి అధిక ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ పరిణామాలు, మాంద్యం ఆందోళనల మధ్య భారతీయ రిజర్వ్ బ్యాంకు వరుస సమావేశాల్లో కీలక వడ్డీరేట్లను పెంచింది. 2022 మే నుంచి ఇప్పటి వరకు 250 బేసిస్ పాయింట్లు పెరగడంతో కీలక రెపో రేటు 6.50 శాతానికి చేరింది. తాజాగా వచ్చే నెల జరగబోయే ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన (ఎంపిసి) సమావేశంలో మరో 25 బేసిస్ పాయింట్లు పెంచవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో జరిగే పాలసీ సమావేశంలో కీలక రేటును పెంచవద్దని రియల్టర్ల సంఘం క్రెడాయ్ ఆర్‌బిఐని అభ్యర్థించింది. మరో పెంపు నిర్ణయం తీసుకోవడం వల్ల బిల్డర్లు, ప్రజలు రుణ ఖర్చులను భరించలేదని క్రెడాయ్ అభిప్రాయపడింది. తద్వారా దేశవ్యాప్తంగా ఇళ్ల అమ్మకాలపై ప్రభావం తీవ్రంగా ఉంటుంది. క్రెడాయ్ పెంపు వల్ల ఎదురయ్యే, సవాళ్లను ఆర్‌బిఐకి వివరిస్తూ, ఇప్పటికే డెవలపర్లు ఆర్థిక సవాళ్లను, ఇల్ల అమ్మకాల్లో క్షీణతను చూస్తున్నారు. గడచిన యేడాది కాలంలో రెపో రేటు 4శాతం నుంచి 6.50 శాతానికి పెరిగింది. మరో పెంపు వల్ల డెవలపర్లకు రుణ ఖర్చు భారమవుతుందని క్రెడాయ్ జాతీయ అధ్యక్షుడు హర్ష్ వర్ధన్ పటోడియా అన్నారు. ప్రస్తుతానికి డెవలపర్లందరూ నిర్మాణ వ్యయాన్ని ఎదుర్కొంటున్నారు. కాబట్టి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయని, అలాగే గృహ రుణాల రేట్లు ఆల్‌టైమ్ రికార్డుస్థాయికి చేరుకోవడంతో వినియోగదారుల గిరాకీ మరింత క్షీణిస్తుందని క్రెడాయ్ పేర్కొంది. గడచిన యేడాది కాలంలో ఇళ్ల ధరలు 5-6శాతం పెరిగాయి. రెపోరేటు మరోసారి పెరగడం వల్ల ప్రాజెక్టుల వ్యయం, ఇళ్ల ధరలు మరింత పెరుగుతాయి. బిల్డర్లకు లాభాల మార్జిన్లు తగ్గతాయి. అదేవిధంగా గృహ రుణాలపై వడ్డీరేట్లు దాదాపు రెండంకెలకు చేరుతాయని, ప్రత్యేకించి టైర్ 1 నగరాల్లో ప్రాపర్టీ కొనుగోళ్లకు ప్రజలు దూరమవుతారని క్రెడాయ్ తెలిపింది. దానివల్ల మొత్తం స్థిరాస్తి రంగం మందగిస్తుందని, సొంత ఇంటిని కలిగి ఉండాలనే వినియోగదారులు ఇళ్ల కొనుగోళ్లు, నిర్మాణాలను వాయిదా వేస్తారని, కరోనా సవాళ్ల నుంచి బయటపడుతున్న తరుణంలో ఈ ప్రతికూల పరిస్థితి దెబ్బ తీయవచ్చని క్రెడాయ్ హెచ్చరించింది. వడ్డీరేట్లు పెరిగితే అమ్మకాలు పడిపోతాయని ప్రాపర్టీ కన్సల్టెంట్లు, డెవలపర్లు కూడా భావిస్తున్నారు. ఇళ్ల కొనుగోలు నిర్ణయాలు గృహ వడ్డీరేట్లు మరోసారి పెరిగే కష్టమే. రుణాల రేట్ల ఆధారంగానే కాకుండా వివిధఅంశాలపై ఆధారపడి ఉంటాయి. కాబట్టి ఆర్‌బిఐ కీలక రేట్ల పెంపు రియల్ ఎస్టేట్ డిమాండ్‌పై ప్రభావం చూపుతుందని హౌసింగ్ డాట్ కామ్ సిఇఒ ధృవ్ అగర్వాలా చెప్పారు. ప్రస్తుతం గృహ రుణాలపై ప్రారంభ వడ్డీరేట్లు 9.5శాతం ఉండగా, గరిష్ఠంగా రెండంకెలపైనే ఉంది. వినియోగదారులు ఇఎంఐలు పెరిగినందున, వడ్డీరేటు మరింత పెరిగితే సామాన్యులు ఇంకాస్త ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని కొలియర్స్ ఇండియా రీసెర్చ్ హెచ్ విమల్ నాడార్ అన్నారు. ఏప్రిల్ 6న జరిగే ఆర్‌బిఐ పాలసీ సమావేశంలో కీలక రేట్లు పెంచితే గృహ రుణాల వడ్డీరేట్లు కూడా 10 శాతానికి మించి పెరిగి పోతుందని పేర్కొన్నారు.

# లే ఆఫ్‌లతో ఐటి రంగానికి అన్నీ సవాళ్లే

**ముంబై, ఏప్రిల్ 2:** కొత్త ఆర్థిక సంవత్సరం 2024లో ఐటి పరిశ్రమ వృద్ధిపై కీలక నివేదిక వెలువడింది. ప్రస్తుతం రాకెట్ వేగంతో దూసుకుపోతోన్న ఈరంగం పరిస్థితి 2024లో ఎలా ఉండబోతోందో అందులో వివరించబడి ఉంది. ఏదో సాధారణ కంపెనీ కాదు ప్రముఖ రేటింగ్ సంస్థ క్రిసిల్ దీనిని విడుదల చేసింది. బిఎఫ్‌ఎస్‌ఐ ఇండస్ట్రీ భవిష్యత్తుపై తన అంచనాలనూ అందులో పొందుపరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023లో 10 లక్షల కోట్ల ఆదాయమున్న ఐటి రంగం దాదాపు 20 శాతం వృద్ధితో ప్రస్తుతం మంచి జోరు మీదుంది. అయితే ఇది ఎంతోకాలం కొనసాగదంటూ, ప్రముఖ రేటింగ్స్ సంస్థ క్రిసిల్ బాంబు పేల్చింది. ప్రస్తుత వేగం నెమ్మదించడంతో సగానికి పైగా అంటే 10-12 శాతానికి వృద్ధిరేటు కుచించుకుపోవచ్చని అంచనా వేసింది. యూరప్, అమెరికాలోని బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ మార్కెట్లో ఏర్పడిన సంక్షోభం, దేశీయ ఐటి కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపనున్నట్లు క్రిసిల్ సీనియర్ డైరెక్టర్ అనూజ్ సేథీ అభిప్రాయపడ్డారు. సిలికాన్ వ్యాలీ బ్యాంకు కుప్పకూలిన తర్వాత ఈ సెగ్మెంట్ రెవెన్యూ గ్రోత్ సగానికి తగ్గి మిడ్-సింగిల్ డిజిట్‌కు చేరుకుంటుందన్నారు. 50 లక్షల మందికిపైగా ప్రత్యక్షంగా ఉపాధినిచ్చే ఈ రంగం, ఇటీవల పలు మార్పులకు గురైంది. కొన్ని అగ్రశ్రేణి కంపెనీలు కూడా ఉద్యోగాల్లో కోతను నివేదించాయి. 10.2 లక్షల కోట్ల విలువైన ఇండియన్ ఐటి రంగ ఆదాయంలో 71శాతం వాటా కలిగిన 17 కంపెనీల డేటాను రేటింగ్ ఏజెన్సీ విశ్లేషించింది. గత రెండేళ్ల పరిశ్రమకు ఉత్తతమైనవిగా



గుర్తించింది. ఈ కాలంలో 19 శాతం ఆదాయాన్ని అందుకున్నట్లు పేర్కొంది. భారతీయ ఐటి కంపెనీల క్రెడిట్ నాణ్యత స్థిరంగా ఉంటుందని క్రిసిల్ అభిప్రాయపడింది. రూపాయి విలువలో గణనీయమైన పెరుగుదల, లోతైన మాంద్యం పొడకలు గమనించాల్సిన అంశాలని తెలిపింది.

# వాణిజ్యం

# ఐపిఓకు ఓయో కసరత్తు

**ముంబై, ఏప్రిల్ 2:** హాస్పిటాలిటీ టెక్ సంస్థ ఓయోని నిర్వహిస్తున్న ఒరావెల్ స్టేస్ స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీకి తన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్‌ను ఫైల్ చేసింది. ఈ యేడాది దీపావళి నాటికి ప్రారంభ పబ్లిక్ ఆఫర్ తీసుకురావొచ్చని కంపెనీకి సన్నిహిత వర్గాలు తెలిపాయి. సెబి ఆమోదం లేదా తుది పరిశీలన తర్వాత 12నెలల్లోపు కంపెనీలు ఐపిఒని ప్రారంభించాల్సి ఉంటుంది. ఇష్యూ పరిమాణం 400 -600 మిలియన్ డాలర్లకు తగ్గించినట్లు తెలుస్తోంది. ఓయో దాని ఐపిఒ పరిమాణాన్ని మూడింట రెండు వంతుల తగ్గించింది. సాఫ్ట్ బ్యాంకు ఈ స్టార్టప్‌లో సగం వాటాను కలిగి ఉంది. కంపెనీ 2024లో అంటే రాబోయే ఆర్థికసంవత్సరంలో దాదాపు రూ.800 కోట్ల ఆదాయం ఆశిస్తున్నామని ఓయో కంపెనీ వ్యవస్థాపకుడు రితేష్‌అగర్వాల్ చెప్పారు. తమ వద్ద ప్రస్తుత నగదు బ్యాలెన్స్ సుమారు రూ.2,700 కోట్లు ఉందన్నారు. ప్రస్తుత కార్యకలాపాల కోసం చాలా తక్కువగా వినియోగించుకుంటామన్నారు. తమ నగదు ప్రవాహం మెరుగుపడిందన్నారు. ఓయోను 2012లో రితేష్ అగర్వాల్ ప్రారంభించారు. ఓయోకి మైక్రోసాఫ్ట్, లైట్‌స్పీడ్ వెంచర్ పార్ట్ నర్స్, సీక్వోయా కేపిటల్ ఇండియా, ఇతర సంస్థలు కూడా మద్దతు ఇస్తున్నాయి.




# పసిడి ధరలకు, రుణాలకు లింకు!

**ముంబై, ఏప్రిల్ 2:** బంగారంపై రుణం పొందడం మిగిలిన అన్ని రకాల లోన్స్ కంటే సులభతరమైనది. పైగా రుణాలిచ్చే ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకులకు కూడా ఇది సేఫ్ వ్యాపారం. సంక్షోభ సమయాల్లో డబ్బుకు బదులుగా చాలా మంది బంగారాన్ని కొని దాచుకుంటుంటారు. ఇలాంటి బంగారం విషయంలో అనేక లాభ నష్టాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం దేశంలో 10 గ్రాములు 24 క్యారెట్ల బంగారం ధర రూ.60వేల మార్కును దాటేసింది. బంగారంపై రుణం అనగానే మనలో చాలా మందికి ముందుగా గుర్తొచ్చేది ముత్తూట్ ఫైనాన్స్, మణప్పురం గోల్డ్ లోన్. ఈ రెండు సంస్థలు దేశంలోని బంగారంపై రుణాల వ్యాపారంలో చాలా ప్రాచుర్యం పొందాయి. వీటి గ్రూప్ వ్యాపారాల్లో 98 శాతం గోల్డ్ లోన్స్‌దే. మార్కెట్లో బంగారం ధర పెరగడం వల్ల దానిపై రుణాలు తీసుకునే వారి సంఖ్య భారీగా పెరుగుతోందని తెలుస్తోంది. దీనికి తోడు వారు తీసుకునే అప్పు విలువ కూడా ధరలకు అనుగుణంగా పెరుగుతుంది. ఇది ఫైనాన్స్ సంస్థలతో పాటు ఇటు కస్టమర్లకు కూడా మేలు చేకూరుస్తుంది. లోన్ టు వాల్యూ రేషియో తక్కువగా ఉన్నట్లయితే మార్కెట్లో బంగారం ధర పెరగడం వల్ల ఇప్పటికే రుణం పొందిన కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందిలేకుండా తాకట్టులో ఉన్న బంగారంపై అదనపు లోన్ పొందవచ్చు. ఇది పరోక్షంగా గోల్డ్ ఫైనాన్షియర్‌లకు రుణ వృద్ధికి మరింత సహాయం చేస్తుంది. ఇది కంపెనీలకు బలమైన రాబడులను తెచ్చి పెడుతుంది. ధరలు పెరగడం వల్ల రుణ సంస్థలకు మరింత వ్యాపార అవకాశాలు ఉంటాయని వెల్లడైంది. కష్టమర్లు కూడా గతంలో కంటే ఎక్కువగా గోల్డ్ లోన్ తీసుకునేందుకు బంగారాన్ని తాకట్టు పెడుతున్నారు. ఎందుకంటే ఒక పర్సనల్ లోన్ పొందటానికి బ్యాంకింగ్ రూల్స్ ప్రకారం క్రెడిట్ స్కోర్‌తో పాటు ఇతర అనేక ప్రాథమిక అంశాలను పూరించాల్సి ఉంటుంది. కానీ గోల్డ్ లోన్ విషయంలో అలాంటి అడ్డంకులు ఉండవు కాబట్టి, ధరల పెరుగుదల బంగారం ఫైనాన్షియర్ల లాభదాయకతపై కూడా సానుకూల ప్రభావం చూపుతుంది. పైగా ఈ తరహా రుణాలకు వడ్డీరేటు తక్కువగా ఉండడం కారణంగా చాలా మంది గోల్డ్ లోన్ తీసుకునేందుకు మక్కువ చూపుతున్నారు. ప్రస్తుతం చాలా రాష్ట్రాల్లో పెళ్లిళ్ల సీజన్ నడుస్తున్నందున ఆభరణాలకు డిమాండ్ భారీగానే పెరిగింది. బంగారంకొనుగోలుదారులు షాపింగ్ చేస్తున్న సమయంలో అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితుల కారణంగా రేట్లు భారీగా పెరుగుతున్నాయి.




# 'ఉచితాలు' నిలిపివేస్తున్న గూగుల్!

**వాషింగ్టన్, ఏప్రిల్ 2:** గూగుల్ కార్యాలయం అంటే ముందుగా గుర్తొచ్చేది అక్కడి సౌకర్యాలే. అక్కడి సౌకర్యవంతమైన పని వాతావరణం మరెక్కడా ఉండదని గూగుల్‌లో పనిచేసిన వారు చెప్పే మాట. కార్యాలయంలో ఉద్యోగులు సౌకర్యవంతంగా ఫీలయ్యేందుకు కంపెనీ అనేక ఉచితాలను అందిస్తోంది. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఫుడ్ తయారు చేసుకునేందుకు వీలుగా మైక్రో కిచెన్లు, ఉచిత లాండ్రీ సర్వీసులు, ఇప్పటికే కంపెనీ స్వయంగా స్పాన్సర్ చేసే మధ్యాహ్న భోజనాలు ఇలా చెప్పుకున్నా తక్కువే. అయితే వీటన్నింటికీ గూగుల్ త్వరలో ముగింపు పలకనున్నట్లు తెలిసింది. ఖర్చులు తగ్గించుకు నేందుకు పొదుపు మంత్రం పఠిస్తున్న గూగుల్ ఈ ఉచితాలన్నింటినీ తొలగించనుందని తెలుస్తోంది. ఈ మేరకు ఉద్యోగులకు ఓ నోటీసు అందినట్లు కూడా ఒక నివేదిక తెలిపింది. ఈ నోటీసులను సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ రుత్ పోరాట్ స్వయంగా పంపించినట్లు, ఈ ఉచితాలు తాలూకు నిధులను ఇతర ప్రాధాన్యాల వైపు మళ్లించడమే తమ లక్ష్యమని తన లేఖలో స్పష్టం చేసినట్లు తెలిపింది. కొత్త నియామకాలను కూడా తగ్గించామని, ప్రస్తుతమున్న ఉద్యోగులనే హై ప్రయారిటీ పనులకు వినియోగించుకుంటామని చెప్పుకొచ్చినట్లు, గూగుల్ కార్యాలయం ఏ ప్రాంతంలో ఉందనే దాన్ని బట్టి ఉచితాలకు కోతలు విధించనున్నారని తెలిపింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.